C RS301C129

Andhra University Series No. 67

యక్షగానములు

(తంజావూరు)

సంపుటము 8

పారిజాతాపహారణము



©

ఆంధ్ర విశ్వకళా పరిషత్తుచే ప్రచురితము

Price Rs. 2-50] 1960 [వెల రు 2-50

Rs 5

A RS301.2.129

Andhra University Series No. 67

యక్షగానములు

(తంజావూరు)

సంపుటము 8

పారిజాతాపహారణము

పరిష్కర్త

విద్వాన్

గంటి జోగిసోమయాజి, ఎం. ఎ., ఎల్. టి.,

ప్రొఫెసర్, ఆంధ్రవిశ్వకళాపరిషత్తు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్తుచే ప్రచురితము

Price Rs. 2-50] 1960 [వెల రు 2-50

B

కాకినాడ : జార్జిపైస్సునందు
శ్రీ పట్టమట్ట శేషగిరిరావుగారిచే ముద్రితము

కవిజనాశ్రయము

ఉపోద్ఘాతము

ఆంధ్రనాయక రాజులచేతను తదువాతి మహారాష్ట్ర పరిపాలకులచేతను పోషింపఁబడిన కవులు, లేఖకులు స్వయముగా రచించినట్టియు నితరుల గ్రంథములకుఁ బ్రత్యంతరములుగా సేకరించినట్టియు వ్రాఁతప్రతులు తంజావూరి సరస్వతీమహాలు గ్రంథాలయమునం దనేకములుగలవు. అని యురవడు తెనుఁగు సంస్కృతము మొదలైన భాషలలోని గ్రంథములు; తాటాకుప్రతులు, కాగితపుప్రతులు, ప్రత్యంతరములును; వానిలో ముద్రితములు నముద్రితములు గూడ నున్నవి.

ఆంధ్రవాఙ్మయమున కలంకారములైన నన్నెచోడుని కుమారసంభవము, శ్రీనాథుని క్రీడాభిరామము మొదలైన మహోత్తమ గ్రంథములు అందలి ప్రతులనుండియే పరిష్కరింపఁబడి ముద్రింపఁబడినవి. అచ్చటి తెలుఁగు గ్రంథములను గూర్చివివరణపూర్వకమైన యొక కేటలాగు అప్పటి యుపాధ్యక్షులు శ్రీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారి ప్రోత్సాహమున, పి. పి. ఎస్. శాస్త్రిగారి యాధిపత్యమున 1931లో ప్రచురింపఁబడినది.

మఱికొంతకాలమైనతరువాత, అక్కడనుండిన తెనుఁగు వ్రాఁతప్రతులలో నముద్రితములైనవాని కన్నిటికిని ప్రత్యంత

రములు వ్రాసి తెచ్చుటకు కొందఱు లేఖకులను నియమించి, యప్పటి యుపాధ్యక్షులగు డాక్టర్ శ్రీ కట్టమంచి రామలింగా రెడ్డిగారి ప్రోత్సాహమున 1938 వ సంవత్సరము నుండియు పనిప్రారంభమైనది. అప్పటినుండియు 1948 వ సంవత్సరము వఱకు నచటి యముద్రితముల కన్నిటికిని ప్రత్యంతరములు వ్రాయించి తెప్పింపఁబడినవి. పైరీతిని సేకరింపఁబడిన వ్రాత ప్రతులలో వీలైనన్ని ముద్రించి ప్రచురించుటకు విశ్వకళా పరిషత్తువారు తీర్మానించిరి. ఆతీర్మానము ననుసరించి ద్వీపద భారతము మొదటిసంపుటము 1949 లోను, రెండవసంపుటము 1950 లోను అప్పటికి తెనుఁగుశాఖాధ్యక్షులైన శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు పరిష్కర్తగా ప్రచురింపఁబడినవి. ఆ తరువాత డాక్టర్ శ్రీ వాసిరెడ్డి శ్రీకృష్ణగారు ఆంధ్రవిశ్వకళాపరిషదుపాధ్యక్షులై మిగిలిన గ్రంథముద్రణమునకు దొరకొనసలసినదని ఆంధ్రశాఖాధ్యక్షుఁడనైన నాకానతి యిఁడిరి. వారి యాజ్ఞ ననుసరించి ద్వీపదభారతము మూఁడు నాలుగు సంపుటములు 1950 సంవత్సరాంతమునకుఁ బ్రచురింపఁ బడినవి.

మిగిలిన గ్రంథములలో ననేకములైన యక్షగానములు నితరకృతులు నున్నవి. వానిలో నల్పసంఖ్యాకములను సరస్వతీ మహల్ అధికారులు ప్రచురించిరి. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వారిచే వ్రాయించి తెప్పింపఁబడిన యీ మిగిలిన వానిలోఁ గొన్నిటినైనను ప్రచురింపవలసినదని యుపాధ్యక్షులైన డాక్టర్

శ్రీ వాసిరెడ్డి శ్రీకృష్ణగారు ఆజ్ఞాపింపఁగా యక్షగాన పరిచరణ మారంభింపఁ బడినది. అందు ఇప్పటికి నైదు సంపుటములలో నీక్రిందిరీతిని పరిచరింపఁబడినవి.

1 వ సంపుటము 1955 సం॥
- పరిష్కృత చరిత్ర
- పూతనా హరణము
- కాళీయ మర్దనము
- హేమాబ్జనాయికా స్వయంవరము

2 వ సంపుటము 1956 సం॥
- విజయ రాఘవచంద్రికా విలాసము
- విజయరాఘవ కల్యాణము
- తంజాపురాన్నదాన మహానాటకము

3 వ సంపుటము
- ద్రౌపదీ కల్యాణము
- రతి కల్యాణము
- శచీపురందరము
- సతిదానశూరము

4 వ సంపుటము
- వాసంతికా పరిణయము
- వివేక విజయము
- చిత్రకూట మాహాత్మ్యము
- భీమసేన విజయము
- శ్రీకృష్ణలీలా విలాసము

పరిష్కృతపరిచరణము అయిదవ సంపుటము. తరువాతి సంపుటములును క్రమముగా పరిచరింపఁబడును. ఇప్పటికిఁ

బ్రిచురితమ్మెన యీ సంపుటము లన్నియు నొక్కొక్కటి సుమారు మూఁడువందల పుటలు గలవి. ఇవి గాక యవకాశ మునుబట్టి ప్రిచురింపనలసిన గ్రింథములు సుమారు 25 సంపుటములు కావచ్చును.

ఈ గ్రింథముల నన్నిటిని బరిశీలించియుఁ బరిష్కరించియు శుద్ధప్రితులను దయాకుచేయుటలో శ్రీ కొమ్మినమంచి జోగయ్యశర్మగారు సహాయులుగా పనిచేయుచు నుపయోగించుచున్నారు. పరిషత్ కళాశాలలో నుపన్యాసకులుగా పనిచేయుచు యక్షగాన విషయమున గాఢ పరిశ్రిమచేసి పి. హెచ్.డి పట్టమును పొందిన శ్రీ ఎస్. వి. జోగారావుగారు ఈసంపుటములసంచరణ విషయములలో మిక్కిలిగా సహాయపడియున్నారు.

ఈగ్రింథము లిట్లుప్రిచురణభాగ్యము నందుటకు ఆంధ్ర విశ్వకళాపరిషదుపాధ్యక్షులగు శ్రీ వాసిరెడ్డి శ్రీకృష్ణగారి యాదరాభిమానములు మూలకారణములు. ఇట్టి యుపాధ్యక్షులవారికిని, సిండికేటువారికిని, క్లే. శే. లైన యీకృతికర్తల పక్షమున కృతజ్ఞతాభినందనముల నొనర్చుచున్నాను.

ప రి ష్క ర్త,
ఆచార్య విద్వాన్ జి. జె. సోమయాజి,
ఆంధ్రశాఖాధ్యక్షుఁడు,
ఆంధ్రవిశ్వకళాపరిషత్,
వాల్తేరు.

V

కట్టుకోట సుబ్బారెడ్డి

కృతజ్ఞత

అక్షరరూపమున వెలయుచు ఆంధ్రభాషాయోషాలంకారములయి చాలకాల మినాలోకయోగము లేని యీయనర్ఘకృతిరత్నముల ప్రకాశనమున దీక్షాపరులయి ఆంధ్రభాషోద్ధరణమున ఆదరముగలిగిన పండితపక్షపాతులు

ఆంధ్రవిశ్వకళాపరిషదుపాధ్యక్షులు
శ్రీ శ్రీ వాసిరెడ్డి శ్రీకృష్ణగారికి
నిరంతర కృతజ్ఞతాభివందనములు.

నిండుమనంబు నవ్యనవనీతసమానము, పల్కు శర్కరా
ఖండసమంబు, చేతయుపకారపరంబు, సధర్మచింతనల్
ఖండనసేయువర్తనము గల్గునుదారుఁడు వాసిరెడ్డి కృ
ష్ణుండు నిరామయాభ్యుదయ నూత్నవికాసము లొందుఁ
గావుతన్.

పరిష్కర్త,
ఆచార్య విద్వాన్ సోమయాజి.

పీఠిక.

పా రి జా తా ప హ ర ణ ము

ఇది క్రీ. శ. 1787-1798 సంవత్సరముల నడుమఁ దంజాపూరి నేలిన మహారాష్ట్ర ప్రభువగు అమరసింహున కంకితముగా నతని యమాత్యుఁ డగు శివరామమంత్రి ప్రేరణమున మాతృభూతకవిచే రచింపఁబడినది. ఇతని గోత్రము శాండిల్యము. తండ్రి రంగార్యుఁడు. ఇతఁడు త్రిశిరగిరి మాతృభూతేశ్వరస్వామి భక్తుఁడు.

తెనుఁగునఁ గల కడుపెద్ద యక్షగానములలో నిది యొకటి. మొదట వరుసగా విదూషకుఁడు, కటికము, దాక్షిక పండితుఁడు- నను పాత్రల ప్రవేశము, తరువాత పార్వతీపరమేశ్వరుల ప్రసంగము నింపుఁ గన్పట్టును. ఈ పాత్రలకుఁగాని ప్రసంగములకుఁగాని ప్రధానకథతో నెట్టిసంబంధమును లేదు. అట్టివే యాతరువాతనున్న భోటకన్యావృత్తాంతము, భామాదేవి గొల్లకలాపమును. ఇవి యీ పారిజాతకథకు ముఖబంధముగా నెందుకు రచింపఁబడినవో దురూహము. పారిజాతాపహరణ ఘట్టమునకుఁ బిదప నిందున్న జలక్రీడలు, గోపికా వస్త్రాపహరణ కథయు నట్టివే. వాని కిటఁ దగిన ప్రసక్తి కనుపట్టదు. పారిజాతకథతోఁ బ్రసక్తి లేని రాధపాత్ర కిందుఁ బ్రవేశము గలదు. ఆకథ కనుబంధప్రాయమైన పుణ్యకవ్రతకథ కిందుఁ

బ్రిస్క్ కలుగ లేదు. సవతి కయ్యము, సింగి సింగల ప్రసం గము లిందుఁ గలవు. కాని యేకథలోనైన రక్తికట్టనలసిన యాపట్టుల నిందు రక్తి కలుగ లేదు. భావములను, పదబంధ ములను, పద్యపాదములను బాదములుగానే తిమ్మనగారి పారిజా తాపహరణమునుండి గ్రహించిన మాతృభూతన, ఆయన సత్య భామయలుక చిత్రగించినఘట్టమును నాల్గుపుటలలో నడిపించి యుండఁగాఁ దాను ముప్పదిపుటలుగా సాగఁదీసినాఁడు. తిమ్మ నామ్యనకు మూఁడాశ్వాసముల పైచిలుకు పట్టిన పారిజాతాప హరణఘట్టమును మాతృభూతన యొక్కముక్కలోఁ దెమల్చి పైచినాఁడు. ఈమార్పులు దృశ్యోద్దిష్టమగు యక్షగానపాయ రచనలో సముచితములనియే చెప్పనచ్చును. కాని, మొత్త ముపైఁ గథను సమ్యక్సంవిధానముతో నాటకోచితముగా మలచ లేకపోయినాఁడు.

ఇది నాటకమని పలుతావులఁ బేర్కొనఁ బడినది. ఐదం కములుగా విభజింపఁబడినది. అంతమాత్రమే మార్గనాటకాను కరణము. తక్కినదంతయు యక్షగాన ఛక్కికయే. సాధారణ ముగా ముందుఁ బాత్రప్రశంసయుఁ దదువాత పాత్రప్రవేశపు దదువు నుండును. పాత్రల తెరమఱుఁగు ప్రసంగములు, మాధవి పలుకరింపులు, సవతి కయ్యము మొదలగునవి భామకలాపపు బాణీని దలపింపఁ జేయును. సింగి సింగల ప్రసంగములు కొర

వంజి తీకును జ్ఞప్తికిఁ దెచ్చును. ప్రత్యంకాది యఁందునుగృతిపతి నుద్దేశించియున్న 'అవధరింపు'మను నెత్తుగడయుఁ బ్రత్యంకాం తమందును గల గద్యలు,మధ్యనున్న సుదీర్ఘవర్ణనలును ప్రబంధ ఫక్కి-ని దలపించును.

ఇందు సంస్కృతమున సుమారు పాతిక శ్లోకములు, నాలుగైదు చూర్ణికలు, కొలఁది తమిళ కన్నడ మహారాష్ట్ర భాషాప్రసంగములును గలఫు. తెలుఁగున సంచనములు తఱిచు ద్విపదలు, దరువులు (దరువులలోఁ గృష్ణుఁడుద్దిష్టుఁడుగా 'త్రిశిర గిరి నిలయసఖ' యఁనుముద్రలు గలవు. ఉత్తరాది దరువులు, గూడఁగలవు) పద్యములును గలవు. సీసములు సుమారొక నూకున్నవి. అందుఁ బ్రతిపాద సమతాపాదనముతోడి తూఁగు బాగుగ నున్నది. తలుపుపాట, నలుగుపాట, శోభనములు, గౌరీకల్యాణము మొదలగు స్త్రీల వేడుక పాటలు నిందుఁ గలవు. వీనినన్నిటిని బట్టిచూడఁగాఁ గవి తానెఱింగిన భిన్నపద్ధియల నన్నిటి నేకముఖముగా దండ గ్రుచ్చుటకుఁ బ్రయత్నించినట్లు తోఁచుచున్నది. గొల్లకలాపము, జలక్రీడలు, గోపికావస్త్రాపహరణము మొదలైన కృష్ణలీలలు తనకుఁ బరిచితము లైనవి యేకసూత్రాని పాత్రముగా నిందు గుదిగుచ్చినాఁడు. వస్తైక్యదృష్టితో దీనిని జూచిసచో నిది యతుకులబొంతవలెఁ దోఁచును.

ఇఁకఁ బాత్రపోషణము ప్రసంగౌచిత్యము ననునట్టివి కొంతవఱకు గ్రామ్యశక్తినే యున్నవి. సత్యభామా శ్రీకృష్ణ సంవాదము, పరస్పరానునయము, ప్రసాదీకరణము ననునవి సుకుమార ప్రవృత్తిగల యౌచితీవిధానజ్ఞులకు నంతగా రుచింపవు. కొన్ని యెడల సంవాద సరళియు గ్రామ్యజనోచితముగనే యున్నట్లు మనకుఁ దోఁపవచ్చును. కాని యాకాలమున నిట్టి రచనలకుఁ బ్రాచుర్యము గలిగి వీనిని జూచి జనులానందించు చుండెడివారు. ఇట్టిరచనలు నేఁడును వీధి భాగవతములోఁ గలవు.

పారిజాతాపహారణము



మాతృ భూత కవి

2

శుభమస్తు

శ్రీసుత్పర దేవతాభ్యోనమః

పారిజాతాపహారణము

(నాటకము)

తోడిరాగము :

జయ జగత్పరిపాల, జయ రుక్మిణీలోల,
జయ మధురవాగ్జాల, జయ కృపావాల !
జయ ఘనాఘనసీల, జయ సురామరపాల,
జయ దళితశిశుపాల, జయ గోపబాల ! ॥జయ॥

ద్వారకాపురవాస, దానవనోల్లాస,
చారుచంపకనాస, సరసదరహాస।
వారిజోదరవాస, వాదివినుతవిలాస।
వారితార్తత్రాస, వరశ్రీనివాస ॥జయ।

గోవర్ధనోద్ధార, ఘోరకంసవిదార,
గోవింద, యదువీర, గోపికా జార।
సేవకాఘవిదార, శ్రీరాంబుధి గభీర,
శ్రీవత్స కౌస్తు భాంచిత, మహోదార ॥జయ॥

దేవకీవరపుత్ర. త్రిశిరగిరిపతి మిత్ర,
పావన సుచారిత్ర, భానుశశినేత్ర।
గోవిదస్తుతి పాత్ర, కుటిలదానవజైత్ర,

దేవమునివనచైత్రి, ధృతకనకవేత్రి।
శరణు శరణు విపక్షశిక్షణ।
శరణు త్రిజగదక్షిణ! శరణు విమలకటాక్ష
వీక్షణ, శరణు శుభకరలక్షణ ॥శర॥

నందనందన, వినతసనక సనందన, జనానందన।
నందకాయుధధర, పురందర నందన రచితవందనా ॥శ॥

భానుకోటి సహస్రభాను విభాసమాన, నిరంజనా।
ధేనుకాసుర మదవిభంజన, దివిజసముదయరంజనా ॥శ॥

వల్లవీరమణ త్రిశిరగిరివాసమిత్ర సనాతనా।
పల్లవచరణ దళితపూతన పాలితాఖిలచేతనా ॥శ॥

మంగళం॥ మధురావిహారికి మంగళం।

మధుకైటభారికి మంగళం॥
గోపసంచారికి, గోవర్ధనోద్ధారికి।
మాపతికిని జయ మంగళం॥
పాపసంహారికి పత్రిబలకంసారికి।
మాపాలి గోపాలునికి మంగళం॥

జన్మరహితునకు జగదేకవీరునకు।
మన్మథగురునకు మంగళం॥
సన్మని వంద్యునకు శంఖచక్రిధరునకు।
మన్మథ మన్మథునకు మంగళం॥

దీనవత్సలునకుఁ ద్రిశిరగిరీశు సఖునకు
మానితాచారునకు మంగళం॥
భానుకోటి తేజునకుఁ బరమదయాళునకు
మాణిక్యాభరణునకు మంగళం॥

-చ్వాపద: శ్రీగణనాథుని సింధురాననుని
వాగీశముఖ్య గీర్వాణసేవితుని
ఏకదంతమువాని హేరంబుఁడనఁగఁ
బ్రీకటవిఖ్యాతిఁ బడసినవాని
మోదకహస్తుని ముక్కంటిపండ్లు
సాదరంబుగ మెక్కు చక్కనివాని
కలుగులాయఁపుఁ దేజి కడునడి నెక్కి
యిల నెల్లలోకము లేలెడువాని
తన్నుఁ బూజించిన ధన్యులపాలి
పెన్నిధానంబుగాఁ బెంపొందువాని
ఆదిగణేశ్వరుఁ డైనట్టివాని
పాదాబ్జములకును భక్తితోఁ మ్రొక్కి,
శ్రీకృష్ణునీలోలు శ్రితపరిపాలుఁ
గారుణ్యమయ శీలుఁ గాంచనచేలు
నందగోపకుమారు నవనీతచోరు
బృందారకాధీశు బృధ్వీవిహారుఁ

గనకరత్న నికాయ కలితవిభూషు
ఘనతర మృదుభాషుఁ గమనీయవేషు
నతసీ కుసుమదేహు నాజానుబాహు
శ్రితరక్షణోత్సాహు శ్రీఖగవాహు
శ్రీనత్న కౌస్తుభాంచిత వక్షుఁడైన
శ్రీవిష్ణుదేవుని సేవించి మించి,
అతని పట్టపురాణి యలినీలవేణి
తతతైకతన్శోణి తరుణాబ్జపాణి
యానత గీర్వాణియగు మంజువాణిఁ
బూని యిందిరను నేర్పున సన్మతించి,
తమ్మిగద్దియమీఁదఁ దాఁగొలువుండి
దొమ్మిగా బ్రిదుకుపొద్దుల లెక్క నుదుకు
టాకులపై వాయు నబ్జసంభవునిఁ
బాకటముగ నీరుపాలు వేర్వఅచు
వావుర మెక్కెడువాని నెమ్మదిని
వేవేగ భక్తితో వినుతించి మించి,
తలవాకిట మెలంగు తామరసాక్షి
పలుకుల జవరాలు బ్రహ్మాయిల్లాలు
చదువులపుట్టిల్లు జగడంపు బువ్వ
కదలికఁ దినువానిఁ గన్నట్టితల్లి
నాలుకపై నటనము చేయు దేవి

త్రైలోక్య జననిని దలఁచి ప్రార్థించి,
ఐదుమోముల వాని, నమరు ముమ్మోనల
కైదువ గలవాని, గళమున విసము
ధరియించు కొనువానిఁ దరుణతుషార
కరకిరీటుని జహ్ను కన్యకాధరుని
మహనీయ రుద్రాక్ష మాలికాధరుని
అహీరాజభూషణుఁ డైనట్టివానిఁ
గైలాస నిలయుని ఘన హిమశైల
బాలికాలోలుఁడై పరఁగినవాని
జగతి సృష్టిస్థితి సంహారకర్త
యగువాని నష్టమూర్తైనట్టివాని
భావించి పూజించి ప్రార్థించి మించి
సేవించి యభిమతసిద్ధి గావించి,
గట్లరాయని ముద్దగారాబు పట్టి
యాట్లాటలుగను బ్రహ్మాండభాండములఁ
బాలనగావించు పరమకళ్యాణి
శూలిని మాతల్లి సురకల్పవల్లి
గజముఖ గుహులను గన్నట్టిమాత
సుజనావనఖ్యాత సుగుణసంజాత
కాళిక సకలదిక్పాల కిరీట
కలిత రత్నచ్ఛటా ఘటితపాదాబ్జ

లలితయైతగు శ్యామలాంబికకెఱగి,
వ్యాస వాల్మీకాది వరకవీశ్వరుల
భాసురభక్తిచే భావించిమించి,
నన్నయభట్టాది నానాంధ్రకవులఁ
జెన్నుమీఱఁగ మదిఁజెలఁగి నుతించి,
లక్షణ లక్ష్యంబు లని మెఱుంగకను
అక్షరశూన్యులై యుమరినయట్టి
కుకవులనెల్లఁ బేరొక్కనక నిందించి,
పరికటపూ మద్గురుస్వామినిఁ దలఁచి
గురుతర శాండిల్యగోత్రపావనుఁడ
వరకవిరంగార్య వరతనూభవుఁడ
గురుకృప సౌగంధి కుంతలాదేవి
వరముచే జనియించి పరిబలినవాఁడ
మాతృభూతస్వామి మహితకటాక్ష
చాతుర్య పరిలబ్ధ సరససాహిత్య
సంగీత మధుర వాగ్ఝరి గల్గువాఁడ
శృంగారరసము తెల్సిన మేలువాఁడ
కవి మాతృభూత నాఖ్యానంబుచేత
భువిలోపలఁ బరిసిద్ధి పొందినవాఁడ
గరిమచే లోక విఖ్యాతంబుగాను
సరవి మీఱఁగ బారిజాతాపహరణ
మను మహానాటకం బందలు మెచ్చ
వినిపింతుఁ దైలోక్య విఖ్యాతముగను.

వ. అని.

శ్లో॥ సర్వత్ర పరిపూర్ణో యం, స్సమస్త జగతాంపతిః।
సంప్రార్థ్య తం జగద్వంద్యం, కరోమిక్రతిముత్తమాం॥

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును, గురుచరణారవింద వందనంబును సుకవిజనతాభినందనంబును కుకవిజన తిరస్కారం బును గావించి కృతిపతి నభివర్ణించెద నెటువలెను.

శ్లో॥ శ్రీమత్ ప్రతాపహరిభూపతి పుణ్యపాక
రూపే లసత్యమరసింహ మహీపచంద్రే।
ఆశాతరంగ లసమాన మనుష్యపూర
లోకాంబురాశి రగమన్మహనీయహాసం।

శ్లో॥ విష్ణు స్స్వకీయ నరసింహమహావతారం
సంత్యజ్య పుణ్యజనపీడన ముఖ్య హేతుం।
సంప్రాప పుణ్యజనతా పరిరక్షణార్థ
మద్యక్షితా వమరసింహ నృపావతారం॥

శ్లో॥ జ్ఞానాంజనేన పరిలబ్ధ మదృశ్యరూపం
శ్రీరామ నామకనిధిం హృదయాబ్జకోశం।
యస్మాద్వహ త్యమరసింహ మహీపచంద్రే
స్తస్మాత్తదీయ గుణవర్ణనమేవ ముఖ్యం॥

ద్వి॥ శ్రీభోసల కులాబ్ధిశీతాంశుఁడనఁగఁ
బ్రాభవంబందిన పరమపుణ్యుండు,
శ్రీకరమునను భాసిలు చోళరాజ్య
మేకచక్రంబుగా నేలెడువాఁడు,
మకరంద ముఖ్య సమంచిత బిరుదు
లకలంకముగఁ బూని యమరినవాఁడు,
పొలుపైన శీతఁజ పుటభేదనమను
తెలిదీవికిని విష్ణుదేవుఁడౌవాఁడు,
సార భుజాంతర సంతతోల్లసిత
భూరి ప్రతాప విస్ఫురదబ్జమిత్ర
శమిత మదోన్నత శత్రురాజన్య
కుముద సందోహఁడై కొమరొందువాఁడు,
శరదభ్రపీచికా చంద్ర సితాబ్జ
వరతార ఫేన దివ్యయశఃపయోబ్ధి
నిబిడీకృతాద్భుతానేక వేధోండ
శబల కరండ సంచయుఁడైనవాఁడు,
భవ్యతరౌదార్యవార్ధి నిమగ్న
దివ్యమణీ కామధేను మందారుఁ,
డతులిత మృదుహృదయాంభోజ సదన
తతభక్తి పేటికాంతర గుప్తమహిత
ధర్మార్థకామాది దానచాతుర్య

నిర్మల హరిహయ నీలవర్ణుండు,
స్థిర చోళరాజ్యసంస్థిత మహనీయ
పరమదేవాలయ బ్రహ్మాలయాది
భాగ్య సర్వస్వభవ్యాకార లసిత
యోగ్య పుణ్యమయ దేహుండైనవాఁడు,
సంతతాశ్రిత సుధీజన కవిరాణ్ణి
రంతరతర దరిద్రత్వసరోజ
సోమాయిత కటాక్ష సురుచిరాపాంగ
సీమాభిరామ లక్ష్మీవిలాసుండు,
భోసలకుల సుధాంభోధి నుప్పొంగఁ
జేసిన చందురైడై చెలఁగినవాఁడు,
నిరతంబు తులజావనీపాలునకును
గరమొప్పఁ బౌత్రుఁడై గడఁగినవాఁడు,
మతియుఁ బ్రతాపసింహక్షితీంద్రునకు
సారిని సుపుత్రుఁడై శోభిల్లువాఁడు,
వ్యక్తమై తగు యమునాంబికాగర్భ
శుక్తి ముక్తికముగా సొంపొందువాఁడు,
సారజ్ఞుఁడౌ తులజావనీంద్రునకుఁ
గూరిమి యనుజుఁడై కొమరొందువాఁడు,
దాతలకెల్లను దాతానగుచు
భూతలంబునఁ గీర్తిపొందినవాఁడు,

తఱుచైన కవిబుధతతులకుఁ గల్ప
తరువుచందంబునఁ దనరినవాఁడు
విద్యలలోఁగల వివరంబుదెలిసి
విద్యాధికులఁ బోల్వ బిరుదందువాఁడు
రహిఁ జంద్రికూళీశ్వర ప్రసాదంబు
బహుళంబుగాఁ గల్గి భాసిల్లువాఁడు,
రమణకెక్కు- ప్రతాపరాముని కృపను
విమల భూమండలం బేలెడువాఁడు,
మఱి మహిషాసురమర్దని నెపుడు
గురుతర భక్తిచేఁ గులదైవముగను
మదిలోన భావించి మంచిపువ్వులను
ముదమొప్పఁ బూజించి ముదమందువాఁడు,
ధర్మమార్గము నీతి దప్పనివాఁడు,
ధర్మస్వరూపుఁడై తనరినవాఁడు,
ఇంచుబోణులకెల్ల నెలమితోడుతను
బంచబాణుని రీతిఁ బరఁగినవాఁడు,
తాలిమిగలవాఁడు దాక్షిణ్యశాలి,
మేలు తెల్సినవాఁడు, మేలైనవాఁడు.
ఇంతటి నెఱిదాత యింతటినేత,
ఇంతవదాన్యుండు నింతపుణ్యుండు
నింతటిమాన్యుండు నింతధన్యుండు

నింతటి మహీపాలుఁ డింతసుశీలుఁ
డింతటి యమరసిం హేందు)ఁడౌనృపతి
చెంత పాయకయుండు శివరాయమంతి)
ఎటులన్న హరిహరు లేకహూరీతి
నిట కన్క–మున్వాన్నె యేకహూరీతిఁ
గుసుమంబు వాసన గూడినరీతి
వెసఁ జంద)చంది)కల్ నెలసినరీతిఁ
బాలు నీరొక్క–ట్టై పరఁగినరీతి
మేలియద్దము నీడ మెలఁగినరీతిఁ
దనరు ప)తాపరుద)న్యపాలుచెంత
నొనర యుగంధరుఁ డొప్పినరీతి
సారంగధరుఁడను జనపతిచెంతఁ
గూరిమిని సుబుద్ధి కొమరొందురీతి
రమణకెక్క–న కృష్ణరాయలచెంత
విమలుఁడై యప్పాజి వెలసినరీతి
మహా–రాజు కరుణకు మఱి పాత్రు)డగుచు
విహితధర్మముచేత నెలసి శంభోజి
రాయని తనయుఁడై రాష్ట్రంబునందు
నాయతకీర్తిచే నమరినవాఁడు,
అమరిన సామదా నాద్యుపాయముల
క్రమము దెల్సినయట్టి ఘటనాపరుండు,

అల త్రియంబకమంత్రి కనుజుఁడౌవాఁడు,
కలిత నాగోజి శంకుల కగ్రిజుఁడు
ఎలమిమై నమరసిం హేందుని సభను
నలుగుకు మెచ్చంగ ననుబిలిపించి
యాచందితారార్క- మౌనట్లుగాను
భూచక్రిమెల్లను బొగడి మెచ్చఁగను
నవ్య శృంగారాభినవ రసభావ
భవ్యమై తగు గద్యపద్యాత్మకముగ
నలపారి జాతాపహరణంబు ముద్దు
గులుకు పల్కులచేతఁగొమకుమీఱఁగను
రచియింపు మనుచు నుల్లాసంబుగాను
ముచిర తాంబూల జాంబూనదాంబరము
లమరసిం హేందుచేనత్యాదరముగ
నమరఁగ నిప్పింప నతిముదంబునను
గవితా చమత్కార గరిమతోడుతను
వివరింతుఁ దత్కథావృత్తాంతమంత.

సీ॥ ఏనృపాలుని కీర్తి హీరహారతుషార
డిండీరదరముల డిందుపఱచు,

నేరాజు వికిమంబిల దుర్గిహోగిహో
దగిశాత్రివ రాణ్మహోగ్రిమణఁచు

నేవిభు నౌదార్యమిల నిర్జరాగమ
నైచికీ మణులను గోఁచఁజేయు
నేఘను సౌందర్యమెలమిఁ గంతుజయంత
నల వసంతాదుల నవ్వుచుండు
నతఁడు శ్రీపార్వతికి సాటియనఁగ నెలయు
చున్న యమునాంబికా గర్భశుక్తిముక్తి
కమనఁ జెలువొందుఁ జిక్కనియమరసింహ
రాజచంద్రున కెనయైనరాజుగలఁడే!

శ్లో. మిత్రిత్వాత్సతతం సమస్తజగతాం జైనాత్మకత్వాదపి
శ్రీరమ్యామరసింహ నామకహరేః సంప్రాప్యనేత్రీకృతిం
సత్పద్మానసతత్పరః కువలయాధ్యాస్వయంరాజతే
రాజశ్రీ శివరాయ ధీనరమణిర్విద్యాబ్ధిపారంగతః।

సీ. భానుమండలము స్వర్భానుపీడితమయ్యెఁ
దాంతమైభక్తుల స్వాంతమలికె
ఫలములు లేవాయెఁ దులసీవనంబున
నల విషభవమయ్యె నబ్జవనము
భక్తులపాలయ్యె వైకుంఠనగరంబు
పంకసంకరమయ్యెఁ బాలకడలి
వారిధినిమునిఁగె ద్వారకానగరంబు
గొల్లలనశమయ్యె గోకులంబు

అనుచు నవి రోసి యమరసింహావనీందు
నగరఁ బ్రత్యక్షమైనిల్చి నటనచేయు
బాలగోపాలమూర్తిపైఁ బారిజాత
హరణ నాటక మొనరింతు నవ్యతముగ.

సీ. శ్రీవెలసినయట్టి దేవకీవరగర్భ
కలశాబ్ధిచందురిఁడై చెలఁగువాఁడు
సొబగైన నందయశోదాదులకు నయ
నానందముగ నాటలాడువాఁడు
భవ్యతరాభీర భామినీమణులను
లీలసుఖాబ్ధిఁ దేలించువాఁడు
శ్రీవత్స కౌస్తుభాంచితవక్షభాగుఁడై
నలుభుజంబులచేత మెలఁగువాఁడు

గోపకులఁగూడి కేరిపులు మేపువాఁడు
వేణునాదవిశారదుఁడైనవాఁడు
డంబుమీఱిన పీతాంబరంబువాఁడు
కృష్ణదేవుఁడు మిమ్ము రక్షించుఁగాత!

వ. తదనంతరంబ నాటకసంగ్రహం బెటువలెను.

సీ. సమరాశనుఁడు పారిజాతసుమము దెచ్చి
యింపుతోఁ గృష్ణున కిచ్చుటయును
ఆకుసుమంబు శ్రీహరి రుక్మిణికొసంగ
ముదిత వేనలియందుముడుచుటయును

అది సత్యవిని యది నాకులపడి కుంది
తొడిబడి కృష్ణుని దూఱుటయును
హరి నారదునిగొని సురతరుదెప్పించి
యొగి సత్యముంగిట నునుచుటయును
ధాత్రీనీకథ పారిజాతాపహరణ
మాట గావున నదియెల్ల నాటకముగఁ
బూని రచియించినాఁడను బుధులు తప్పు
లెంచి చూడక సన్న మన్నించరయ్య.

క. శ్రీవిలసద్భోగసలకుల,
పావనమకరందబికుద, భావజభూపా !
శ్రీనితాంచితవీక్షణ,
సేవకరిపుభూస, యమరసింహమహీపా !

గీ. అనఘరింపును నీపేర సంకితముగఁ
బారిజాతాపహరణంబు బాగుమీఱ
నాటకముగాను రచియించినాఁడ వేడ్క-
నెలమినందునఁ బ్రీథమాంక మెట్టిదనిన.

వ. అని యిట్లు సేయందొడంగిన
పారిజాతాపహరణ నాటకారంభ సమయంబున
వినాయకుఁడు వచ్చేమార్గం బెవ్విధాన సంటేను.

సీ. పలుమాఱు బుసకొట్టు పాపజందెముతోడ
మొలకనవ్వుల గజముఖముతోడ
ఘనదానజల లసద్గండస్థలముతోడ
గురుతరంబగు నొంటికొమ్ముతోడ
వన్నెమీఱినయట్టి వక్రతుండముతోడ
గొప్పయౌ బ్రహ్మాండ కుక్షితోడ
పాశాంకుశములచేఁ బరఁగు చేతులతోడ
శ్రీకరంబగు చేటచెవులతోడ

ముంజిమొలనూలిగంటల మోఁతతోడ
దాసులనుబ్రోచు పాదపద్మములతోడ
మూషికారూఢుఁడగుచును ముదముతోడ
వచ్చె గణపతి తన భక్తవరులఁబ్రోవ!

వ॥ శంకరాభరణము॥ ఆవె॥

గణపతినచ్చెను జూడరె కనుగొని వరములువేఁడరె
ఫణియజ్ఞోపవీతము మెఱయుఁగఁ బాశాంకుశములు
కరములఁ బూనుక ॥గ॥

మోదకహస్తముతోడను ముంజిమొలనూలితోడను
మూదిరిలేని చంద్రఖండము మస్తకమునఁ దళతళ
యని మెఱయుఁగ ॥గ॥

ఁుంటిపంటి నెఱిదంట ఒనరఁగ దాననుకొంట
దంటతనంబుసఁ గొలిచినవారికిఁ దాఁ బ్రత్యక్షం
బౌనంట ॥గ॥
త్రిశిరగిరినిలయుని తనయుఁడు దేవతా సార్వభౌముండు
అసమానంబగు మూషికవాహనారూఢుండై వేడుక
మీఱఁగ ॥గ॥

వ. ఇట్లువచ్చిన గణపతిని స్తోత్రంబుచేసేమార్గం బెవ్విధాన
నం టేఁ.

ఉ॥ మధుకరవృతగండం మత్తమాతంగతుండం
జఠరనిబిడకాండం సాధుసంత్రాణశౌండం
పరిధృతశశిఖండం పాసవిచ్ఛేదచండం
పదనతసురకాండం భావయే నక్రతుండం॥

వ. మఱియు నెట్టివలెను.

చ॥ కరిముఖమున్ జతుర్భుజత గండమదంబును నేకదంతమున్
ముపవగు వక్రతుండమును మోదకహస్తము మందహాస
మున్
చికుమొల నూలిగంటలు విచిత్రపు రత్నవిభూషణంబులున్
శిరమునఁ జంద్రరేఖగల సిద్ధివినాయక! నీకు మ్రొక్కెదన్॥

వ. ఇట్లు వినాయకుఁడువచ్చినతదనంతరంబ కటికమువాఁడు
వచ్చేమార్గం బెవ్విధాననం టీను.

క. వింతలగు మాటలాడుచు
నెంతే నవ్వించుకొనుచు నెకసక్కెమునన్
గంతులు వైచుచుఁ గటికం
బంతట హరి సభకువచ్చె నతిమునమొనన్

మంగళవైశిక॥ చాపు॥

అల్లదె వచ్చెను-కటికము - అల్లదె
కొల్లకొల్లలుగ వింతమాటలాడుకొంట
మేలంట హాదంట దుముకుకొంట ॥అల్ల॥

పట్టెనామముఁబెట్టి పండ్లు వెళ్ళఁబెట్టి
పట్టుదుప్పటిగట్టి బాకుపట్టి
దిట్టముగా వెండికట్టిన బెత్తపుకట్టి చేతఁబట్టి
కడు వేడుకతోను ॥అల్ల॥

మిడిగుడ్లతో కోరమీసము లిట్టలట్టి
వడివేయుచును బరాబరిసేయుచు
ఎడవిడక పరాకు హెచ్చరికయనుచు
విడెము చొల్లుగార వికవికసవ్వుచు ॥అల్ల॥

త్రిశిర గిరీశ్వరుని చెలియైన గోపాల
దేవుని గుణములు వర్ణింపుచు
అసమానమైన శ్రీకృష్ణదేవుని సభ
సందడు మెచ్చఁగఁ జిందులు ద్రొక్కుచు ॥అల్ల॥

వ. ఇట్లు కంటికమువాఁడు వచ్చిన తదనంతరంబ దాష్టీకం
సంతులు వచ్చెడిమార్గం బెవ్విధాననంటే.

క. దుష్టాధికారధుర్యుఁడు
భ్రష్టాకాముండు సభికులను నవ్వించే
చేష్టలు గల్గినజాణఁడు
దాష్టికపండితుఁడు వచ్చెఁ దద్దయువేడ్కన్.

వ. తదనంతరంబ పార్వతీపరమేశ్వరులు వచ్చేమార్గం బెట్టు
వలెను.

క. నగజాసమేతుఁడగుచును
నగచాపుఁడు నృషభవాహనంబెక్కుక ప
న్నగరాజ హారములు మి
న్నగ నురమున మెఱయువచ్చె నతిముదమొదవన్.॥

వ॥కల్యాణి॥ చాపు॥

పార్వతీపరమేశ్వరులు వచ్చిరి_పరమహర్షమునను
ఉర్వీని అఖిలాండకోటిబ్రహ్మాండముల _ కుత్పత్తిస్థితి
లయకారకులైనట్టి ॥పా॥

నీలధవళవర్ణములతో చందికనంటి _ నిండు మంద
హాసములతో
ఫాలమునను మృగనాభితిలకపుంజములు _ పలుమాఱు
మెఱయఁగ నందివాహనమెక్కి ॥పా॥.

కీరకురంగహస్తములతో వేద-సారములైన రూపము
లతో। దసు
రాచు కనక సర్పకుండలములసియాడ-రత్నరుదాక్ష
హారము లురమునఁ గదల ॥పా॥

నవ్యాబ్జావతంసములతో।గరు-ణారసాంచిత కటాక్షము
లతో।
దివ్యపీతాంబర గజచర్మములుపూని-దేదీప్యమానహా
త్రిశిరగిరిని వెలయు ॥పా॥

వ. ఇట్లువచ్చిన పార్వతీ పరమేశ్వరులను దేవతాస్త్రీలు స్తోత్రంబు చేసిరఁట యెటులనగాను.

వృషభారూఢసాంబ - వేదాంతవేద్య సాంబ
చంద్రశేఖర సాంబ - శంభో శంకర సాంబ
నాగభూషణ సాంబ - నగచాపధర సాంబ
అంతకాంతక సాంబ - అమితపరాక్రమ సాంబ
త్రిశిర గిరీశ సాంబ - దేవాదిదేవ సాంబ॥

వ. అని మఱియు నేమనుచున్నారు.

పంతువరాళి॥ చాపు॥

దక్షహరణదక్ష ! రక్షమాం - శంకరా ॥దక్ష॥
యక్షరాజపక్ష ! సర్వ - లక్షణాంచి తోక్షవాహా -

మోక్షకరకటాక్ష ! సుధా - ధ్యక్ష ! దీనరక్షణా ॥ద॥
సంగరహిత! మంగళపదా ! మత్తమా - తంగ దనుజ
భంగ! భూరథ !

తుంగ - సర్వ - మంగళాంత - రంగ ధృతకు - రంగ
పురవి - భంగ మోహ,నాంగ దయా - పాంగనరభు-
జంగభూష ॥ద॥

కంజలోచ నాంజనేయ - (...) వినతపాద
కంజ, మానిపుంజగేయ !
కంజవైరి - కంజసఖ ధ - నంజియాక్ష - మంజుతరప।
తంజలిముఖ - రంజనేందర్ - కుంజరార్తిభంజనా॥దక్ష॥

పూతనా ద్యరాతి సాయకా - త్రినిరగిరి, ని
కేతనభవ! భూతనాయకా !
శీతలనన - నీతహృద - జ్ఞాతభక్త - జాతవిబుధ -
గీతజగ - త్రాత మాత్మ - భూత భర్గ ॥దక్ష॥

వ. ఇట్లు దేవతాస్త్రీలు స్తుతిచేసిన తదనంతరంబ పార్వతీ పరమేశ్వరులు పరస్పర వచనములాడిరఁట యెట్టువలెను.

పరుజు ॥ఆది॥

ఏలనను విడనాడేవే - ఓపార్వతి
ఆలాటివాఁడఁ గానే ॥
నామీఁద తప్పులెంచకే ఓపార్వతి
నన్ను నిరాకరించకే!

పరిశుద్ధుఁడని తెలియవే - ఓపార్వతి
సరసకు చేరరావె॥

పరిశుద్ధతలు తెలిసెరా - మునిపతులఁ
బట్టి నప్పుడె యీశ్వరా॥
దయవాఁడ నేనుగాదా - ఓపార్వతి,
అయిన నాతోనె వాదా॥

చాలు నీదయ తెలిసెరా - సృష్టిస్థితి
సంహార కర్తైనప్పుడే॥
శ్రీమంతుఁడని తెలియవే - ఓపార్వతి
చిత్తమున దయనిల్పవే।
శ్రీమంతుఁడని తెలిసెరా - బిక్షాటనము
చేసినప్పుడె యీశ్వరా॥

సొగసుకాఁడని తెలియవే - ఓపార్వతి,
చొక్కించి యేలుకోవే।
సొగసుకాఁడని తెలిసెరా - పెనుభామల,
సొమ్మ్మలుగఁ బూనినపుడె॥

గుణవంతుఁడని తెలియవే - ఓపార్వతి
కోపము సేయఁనేలె ।
నీదుగుణములు తెలిసెరా - త్రిశిరగిరీశ,
నిర్గుణుఁడై నప్పుడె॥

వ. ఇట్లు పార్వతీ పరమేశ్వరులు పరస్పరవచనంబులాడిన
యవనంతరంబ భోజకన్యక వచ్చెడి మార్గం బెవ్విధాననంటే.

క. అల భోజకన్యకామణి
తిలకము మెఱయుంగఁ గృష్ణదేవుని సభకున్ ।
గిలకల మంచముతోడను
చెలువలరఁగ వచ్చె సతి విచిత్రిమువిూాఱఁగాన్॥

పారాష్టి॥ చాపు॥

భోజకన్యక వచ్చెను, బొందుగఁ గృష్ణునిసభకు ।
ఈజగతిఁ దిశిరగిరీశ్వరుమాయ, లేమనవచ్చు ॥భో॥
బంగారు మయమైన, పట్టెమంచముమీఁదను ।
అంగనామణి పవ్వళించి, శృంగారముమీఱఁగాను ॥భో॥

తళుకైన నెమ్మోమునఁ, దిలకము ముద్దుగార ।
అలకు బంగరు సలాక, వలెను మెఱయుచును ॥భో॥

గుత్తంపు పైకలోపలి, గుబ్బచన్నులు మెఱయఁ ।
ముత్తైపు ముంగర కదల, ముద్దులొలుకు పలుకు
లతో ॥భో॥

వ. ఇట్లు వచ్చిన భోజకన్యకను మాధవి, నీ వెవ్వరని యడుగఁగా భోజకన్యక యేమనుచున్నది.

ద్వి. వినుమా మాధవీ, నామున్నృత్తాంతమంత
అనుపుగాఁ దెలిపెద నదియెట్టులనిన
లలిఁగంచు కోటయు రాగికోటయును
లలితమై తగిసట్టి రాతికోటయును
వెలయు నిత్తడికోట వెండికోటయును
ఎలమి బంగుకకోట యినుపకోటయును
గలయ జ్జయిని మహాకాళేశ్వరమున
నలువొందు పుటభేదనంబును నేలు
భోజుఁడు మాతండ్రి భువనంబులోన
రాజాధిరాజుల రాజనవెలయు;
నాతల్లియైన మానవతీలలామ
ఆతరిఁ దపమునేయంగ నీశ్వరుఁడు
ప్రత్యక్షమైనిల్చి ఫలమొక్కటీయ
నత్యంత ముదమున నదిభుజియించి
గర్భంబుధరియించి గలిగిన తనకు
దుర్భరంబైనట్టి దొడ్డకంబమున
నేడు మేడలుగట్టి యిలనందుఁబసిఁడి
తోడ రత్నంబులతోఁ జేసినట్టి
మంచాన నన్నించ మతిశతుర్రాజు
పంచినఁ దెమ్మనఁ బంతంబులాడి
మంచంబుతోఁ నన్ను మతికన్నగాఁడు

వంచనగావించి వసుధకుఁదెచ్చె
ఏమిసేయుదునింక! నెవ్వరుదిక్కు—!
ఈమహోవ్యసనంబు నెవరుదీరుతరుకు!
గిరులార! తరులార! ఖేచరులార!
నఖులార! నావీట ననుజేర్పరయ్య!

వ. అని మఱియు నేమనుచున్నది

ముఖారి॥

దాదినమ్మా దాదినమ్మా దాదినేచిన్న దాసనమ్మా!
మాదేవుఁడౌ త్రిశిరగిరీశు, మాయఁ లేమని తెలుపుదు
నమ్మా ॥దా॥

నాతండ్రిభోజరాజు నాపేరులీలావతి!
నాతల్లి మానవతి—నామగఁడు మోహనాంగుఁడు॥
కంచుకోట యినపకోట—కల్లుకోటయిత్తడికోట!
మంచివెండి పసిఁడికోట—మూనైనరాగికోట॥
ఏడుకోటలనడుమ—నేడుమేడలు గట్టించి
వేడుకైన మంచమున—నెలయఁగా నన్నుంచియుంప!
పగరాజు ననుదెమ్మని—పంపించఁగాఁబంతమాడి!
మగునలార, కన్నగాఁడు—మంచముతోఁ దెచ్చెనమ్మ!
ఏమిసేతు! నెవరుదిక్కు—ఎవ్వరితోనేఁదెలుపుము ॥దాది॥

వ॥ అనిమఱియు నేమనుచున్నది॥

ఘుంట॥

అక్కట నేనేమిసేతు_అరిమొలపెరిమొల పెరిగి
యిక్కడగండ్ల కిమ్మ్నాయెగా హాదైవమా
రాజరాజై వెలసిన _ భోజరాజు కూఁతురనై
ఈజాలి కిమ్మ్నాయెఁగా ॥హా।
ధాతవాసినయట్టి _ వాతకుఁ దప్పరాదు
ఈతటి నేనేమి సేతునే ॥హా॥
మాయదారి కన్నగాఁడు _ మంచముతోఁదెచ్చి నన్ను
ఈ యడవి పాలుచేసెఁగా ॥హా॥
నాసొగసు నాపాయము _ నాగుణము నారూపు పరి
హా సాస్పద మాయెనుగా ॥హా॥
పాపజాతి దైవమా, నా _ పట్ల నీకుదయ లేక
యీపాపము కట్టుకొంటివా ॥హా॥
పగరాజు మాటవిని _ పాపిష్ఠి కన్నగాఁడు
అగచాట్ల కిమ్మ్నాచేసెఁగా ॥హా॥
పిన్ననాఁడొక రాకొమరునకు _ పెండ్లిచేసి యిచ్చి
యుంటే
నిన్నిపాట్ల కిమ్మ్నాగాదుగా ॥హా॥
ఈయెడ శీఘ్రతిశిరగి _ రీశ్వరాజ్ఞ కేమందు నా
పాయము నన్నింతచేసెఁగా ॥హా॥

వ. అని యిట్లుతనలోఁ దా నెత చెంది కర్ణకరునిజూచి భోజ కన్యక యేమనుచున్నది.

ద్వి. ఓకర్ణకారుఁడ, ఓయన్న, విసర
యేకపూ కంబాన నేడుమేడలను
మంచి చప్పరకోళ్లు మంచాన నన్ను
నుంచియుండఁగ నీవుపొంచటు వచ్చి
పగరాజు మాటలే పాటించియెంచి
తెగువతో నన్నిట్లుఁ దే నాయమాటర !
ఆ పగరాజిచ్చు నంత కిమ్మనిగ
నేపుమీఱి ధనంబు నేనొసఁగెదను
నను నీవు మన్నించి నాతండ్రివద్ది
ననుజేర్చి మిగుల నున్నతకీర్తి గనుమి!

వ. అని యిట్లు కర్ణకునిఁజూచి భోజకన్యక పరితాపముఁ జెంది పలుకుచున్న యవసరంబున.

సీ. రాజరాజగు నొక రాజకుమాకుండు
ఆవనంబున వేఁటలాడియాడి
చతురంగ బలముల నారెకుఁ గూడుక
యట నొక్కకొలని చెంగటికిఁజేర
నాసమయంబున సబలయూర్తరవంబు
వినివచ్చి భోజకన్యనుచుఁ దెలిసి
కర్ణకునిబట్టి కడువేగబంధించి
భోజకన్యను దెచ్చి భోజరాజు

కిచ్చినంతనె యాతఁడు మెచ్చి తనకు
నిచ్చినంతనె పెండ్లాడి యింతిఁగూడి
యున్న తానందవారిధి నోలలాడి,
సుఖముగానుండె వైభవస్ఫురణతోడ

వ. ఇట్లు భోజకన్యక వచ్చిన తదనంతరంబ గొల్లభామవచ్చె
నట యెటువలెను।

క. అల్లదిగో భాషాసతి
గొల్లతవేషంబు దాల్చుకొని ద్వారకకున్
చల్లోచల్లోయనుచును
చల్లమ్మ్మచువచ్చె గోపసతులాననఁగన్।

మోహన ॥చా॥

గొల్లభామవచ్చెను వేడుకమీర ॥గొల్ల॥
గొల్లభామవచ్చె గులుకునడలతోను-అల్లత్రిశిరగిరి
హకుసఖుఁ బొగడుచు॥ ॥గొల్ల॥

మొలకనవ్వుమోము పుద్దుగారఁగాను-అలికమునఁ
దికుమణియమరఁగాను।
జిలుగుచీరలోన జిగియకా తొంపలకాంతి-వెలికిఁబర్వ
మంచికులుకు గుబ్బలుమెరయ ॥గొల్ల॥
చల్లోయమ్మచల్ల।

వ. ఇట్లువచ్చిన గొల్లభామనుజూచి మాధవినీవెవ్వరనియడుగగా గొల్లభామ యేమనుచున్నది.

ద్వి. మోమునఁ జిరునవ్వు మొలకలెత్తంగ
గోమైన చక్కని కొప్పసియూడ
పంజులకమ్మలు బాగుమీఱంగ
ముంజేతి కంకణమ్ములు ఘల్లుమనఁగ
తిరువణి తిరుచూర్ణదీప్తులు వెలుఁగఁ
బొలుపైన పాపటబొట్టసియూడ
బిగువైన చనుకట్టు పిక్కటిలంగ
అగణితంబైన యొడ్యాణంబు మెఱయఁ
బలుగజ్జెలందెలు పాదసరమ్ము
లలరుచుఁ బదమూల నలరెయిల్లంగ
చల్లచల్లోయని చల్లమ్ముకొనుచు
గొల్లభామిని వచ్చెఁ గోలాహలముగ
చల్లో॥ అయితే ఏకుండతోఁదెచ్చినావనఁగా

కే. చెలువగు బంగరుకలశము
సలలితముగఁబూని చల్లచల్లోయనుచున్
తొలకరి మెఱుపు తేఱంగున
వెలువడె నలగొల్లభామ నెలఁదులుపొగడన్॥

వ. అయితే తెరకీనలరావమ్మా పాలోయమ్మా
పాలోకొనరమ్మ చెలులార। ఆవు
పాలోకొనరమ్మ భాగుమీఱంగాను-బాళిగంగన్నట్టి
పసిబిడ్డలకు మీరు ॥పాలో॥
పెరుగో కొనరమ్మ చెలులార।
పెరుగు కొనరమ్మ పేర్మితోడ నరిమి
పెరిమగం గన్నట్టి బిడ్డలకును మీరు ॥పెరు॥
వెన్నో కొనరమ్మ చెలులార।
వెన్నో కొనరమ్మ వేడుకమీఱంగ -
మున్నగ నవరత్నములిచ్చి వెలంబెట్టి ॥వెన్నో॥
చల్లో కొనరమ్మ సఖులార।
చల్లో కొనరమ్మ అల్లతిరిగిరి -
వల్లభుని కర్పితమై వఱలుచున్నయట్టి ॥చల్లో॥

వ. అయితే రాగులకు జొన్నలకు నీచల్లపోసేవా అనంగా
గొల్లత యేమనుచున్నది.

ఆణిముత్యముల కడ్డెదుచల్ల - మాణిక్యములకు మా
నెఱు చల్ల
ముకువో నజ్రిములకు ముంతెడుచల్ల - దొరయుపచ్చ
లకు తూమెఱుచల్ల.

పొలుపొ పగడములకు పుడిసెడుచల్లె - తులలేని నై
దూర్యములకు దోసెడు చల్లె
సారగోమేధికములకుచారెడుచల్లె - మేపుతిశిరగిరీశ్వ
రుడు మెచ్చినచల్లె ॥చల్లో॥
ఇట్లే ఏయే దేశములలో చల్లమ్మినావనఁగా

ద్వి. మాళవ నేపాళ మగధకళింగ
గౌళ పాంచాల బంగాళకాశ్మీర
కరహాట వరహాట కర్ణాట లాట
కురు శక బాహ్లీక కోసలచోళ
ఘూర్జటక మత్స్యాంగ కుకుర సౌవీర
భోట కేరళ వంగ ముఖ్య దేశముల
చల్లమ్ముచును నేను సంచరింపుదును
ఎల్ల వృత్తాంతంబు లే నెఱుంగుదును

వ. అయితే నీపేరేమందురనఁగా

గీ. మహిని నాదుపేరు మఱొనీకుఁదెలిపెద
వినుము వేడ్క-మీఱు వివరముగను
రహిని బుట్టినింట రంగనాయకి యండ్రు
అత్తయింట మోహనాంగి యండ్రు

వ. అయితే నీకులవృత్తాంతమేమి? అని యడుగఁగా

చ్వా. మా కుల నృత్తాంత మంతయునీకు
నేకతంబునను నేనెఱిగింతు వినుము
గొల్లకులంబులు కూర్మి బండ్రించు
చెల్లుగా నీతోన జెప్పెదనిపుడు
పూఁతిగొల్లలు పంచి ముదితగొల్లలును
వేఁటకైతగు పెదవీటి గొల్లలును
ముదమొప్పఁగా బలుముష్టి గొల్లలును
నదుకుసేయని పాకనాటిగొల్లలును
కరిణిగొల్లలు హెచ్చు గంప గొల్లలును
నెతి నల్లగొల్లలు నేత్రిగొల్లలును
పకారిగొల్లలు నెట్టిగొల్లలును
సాకారులైన సజ్జనపు గొల్లలును
పని రెండుజాతులై పరఁగునందులను
ఎనలేనివారము ఎట్టిగొల్లలము
ముదమొప్ప ముక్కర మొదలైనసొమ్మ్ము
లదనషా మాజాతి సది యుంచదగదు.

వ. అయితే గొల్లారిపాపా ముక్కర మొదలైన సొమ్ములెవరో సంగిరనఁగా చెప్పెదను వినఁగదోయి భావనయ్యా - నాచల్లకు మెచ్చి యిచ్చిరి.

ఉ. ముక్కర శుకుర్రిడిచ్చె నయమొప్పగ గమ్మలు
సూక్ష్మిడిచ్చె పెం
పెక్కిన తారహారములు నేర్మిని ఁంచుకుడిచ్చె
సింహ్రిడున్
ఎక్కువయైనకంకణములిచ్చెను పాపటబొట్టుశంభుఁడున్
చక్కని సూక్ష్మచంద్రికను శాంపవయి చ్చెను నాపు
చల్లకున్

వ. ఆ వృత్తాంతం బన్నుఁడనిమ్ము, ఎట్టికులమైన నీకుల
మెక్కువేమి.

ద్వి. వామాక్షీ, రేపల్లెవాఁడతో మీ ము
తామరతంపరై తిరిగియుండుమీరు
మాకులంబునకు శ్రీ మధుసూపనుండు
శ్రీకృష్ణుఁడై పుట్టి చెనొనిండఁగ గనుక
పరమేశ్వరుఁడు గొల్వ, పరమేష్ఠి గొల్వ
సారిది ధర్మజుఁడు సప్తనుఁడును గొల్వ
అలచంద్రుఁడు గొల్వ, యముఁడు-ందు గొల్వ
అలకు గాముండగ్ని యమునుఁడును గొల్వ
నర నైఋతియు గొల్వ, పవనుఁడు గొల్వ
తిరమొప్పగావాయుదేవుఁడు గొల్వ
భువిఁ గుబేరుఁడు గొల్వ, ఋషుఁడును గొల్వ

ఆ రాహుకేతువు లాదిగా గొల్ల
లింపుర్రీడు గొల్ల, ఫణీంపుర్రిండు గొల్ల,
సాంద్రమైత్రగుపర్రిపంచంబెల్ల గొల్ల
కిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగ ముఖ్యులు పలుగొల్లవాసు.

వ. అయితే పరమేశ్వర బ్రహ్మ సూర్యాగ్నిజనులు గొల్ల
లైన కారణమేమనఁగా.

గీ. పరఁగు హరియైన కృష్ణుని బావగనుక
సతని నాభిని నుదయించు సుతుఁడు గనుక
సంజెయుందలి విష్ణుత్వ మొందెఁ గనుక
మఱియుఁ గృష్ణుని చెల్లెలి మగఁడు గనుక.

వ. అని మఱియు నేమనుచున్నది.

బ్రహ్మదేవుఁడు గొల్లోయమ్మ - ఓయమ్మలార
చంద్రదేవుఁడు గొల్లోయమ్మ - ఓయమ్మలార
ఇంద్రదేవుఁడు గొల్లోయమ్మ - ఓయమ్మలార
త్రిశిర గిరి నిలయుఁడు గొల్లోయమ్మ - ఓయమ్మలార.

వ. అయితే గొల్లవారి పాపా యింద్రచంద్రులు మొద
లైన ప్రపంచంబెల్ల గొల్లలైన కారణంబేమి.

మధ్య॥ చాపు॥

జగమెల్ల గొల్లాయెనే యీమాటుము-జ్జగమెల్ల
గొల్లాయెనే
జగమెల్ల త్రిశిరగిరీశ్వరు చెలికాఁడై తగినట్టి
కృష్ణస్వరూపము గనుక ॥జగ॥

స్థలములు వనసులు సకలగిరులునదులు- జలధులంత
ర్ధిక్కస్వర్గములు
సలుదిక్కు-లును నా, నాజీవరాసులు
అలదేవతలు మును, లతినిరూపముగనుక ॥జగ॥

వ. అనిన గొల్లభామను జూచి మాధవి అయితే నీ చల్ల
మహిమ వినిపింపుమనఁగా గొల్లత యేమనుచున్నది.

నాదరా॥ శ్రీరమ్యమైనట్టి చిక్కని చల్ల
స్వారస్యమైనట్టి చక్కని చల్ల
కూరిమిఁ గొనరమ్మ కొమ్మరైస చల్ల
భారతి గొన్నట్టి బాగైన చల్ల
శ్రీరమణి గొన్నట్టి చెలువైన చల్ల
పార్వతి గొన్నట్టి బాగైన చల్ల
వవ్వుచుఁ గొనరమ్మ నాచేతి చల్ల
ఇందాణి గొన్నట్టి హెచ్చైన చల్ల

నల్లావు పితికిన నయమైన చల్ల
తెల్లావు పితికిన తేనైన చల్ల
ఎఱ్ఱావు పితికిన హెచ్చైన చల్ల
త్రిశిరగిరీశు కర్పితమైన చల్ల॥

వ. చల్లో గొనరమ్మ సఖులార!
చల్లచల్లో గొనరమ్మ సఖులార॥
చిలుకలవలెఁ గల కలమని పలుకుచు ॥చల్లో॥
అబ్బురపుటుబ్బు గబ్బిసిబ్బెగపు గుబ్బలు గదల ॥చల్లో॥
అల్లిబిల్లిగాను మెల్ల మెల్ల యుల్లములరఁగ ॥చల్లో॥
ఎలమి త్రిశిరగిరి నిలయుని కర్పితపూ ॥చల్లో॥

వ. గొల్లారి పాపా నీ చల్లమహిమ్మ యేమి.

సీ. ఈచల్ల తాగిన నిలశేషుపథగల్లు
నీచల్ల తాగిన హెచ్చుబుద్ధి
ఈచల్ల తాగిన నినునితేజము కల్గు
నీచల్ల తాగిన నెనయు విద్య
ఈచల్ల తాగిన నిందిభోగముగల్గు
ఈచల్లచే వ్యాధు లెడలుచుండు
ఈచల్ల తాగిన హెచ్చును బలవృద్ధి
ఈచల్ల తాగిన నిమిడు సుఖము

నసుధ వృద్ధులకైనను వయసువచ్చు
నాయురారోగ్యసంపద లధికమౌను
పుత్రపౌత్రాభివృద్ధినిఁ బొందఁజేయు
దీని మహిమంబు లిట్లని తెలిసికొమ్ము.

వ. అయితే ఈచల్ల యెవరైనవుకొని యేమిఫలము పొంది
నారే గొల్లారి పాపా.

ద్వి. అల్ల యిందుఁడు కొని యమృతభోగి యయ్యె
చల్ల చందుఁడు కొని చల్లగా పరఁగె
భారతి కొని బ్రహ్మవాక్కున నెలసె
ఆ రతి గొని మగనటు బ్రదికించె
పార్వతి గొని తనపతిమేస వెలసె
ఊర్వి శ్రీ గొని హరియురమున వెలసె
కమలజుఁడు గొని సృష్టికర్తయై పరఁగె
రమణ శ్రీ హరి గొని రక్షకుండయ్యె.

వ. ఆగొల్లారి పాపా యింత మహిమ గలదా నీ చల్ల!
ఇంకా యెలాగుననే చల్లమహిమ చెప్పుమా.

శ్లో. ఏలా నాగర సంయుక్తం
కించి ల్లవణ మిశ్రితం।
జంబీర రస సంయుక్తం
తక్రం శక్రస్య దుర్లభం॥

వ. ఇంకా చెప్పేను వినగదో బాపనయ్యా.

శ్లో. హిమ కుంద శశిప్రభ శంఖ నిభం
పరిపక్వ కపిత్థ సుగంధయుతం ।
యువతీకర నిర్మథితం మథితం
పిబ హే సర్వాకుచి తాప హరం॥

వ. ఇంకా చెప్పేను వినగదో బాపనయ్యా.

క. తెల్లనయై పుల్లనయై
చల్లనయై సకలతాప శమనమై సమమై ।
పెల్లుగ మధురం బౌ నా
చల్లకు ముల్లోకములను సాటిం గలదే॥

వ. అయితే ఇంతకుచికరమైన నీచల్లపుడిసెడు పోసేవా అనగా చిలికి పోసేనోయీ ! బాపనయ్యా.

దధివామన మధుసూదన । కేశవ నారాయణ ।
[illegible]మోదర ।
వాసుదేవాచ్యుత వామన ప్రద్యుమ్న ।
త్రిశిర గిరీశ్వర మిత్ర దివ్యమోహనగాత్ర॥

వ. మరి న్నెటునలెను.

సురటి॥ పెరుగు చిలికెను జూడరె గొల్లభామామణి పెరుగు
కరమరుదుగ బంగరు గిన్నెలతో
సరి పెనఁగెడు కుచగిరులును కదలఁగ ॥పెరు॥
పంకజముఖి పాటలు పాడుచుఁ గర
కంకణములు ఘలు ఘల్లని మ్రోయఁగ ॥పెరు॥
కమ్మని వాసన ఘుమ్మని దిక్కులఁ
గమ్మఁగ దాటం కమ్మలు కదలఁగ ॥పెరు॥
కులికి త్రిశిరగిరి నిలయుని సఖుఁడగు
గోపాలున కర్పితమై చెలఁగిన ॥పెరు।

వ. ఇట్లు పెరుగు చిలికిన తదనంతరంబ గొల్లభామామణి చల్లమ్మెనఁట యెటువలెను.

కల్యాణి॥ ఆది॥
చల్ల గొనరె మీకు చల్ల గొనరె। కే
పల్లెలో నుండి తెచ్చితి భామలార యీచిక్కని ॥చ॥
తఱుచుగా రుచియైనచల్ల తాపము లెడలించుచల్ల
మెఱయ గోపాలుఁడు తాగి మిగిలినచల్ల
హరిహర బ్రహ్మేంద్రుల కర్పితమ్మైనట్టిచల్ల
పెరుగువలె నుండేచల్ల పేరైనగోవులచల్ల ॥చ॥
భాగతి పార్వతి లక్ష్మి బాళిమీఱఁ గొన్నచల్ల
కోరి నవరత్నములిచ్చి కొనఁదగినచల్ల

చారెడు గోరిన సకల శ్రమములు తొలగించుచల్ల
కూరిమి గొల్లవనితలు కూడిచిలికి నట్టిచల్ల ॥చ॥
రోగము లెడలించుచల్ల లోకప్రసిద్ధమైనచల్ల
మిగడ వాసనచేత మించినచల్ల
ఆగి యత్తమామలు నన్నమ్మిక రమ్మన్నచల్ల
బాగైన శ్రీ త్రిశిర గిరీశ్వరుడు మెచ్చెడగినచల్ల ॥వ॥

వ. ఇట్లు చల్లమ్మచు వచ్చిన గొల్లతను జూచి సుంకరి యేమనుచున్నాడు:

సుంక మియ్యకనె యుంటే పొంకమైన నీగుబ్బలు
ఇంకఁ బట్టక నేవిడుతునా-ఓగొల్లదానా!
పంకజాక్షి నీకు జడుతునా॥

గొల్లత వాక్యము :

గొల్లభామ యని లేక-గుబ్బలు పట్టేమనేవు
చెల్లబో నీకుమర్యాదా। ఓసుంకరీడ।
అల్ల పనికి సమయము లేదా॥
ముద్దుపెట్టేనంటె నీవు-దుద్దుబెట్టి జరిగేవేమి
సద్దుచేయక యిందురా వె। ఓగొల్లదానా।
పొద్దు పోయె మాటలాడవే॥
కిన్నర మీటుకొంటును-కేరిముద్దు బెట్టెనంటే
సన్నలు సైగలు సేతురా। ఓసుంకరీడ।
నన్ను చెనక కొట్టు వేతురా॥

కాసు నిచ్చేటందు కన-కాశము లేకయు నుంటే
ఆసదీర కాగిలింతునే। ఓగొల్లదానా।
నే సరసములు గావింతునే॥

మిట్టబావి గట్టుకింద-పొట్లు పంచెళ్లనడుమ
ఇట్లు కాగిలించమందురా। ఓసుంకరీడ।
చుట్లువారు చూడకుందురా॥

చెలువైన శ్రీ త్రిశిరగిరి-నిలయుని కర్పితముగ
కలిసి మెలసి కూడి యుందామె। ఓగొల్లదానా।
అలరతి సౌఖ్యము కందామె॥

చెలువైన శ్రీ త్రిశిరగిరి । నిలయుని కర్పితముగ
కలసియుందామని పలికేవు । ఓసుంకరీడ।
తెలిసె తెలిసె ఏల కులికేవు॥

వ. అంత సుంకరి సమీపమునకు రాగా గొల్లత యేమను చున్నది.

నాట॥ చాపు॥

సుంకరి వచ్చెగదే-అమ్మలార ॥సుంక॥
సుంకరి వచ్చె నేవంక పోయినగాని
కొంకు కొసరులేక బింకముతోడ పెద్ద ॥సుంక॥

కోపముత్తో వెట్టిచూపులు చూచుచు
నేపరాలు పెట్ట నాపైని దాడిగ ॥సుంక॥
అల్ల త్రిశిరగిరి-నల్లభుని కర్పితమా
చల్లమ్మనచ్చిన సమయము చూచుక ॥సుంక॥

వ. ఇట్లు సుంకరివచ్చి గొల్లభామను కొంగుపట్టి యాడ్వా
గా గొల్లత యేమనుచున్నది.

సీ. పలుమాకు నాకొంగు పట్టేవదేమిరా
మాయత్త వింటేను మాటవచ్చు
బటువు గుబ్బలు పట్ట వచ్చేవదేమిరా
మా మామ వింటేను మాటవచ్చు
నును చెక్కిలను గోట నొక్కేవదేమిరా
మావారు వింటేను మాటవచ్చు
బలవంతముగ నన్ను గలసేవదేమిరా
మగడు వింటే నింక మాటవచ్చు

మట్టు మరియాదతో నుండు ముట్టవలదు
అడ్డగించకు నీకు నాయాన వినుము
ఓరి సుంకరివాడ, నీ గారడములు
చాలు చాలును నానద్ద సాగవిపుడు.

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. కొసరి సుంకము తీసికొనవలెనే గాని
కొంగుఁ బట్టీడ్తురా కొంచెకాఁడ !
తప్పుమాటలచేతఁ దాఁకుమాఁకుగ నీవు
కూసేవదేమిరా కొంచెకాఁడ !
ఈసుద్ది నామగఁ డిపుడు వించే నిన్ను
కొంచానఁ బోనీఁడు కొంచెకాఁడ !
సుంకరివైతేని టంకంబు తీసుకో
కూఁతలు పెట్టకు కొంచెకాఁడ !

నీవు బెడరింపులకు నెల్ల నేనువెఱవ
దగ్గఱకి వచ్చియిటుసేయఁ దగదు నీకు
ఏల త్రుళ్ళేవు నీవదంబిపుడడంతు
చాలు నీజాణతనమెల్ల సాగదిచట.

వ. అంతట అత్తవచ్చుట.

వ. ఇట్లు గొల్లభామ వచ్చిన తదనంతరంబ ద్వారకాపుర వర్ణనం బెటువలెను.

ద్వి. పొలుపైన ద్వారకా పురభేదనంబు
అలకాపురంబన నతిశయిల్లుచును
కోటలు కొమ్మలు కొత్తళంబులును
మేటి యగడ్తలు మేలుమాళిగలు

ఉప్పరంబునకన్న నున్నతంబైన
గొప్ప యుప్పరిగలు గోపురంబులును
రాజసౌధంబులు, రాజవీధులును
భోజనశాలలు భువనేశ్వరములు
రథ గజ తురగముల్, రమణీయములగు
పృథులపతాకలు, పెంపొందినట్టి
పానీయశాలలు భాటకశాల
లూని యున్నతములౌ యుపనసంబులును
కనకరత్నచ్ఛటా ఖచిత కవాట
ఘనతర దేహళీ కలిత గేహాములు
నీలాల గొడిజలు నిలునుటద్దములు
చాలుగాఁ గలిగిన చంద్రకాంతంపు
శిలలచే సంతన చేసినయట్టి
పలు చందశాలలు, బాగైన జాతి
పగడాల కంబముల్, పసిహంపువులను
జిగిమించు పచ్చరా చిత్తరంబులును
పటికపుఁ దిన్నెలు పరిఢవిల్లఁగను
చటుల మాణిక్యపుఁ జవికెలు గలిగి
నిత్యోత్సవములచే నెగడు యాదవుల
యత్యంత కోలాహలంబులు గలిగి
గోగణంబుల నెల్లఁ గొమరొంది మిగుల
బాగుగా మేపు గోపాల బాలికలు
వసుస బ్రహ్మ క్షత్రి వైశ్యశూద్రులును

వరములై తగు సరోవరములు గలిగి
రంగు బంగరు బొమ్మలను ధిక్కరించు
నంగనా మణులతో నలరుచు మిగుల
చెలువైన యష్టలక్ష్మీ విలాసముగ
నలువొందు ద్వారకా నగరంబునందు.

వ. అట్టి ద్వారకాపురంబున కృష్ణమూర్తికొలువుకూటంబు నకు నచ్చెనటి యెటునలెను.

ద్వి. ఓర కొండెయును మయూర పించెమును
గీసు నామంబును కేలనంపును
నాసాగ్రమందున ననఘాక్తికమును
వాసవమణి నీలవర్ణ దేహమును
మునులైన చెవులను మొసలివాయెంట్లు
మెఱుగు జెక్కులపైని మేలమాడఁగను
తెలితామరలను ఎంతే ధిక్కరింపఁ
గలిగిన నిడువాలుఁ గన్నులతోను
ఆననాంచిత మందహాస చంద్రికలు
పూని నల్దిక్కులఁ బొలుపొందఁగాను
వదనారవింద సంపదలు పెంపొందల
నదనైన కేయూరహారముల్ కదల
దర చక్ర శార్ఙ్గ గదాదాయుధములు
కరపంకజమ్ములఁ గర మొప్పఁగాను

నవరత్నమయ భూషణముల దీధితులు
ప్రవిమలంబుగ నిండి పరిఢనిల్లగను
పసమించు పసిఁడిదుప్పటిచెంగు నేల
నొసపరి జీరాడ హొయ్యలు మీఱఁగను
దనరు మన్మథ మన్మథాకారుఁడగుచు
మొనసిన శృంగారమూర్తి తానగుచు
గోపవేషంబుతో గోపాల శౌరి
వైపునఁ గొలువుకు వచ్చె నంతటను.

ద॥ బిలావత్ ॥ ఆది॥

కృష్ణమూర్తి వెడలి నచ్చెనదిగొ-కీరవాణులార
చూడరె।
జిష్ణుఁడై నరిష్ణుఁడై పరిభవిష్ణుఁడైన శ్రీకృష్ణ దేవుఁడగు॥
ఓర కొండె పించెసు బయ్యార-
మొనర గీరు నామము కళలూర।
చారు కేయూర మంజీర హీర-
హారపంక్తులు దనరార ॥కృష్ణ॥

మొసలి యొంట్లు చెవుల ముద్దుగార-
మోము చంద్రబింబమును మీఱ।
పసిఁడి వలువ వలెవాటు జీర-
భామలకును మనసునఁ దమియూర ॥కృష్ణ॥

త్రిశిరగిరి నిలయుని చెలికాఁడు-
దేవకీ తనయుఁడైనవాఁడు।
కుశల మొసఁగు రాముని సెదోడు-
కోటిమన్మథాకృతిత్రోనేఁడు ॥కృష్ణ॥

వ. ఇట్లు వచ్చిన కృష్ణమూర్తి తెరవమఱుఁగున నుండి యే మనుచున్నాఁడు.

శ్లో. ఆశానిబద్ధ హృదయై ర్దృశ్యతే నాంతరాంతరం।
చందనస్వాయంపద్మకాశోపి కుముదే నిహితాశయః॥

శ్లో. మత్స్యాః కూర్మో వరాహశ్చ
నారసింహశ్చ వామనః।
రామో రామశ్చ రామశ్చ
బౌద్ధః కల్కీతి తే దశ॥

వ. అని పలికిన కృష్ణమూర్తిని జూచి మాధవి యేమను చున్నాఁడు.

సీ. ఎనరయా నీవు నీ వెచటనుందువు నీము
పేరేమి యూరేమి పేర్మితోడ
నీతల్లి పేరేమి నీతండ్రి పేరేమి
నీయన్న పేరేమి నేఁడు దెల్పు
నీకులగోత్రముల్ నిలువరంబుగ మాకుఁ
దెలియంగఁ బలుకుము దిట్టముగను

కడువేషధారివై గనుపట్టుచున్నావు
నల్లనైయున్నావు నయమునిమ్మాయి

గీ. ఓర కొండెయుఁ బించెంబు నొనరఁబూని
విటుఁడు గేస్తైనచందాన వెలసినావు
అట్లు గావున నీదు వృత్తాంతమంత
చెవులు విసఁగోరి యున్నవి చెప్పవలయు.

వ. అని యడిగిన మాధవుని జూచి కృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

ద్వి. వినర మాధవ, నీకు విశదంబుగాను
వినిపించెదను నాదు వృత్తాంతమెల్ల
మాతలిదండ్రులు మమత మీఱఁగను
ఆతఁడే బరిణయంబగు సమయమున
మామ కంసుఁడు రథంబప్పుడు గడప
నామెయిఁ బలికెను ఆకాశవాణి:
"శిష్టురాలైన నీచెల్లి దేవకికి
అష్టమ గర్భాన హరి జనియించి
చాణూర ముష్టిక సహితమై నీదు
ప్రాణముల్ చదియంగఁ బరిమార్చు నిన్ను."
అన విని కంసుఁ డత్యాగ్రహమ్మునను
తనతోడఁబుట్టువుఁ దాఁ జంపఁదలఁచె.

నాతఁడు మాతండ్రియతనిఁ బ్రార్థింప
మాత్రల్లి నాతఁడు మన్నించె నంత
వసుదేవ తనయుఁడై వసుధదేవకికి
నసమాన బలుఁడనై యవతరించితిని.
ప్రీతిగా దేవకీ వసుదేవు లెన్న
నాతలి దండ్రులు నాయన్న బలుఁడు.
నాపట్ట మహిషు లెన్నఁగ రుక్మిణియును
పైపైన సత్యయు వరజాంబవతియు
మొదలైన యెనమండ్రు ముదితలుగాక
ముదమొప్ప రాధ నామోహంపురాణి;
ఎఱుఁగవా మాధవా? యెఱుఁగవా నన్ను?
ధరలోనఁ గృష్ణావతారుండ నేను.

వ. అయితే నీభార్యలపేరు వివరింపవయ్యా.

ద్వి. మాటికి విను నాదుమగువలపేరు
మేలైన రుక్మిణి, మిన్నైన సత్య,
దంతియాలైన సుదంతియు నొకతె,
కాంతలలో మేటి కాళింది యొకతె,
భద్రేభయాలైన భద్రయు నొకతె.
మాద్రి లేనట్టి లక్ష్మణయును నొకతె,
మేలైన యల మిత్రవిందయు నొకతె,
బాళియుఁ గల్గు జాంబవతియు నొకతె,

పదియాఱు వేల గోపస్త్రీలు గలరు.
అదిగాక తనకు మోహము రాధమీఁద.

వ. ఆస్మత్తాంతం బట్లుండనిమ్మ. మత్స్యాద్యవతారంబులు
ఏమి నిమిత్తంబునఁ గావించితివి వివరింపవయ్యా.

ద్వి. అరయ నీవెఱుఁగవా ఆదిని నేను
ధరలోనఁ బదియవతారముల్ చేసి
మచ్చమై సోమకు మదమణంచితిని
అచ్చపుఁ గూర్మమై యదిమోచితిని
అల కిటియై హిరణ్యాక్షుఁ దుంచితిని
లలి నృహరినయి ప్రహ్లాదుఁ గాచితిని
వడుగునై బలిచక్రవర్తిచే మూఁడు
అడుగులు దానంబు నపుడు తీసితిని
భృగుపతై నృపతుల పేరడంచితిని
నగరామఁడగుచు రావణుని ద్రుంచితిని
హలియై ప్రలంబుని హతమొనర్చితిని
లలి బౌద్ధుఁడై బౌద్ధులను జయించితిని
యవనులకై కల్కి నగుటకు నెంచి
భువినెల్ల రక్షించి బొలుపొందువాఁడ
భువనత్రయంబును బోషించుటకును
అవతార మొందిన యట్టి కృష్ణుఁడను.

ఎసమండు సతులలో నిసువ్రతిమీఁద
ఘనతరంగగు ప్రేమ గల; దదిగాక
రాధను జూడక రహిఁ దాళలేను.
మాధవ, యీమర్మ మంతయు వినుము.

న. అయితే ఇంతసేపు తెరమఱుఁగున నున్నావు; ఈనల
రావయ్యా, అనగా కృష్ణమూర్తి రాధను తలంచుకొని యేఁ
మనుచున్నాఁడు.

ద. నా ఒయ్యారి రాధ నా చిన్నారి రాధ
ముద్దుల గుమ్మరాధ-చక్కఁని బొమ్మరాధ
చిలుకల కొలికి రాధ-మకునిపూ ములికిరాధ
రతి సురతాణిరాధ-వరశుకవాణి రాధ
కులుకు మిటారి రాధ-మకుని కటారి రాధ
మదనుని దంతి రాధ-వలపుల దొంతి రాధ.

వ. అని పలికి చెలిని జూచి మఱియు నేమనుచున్నాఁడు.

చ. వలపులదొంతి, బల్పలుకు వాటము నేర్చినమేలుబంతి, యా
చిలుకలకొల్కి, మన్మథునిచేఁ దనరారెడుపూవుములుక్కాం
తలకును మేటి, బంధములఁ దప్పకనన్ బెనఁగేవధూటియో
ధలకును యోధయై నెనసు దాఁచనిరాధనుదేర్కొగకుక్కనన్

ద్వి. చానల మేల్బంతి జాజిపూబంతి
నానెపకా గజయాన నవలతికూన
పరఁగు తేనియవాక పసిఁడిసలాక
మనువంపురెమ్మ కమ్మని ముద్దుగుమ్మ.
రమణులలో మేటి రతులఁ గిరీటి
సమము లేని వధూటి సద్గుణపేటి
కలికి చక్కనిజాణ కస్తురి వీణ
అలరువిల్తుకటారి యతివమిటారి
వెన్నెలలోఁదేట విరజాజితోఁట
చిన్నారిపొన్నారిచెలి హొంతకారి
రాధికామణిని నుల్లాసంబుమీఱి
నీథరలోన నే నెన్నఁడు చూతు!

ప॥ నవరోజు॥ ఆది॥

రాధనుగానరుగా చక్కనిరాధనుగానకుగా।
మాధవశ్రీమధు-సూదనయని మధు-రాధర మొసఁగిన-
న్నాదరించిన చక్కని ॥రాధ॥

మొలకనవ్వులది చిలుకకులుకులది-కలికి చూపులది
కన్నులది
కులుకుగుబ్బలది గొప్పపిఱుఁదులది
తొలకరి మెఱుపన చెలువనలరినఁదిది ॥రా॥

లలన బంగరుసలాకవంటిది—నలపుఁజూపులు కలిగినది।
తళుకుఁ జెక్కు—లది సలుచని మోవిని—
యలయంచల చెన్నడరిన నడలది ॥రా॥
పిడికిటి నడఁగిన నడుము గలిగినది—
నిడుదయైన కీర్జడగలది।
అడరి త్రిశిరగిరి జడదారికి సం—
గడి యనిపొగడుచుఁ గలిసిమెలసినది ॥రా॥

వ. మఱియు విరహాభరంబు సైపంజాలక యే మను
చున్నాఁడు.

సీ. పుస్నమచందు)నిఁ బొడగాంచినంతనే
తరుణి రాధికమోము తలఁపువచ్చు
కడఁగి బింబఫలంబు కనుఁగొన్నయంతనే
తరుణి రాధికమోవి తలఁపువచ్చు
కనకకుంభంబులు కనుగొన్నయంతనే
తరుణి రాధికచనుల్ తలఁపువచ్చు
కదళికా స్తంభముల్ కనుగొన్నయంతనే
తరుణి రాధికచొడల్ తలఁపువచ్చు
మొనసి యమునానదీతీరమునఁ జెలంగు
గుజ్జగొజ్జంగి పొదరింట్లఁ జొచ్చిచేరి
కూడియాడిన చక్కని కులుకులాడి
నెపుడు గనుఁగొందు! నాపెతలపెపుడు మీందు!

సౌరాష్ట్ర: రాధిక నెన్నఁడు కందురా
ఉల్లాసముగ నెపుడుందురా।
మనసునిచ్చేతి కటూరిరా- అది-
మగునలలోన మిటూరిరా।
సుదతి బంగరు సలాకరా- ఎంతో-
సొగసైన బలుతేనె వాకరా।
కొమ్మమరుని మత్తదంతిరా- ముద్దు
గుమ్మలలో మేలుబంతిరా।
రతులకెల్ల సురశాణిరా- ఆ
రాజవదన కీరవాణిరా।
చక్కని చిలుకల కొలికిరా- ఆర
జమ్మలు దెలిసిన కలికిరా।
ఎనలేని మహవంపు మొలరా- మిగులు
హెచ్చైన రతిచేతి చిలుకరా!
ఇంతి యెంతో నెఱజాణరా- భువి
నెనలేని కస్తూరి వీణరా।
పడఁతులలో నెఱయోధరా- నా
ప్రాణపదంబైన రాధరా।
కీరవాణి కనిదెలియురా- శ్రీశైల
గిరి నిలయుఁ సఖుఁడని కలియురా॥

మ. నిమిషంబాయుగమాయె, గన్నులగనకున్ నిద్రంచు
లేదాయెఁ, బా
యము వ్యర్థంబాయిపోయె, నెమ్మనికినిన్ హాయంచు
లేదాయె, న
న్న మొకింతైనను సైచదాయె, బాలుమింటన్ బండికల్
చిచ్చులై
రమణీ! తోఁచె; నికేమిసేతు! నిటకున్ రాధామణిన్
దేగదే!

మధ్యమావతి॥ ఆది॥

రాధామణిని జూపరమ్మా । నాజియ్యారి రాధామణిని
జూపరమ్మా॥
మాధవ యనుచు గుజ్జుమామిళ్ళనీడల-
మధురాధర మొసఁగి నన్నాదరించిన చక్కని ॥రా॥

మొలకప్రాయమునాఁడె చిలుకనలె మాటలాడి-
తిలకము దిద్ది వగలుచేసి। శృంగారరసమొలుక
పూయనలవేసి। ఓరఁజూపులఁదిలకించి। కనుసన్న చేసి
వద్దకి డాసి। కులుకు గుబ్బలతోమ్మొకుమ్ములాడి
వేడిన ॥రా॥

సొగసుకాఁడా నాచేఁ దగిలితివని పచ్చి।
వగలఁ గౌఁగిటఁ గదియఁ దచ్చి।
తనకుఁదగిన మగఁడు నీవేయని మెచ్చి।

ముసిముసి-నగవు నగుచుఁ దనయంతరంగ మిచ్చి-
విరహ తాపము- ఇఁకఁ దాళఁజాలనని-
యెంతో లాలించినట్టి ॥రా॥

అగ్గంపు బిళ్ళల కుద్దియనుచు ప్రేమ-
కొద్ది చెక్కులు ముద్దులాడి- వట్టి
సుద్దులఁ బొద్దు జరపవద్దనివేడి- త్రిశిరగిరీశు-
కుద్దినీవని కొనియాడి- రతులఁ గూడిన-
ముద్దుగుమ్మ నామోఁద మోడిచేసెంచున్నదో ॥రా॥

ద్వి॥ చానల॥

న. అని యిట్లు కృష్ణమూర్తి రాధామణిని దలంచి విరహ పడుచున్న సమయంబున రాధికామణి విరహభరాక్రాంతయై కృష్ణమూర్తిని దలంచుకొని వచ్చినటి యెట్టునలెను.

ద్వి. ఎనలేని విరహాన నేమితోఁచకను
ఘననిభశ్యాముఁడై కడఁగిన హరిని
వనములందును గొల్లవాడలయందు
నెనరుతో సురపొన్ననీడలయందు
నలుపు మీఱిన యమునా తీరమందు
పొలుపొందుచున్న పూఁబొదరిండ్లయందు
వెతకుచుఁ గానక వెతలఁ జెందుచును
అతి విరహంబున హరిహరీ యనుచు

నిట్టూర్పు లంతట నిగిడించుకొనుచుఁ
బట్టఁగూడనిపేమ బయలు పడంగ
సకల భూషణముల చాకచక్యములు
చిలికిగాఁ దనువునఁ జెన్నొందఁగాను
హాకృష్ణ! హాకృష్ణ! హాకృష్ణ! యనుచు
వాకొచ్చుచును రాధ వచ్చెనంతటను.

పంతువరాళి-

రాధికామణి వచ్చెను-హరిని వెతకుచు ॥రా॥
రాధికామణి వచ్చె వి-రాళినిలుపఁ బాలకను॥
మాధవుని దిక్కు-ల ము-న్మాటికిని వెతకుచును ॥రా॥
చిన్ననాఁడే బాసలిచ్చి-నన్నుగూడిన కృష్ణుని
ఎన్నఁడు కనుఁగొందునో యంటి-నామనోరథ
మేకీతి నెఱవేఱునేఁడంట-మదినెంచు కొంట ॥రా॥

వెన్నలబైటను ఇసుక-తిన్నెలను గలసిన్న
పన్నెకాఁడో త్రిశిరగిరి-వాసుసఖునిఁ జూడఁగోరి ॥రా॥

వ. ఇట్లు వచ్చిన రాధికామణి హరిని తలంచుకాని విరహభరంబున తెమలఁజాలక నుండి యేమనుచున్నది.

సీ. నాప్రాణనాథుండు నాతోడ మోవివిం
దెపు డొరగించునో యెట్లుగరావు
నారమణుఁడు వచ్చి నాతోనుసరసంబు
లెప్పు డొసరించునో యెట్లుగరావు

నావల్లభుఁడు వచ్చి ననుఁ గౌఁగిటనుజేర్చి
యెప్పుడు లాలించునో యెఱుఁగరాదు
నాకాంతుఁ డిటునచ్చి యేకాంతమునఁజేరి
యెప్పుడు నన్నేలునో యెఱుఁగరాదు

వాని జూడక నిమిషమైనాను నేను
మాసఁజాలను ఎట్టులైనఁగానివాని
పూని తోడ్కొని వచ్చి నాప్రాణములను
నిలుపఁ జేయు మీరు చెలులార! నేర్పుమీఱఁ.

వ. అని యిట్లు విరహ మొందిన రాధను జూచి మాధవి నీవెవ్వరని యడుగఁగా రాధ యేమనుచున్నది.

ద్వి. ఓసరసిజనేత్రి యోశుకవాణి
ఓసైకతశ్రోణి యోనీలవేణి
నీపేరు ఏమని నీనడిగితివి
నాపేరు డెలిపెద నయముగా వినుము
అందఱూ రేపల్లె కధిపతియైన
నందుండు మాయస్న నలినాయతాక్షు!
అతని పట్టపుదేవియైన యశోద
క్ష్మాతిలోన నదినెయై చెలఁగును దనకు
అలరు కృష్ణుండు మేసల్లుండు తనకు
నలినాక్షు వినుమింక నాపేరు రాధ.

కన్నెకృష్ణుండు చక్కని వాఁడటంచుఁ
జిన్నిపాయమునాఁడె చెట్టుఁ బట్టితిని
కావున వానిపైఁ గడుమోహమునను
వేవేగ కృష్ణుని వెదక వచ్చితిని.

వ. అయితే ఎంతసేపు తెరమఱుగున నున్నాన్ను. ఈనలకు రావమ్మా- రాధికామణీవచ్చెను. ఇట్లు తెరకీవలవచ్చి రాధికామణి విరహభరంబున కృష్ణమూర్తినిఁదలఁచుకొనియేమను చున్నది.

సీ. నీలోత్పలంబుల నెఱిఁజూచినంతనే
హరిదేహకాంతులే స్మరణవచ్చు
పుండరీకముల పోడ చూచినంతనే
హరినయనంబులే స్మరణవచ్చు
శుసచంద్రబింబంబు కనుఁగొన్నయంతనే
శౌరిముఖాబ్జమే స్మరణవచ్చు
మకరికా పత్రిముల్ మఱిచూచినంతనే
మకరకుండలములె స్మరణవచ్చు

వనుని వనమాలికయును శ్రీవత్సకౌస్తు
భములు కస్తూరితిలకంబు బర్హ్మాపించ
మతని రూపంబు నెంతసేపైనఁ జూడ
కెటుల నేరైతు! నింక నేనేమి సేతు!

వ. అని మఱియు నేమనుచున్నది.

ఆహారి॥ ఏలపరాకు చేసేరె చెలులార- గో-
పాలకృష్ణుని జూపరే చెలులార॥
ఎందువెతకినఁ గాననే చెలులార- గో-
విందు నెప్పుడుచూతు చెలులార॥
కుంజగృహమునఁ గలసి చెలులార- మనసు-
రంజన చేసినవాఁడె చెలులార॥
ఎక్కడఁ జూచినఁగాని చెలులార- వాని
చక్కఁదనమె కనిపించె చెలులార॥
వాని కొఁగిలించకనె చెలులార- విరహ-
మూన జాల నేమిసేతుఁ జెలులార॥
వానిమోవిపానకము చెలులార- పూని-
యూనక నేమానఁజాల చెలులార॥
మునుని విరిశరములకు చెలులారా- సన్న-
గురిచేసె నిఁకేమి సేతు చెలుఁగార॥
మలయ మారుతము వేడిచెలులార- ము-
మ్మాటికి సైపఁజాలనె చెలువార॥
త్రిశిర గిరీశ్వరుని సఖుఁడు చెలులార- తొంటి
తెఱఁగున గూడేదెన్నఁడె చెలులార॥

వ. అని మఱియు నేమనుచున్నది.

ఉ. చక్కని కృష్ణ రారయని సందిటసక్క గదియించి వానినక్క
జెక్కిలి నొక్కిముద్దులిడి చివ్వున మోవిసుధారసంబు పెం
పెక్కగగ్రోలి బల్సరసభేదములన్ మురళీవినోదుచేఁ
జిక్కి సుఖించుచున్నటికో చెల్లబో నెచ్చెలులార చెప్పరే!

పున్నాగవరాళి॥ ఆట॥

ఏమోయని యుంటి-నిన్నాళ్లవలెఁ గాదు-
ఎన్నెన్నొ నేర్చినాఁడే।
భామలార త్రిశిరగిరి-ధామఁడైన గో-
పాలకృష్ణుఁడు మును,పటివాఁడు గాడె ॥ఏమో॥
నామాట మీఱక-నడుచుకొన్న వాఁడు
నన్ను నిరాకరించెనే।
కామిని నాపొందు-కాసించినవాఁడు
కోమలాంగుల పొందు-గోరంగ నేర్చెనె ॥ఏమో॥
నను వినా యెరులను-కనులఁ జూడనివాఁడు
వనితలఁ జూడ సాగెనే।
ఎనలేని నాయిల్లు-నెడఁబాయనివాఁడు
ఇల్లిల్లును దూఱి-యేమేమొ చేసెనె ॥ఏమో॥
రహిమీఱఁగనన్ను-రతుల నెనసినవాఁడు
బహువల్లభుఁ డాయెనే।
బహువిధముల వీని-నడకలెంచి చూచితె
భారతకథలై-పలుమాఱు తోఁచెనే ॥ఏమో॥

వ. ఇట్లు విరహమొందిన రాధామణిని జూచి మాధవికృష్ణ మూర్తిని కనుపింపఁగాసంతుష్టాంతరంగయై నమస్కరించెసఁటయెట్లువలెను.

శ్లో. నమామి సంఘుల్ల సకోజనేత్రం
నమామి పూర్ణేందు సమానవక్త్రం।
నమామి లక్ష్మీమణీ కళత్రం
నమామి కృష్ణం నసుదేవపుత్రం॥

వ. ఇట్లు నమస్కరించిన రాధనుజూచి కృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

చ. కులుకు మిటారి గబ్బిచనుగుబ్బల మేలగుహారొంతకారి యు
య్యలపుల విల్తుచేఁ దనకు నాణెతరంబగుచిక్కటారి రా
చిలుకకు మిన్నగా మురుపుచిలెఁడు పల్కటకొయారి
నిన్ను నే
నెలమిని జూడఁగోరినది నేఁడుగదా ఫలియించె రాధికా!

వ. అని పలికిన కృష్ణమూర్తిని జూచి రాధ నిష్ఠురోక్తుల నేమనుచున్నది.

ఎరుక॥ఆది॥

రాధామణిరో నీమధు,రాధర మిమ్మనుచునో
మాధవా నీవునా,మనసు సోధించెవేరా॥

అందకాఁడా మోహము చెందినవానినలెనె
అందగించి దుద్దుపెట్టి-యాడేవేమిరా॥
మొగము ముందర నొకటి-మొగము వెన్క-నొక్కటి
మొగమాయకాఁడా నీ-ముచ్చువగలు దెలిసేరా॥
భామచేఁ జిక్కి-నావయసు - పాన్పుపాలుచేసితివి
యేమిరా నాపై నేరము-లిపుఁడు దెలుపరా॥
కిసలయ తల్పమునఁ గుంజ-గృహమున మునుపటివలె
కసిదీఱఁ గౌఁగిటఁగ్రుచ్చి - కలయ వేమిరా॥
త్రిశిరగిరిని వెలయు దేవు - నిసఖుఁడైతేనేమి
యసమాయక నీవు నన్ని-ట్లగడు చేతురా॥

వ. అనియనేక విధముల నిష్ఠురోక్తులు పలికిన రాధను బుజ్జగించి పరిరంభణముచేసి సంతుష్టాంతరంగుఁడైకృష్ణమూర్తి రాధను గూడి నటనముచేసెనఁట యెటులనఁగా.

ముఖారి॥

ఆడెనే కృష్ణుఁ డాడెనే!
ఆడెనే శ్రుతిగూడుక యేలలు పాడుచు శిఖముడి
వీడఁగ శ్రుతులు కొని యాడఁగ భక్తులు
గూడుక వరములు-వేడఁగ మిక్కిలి వేడుకతోన ॥ఆడె॥

నెట్టిన నడుమున గట్టిన బంగారు
దట్టి బిగియఁగాఁ గట్టుక ప్రేమ।

యుట్టిపడంగను దిట్టపురాధను
చెట్టిబట్టి పదఘట్టనతోను ॥ఆడె॥
సజ్జికముగ దన యజ్జను గట్టిన
గజ్జెలు ఘలుఘలు ఘల్లనిమ్రోయగ।
గుజ్జురూపమున ముజ్జగములుగల
జొజ్జగదలగ జగజెట్టిపుడు ॥ఆడె॥
డాసి త్రిశిరగిరి వాసుడు సత్యా
ల్లాసముచే సంధ్యాసమయంబున।
వాసుగ గౌరి సెబాసన నటనము
చేసిన రీతిని దాసులు పొగడ ॥ఆడె॥

వ. ఇట్లు కృష్ణమూర్తి రాధనుగూడి సంతుష్టాంతరంగుండై నటనంబు చేసి తదనంతరంబ రుక్మిణీదేవిని దలంచుకొని చెలికత్తెలఁ జూచి యేమనుచున్నాఁడు.

పంతువరాళి॥ ఆట॥ చా॥

రా రేచెలులార వేగము తోడి తేరే చెలులార।
ఆరుక్మిణి నిష్కా-రణముగను మో
మోరఁజేసుకొని మోఁకిచేసెనది ॥రా॥
మొనపంట నలదాని-మోవి గట్టిగ గొబ్బున
నొక్కితే నొవ్వఁబోయెనసి।
అనయము మదినెంచి-యహహాయన్నందుకా
నజాక్షినిఁ దలఁచె-ననియెంచుకొనెనేము ॥రా॥

చిగురువంటిమేను-చెలఁగి కౌఁగిట బిగిచు
కదిసి బిగియించితే కందునని।
యువిదరో మదినెంచి-యుస్సురన్నంచుకు
సవతిపై మోహమని-చలను చేసెనేమో ॥రా॥

నిన్నరే త్రిశిరగిరి-నిలయుని సఁడనై
వన్నెలాడిని గలసి-పరవశమై।
యున్నవేళనా-కన్నెను మదిఁదలఁచు
కొన్నాఁడని నాపై-కోపన లెంచెనేమో ॥రా॥

వ. అని యిట్లు చెలులనంచి పిలిపించఁగా పద్మిణీదేవివచ్చి
నటి యెటునలెను.

ద్వి. బంగారు గజ్జెలు పాదసరమ్ములు
లుంగరమ్ములు సండె లుచిత్తమైనట్టి
గిలుకు మట్టెలరనల్ గిలకొట్టఁగాను
పలుచని దంతపుఁ బానలుమెట్టి
పసిమి బవంతిరాపని హెమ్మచీర
మిసిమి కుచ్చెలచీర మిగాఁగాళ్ళఁజీర
ఘనమైన మొలనూలి గంటలమోఁత
నొనరు నెన్నడుమున నొడ్డాణ మమర
కరమున రత్నకంకణములు మెఱయ
సరసాంగదాది భూషణకాంతులలర

కులగిరులను బోలు కుచముల మీఁద
లలి నవరత్నహారము లసియాడ
రాణించు పైఠాణి రవిక ధరించి
పోణిపూ సంపెంగపువ్వును నవ్వు
ముక్కున ముత్యంపు ముక్కరపూని
చక్కని తాటంక చాకచక్యంబు
తళుకుఁ జెక్కులమీఁద తళతళలీన
కలువరేకులవంటి కన్నులయందుఁ
గాటుక తనరార, కంబుకంఠమున
మేటిభూషణములు మెఱసి పెంపొంద,
పున్నమచందుఁడు బోలు మోమునను
తిన్నగాఁ గస్తూరితిలక మింపెసఁగ,
పురణించు కెంపుల బుగడలు చెంప
సరములు వెలహెచ్చు చంద్రసూర్యులును
పతిలేని నజ్జాల పాపటబొట్టు
సతతంబు ఫాలదేశంబున మెఱయఁ,
గొప్పైన యరజారు కొప్పున విరులు
ఒప్పుగా ధరియించి హొయ్యలు మీఱఁగను,
పదునారు వన్నియ బంగారుబొమ్మ
ముదితలలో మేటి ముద్దులగుమ్మ
మంచివాసనగల మధువంపు మొలక

గాంచినపట్లు చక్కని రామచిలుక
చికుతప్రాయము గుల్కు చిలుకలకొలికి
మకునిచే విలసిల్లు మంచిపూములిక్క
కమలాయతాక్షి చక్కదనాలకుప్ప
రమణుని విరహావారాశికిఁ దెప్ప
బాగైన చక్కని భద్రేభయాన
నాగరికంబైన నవలతకూన
మెలఁకువఁ దొలకరి మెఱుపుచందమున
లలిమించు పసిఁడి సలాకయందమున
చేలాగు చెలులీయ శ్రీకృష్ణుకడకు
మేలిమితోడ రుక్మిణి వచ్చెనంత.

సావేరి॥ వెడలి వచ్చెనదిగో రుక్మిణిదేవి ॥వెడ॥

పిడికిట సడఁగు నెన్నడుము కుచభారమునకు
నడఁక గైదండలు వనితలొసఁగఁగాను ॥వెడ॥
తాటంకములకాంతి తళుకుఁ జెక్కులపైని
మాటికి నిగనిగ మనుచు మెఱయఁగాను
గాటంపుటందెలు ఘులుఘుల్లు మనిమ్రోయ
మేలైన తొలకరి మెఱుపుతీఁగోయనఁగ ॥వెడ॥
తలిరుబోఁడులు కైదండ లొసఁగ
నిరుగెలఁకులఁ జామరములు వీవఁగ

పలుమాఱు రతనంపుఁ బొవాలు మెట్టుక
చిలుకఁ జేతఁ బూని శృంగారముతోన ॥నెడ॥
జిలుఁగుఁ బసిండి చీరకుచ్చెలు వికాఁగాళ్ళఁజీర
మొలకనవ్వుమోమునఁ దిలకము మెఱయ
అలతిశిరగిరీశు చెలికాని పట్టంపు
నెలఁతయైన రుక్మిణీదేవి హోయలుగ ॥నెడ॥

వ. ఇట్లు నెడలివచ్చిన రుక్మిణీదేవి శ్రీకృష్ణమూర్తినితలంచు
కొని యేమని విచారపడుచున్నది.

సీ. పున్నమచందురుఁ బోలు మోమును జూచి
కమలంబులఁను గేరు కనులఁ జూచి
యతి మధురంబైన యధరబింబముఁ జూచి
త్రిళుక్కైన చెక్కుటద్దములఁ జూచి
వన్నె కెక్కు విశాల వక్షఃస్థలముఁ జూచి
పొలుపైన యెగుభుజంబులను జూచి
దివ్యమై తగినట్టి దేహకాంతులఁ జూచి
శతకోటి మన్మథాకృతిని జూచి
చంద్రికను మించు మందహాసంబుఁ జూచి
వలపు సొలపుల వెలయు చూపులను జూచి
నిండు మోహంబుఁ జెందితి నెలఁతలార!
రమణు నీఁకఁ దేరె రుక్మిణీరమణి నేను.

గీ. ప్రాణ నాయకుఁ డింటికి వచ్చుచనుచు
నెదు రెదుము చూచి సొలసితి నింతులార!
నిమిష మొక్కొక్క యుగమాయె నేమిసేతు!
తోయజాక్షుని నిఁకనైనఁ దోడితేరె.

శంకరాభరణము ॥చా॥

చెలువుని గనిపింపరె ఓ చిలుకలార, మీ
రలు వాఁడఁ గానరఁటె యో హంసలార।
దయితుఁడఁ గానరఁటే యో తరుణులార
ప్రియుని గానరఁ జేఁ వనప్రియములార।
గోవిందుని గానరఁటె కోమ్మలార, నా
దేవుఁడఁ గానరఁ టే యో తెఱవలార।
మగఁడఁ గానరఁ టే యో మగువలార, త్రిజ
గదీశ్వరు సఖుని దేరె రామలార॥

సీ. ఏయింతి నావిభు నెనయఁగా మదిఁగోరి
తనయింటిలోపల దాఁచుకొనెనో!
ఏరామ వాని యెయ్యారంబు గనుఁగొని
కౌఁగిట బిగియించి క్రమ్మరకొనెనో!
ఏకాంత వానితో నేకాంత మొనరించి
యెనరంగఁ దనశయ్య నుంచుకొనెనో!
ఏ మానినీమణి నామోహనాంగునిఁ
గ్రీడింపనెంచి దక్కించుకొనెనో!

కటకటా! నామ సొమ్మ్ము లేకాంతమైన
తలఁచి యూశించినంతనె దక్కునట్టివె!
ఏమిసేయుదు! విరహంబు నెట్లుసైతుఁ
దోడితేరమ్మ కృష్ణుని వేడుకలరఁ॥

వ. అని యిట్లు విరహమొందిన రుక్మిణీదేవినిజూచి మాధవి యేమనుచున్నాఁడు.

సీ. ఎవ్వరిదానవే యిపుడు నీపేరేమి
తేట తెల్లముగాను దెలుపనమ్మ
నీతల్లిదండ్రులు నెలఁతరో యెవ్వరు
తేట తెల్లముగాను దెలుపవమ్మ
నీయన్నదమ్ములు నీయెడ నెవ్వారు
తేటి తెల్లంబుగాఁ దెలుపనమ్మ
నీమగం డెవ్వాఁడు నెమ్మి నాతనిపేరు
తేట తెల్లమ్ముగాఁ దెలుపవమ్మ
యిచట నచ్చిన కారణం బేమి నీవు
ఎవరిఁ గనుఁగొన వచ్చినా విందువదన!
వెలఁది, యిదియెల్ల నీవు సవిస్తరముగఁ
దేట తెల్లముగాఁ బూని తెలుపనమ్మ॥

వ. అనిన రుక్మిణీదేవి యేమనుచున్నది.

న్వ. వినవె మాధవి, నాము వృత్తాంతమంత
ననుపుగా భీష్మకుండను దొడ్డరాజు
కరయ నేవురుపుత్ర; లంవగ్రిజుండు
వసుతో రుక్మియు; వారితోఁబుట్టి
పరఁగిన రుక్మిణీ భామైన తనకు
వసుడు కృష్ణుండు గావలెనంచుఁగోరి
మాతల్లిదండ్రులు మమతతో నుండ
నాతతి మాయన్న యాగ్రహం బంది
యిల శిశుపాలున కిత్తునఁటంచు
బలిమి సంకల్పింప, భయమంది నేను
హితుఁడైన విప్రునిఁ గృష్ణుని కడకు
నతివేగమునఁ బంప నతని వాక్యములు
హరి విని యిట నచ్చనంతలో నేను
వసుస గౌరీపూజ వాంఛతోఁ జేసి
సేవించు ఫలమున శ్రీహరి వచ్చి
యావేళ నన్ను దా నవదంబుపైని
నిడుకొని రాజుల యేపడఁ గించి
వడిమీఁద గొనిపోవ, నచ్చి మాయన్న
చనిమొన నెదిరింప, నతనిఁ గృష్ణుండు
కనలి విరూపునిఁ గావించి నన్ను

ద్వారకకును దెచ్చి తగరాజులెన్న
గారవంబు చెలంగ గల్యాణ మండె.
భామరో, రుక్మిణీభామ నాపేరు;
మామక వృత్తాంత మది యిది సుమ్ము.

వ. అనిన మాధని యేమనుచున్నది.

ఉ. చీరెలు దొంగిలించి కొని చిక్కులు తక్కులుఁజేసి జారుఁడై
చోరుఁడటంచుఁబేకుగని, సూటిగ నావ్రులుమేపి మామనున్
ఆరయ సంహరించి, మగనాఁడను బట్టినవాని భార్యవా?
సారెకు మేలు మేలు మది సంతసమందెను నీకుఁ మొక్కెదన్

వ. అని పలికి యింతసేపు తెఱమఱుంగున నున్నావ్రు ఈవల రానమ్మా యన్న నెడలివచ్చె. (పాత్రపవేశము) ఇట్లు వెడలి వచ్చి రుక్మిణీదేవి విరహభరాక్రాంతయై యేమను చున్నది.

సీ. ఏముద్దుగుమ్మ తానే ముద్దుపెట్టెనో
నాముద్దుసామి నన్ దలఁచఁడమ్మ,
వీయంగనామణి యేయంగ మొసఁగెనో
నాయంగ మంటఁగా డాయఁడమ్మ
ఏకామినీమణి యేకమై పెనఁగెనో
శ్రీకాంతుఁ డిటకును జేరఁడమ్మ
ఏమచ్చెకంటి తానేమచ్చు చల్లెనో
యామచ్చిటకును రాఁడాయెనమ్మ

ఏమిసేయుదు ! విరహంబు నెటులసైతు !
వలపు నిలుపంగ నీకనాకు వశముగాదు
ప్రాణపదమైన ముద్దుగోపాలు నిపుడు
తోడితేరమ్మ గ్రక్కున చేడెలార !

వ. అని.

ఘంట ॥చా॥

ఎంచు నెతకి చూతుఁ జిలుకా విరహా-
మెంతని సైరింతుఁ జిలుకా।
అందగాఁ డైనట్టి కందర్ప జనకుఁడే
మందయానచేతి మందులోఁ దగిలెనో ॥ఎంచు।

సారెకు నాముద్దు చిలుకా గోపాల
శౌరిని దోడ్తే నె చిలుకా।
మారుని చేతి ల కోరికోలలు మిథి
మీఱి యురముదూఱి పాఱెనేమిసేతు ॥ఎంచు॥

మలయ మారుతము చిల్లుకా బె
బ్బులి వలె దూలీని చిలుకా।
అల తుమ్మెదలు శారికలు కోకిలలు గూఢి
కలకల మనుచును గవిసె నేమి సేతు ॥ఎంచు॥

నామనసు తెలిసిన చిలుకా ప్రాణ
నాథుని నెదకనె చిలుకా।
రామ త్రిశిరగిరి ధాముని సఖుఁడైన
నాముద్దు గోపాల స్వామి రాకయున్నా ॥డెంచు।

వ. అని మఱియు నేమనుచున్నది.

వ. అని పలికి స్వామిసిజస్వరూపము తలఁచుకొని యేమను చున్నది.

సీ. పాదాగ్రమున గంగ బలుపొక్కిలిని బ్రహ్మ
యురమున శ్రీదేవి మకుఁడు మదిని
కమల గర్భాండ భాండములెల్లఁ గుక్షిని
బొలుపొందు వీపున భూమిదేవి
తలపైని జక్కని తులసీ మహాదేవి
చెన్నైన తల్పంబు చిలున యోఁడు
వరకేతనంబున బాగైన గరుడుండు
పలుగంధవాహను వాయుగణము

సూర్యచందురులు కన్నులు సురలు రోమ
గణము ఋషులెల్ల కాంతలు గానుగలిగి
చెలఁగు గోపాలమూర్తి యేచెలియయింట
నెలకొనున్నాఁడో తెలుపరే నెలఁతలార!

వ. అని యిట్లు విరహపడుచున్న సమయంబున స్వామి యెదుట వచ్చి నిలిచినట్లు భ్రమచెంది యేమనుచున్నది.

వ॥ పరజు ॥ఆది॥

పాలవంటి వయసు పాన్పు-పాలాయె నేమిసేతు నా -
బాళిదీర్ప వేమిరా గోపాలా।

ఆ లలనకే లోనై గోపాలా నీవు నన్నిట్లు-
జాలి బెట్టేది మేలా గోపాలా!
నినుబాసి తాళ జాల-గోపాల యిసుమంతైన
కనికరము నుంపవేర గోపాలా!
నీలమేఘశ్యామల గోపాలా శ్రీశైశిరగిరి
నిలయు సఖుడైన వేణు గోపాలా!!

వ. అని మత్రియు నేమనుచున్నది.

సీ. నాపయోధరచక్ర మేపునఁబట్టఁగా
ఘనచక్రధరుఁ డనుఖ్యాతి గలిగె
నాకంఠమునఁ జేయి నాఘుండు వేయఁగా
ఘనశంఖధరుఁ డనుఖ్యాతి గలిగె
నాదు మూగారంట నాయెదఁ బనళింప
ఘనశేషశాయను ఖ్యాతి గలిగె
నాతోన రతిక్రీడ నయమొప్పఁ జేయఁగా
ఘనపురుషోత్తమ ఖ్యాతి గలిగె
నిట్టి మర్మంబు తెలియక యింతి, నాపు
విభుఁడు ఎవ్వఁడైఁ గన్న వేసినాఁడొ
వెదకి కృష్ణుని దేకున్న విరహభరము
తాళఁ జాలను దోడ్తేరె తరుణులార!

వ. అని యిట్లనంగా భంగుర విషకీలి కీలాకరాళ భుజంగోప మాన తీక్ష్ణ బాణజాల సంకీర్ణ వక్షఃస్థలయైయున్న యనసరంబున మాధవి యేమనుచున్నాఁడు.

గీ. ఏలవెతఁజెందుచున్నాఁ నె యిగురుఁబోడి?
నందనందనుఁ డిప్పుడానందముగను
గొలువు గూర్చుండి యున్నాఁడు; కూర్మినతని
సరస గూర్చుండి ముచ్చటల్ సలుపవమ్మ.

వ. అనిరుక్మిణీదేవి యూసంద కందళ తరంగితాంతరంగయై విరహాభర సరిదధిప తరణ చతురతర తరణిప్రతీకాశ నిజరమణ విలోకన సంభూతానంద రసమరంద తుందిలనయనారవిందయై కృష్ణమూర్తికి నమస్కరించెనట యెట్టివలెను.

శ్లో. నమామి సంసారతమఃపతంగం
నమామి గోపీజన మోహనాంగం।
నమామి రాధారమణీ భుజంగం।
నమామి కృష్ణం కరుణాతరంగం ।

గీ. కేశవాప్రమేయ, కృష్ణ, చామోదర,
పంకజాక్ష, శౌరి, పద్మనాభ,
వాసుదేవ, దేవ, పరద, నారాయణా,
దైత్యహరణ, నీకు దండమయ్య.

వ. అని నమస్కరించి నిజవర్ణన కుతూహలాయత్తహృద యాకాశ విందుడైన గోవిందునింజూచి సంతుష్టాంతరంగయై యేమనుచున్నది.

ఎరుకల కాంభోజి ॥ఆది ॥

నేడుగా నాకోర్కె నీడేరే సామి
ఈడులేని త్రిశిరగి - కీశుచెలికాడైన
కోడె గాడాచక్రని -గోపాలకృష్ణ ॥నేడు ॥

నిన్ను బాసినది మొదలు-నిమిష కంటికిరాక
అన్నము సైచక - హాటకునిలేక।
ఉన్నవిషము డెలిసి - యుల్లమున దయయుంచి
నన్ను జేరదీసి - నయము చేసితివి గనుక ॥నేడు॥

వ. అనిపలికి రుక్మిణీదేవి సీలచేసుంబు కుజాంగలి మెఱుపు తెఱంగున హరిచెంగట సుఖాసీనయైన తదనంతరంబ అష్టమహిషుల చెలికత్తెలు వచ్చెడి మార్గం బెవ్విధాననంటే.

మోహన ॥ఆది॥

వచ్చి రష్టమహిషుల చెలికత్తెలు-వన్నెలు మీఱంగను ॥
హెచ్చగు త్రిశిరగి కీశుభుడైన - యిభరాజ వరదుని
సభకు వేవేగమె ॥వచ్చి।

కొప్పసందుతీసిన కుసుమవాసనలు-గుబులుకొనంగాను।
తేప్పవేయని వారిచెలుగోయసంబది
లీలలుచేయు గోపాలుని సభకును ॥వచ్చి॥

గుబ్బలపై నవరత్నహారములు గునిసియాడఁగాను।
గబ్బిగ పాద సరమ్ములందియలు ఘులుఘులుమనగాను
వేవేగమె ॥వచ్చి॥

తాటంకమ్ముల కాంతులు చెక్కులఁ దళతళలీనఁగను।
దీటులేని సయ్యాటలాడుచును
దేవ కీతనయుని సముఖమునకు ॥వచ్చి॥

వ. ఇట్లునచ్చిన చెలికత్తెలు కృష్ణమూర్తికి నమస్కరించి రఁట యెటునలెను.

శ్లో. నమామి దీనావనకామధేనుం।
నమామి భక్తార్తి తమిస్రభానుం।
నమామి విధ్వంసిత మత్తధేనుం
నమామి కృష్ణం నసుదేవ నూనుం॥

వ. తదనంతరంబ యష్టమహిషులు నచ్చెడిమార్గం బెవిధాననం లే.

కాపి ॥ఆది॥

అష్టమహిషులు నచ్చిరి కృష్ణునికడకు ॥అష్ట॥
సృష్టికర్తనుగన్న (శ్రీ) కృష్ణదేవుని సభకు ॥అష్ట॥
పలుచని దంతప్రభావలు మొల్కుక
వెలలేని భూషణావళుల ధరించి।
తొలకరి మెఱుపుల వలెనె మెఱయుచు
నెలమిఁ దిశిరగిని నిలయఁ సభుని చెంతకు॥ అష్ట।

వ. ఇట్లు వచ్చి నమస్కరించిన యష్టమహిషులం గూడి యానందభరితాంతరంగుఁడై కొలువున్న కృష్ణమూర్తిని జూచి మాధవి యేమని కొనియాడుచున్నాఁడు.

నమస్కారశ్లోకము.

శ్లో. గోపాలం యదునందనం సురగురుం గోవర్ధనోద్ధారకం
గోపస్త్రీ కుచకుంకుమాంకిత లసద్వ్యస్తార వక్షఃస్థలం।
గోబృందైరుపరి వేష్టితం మురహరం గోపాలకైస్సంవృతం
గోవిందం మదమత్తకంసహరణం ధ్యాయామిలక్ష్మీపతిం

వ. ఇట్లు వినుతించిన మాధవి వినుతింగొని పేకోలగంబునఁ గొలువున్న సమయంబున నాకస్మికంబుగా నారదమునీంద్రుఁడు వచ్చెనఁట యెటువలెను.

ఉ. ఫాలమునన్ ద్రిపుండ్రమును బాణితలంబున రుద్రవీణయున్
లాలితమైనయట్టి రుదురాకలపేరులు కంఠమందునున్
వ్రేలుజడల్ కమండలువు వేమఱుఫూని సురప్రసూనమున్
గేలనుగొంచు నారదుఁడు కృష్ణునిసద్దకు వచ్చె వేడుకన్.

మధ్య॥ ఆది॥ నారదమని వచ్చెను వేడుకమీఱి॥ నార॥
చేరి రుక్మిణితోడ శ్రీకృష్ణదేవుఁడు
ఆదరసి జూదము లాడుచునుండఁగ॥ నార॥

నెమ్మని మహాతియనే వీణ పూనుక
సమ్మతి సప్తస్వరమ్ములతో।
కమ్మని విలుతుని గన్నతండ్రిపైని గీ
తమ్ములఁ బాడుచుఁ దన్మయుఁడై సొక్కుచు॥ నార॥
భూతి రుద్రాక్షలు పొలుపు మీఱఁగాను
చేత జపమాలిక చెలఁగఁగను।
బ్రాతిగ శుద్ధ స్ఫటిక దేహముతోడ
ఖ్యాతి మీఱి నాకస్మికముగను॥ నార॥
జడలు ధరించుక సరసకమండలు
విడుకొని నటనము వెలయఁగను।
వడిగఁ ద్రిశిరగిరి పతిసఖునిచెంతకు
నడరి కృపారస మట పెదజల్లుచు॥ నార॥

వ. ఇట్లు వచ్చిన నారదమునీంద్రునిం గనుంగొని కృష్ణ మూర్తి యెమరొక్కని వచ్చి యంజలిచేసుక యేమను చున్నాఁడు.

గీ. అర్ఘ్యపాద్యంబు లాతిథ్య మధికభక్తి
నిత్తుఁ గైకొమ్ము మునివర్య, యిప్పు డాత్మ
యందమఁ గరుణించి రత్నసింహాసనమున
శుభము మీఱఁగ మీరు కూర్చుండరయ్య.

వ. అనిన నారదుం డేమనుచున్నాఁడు.

క. నంద యశోదా నందన,
బృందావనవాస, సుగుణబృంద, వరమణీ
సందోహ ఖచితపీఠము
నందున్ గూర్చుండవయ్య యతినయవిధాయున్.

వ. అనిన నికుపుకు నాసీనులైన తదనంతరంబ నారదమునీం
ద్రుని జూచి కృష్ణమూర్తి యేమనుచున్నాఁడు:

క. సురమునివర, మీ రిటకును
అుదెంచినమాత్రమునఁ గృతార్థుఁడ నైతిన్,
మఱి యితర చింతలేటికి
సరగున నాజన్మ మిపుడు సఫలం బయ్యెన్.

న. అనిన కృష్ణమూర్తిని జూచి నారదుం డేమని కొని
యాడుచున్నాఁడు.

చూ। శ్రీపువ్వసుదేవకుల కలశ జలనిధిచంద్రం।
సకల సద్గుణసాంద్రం। సరసిజభవనముఖ
సురనికర మకుట ఖచిత తరుణ తరణిశత
శతరుచి రుచిర మణిగణ ఘటిత చరణ కమలం।
అత్యంత విమలం। శ్రీవత్స కౌస్తుభ వనమాలికా
ద్యలంకృత విశాలవక్షఃస్థలం। కంసగజ కంఠీర
వాయమాణ భుజబలం। శంఖ చక్ర గదా
ద్యాయుధాలంకృత చతుర్భుజం।

వాహనీకృత ద్విజం । నిరుపమాన కృపారస
మకరంద బిందు సందోహ తుందిల నయనారవిందం।
ఆనత ముచుకుందం । ఇందీవరశ్యామల శరీర
సజల జలధరాంతర విలసమాన తటిత్సమాన
పీతాంబరాలంకృత కటిప్రదేశం।
భక్తజన సంరక్షణావేశం । లీలామానుషవేషం
నవనీత మృదుల భాషం । త్వా మాలోక్య మమజన్మ
సఫల మద్యైవాభూత్॥

శ్లో. సకల సురకిరీట ప్రత్న రత్న ప్రభాంచత్
పదకమల మరందీభూత గంగాప్రవాహం।
భుజబల జితకంసం చారుపించానతంసం
మధుర మధురభాషం భానయే గోపవేషం॥

వ. అని వినుతించి కుశలం బడిగెనఁట యెట్టువలెను.

ఉషాని॥ చాపు॥

శ్రీకరులైనట్టి మీకు మీసతులకు సేమమా శ్రీకృష్ణా।
ప్రాకటముగ బలభద్రాదులకును భద్రమా కృష్ణా॥
కోమలైనద్వారకా పురినిమీవారికిఁ గుశలమాకృష్ణా।
సమము లేనిమీదా సానుదాసులకు సౌఖ్యమాకృష్ణా
తొడిఁబడి మిముఁగన్న తలిదండ్రులకును సంతోషమా।
కృష్ణా॥

బడిబడి మీబంధు బలగమ్ములకును భవ్యమీకృష్ణా॥
కనులపండువుగాను నీమూర్తి గనుగొనఁగలిగె
శ్రీకృష్ణా।
వినవయ్య త్రిశిరగిరీశ్వరు చెలికాఁడై వెలయు
శ్రీకృష్ణా॥

వ. అని మఱియు నేమనుచున్నాఁడు.

క. లోకములోపలి మర్త్యుఁడ
వే ! కనుఁగొనుపట్లు నాదివిష్ణుఁడవీవే
గాకను వేఱే గలరా !
శ్రీకర, కరుణాలవాల శ్రీగోపాలా !

కల్యాణి॥ లోకములోని మర్త్యుఁడవా మనవి
చేకో మహానుభావ శ్రీకృష్ణదేవ॥ లో॥
యజ్ఞకర్తనీవె యజ్ఞభోక్తనీవె
యజ్ఞరూపము నీవేయను మర్మము
సుజ్ఞానులకుఁ దెలియును మానివినుత స
ర్వజ్ఞ పురుషోత్తమ స్వామి శ్రీకృష్ణా॥ లో॥
స్నానసంధ్యానుష్ఠాన జపతపోధ్యాసధారణాదు
లన్నియును
బూని మీకృతముగాని వేఱె గలదా।
దీనావన దేవదేవ శ్రీకృష్ణా॥ లో॥

నీవాదివిష్ణువు నీసతిరుక్మిణీ-
దేవి మహాలక్ష్మి త్రిశిరగిరి
దేవుని చెలికాఁడై తేజరిల్లిన నిన్ను
భావింపఁ బరతత్వము నీవె శ్రీకృష్ణా॥ లో॥

వ. అని కొనియాడి పారిజాతకుసుమం బొసంగఁ దలంచి యేమనుచున్నాఁడు.

చ. తిరముగ రాజుచెంతకును దేవునిచెంతకు నొజ్జచెంతకున్
వరుసఁగ రిక్తహస్తముల నచ్చుట ధర్మము గాదుగావునన్
ఉపతర పారిజాతసుమ మొక్కటి దెచ్చితి నీకుఁగాన్కఁగా
సరసత నీవ్మగైకొనుము సారెకు సజ్జన పారిజాతమా.

వ. అని పలికి నారదుం డొసంగిన కుసుమంబు గైకొని వినయ విస్మయ భరితాంతరంగుఁడై కృష్ణమూర్తి తనలోఁ దా నేమనుచున్నాఁడు.

ద్వి. నారదుం డిచ్చిన నందనోద్యాన
పారిజాత సుమంబు పరమాద్భుతంబు
ఇది రుక్మిణీసుణి కిచ్చినయంత
మదిలోన వెతఁజెందు మఱి సత్యభామ.
ఇది సత్యభామకు నిచ్చినయంత
మదిలోన రుక్మిణీమణి వెతఁజెందు.
కాన నీసుమము నీగరితలలోన
నే నెవ్వరికి నిత్తు నిలువరంబుగను.

వ. అని చింతించు హరి యంతరంగంబు దెలిసి నారదుఁ డేమనుచున్నాఁడు.

క. ఇందిరకుఁ గాక తక్కి-న
యిందుముఖుల కమరకుసుమమిది యోగ్యంబే,
ఇందీవరాక్షి రుక్మిణి
యిందిరగావునను నామె కిప్పింపవయా.

వ. అని పలికిన నియ్యకొని కృష్ణమూర్తి రుక్మిణీదేవిని జూచి యేమనుచున్నాఁడు.

దర్బాకు॥ ఆట॥

దివ్యసుమము లైకోవే రుక్మిణీ నీవు।
దివ్యసుమము పూనిదెచ్చె నీకుయోగ్యమని-
భవ్యుఁడౌ త్రిశిరగిరి పతికర్పిత మైన॥ దివ్య॥
కప్పుటొప్పు నెఱి కొప్పున నిప్పుడు
ఇప్పువు నీవు ధరించినను।
మెప్పైన యానీల మేఘము చాటున
నొప్పు చంద్రబింబమో యన్నట్లుండెను॥ దివ్య॥

వ. అని పలికి యొఁగిన పారిజాతసుమంబు ధరియించు కొని నీలమేఘము చెంగటి మెఱుంగు తెఱంగున హరిచెంత వెలుఁగుచున్న రుక్మిణీదేవిని జూచి కలహాశనుఁ డేమనుచున్నాఁడు:

ద్వి. వినవమ్మ వేల్పుల విరిమహీమంబు
లసఘుంబులైయుండు సదియెట్టులనిన
పౌలోమి సార్వతి పద్మజురాణి
యీలక్ష్మియును దాల్తు రది శిరంబునను.
నసులకు ధరియింప నలవియే కామ.
హరికి బహిఃపాణ మూటచే నీవు
ఇరవొందఁగా నొక యిందిరనగుట
ధరియింప యోగ్యవు తామరసాక్షి !
నీవు దాల్చుటచేత నీకుసుమంబు
పావనంబయ్యెను బరమ కల్యాణి !

వ. అని మఱియు నేమనుచున్నాఁడు:

క. వాడదు కందదు వాసస
వీడదు పక్వంబు చెడదు వినుపుప్పొడిచేఁ
గూడి మనోహరమై కొని
యాడఁ దగిన కుసుమరాజ మంబుజవదనా!

సీ. రమణి , నీపతి నీవు రతి సేయువేళల
ఘనతరోల్లాసంబు గలుగఁ జేయు
కడు రతిశ్రమచేతఁ బొడమిన చెమటలు
తొలఁగింప సురటియై మెలఁగుచుండు
నెలమి నేయేవేళ నేమికోరినఁగాని
యరసి యాయావేళ కది యొసంగు

కలనైనఁగాని నీచెలువుండు నీమాట
జవదాఁటకేయుండుఁ జంద్రినదన!

తరుణి, యీవిరి కొప్పునఁ దాల్చినంత
సవతులెల్లను నీపాదసరసిజముల
నాశ్రయింతురు సంశయమనుచు లేదు
దీనిమహిమంబు లిట్లని తెలిసికొనుము.

గీ. సత్యభామయంచు శౌరికిఁ బ్రియమంచు
భావమునను జాల బ్రేమసి యుంటి;
దివ్యకుసుమ మిపుడు దేవి, నీకొసఁగంగ
నీవె ముఖ్యమనుచు నేఁడు తెలిసె.

క. పతి తనకు వశ్యుఁ డనుచున్
బ్రతిదినము మదించు సత్యభామకుఁ జెలులీ
వితఁ మెటోఁగించినఁ జూచిన
ధృతి నదలి మనంబులోన దిగ్భ్రమఁ జెందు

క. అప్పువ్వు నీవు ముడిచిన
నొప్పుగ నొకవత్సరంబు నుండును నీదౌ
కొప్పున; నటుతరువాతను
దప్పక యలపారిజాత తరువునకగుచున్.

వ. అని పలికి కృష్ణమూర్తి యనుజ్ఞ వడసి నారదుం డా సత్యభామకును నీ సుమనస్కృత్తాంతం బంతయుఁ జెప్పి యంతర్ధానుండయ్యె. తదనంతరంబ.

మాలిని. సలిలనిధిగభీరా! శత్రుగర్వాపహారా!
సులలితగుణసాంద్రా! చోళభూమండలేంద్రా!
హాలధరనిభకీర్తీ! యంచితోదారమూర్తీ!
విలసదమరసింహా! విక్రమాటోపసింహా!

ఇది చోళసింహాసనాధ్యక్ష భోసలప్రతాపసింహా రాజ పూర్వపుణ్య పరిపాకస్వరూప యమునాంబికా గర్భ శుక్తి ముక్తికాయమానామరసింహ మండలాధీశ్వర నామాంకితం బైన మంత్రిమార్తాండ శివరాయమంత్రి కారితంబైన శ్రీమత్సు గంధి కుంతలేశ్వర కరుణాకటాక్షవీక్షణ సుధాసారసంజనిత చతుర్విధ కవితాసిర్వాహక శాండిల్యగోత్రపవిత్ర కవిరంగ యాత్యపుత్ర విద్వజ్జనవిధేయ మాతృభూతకవి నామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణ నాటకంబునందుఁ గృతిపతి నభివర్ణించుటయును, గణపతి వచ్చుటయును, దౌవారికుఁడు వచ్చుటయును, పార్వతీపరమేశ్వరులు వచ్చుటయును, భోజ కన్యకవచ్చుటయును, గొల్లభామవచ్చుటయును, కృష్ణమూర్తి వచ్చుటయును, రాధికామణి వచ్చుటయును, రుక్మిణీదేవి వచ్చుటయును, అష్టమహిషుల చెలికత్తెలు వచ్చుటయును, అష్టమహిషులు వచ్చుటయును, తదనంతరంబున నారదమునీం ద్రుఁడు వచ్చి కృష్ణమూర్తికిఁ బారిజాత కుసుమం బొసంగు టయు ననుకథలఁ జెలంగు నిది ప్రథమాంకము.

పారిజాతాపహరణము

ద్వితీయాంకము

శ్రీమత్పృథాపసింహా ధి
రామండల రమణ పుణ్యరమ్యాకారా,
రామాభిరామ, సుజన
క్షేమంకరశీల, యమరసింహనృపాలా!

గీ. అనధరింపుము నీపేర నంకితముగఁ
బారిజాతాపహరణంబు బాగుమీఱ
నాటకముగాను రచియించినాను వేడ్క-
నెలమి నందు ద్వితీయాంక మెట్టిదనిన.

వ. ఇట్లు నారదుం డంతర్ధానంబైన యనంతరంబ వాఁ
వారి సఖీజనులు తమతమ దేవేరులతోఁ నీవృత్తాంతం బెఱిఁ
గింప నష్టమహిషులుం జింత నొందిరఁట యెట్టివలెను.

చ. నెతలను జెండె లక్ష్మణయు, విన్నసయయ్యె సుదంతి,
భద్రికున్
ధృతిచెడె, మిత్రవిందకు మతిభ్రమ పుట్టెను, సూర్య
పుత్రికిన్

హీనమని లేదు, జాంబవతి కేమియుఁ దోఁచదు,
సత్యభామ వే
వితములు నాదునెచ్చెలియు వేగమె రాదని చింత
జేయుచున్.

వ. ఇట్లు చింతించి సత్యభామామణి కొలువుకూటంబునకు
వచ్చు మార్గం బెవ్విధానసంజే.

ద్వి. వారిలో సన్నెయు వాసియుఁ గలిగి
యారూఢి కెక్కిన యలసత్యభామ
కనకరత్నప్రభా ఖచితమై మిగులఁ
గనుపట్టుచున్న బంగరుమేడలోనఁ
బలుమాఱు చలునచప్పరములోపలను
జెలికత్తె లెల్లను జేరి కొల్వ్ఁగను
నవరత్నఖచితమైనట్టి భూషణము
లవిరళముగఁ దన యుంగంబునందు
నొనరంగ ధరియించి యుల్లాసముగసు
వనిత యొక్కతె వీణ వాయించఁగాను,
మరకత మణిమయమగు చామరంబు
లికువంకఁ దరుణులు ఎలమి వీవఁగను,
నామాంకితములుగా నవ్యగీతములు
కోమలాంగులు శ్రుతిగూడి పాడఁగను,

కపురంపుమడుపు లక్కొసముగా నొక్క-
చపలాక్షి నిండుముచ్చట నొసంగగను,
కొప్పిరి సురటులు ఘుమఘుమమనగ
నవ్వనజాతాక్షు లంది వీవగను,
ఒక్కొ గతి భేదానుసరణి తప్పకను
అప్సరలు నెదుర నాట్యమ్ము లాడగను
దివ్యసుగంధముల్ దివ్యమాల్యములు
దివ్యాంబరంబులు దెఱగొప్పబూని
మనువంపు మొలక యీమము రామచిలుక
యరుదైన గజయాన యలలతేకూన
యదనైన విరిదండ యపరంజికుండ
మదనుని చికటారి మంచిమిటారి
నలపుల సురతాణి నరకీరవాణి
కళ లులుక- నెఱిజాణ కస్తురి వీణ
సౌందర్యసరణి నేర్చి జవ్వాది బరణి
కుందనంపు సలాక కొందేనవాక
తళుకుటొయ్యారి సిద్ధా హొంతకారి
లలిత సద్గుణధామ లావణ్యసీమ
యల రతిదేవియో యనిన యందమున
మెలకువ దొలకరి మెఱుపు చందమున
నలరెడు వేడ్క-తో నలసత్యభామ
కొలువుకూటము కడకును నచ్చెనంత.

పాత్రప్రవేశము

వసంతము॥ అల్లదె వెడలివచ్చెను సత్యభామ॥ అల్ల॥
అల్లదె వెడలివచ్చెను కలహంస నడలతోను
ఉల్లమలరఁ జెలు లూడిగములు సేయఁగాను॥ అల్ల॥
పలుకులఁ దేనెలొలుక బాగౌముం జేతిచిలుక
కలకలమని పలుక కరుణ కనుఁగొనలఁ జిలుక॥ అల్ల॥
చెంగావి సరిగ చీర చుంగులు నేలజీర
శృంగారము దనరారఁ జెలియఁహొయలుమీఱ॥అల్ల॥
త్రిశిరగిరీశు చెలికాని తేఱిన వెలపెట్టిరాని
మిసిమిజీనికడాని మినుకు తొడవులఁబూని॥ అల్ల॥

వ. మఱియు నేటువలెను.

చూ॥ అహో ఖలు విధుబింబడంబర విడంబన
నిపుణ వదనవిలసిత దరహసిత చంద్రికా
ధురాంతర పర్యటన్నీనాయమాన కర్ణాంతాయత
లోచనా। నిఖిల కలుష విమోచనా। నిజకపోలముకుర
ప్రతిఫల దమృతలిత వనజహితశత శతద్రుచి
రుచిర మణి నికర ఖచిత తాటంకా। వినత జనతానన
నిశ్శంకా। ముఖారవింద మకరందబిందు సందోహస్వాద
నాగతేందిందిరాయమాణ ఘనాఘన నీల
ముఖావలంబితాలకా। అక్షీవిమల సుగుణజాలకా।
తనులతాంచత్ ఘలయుగళ విలసమాన కుచకలశ

పరిలిప్త కుంకుమ సంకుమద మృగమద పరిముఖ
పరిమళ ముముఘుమాయమాన నిఖిల దిగంతరా!
ఆభోగ భోగ నిరంతరా।చాముత్తర హీరహార కేయూర
మంజీర కటక కంకణాది సకల
భూషణాలంకృత సర్వాంగ సుందరీ। అఖిల జగదీశ్వరీ
లావణ్యాసీమా సత్యభామా నిజనికేతన స్వర్ణ
సౌధ వీధికాయాం అనర్ఘ్య దివ్యరత్న ఖచితసింహాసనే
సుఖాసీనా కృష్ణనామాంకిత పదాని గాయంతీ
అత్యంత విరహానాగర తరణిం శ్రీకృష్ణం మనసి
నిధాయ ధ్యాయంతీ నిజమనోగతం పరితాపం
ఉపకంఠ పరివేష్టిత సఖీజనాన్ ప్రతి ఉవాచ.

వ. ఇట్లు సౌధాగ్రంబునకు వచ్చి చెలులను జూచి సత్య
భామ యేమనుచున్నది.

క. రావే మసు చికటారీ
రావే ముద్దుల మిటారి రావె యెయ్యూరీ
రావే బలు చిన్నారీ
రావే నెఱజాణ లంతకారి రావే నారీ.

క. హరి చెంత లేక చిన్నం
బిరవొందదు; అతని వద్దకేగిన చెలి యీ
వసుకుం గృష్ణుని తోడ్కొ నీ
మజేరా దిక్కేమిసేతు మనవతులారా!

సీ. నాప్రాణనాథుండు నన్నుదలంచితే
ముక్కంటి కభిషేక మొనరఁజేతు
నామోహనాంగుండు ననుజెట్టఁబట్టితే
పరిమార్చి మర్పింతు భానునకును
నాచెలువుఁడు వచ్చి ననుముద్దుపెట్టితే
అంబ కఖండదీపంబు లిడుదు
నామనోహరుఁడు మిన్నఁగ నన్నుగూడితే
శనివార మొక్కప్రొద్దెనసియుందు
నిన్నివితముల దేవుళ్ళ కిపుడు ప్రొక్కి
తలఁచి వేఁడినచో నొక్కటైనమైనఁ
గోరిక లొసంగి కాపాడకుండునొక్కో
యేమి నేయుదు విరహంబు నెటులసైతు.

వ. అని మఱియు.

సీ. పడఁతిరో నాపతి పయనమయ్యెవేళ
దొడఁబడి యొకటైనఁ దమ్మరైరి
వెలఁదిరో, నావిభుఁ డిల్లు నెఱలిపోయేవేళ
నెలతుకలొడఁబట్టి నిలుసరైరి
కాంతరో, నాచెలువుఁడు గడపఁ దాఁటేవేళ
నించుఁబోఁడులు నడ్డగించరైరి
కలికిరో, నాప్రియుఁడు వాఁకిలిదాఁటిపోన్నచో
"హరి ! యెందుఁబోయెవ?" వనకపోయి

రెన్నటికిఁ గందు! నా వెత లెప్పుడు డిందు!
ప్రాణవిభుఁడందు వినుము నాపాణిమిందు
ఇందు కేమందు హరిని బాసెట్టులుందు
వనిత, యెన్నఁడు గల్గునో వాని పొందు!

అని.

బృందావన సా॥ ఆది॥

సఖీ సఖుని నన్ను గూర్పవే మకరకేతనునిభయము
దీర్పవే।
ముఖాముఖిగ శశిముఖిరమణుని సముఖానఁ జేర్చి
సుఖింప రమ్మని॥ సఖీ॥
రకంబుగను నన్ను బాసెనే దేవకీసుతుఁడు వింతచేసెనే।
యిఁకేమిసేతు నగకాని బలురాకకై- యెదురుచూచు
కొనుచు సొలసితి॥ సఖీ।
తలోదరికి వాఁడు దక్కనే చింతలోన నామనసు
చిక్కనే।
అంతలోన దానివలలోఁ దగిలి చెలులలోన రచ్చలకు
లోఁజేసెనిఁక॥ సఖీ॥
తరతరము తెలియఁడాయెనే విభుఁడురాని
దిన మేమి సేయనే।
హరిహరీ విను త్రిశిరగిరీశ్వరుని సఖుఁడురాక
నన్నిటు పరాకు చేసెనే॥ సఖీ॥

వ. నీ మగఁ డెటువంటివాఁడే యమ్మా. చెప్పెదనే అమ్మాయ్యా.

శ్లో. ఘనాళౌ మాయూరబర్హాం మృగమదతిలకం చారు లాలాటసస్థే
కర్ణద్వంద్వేచ తాళీదళ మతిమృదులం మౌక్తికం నాసికాయాం
హారోమండారమాలా పరిమళభరితః కౌస్తుభశ్చోపకంఠం
పాణౌ వేణుశ్చయస్య స్త్రీజయువతియుతః పాతు పీతాంబరోనః॥

వ. ఇటువంటివాఁడే అమ్మాయ్యా, మఱియు నెటువంటి వాఁడే అమ్మా.

సీ. మత్స్యమై జలధు లమి కలంచినవాఁడు
ఇల గూర్మమై కొండ నెత్తువాఁడు,
సూకరరూపమై క్ష్మోణి మోచినవాఁడు,
నరసింహుఁడై దైత్యు నణఁచువాఁడు,
వామనరూపమై బలిని వేఁడినవాఁడు
భృగుపతై నృపతులఁ దెగడువాఁడు,
రాముఁడై దశకంఠు రహిని గెల్చినవాఁడు
బలుఁడై పరిలంబని గెలుచువాఁడు,

నందు నింటను ఆనంద మందువాఁడు
బొద్దుల నడంచు బుద్ధుఁడై పరఁగువాఁడు
కలికి యాటకు మదిలోనఁ దలఁచువాఁడు
లీలఁ బదివేసములఁ దాల్చి మేలువాఁడు.

వ. ఇటువంటివాఁడే అమ్మ యమ్మా. మఱియు నెటువంటివాఁడే
అమ్మా. చెప్పెదనే అమ్మయ్యా.

సీ. పుట్టి పుట్టకమున్న భువి విష్ణురూపంబు
తలిదండ్రులకుఁ జూపి తనరువాఁడు
కన్నులు తెఱువకమున్నె యాపూతన
చనుఁబాలు తాఁగోలి చంపువాఁడు
నెలలు మూఁడైనంతనే శకటుని బట్టి
తనచిన్ని పదములఁ దన్నువాఁడు,
ఏఁడాది బిడ్డఁడై యెలమిఁ దృణావర్తుఁ
డను రక్కసుని మదంబణఁచువాఁడు

బకునిఁ గంసుని మత్తధేనుకునిఁ ద్రుంచి
మొలకపాఱియాన భూభార మొగినిదీర్చి
పార్థసారథి యనుచును వార్తకెక్కి-
సకల భువనంబు లేలెడు చక్రధరుఁడు.

వ. కుమ్మరివాఁడా ! అయితే వాని పే రేమమ్మా.
ఆ అమ్మయ్యా.

గీ. అనని నిల్లాండ్ర సభలలో నళుకు లేక
చెట్టఁబట్టిన విభుపేరు చెప్పరాదు;
అతని పేరేమటంచు నీవడుగరాదు;
దాన గుఱుతులు చెప్పెదఁ బూనివినుము.

వ. అయితే గుర్తులు వివరింపుమా.

శంకరాభరణము॥ చాపు॥

వానిపేరు చెప్పలేనే ఓవనితా గుఱుతు వివరించెదనే।
పూని త్రిశిరగిరి లోనవెలసిన యీ
శానునికిని ప్రాణ సఖుఁడైన చక్కనిll వానిll
శ్యామలవర్ణమువాఁడె తెల్ల, తామరకన్నులవాఁడె బల.
రామున కనుజుఁడై సోమని గెలుచు నె
మ్మోమువాఁడె మామ మాపై మెఱయువాఁడెllవానిll
పిల్లంగ్రోవి యూదువాఁడే నెమలి పింఛము సిగ
నమరువాఁడె।
అల్ల పాలు పెరుగు, చల్ల వెన్న నెయ్యి'
కొల్లలాడి గొల్ల, పిల్లలకిచ్చినవాఁడెll వానిll
మవ్వంపు నెమ్మోనివాఁడె పసిఁడి దువ్వటము
వలెవాటువాఁడె।
మువ్వురికిని ఆది మూలమై శేషునిపైఁ
బవ్వళించినట్టి పరమాత్ముఁడగువాఁడెll వానిll

నా. మఱియు నెట్టినంటివాఁడే యమ్మా. చెప్పెదనే అమ్మాయ్యా.

సీ. నీలమేఘసుకుడాలు డీలుగొల్పుఁగఁజాలు
మెఱుఁగైన నల్లని మేనువాఁడు
మకరకుండల చకచ్చకలీను చెక్కిళ్లు
గలవాఁడు చిఱునవ్వు లొలయువాఁడు
చక చక్రి శార్ఙ్గ గదాద్యాయుధములచేఁ
గొమరొందు కరముల నమకువాఁడు
శ్రీవత్స కౌస్తుభాంచిత వక్షుఁడగువాఁడు
నెమిలిపించెము మకాళి నిడినవాఁడు
తేల్లతామరలోయన నుల్లసిల్లు
కనులు గలవాఁడు మదనుని గన్నవాఁడు
మొలను బీతాంబరము దట్టి గలుగువాఁడు
వేణునాద విశారదుఁడైనవాఁడు.

ఇటునంటివాఁడే అమ్మాయ్యా, అయితే వాని తలిదం
డ్రిలు కులగోత్రములునిరింపుమా.

గౌళిపంతు॥ ఆది॥

దేవకి వానితల్లి వసుదేవుఁడు తండ్రి।
భావములర మేనమామ గావలెఁ గంసుఁడు॥ దే।
నందయశోదలు పెంచిన తల్లిదండ్రిలు- వాని
కందనైన రాధామణి యత్తగావలెను॥ దే॥

గొల్లకులము వానికులము గోపవేషము।
అలబలరాముఁడు వాని కన్నగావలెను॥ దే॥
పరఁగు శ్రీశిరగిరీశ్వరుఁడు బావగావలెను।
సారిదిఁ బ్రద్యుమ్నుఁడు వాని సుతుఁడుగావలెను॥ దే॥

వ. ఆవృత్తాంతం బట్లుండనిమ్మ నీవెవ్వరమ్మా. అయితే
చెప్పెదనే అమ్మయ్యా.

క. ధర సత్రాజిత్తునకున్
వరతనయను నేను సత్యభామనుపేరన్
బరఁగినదానను; ఇప్పుడు
ఎఱిఁగించెద నీకు నావృత్తాంతంబున్.

ద్వి. ధరణి మాతండ్రి సత్రాజిత్తునకును
దరణి యిచ్చిన శమంతకమణి యంత
హరి తన కిమ్మన్న నత్తఁడియ్య కింట
హకువుగాఁ బెట్టుండ నాప్రసేనుండు
అడవికిఁ గొంపోన నపుడు సింహంబు
వడి నాప్రసేనుని వధియించి మణిని
జవముగాఁ గొనిపోన జాంబవంతుండు
గవిసి సింహంబును ఖండించి మణిని
ఆతఁకిఁ గొనిపోయి యర్మిలి నున్న
కూఁతుని తొట్లకుఁ గొమరొప్పఁగట్టె.

అపుడు సత్యాజిత్తు డాత్మసోదరుఁడు
ఇపుడిట రాఁడాయె నేమొకో చెల్ల!
శ్రీకృష్ణుఁ డిది మాయచేసెఁ గాఁబోలు!
కాకున్న నొకులచేఁ గాదని యెంచె.
అంతఁ గృష్ణుఁడు నదియంతయుఁ దెలిసి
యెంతేని వెలువడి యిలఁబడి మిగుల
నడరి మృగేంద్రుని నట పొడగాంచి
తొడరి యా జాంబవంతుని గెల్వ నతఁడు
మణియును గన్యకామణి హరికీయ
మణి మాధవుఁడు తెచ్చి మాతండ్రికీయ
మాతండ్రి గుమతరమణియును నన్ను
ఖ్యాతిగాఁ గృష్ణున కర్పించె నంత,
భామలలో సత్యభామ నాపేరు,
మామక వృత్తాంత మది యిది సుమ్మి.

వ. అయితే నీయత్తమామలపేరు వివరింపుమమ్మా.

గాళిసంతు॥ ఆది॥

దేవకి మాయత్త నసుదేవ్రుఁడు మామ!
నీవి మీరగాను భావగానలెను బలభద్రుఁడు॥దే॥
తోరపు దేవతి నాదు తోడికోడండ్లు।
సారెకు రుక్మిణీదేవి సవతిగా లెను॥దే॥

చక్కని పద్మమ్ముఁడునా సవతికొమకుఁడు।
మక్కువమీఱి యోగ మాయ మాసదినె।। దే।।

తిరముగాను దనకు రతిదేవి కోడలు।
మఱి త్రిశిర గిరీశ్వరుని మఱఁది నావిభుఁడు।। దే।।

వ. అయితే ఆవృత్తాంతం బట్లుండనిమ్మా. కృష్ణమూర్తి నీకేమిగావలెనమ్మా? చెప్పవిన్నయ్యనే అమ్మయ్యా. గంపెఁడు సిగ్గులోఁ బిడికెఁడు సిగ్గు పోతేపోనీ చెప్పవమ్మా. అతఁడు నాయత్తకొడుకే అమ్మయ్యా. అతఁడు నాబావకు తమ్ముఁడే అమ్మయ్యా. అతఁడు నాబావకు మఱఁదికి సందువాఁడే అమ్మయ్యా. అతఁడు నాచెలికాఁడే అక్కయ్యా. అతఁడు నామామ కుమారుఁడే అమ్మయ్యా. అతఁడు నామగఁడే అమ్మయ్యా

వ. అయితే ఇంతసేపు తెరమఱుఁగున నున్నావు. ఈనలకు రానమ్మా.

ద. ఆనందభైరవి॥

నేతాళలేనే భామా। వాఁడేలరాఁడే భామా।
మదనసదనమున ముదమలరఁగఁ బద
నోదనఁగఁ జేసిన సదయునిఁ బాసి।। నే।।

ఎలమిఁ ద్రిశిరగిరి నిలయుని సఖుఁడగు
అఁగోపాలుఁడు చులుక చేసెనిఁక।। నే।।

సీ. సిగవాపు విరులతో జిటులుగందంబుతో
బూసిన బవ్వాది పూతతోడ
మోవిగాయంబుతో మొనగుబ్బపోటుతో
బసుపు దుప్పటి వల్లెవాటుతోడ
నిద్రకమబ్బుతో నిండుతెబ్బిబ్బుతో
నురమునఁ గుంకుమ కుచులతోడ
దొంతరవిడెముతోఁ దుదఁ జిక్కుసరులతో
మోమున లత్తుకముద్రతోడ
పీపునను దద్దులగు జడవేఁతోడఁ
గులుకుఁ జెక్కులపైఁ గోటిగుంపుతోడ
నరయ నావాఁకిటికి నచ్చినట్టిహారిని
ముదిత, రావద్దు పొమ్మని మోసపోతి.

న. అని మఱియు నేమనుచున్నది.

పున్నాగవరాళి॥ తాళఁ జాలనే యోయమ్మ॥
తాళఁజాలబాళితో గోపాలుఁడింద రాకయుంటే॥ తా॥
దానిమాయలకె లోనాయెనె నాపాలిటి దైవమెంతో
పగదాయెనె॥
మానవతి వానిమోవి పానకము లానక నే ॥తా!।
ఇంతి వానిమనసు విఱిచెనే శ్రీత్రిశిరగి-కేశసఖుము
నన్ను మఱచెనె। పంతమున వింతచేసి కంతు
బారివంతు చేసె।। తాళ॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. కటి తట విలసిత కనకదుకూలంబు
గరిమ విద్యుల్లత కరణిగాఁగ,
మకుళి సంశోభిత మాయూరపించంబు
ప్రకట బలారి చాపంబుగాఁగ
మోహనకర దివ్యమురళీనినాదంబు
డంబైన ఘనగర్జితంబుగాఁగ
కరుణాకటాక్షవీక్షణ సుధారసధార
లతులిత నిబిడ జలంబుగాఁగఁ,

దనరుచున్నట్టి కృష్ణాభిధాన మహిత.
నీలమేఘుంబు గోపికానికర నృత్త
కుచగిరులమీఁద విహరించుకొనుచు వేడ్క-
నెందు నసియింపుచున్నదో యెఱుఁగరమ్మ.

వ. అని మఱియు నేమనుచున్నది.

పున్నాగవరాళి॥ ఏమని తాళుదు నమ్మా।
ఓయమ్మలారా॥ ఏమ॥
ఏమని తాళుదు నన్నెడఁబాసి నావిభుఁడు.
ఎపతెయింటనో యున్నాఁడమ్మా- ఓయమ్మలార॥ఓ॥
మోడిచేసుకొన్నాఁడమ్మా ఓయమ్మలార।
మోడిచేసుకొన్నాఁడు మునుపటివలెఁ గాదు।

ముదిత మందు తలకెక్కినమ్మా!! ఓయమ్మ!!
తెఱువ నేనేమందునమ్మా అమ్మకచ్చెల్ల!
తెఱువ నేనేమందుఁ ద్రిశిరగిరీశసఖుఁడు
మఱచి యిందు రాకున్నాఁడమ్మా!! ఓయమ్మ!!

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. వగలాడి వేసినవలను జిక్కినవాఁడు
ఇటకురా నేర్చునా యింతులార!
పాపంబు చేసిన పాపాత్మురాలికి
దక్కునా యలవాఁడు తరుణులార!
హైనంబునకు నేమి దయతప్పియుండెనో
చలమున సాధించె సకియలార!
వానసఁ బనియేమి వనిత పెట్టినమందు
మాయచేసినదింత మగువలార!

ఇంత కెడమాయె విధివశంబేమిసేయ
మకుఁడనెడు బోయ యెదమాయ శరము లేయ
వేగ ననుడాయరాఁడాయె విభునిమాయ
లేమె తెలియంగ రాదాయెనేమిసేయ!

వ. అని యిట్లు సత్యభామ అత్యంత విరహతాపపీడితయై చెలులం జూచి యేమనుచున్నది.

చ. చెలి యిట కేలరాదు? హరిచెంతకు నేఁగెనో
యూరకున్నదో!
చెలువునితోడ నాదువెత చెప్పెనో! వాఁడు పరాకు
చేసెనో!
వలపెటు సైఁపనేర్తు! నలవామవిలోచన పెట్టు మందుచేఁ
బలుకదో! లేకయున్న నలభామిని గ్రక్కున రాక
యుండునే!

వ. మఱియు నేమనుచున్నది.

ఆనందభైరవి॥ ఆట।

ఏల రాదాయెనే యిందాఁకచెలి యేలరాదాయెనే।
ఈలాగురానందు కేమికారణమో గోపాలునినద్దకుఁ
బంచిన చెలియిప్పు॥ డేల॥
చెలువునినద్దకుఁ జెలిచేరదాయెనో- చెలి చెప్పినసుద్ది
చెవియొగ్గివినఁడో। తలిరుఁబోఁడి యిందుకు తచ్చన
చేసెనో- పొలఁతికో యీామర్మ మెలమిఁ దెలియ
లేదు॥ ఏ॥
శ్రీకుక్షిణికి నెఱచి హరిప్రేమదాఁచెనో
తీరని నాదెత్త తెలియకున్నాఁడో।
సారెకు నాచెలిని సడ్డసేయ లేదో!
సాగసాక్షిరో యీాజాడ తెలియ లేదు॥ఏ॥

గందడిలోఁ దెలుప జడిసి యూరకున్నదో।
కందర్ప జనకుఁడు కపట మెంచినాఁడో।
ఇంపటిలో త్రిశిరగి_రీశు నెచ్చెలియూ గో_
విందుని కడకేఁగు నెలఁది యీవనకు॥ ఏల॥

వ. అని యిట్లు పంచబాణ బాణపరంపరా సంఘట్టన సం
జాత మురంత నిరంతర చింతాభరాక్రాంత స్వాంతయై
చెంతనున్న మదమత్త దంతావళయానలతోఁ దాను
స్వప్నంబుగన్న వృత్తాంతం బెఱిఁగించెనఁట యెట్లు
వలెను.

ద్వి. తెఱవనరో నిన్న రాత్రి కలగన్న
తెఱఁగెల్ల నీకునేఁ దెలిపెద వినుము
విసులపానుపుమీఁద వేడుక మీఱ
సరవి నే నిదురించు సమయంబుసఁచు
నాపన్నినాథుఁడైనట్టి కృష్ణుండు
తా పరిసన్నత చెంది దగ్గఱ వచ్చి
నీసవతైనట్టి నెలఁత రుక్మిణికి
నాసుమ మిచ్చితి నని వెత చెంది
చిన్నపోవఁగనేల చిక్కఁగ నేల
నన్ను చూఱఁగనేల నలినాయతాక్షి !
ఆయిందఱిలోకంబునకు నైనఁ బోయి

యీయింద్రుని జంచి యీపారిజాత
వృక్షంబు పెటికించి వేగమె తెచ్చి
యీక్షణంబునను నీయింట నుంచెదను.
అని బుజ్జగించి చయ్యన కౌగిలించి
ననుజెక్కులను గోట నొక్కి ముద్దాడి
యరవింద సమమైన హస్తంబుచేత
మెఱుగు బంగరుచాయ మేనట్టి నిమిరి
కపురంబు మడుపు లక్కిఱిమీఱి నొసగి
యుపమతో రతికేళి నొగి నోలలాడి
నన్ను మెచ్చినయట్టి నాసాధ్యుని విభుని
గన్నులు చల్లగా గనునంతలోన
నిద్దుర మేల్కాంచి నెమ్మితో నామ
వద్ద నున్నట్టి గోపాలుని వెదకి
కానక నెత చెంది కడువిస్మయించి
పూని యిగటను మూలమూలల జూచి
యలసితి సొలసితి హా యేమిసేతు!
మెలతల యీయాశ్చర్య మేమందునమ్మ.

వ. అని మఱియు నేమనుచున్నది.

ఘంటll కలగంటినమ్మా అమ్మలారll కలll
కలగంటినమ్మా చక్కని కృష్ణదేవుడు।
కిలకిల నవ్వుచు వలుదగుబ్బలు పట్టి।
నెలవంకలనుంచి జిలుగునలువదూసి

కళలంటి సొక్కించి కలసిమెలసినట్లు॥ కల॥
మక్కువ మీఱగ దక్కించుకొని దక్కి
పక్క మచ్చిక చేసి పుక్కిటి విడె మాని।
చక్కని నునుతొడ రెక్కసద్దులు చేసి
చొక్కమైన కెంపు ముక్కర కిచ్చినయట్లు॥ కల॥
మచ్చికతోఁ జేరనచ్చి మాటికిఁ దమి
హెచ్చి యెన్నోభాస లిచ్చి మిక్కిలి పచ్చి।
పచ్చి వగల నీవె సచ్చితివని మెచ్చి
మెచ్చి కౌఁకిటఁ గదియు గుచ్చినట్లు నేను॥ కల॥
శ్రీమత్త్రిపురగిరి ధాముని చెలికాఁడు
రామ, నిన్నటి రేయి నామోఁద దయయుంచి
వేమాఱు సరసత మోము మోమునఁ జేర్చి
నామోవి పానకమ ప్రేమఁ గోరినయట్లు॥ కల॥

వ. సుస్వప్నంబు తెఱఁగెఱిఁగించి తదనంతరంబు మస్స్వ
ప్నంబు గన్న తెఱం గెఱిఁగించెనఁట యెట్లన్న.

సీ. మగువరో రుక్మిణీమణితోడఁ గృష్ణుండు
హంసతూలిక నూఁగులాడినట్లు
కలనైన నిను బాయఁగాఁ జాలసనుచును
జెలువుఁ డామెకు భాస చేసినట్లు

కాంతను గృష్ణుండు గౌఁగిటఁ గదియించి
సరససల్లాపముల్ సలిపినట్లు
రమణుని నేఁ బిల్వరాను పొమ్మనుచును
మించి నేను నిరాకరించినట్లు

పక్కమచ్చికను దానిపక్కఁ జేరి
చొక్కిచొక్కించి చక్కని చెక్కి నొక్కి
సవతితోడను రతికేళి సలిపినట్లు
నిన్నరాతిరి కలగంటి నేమిసేతు!

వ. అని యిట్లు సత్యభామామణి దుస్స్వప్నవృత్తాంతంబు చెలులతోఁ దెలుపుచున్న యవసరంబున నపశకునం బులు గనిపించినఁ జెలులతో నేమనుచున్నది.

కాంభోజి॥ ఆది॥

వలకన్నదరె నేమిసేతు ననితా ధూర్తగోపాలుఁడే।
జలజాక్షిని జూచి కనుసన్న చేసెనో।
దక్షిణభుజమదరెనే దక్షిణనాయకుని నాపైఁ
గక్షగట్టి యెనతె బిగియఁ గౌఁగిలించెనో॥
మాటికిఁ జెలియలతోన మాటాడ సైఁపనెన్నఁతెతో
మాటికి మనసిచ్చి విభుఁడు మాటలాడెనో।
ఏమె? నాదు తొడలదరె నిఁకేమిసేయఁగలదాన

రాడే మందయానను నొడపైనిడి ముద్దాడెనో॥
సారసాక్షి త్రిశిరగిరీశ్వరుని సఖుడైనకృష్ణుడు
ఆనుక్కిణి మాయలకే యట లోనాయెనో॥

వ. అని యిట్లుసశేకునన్నత్తాంతంబు చెలులతోఁ దెలుప చున్న యవసరంబునఁ గృష్ణమూర్తి వద్దకుఁ బోయినచెలికత్తె వచ్చెనఁట యెటునలెను.

తోడి॥ చెలికత్తె యదె వచ్చెను॥ చె॥
చెలువైన త్రిశిరగిరి నిలయుని సఖుఁడైన
శ్రీకృష్ణదేవుని చెంగటికిఁ బోయిన॥ చెలి॥
ఏమని యచటివార్త యిందీవరాక్షికి।
వేమఱు దెలిపెదనని వెఱచుకొనుచును।
మోమున చిన్నచేసుక ముదిత తడఁబాటుతోను
గోమలాంగైన సత్యభామామణివద్దకు॥ చెలి॥

వ. ఇట్లు వచ్చిన చెలికత్తె సత్యభామతో నేమనుచున్నది.

జుజావంతి॥

ఏమని వినరింతునె వానిగుణము లెంతని వర్ణింతునె।
ఆమునిముచ్చు మాయలఁ దగిలి కృష్ణుఁడు
ఏమేమొ కపటము లిపుడు నేర్చుకొన్నాఁడు॥ ఏమ॥
తచ్చన లొకచోట నెన్నఁడులేని దండస లొకచోట;
మచ్చకంటిరో తెల్లనివెల్ల పాలని
మది నెంచుకొంటివా మాయకాని వగలు॥ ఏ॥

చనవు రుక్మిణియందు నెంతో నంచనలెల్ల నీయందు।
మునుపటివలెఁగాదు నన్నని మగవారి
ముదితకో కలనైన నమ్మరాదు నే॥ నే॥
త్రిశిరగిరీశుసఖుఁ డింతవాఁడని తెలిసెనమ్మా నేఁడు।
వశముచేయఁ దలఁచి వద్దచేరినందుకు
అసమియ్యఁడాయె నీయన్యాయము గలదా॥ ఏ॥

వ. అని మఱియు నేమనుచున్నది.

ఉషాని॥ ఆట॥ చాపు॥

దివ్యకుసుమము నారదుఁ డత్యద్భుతముగాఁ దెచ్చె
నమ్మా।
భవ్యుఁడైన గోపాలునికేఁ గానుకగా నిచ్చెనమ్మా॥
వసుదేవతనయుఁడు రుక్మిణికా కుసుమ మొసఁగె
నమ్మా।
ఒసఁగిన యంతనె రుక్మిణి కొప్పున ముడిచె నమ్మా॥
సవతులు నీసేవకులని పలికి మని చనియె నమ్మా।
కువలయాక్షిరో యింతింతని తెలుపఁగూడదమ్మా॥
త్రిశిరగిరీశ్వరుని చెలికాని వంచన తెలిసెనమ్మా। దివ్య-
కుసుమము రుక్మిణి ముడిచి సంతోషానఁ గులికె
నమ్మా॥

వ. అని యిట్లు కృష్ణదేవునిసద్దకుఁ బంచిన చెలికత్తె వచ్చి యచ్చటి వృత్తాంతం బంతయు సవిస్తరముగాఁ గలయఁబలికిన పలుకులు ములుకులై తోఁపఁ గలఁకఁబాఱి కోపాటోపంబునఁ గనుబొమలుముడివడఁ జిఱిముడిపాటుతో వెడవెడఁ దలయూఁచి నాసాగ్రంబునఁ గరాంగుళి నిమకొని కనులఁగెంపుల గంసదలు బాలార్కఖణచ్ఛాయల ధిక్కరింప నుస్సురని నిట్టూర్పులు నిగుడించుచుఁ బెదవు లదర నింధనంబు గోలుపోయిన నిఱుపేదచందంబున దిక్కులు విదిక్కులు బ్రమసి చూచుచుఁ గొంతతడ విట్లుండి ధైర్యం బవలంబించి తెలివి తెచ్చుకొని "కటకట! నామనోవల్లభుండైన శ్రీకృష్ణదేవుండు ముసిముచ్చు మాటలం దగిలి మునియిచ్చిన కుసుమంబు ఘనతఁజేసి నన్నెంత లేదని యెంచక నాపనత్రియుగు రుక్మిణి కొసంగి యచ్చివ్వబువ్వ జడదారి యాడిన మాటలకు సమ్మోహించి తన్ను సడ్డసేయఁ"డని యత్తికోపంబున విరహతాపంబునఁ దలంచి తలంచి, పంచశరు మదమహాస్త్రి విడినడిన తెఱంగున మరుని బాణంబుకైవడి సత్యభాను కృష్ణమూర్తినద్దకు వచ్చి కోపావేశంబున నేమనుచున్నది.

మ. అకటా! నీవిటునంటినిన్నియుఁగలై యీనాఁటి మర్యాదలెం
చక నన్నింత పరాకుచేసి ముని ముచ్చైచినట్టి యీనారదుం
డొక పూవీయఁగ రుక్మిణీమణికినీవున్నిచ్చి యచ్చోట మ
చ్చికలున్ జేయుచు నన్ను వచ్చసలుచేసేవేమి గోపాలకా!

వ. అని పలికి రారా కృష్ణా యని చెట్టఁ బట్టఁగా రాఁక. భామా యని విలపించఁగా నప్పుడు సత్యభామ స్వామిని జూచి యేమనుచున్నది.

ద్వి. ఇంతటి కపటంబ దేమిరా నీకు !
వింత చేసెద వెంత పిలిచిన రావు,
ఏచెలి చెప్పెరా యీబుద్ధి నీకు !
ఏచాయ హితవుగా నేమి విన్నావు.
చెలువుఁడా ! నీకు నేఁ జేసిన మేలు
తలపఁగ నేరవై తాఁదోఁచెనేమొ !
అనినిక్కెల్లను జల్లనై న చందురుఁడు
జనరాండ్ర పాలిటి శత్రువైనట్లు
నీవు నన్నేఁచుట నీకింకఁ దగదు
నావద్దకును రార నాప్రాణనాథ !

వ. రారా కృష్ణా ! అనిన స్వామి కోపావేశుఁడై యేమను చున్నాఁడు.

సీ. మంతసంబునకు సుదంత నాకుఁడంగఁ
గ్రీడసేయుటకు రుక్మిణియు నుండ,
సతిప్రేమగల జాంబవతి చెంతనుండంగ
నందమై తగు మిత్రవిందయుండ

లాలించి తేల్చంచ లక్షణయుండంగ
భదగి పల్మాఱు పక్కఁ బాయకుండ
యోధయై గతిసేయు రాధ చెంగట నుండ
మందయానైన కాళింది యుండఁ

జెలఁగి సదియాకువేవురు చెలియలుండ
నీవునేపాటి దానవు నీపనెంత
కోపగించెవు, రుక్మిణి కోపకత్తె
చాలుఁ జాలును నీప్రేమ సత్యభామ.

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

ఉ. ఎక్కఁన రుక్మినొక్కరితె యేనొకతింతియ కానియెన్ను చోఁ
దక్కినవారు చిల్లరలు దానవమర్దన, వారితోఁ నన్నుఁ
మిక్కిలి నాటిసేయుచును మేలిమెఱుంగనివానిరీతి న
న్నెక్కువ మాటలాడెదవు; ఇంతలువిన్నను నిన్ననవ్వరే!

వ. అనిన స్వామి యేమనుచున్నాఁడు.

ఉ. చిల్లరలంచు వారలను జెప్పఁగ శక్యమె సత్యభామ, నీ
యుల్లమునందు నీవు బహుఉన్నతురాలనటంచు నందఱున్
చిల్లరలంచు నెంచెదవు! చెన్నుగ నాచెయి పట్టువారలున్
చిల్లరవార లౌదురొకొ! నిగ్గొకయించుక లేదె కోమలీ!

వ. అని యిట్లు నిరాకరించి స్వామిపలికినఁ బ్రియవాక్యం
బుల నేమనుచున్నది.

నీలాంబరి॥ ఆది॥

కోపమేల చేసేవురా గోపాలా విరహా
తాపమునైఁపఁ జాలర గోపాల।
పాపజాతి మరునిచేత గోపాల నన్ను
బట్టి యప్పగింపనలదు గోపాల।
నిన్ను బాసినది మొదలు గోపాల నా
కన్నులకు నిదురరాదు గోపాల।
వెన్నెల చిచ్చునకు మేను గోపాల మిగుల
సన్నమాయెఁ దాళఁజాల గోపాల।
త్రిశిరగిరీశు సఖుఁడైన గోపాల రతులఁ
దేలించి సన్నేలుకోర గోపాల॥

వ. రారా కృష్ణా! రానే భామా. అనిన సత్యభామ కోపాన నేమనుచున్నది.

సీ. మధురవాక్యము చూచి మదిభ్రమసితిఁగాని
కటకఁడు డీనని యెఱుఁగనైతి;
సగుణుఁ డంచని నిన్నుఁ జాల నమ్మితిఁగాని
నిర్గుణుండ వటంచు నెఱుఁగనైతి,
దయవాఁడ వంచును దలఁచియుంటినిగాని
యెంగిలి ముచ్చని యెఱుఁగనైతి,
సరసుండ వంచని సరసఁ జేరితిఁగాని
స్త్రీ ద్రోహివనుచును దెలియనైతి,

జార! చోరుఁడ! నీ యింద్రజాలమెల్ల!
జాలఁ దెలిసెను నీమదిఁ జల్లనాయె.
అమ్మ నేఁజెల్ల! మగవారి నమ్మవశమె!
యేల యింతపరాకు గోపాలకృష్ణ!

వ. రారా కృష్ణా! రానే భామా! అనినఁ బరస్పరమేమను చున్నారు.

ఘంట॥ ఆది॥

అతివలలో నను జౌకసేయవలదంటే గోపాలా।
గతమిడి దయగలవాఁడవునీవు గావుర గోపాల॥
దయగలవాఁడవు గానని పలుకఁగఁదగునె సత్యభామా।
నయ మొనరించక దయ గలుగునఁటే నాతి,
సత్యభామా।
గొల్లవాఁడ వీవేమెఱుఁగుదువిఁక కొమ్మల మరియాద
అల్లిబిల్లిగా నుండక నాతో సహారహమును వాదా॥
మగనిచెంత గర్వ్యాళితసంబే మగువకైనఁ దగునా।
తెగువతోడ మోమోటు లేక నను దెగనాడఁగఁదగునా।
రమ్మని పిలిచిన యంతటనే నేరము లెంచేవేరా।
యెమ్మెకాఁడ, త్రిశిరగిరీశ్వరు సఖ, యిఁకనైననురారా

వ. రారా కృష్ణా! రానే భామా! అని పలికె యదుకృష్ణుఁ డైనఁ గానక సత్యభామ తనగృహంబునకు మరలి వచ్చి చేకత్తెలం జూచి యేమనుచున్నది.

సీ. తెఱవ, నావిరెశయ్య దిగకయుండినవాఁడు
చెలునకు శుశ్రూషసేయఁ దొడఁగె;
రమణి, నాయాజ్ఞ మీఱకయె యుండినవాఁడు
కాంతకు జడఁబూలు కట్టసాఁగె
కలనైనఁ గాని నాగడప దాఁటనివాఁడు
ఉవిద వాఁకిలిఁ గాచి యుండఁదొడఁగె
పడఁతి నాయురమునైఁ బవ్వళించినవాఁడు
లేమ చెంతను సంచరింపఁదొడఁగె

ఉపచరించిన నాపుణ్యమఁ గపటమెంచి
ముదితచేయు తిరస్కారమునకుఁ జిక్కి,
దాని భిగువేడ ! తానేడ ! తలఁచిచూడ
గొల్లబుద్ధికి నేమంచుఁ గొమ్మలార !

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. వనములో సంచారమొనరించు వానికి
మేలైన బంగారు మేడగల్గెఁ
బసులకాపరియైన బలుగొల్లవానికి
నెలలేని భూషణావళులు గలిగె,
వఱి దొంగిలించుచుఁ దిరుగాడువానికి
నెల్లలోకంబులు నేలఁ గలిగె
నడవి తోటను గట్టునడి యున్నవానికి
హంసతూలిక నూఁగులాడఁ గలిగె

నన్ను బెండ్లాడినది మొద లిన్నిభోగ
భాగ్యములు గల్గు నెంచక సమవు లేక
మఱచి యలకుక్మిణీమణీ మాయఁదగిలి
రాకను బరాకుచేసెఁగా రమణులార!

వ. అని మఱియు నేమనుచున్నది.

ఘంట॥ ఏమిసేతు నెల్లనైతు నీమోహమేనెల్లు
రామరామ రామ యింతచలమా। (శ్రీ)శిరగిరి-
ధామున కిందున శలమా॥

దిట్టముగఁ జిన్ననాఁడె చెట్టిఁబట్టి మెడను బొట్టు
గట్టి పెండ్లాడినది మఱిచెనో। ఓయమ్మలారా
రట్టడి సేయఁగఁ దలఁచెనో॥

నీకైన నాకనులఁ గొనగోట, జూ మివగలుచేసి
కాటుక చిద్దినది మఱిచెనో। ఓయమ్మలార
బోటి యెనతె మనసు విఱిచెనో॥

ఉదుమపైన గబ్బిగుబ్బల నదిమి చిదిమి గోకులుంచి
కదిసి పట్టినది మఱిచెనో। ఓయమ్మలార
మదను పాలు సేయఁ దలఁచెనో॥

నేను నిన్ను మాసనని తేనెమోవి పానకము
లాని రుచిమూచినది మఱిచెనో। ఓయమ్మలార
దాని బోళ్ళసలకే వెఱిచెనో॥

తక్కులచొక్కులన్నునక్కునఁజేరిచిచెక్కిలి
నొక్కిముద్దాడినదిమఱిచెనో। ఓయమ్మలార
చిక్కులఁబెట్టుగఁదలఁచెనో॥
మదనుసదనముసంటిసదనుచేసిరతికేళిని
మొదలుగలసినదిమఱిచెనో। ఓయమ్మలార
మదనతియాజ్ఞలోనిలిచెనో॥

వ. అనిమఱియునేమనుచున్నది.

శ్లో. మోహాంభోనిధితారణాయసుదృఢాంకృష్ణాభిధా
నాంతరీం
తాంసంగృహ్యాకర్ణితాంచకుమేప్రాణప్రియే
హేసఖి.
ఏతస్మిన్ప్రకటీకుసుమ్యసమయేకౌశల్యమత్యాదరాత్
ఇత్థంత్వంనకరోషిచేన్మమమతినోప్రాణాఃకథంతిష్ఠతి॥

సీ. కాంతుండునాసోయగముచూచునేగాని
యితరంబుఁజూడఁడేయింతులార!
రమణుండునామందిరమునకుండునెకాని
పోకగిండ్లకేఁగఁడేపొలఁతులార!
పతినాదుపక్కను భాయకుండునుగాని
యన్యులఁడాయఁడేకన్యలార!
చెలువుండునాతోనజెలిమిసేయునుగాసి
పరులకునమ్మిఁడెపడఁతులార!

ఇట్టి పాణిగ్రహ్యకుండు నియ్యెడఁ బరాకు
చేసి యెడఁ బాసి విరహవారాశిఁ ద్రోసి
యిది వఱకు రాకయున్నవాఁ డేమినేతు
నయ్యయో! యింతయన్యాయ మనఁగలదె!

పరుజు॥ ఆది॥

గోపాలునిఁ జూపరే యో కొమ్మలార విరహ
తాపము లెడఁబాపరే యోతరుణులార।
ఏమోవింతచేసినాఁడె యింతులార యిప్పుడు
ఆమగ్నము తెలియఁదె యో యమ్మలార।
సకల గుణాభిరాముఁడె యో జాణలార యే
సకి యింట నున్నాఁడో తెలియఁదు సకియలార।
ఎనతె మంచులోఁ దగిలెనో యువతులార సుద్ది
వివరించి నాతోడఁ దెలుపరె నెలఁతలార।
తామసము సేయఁదగదు భామలార నా
స్వామి శౌరిని జూపరే వనితలార।
క్షీర గిరీశ్వరు చెలికానిఁ దెఱువలార మీరు
అసమానుని గానరె ఓయమ్మలార।

న. అని మఱియు నేమనుచున్నది.

శా. నన్నుం గన్నడ చేసి పాసి విభుఁ డేనాతింట
నున్నాఁడో! నా
కన్నార న్నతనిం గనుంగొనుట కే కర్వాయెఁగాఁ!
గృష్ణునిన్
ఎన్నాళ్లంచును జూడకుంచు! నతని న్నే నెన్నుచా సుంచునే!
వెన్నుండైన మురారి శౌరి నిపుడున్ వేగంబుగాఁ జూపరే!

శా. ఆమోమందము నావెఱందయురము న్నామందహాసం
బునున్
ఆమిన్నైన తగు మోహనాకృతియునున్ ఆముద్దు పాఁయఁంబు
నున్
ఆమాధుర్యము లొల్కు ముద్దుపలుకుల ఆదివ్యసౌందర్య
మున్
ఈముల్లోకములందు లేదనుచు నేనెంతైనఁ జాటించెదన్.

ద్వి. హుకుమంజి ముత్యాల యొంట్లు దీపింప
నరకిరీటన్యుతుల్ నన్నెలు చూప
శ్రీనత్న కౌస్తుభాంచిత నక్ష మలర
నావేళ్ళ మణిముద్రికానళి మెఱయఁ
కరుణారసంబు నర్గడల దీపింపఁ
దెఱఁగొప్ప కస్తూరి తిలక మింపెసఁగఁ
బరిమళవాసన పరిఢవిల్లఁగను
సుచిరవైభవ స్ఫురణ మీఱంగ

నేకామినీమణి యింటిలోపలను
ఏకాంత మాడుచు నెలమి నున్నాఁడో!
ఏసరసిజనేత్రి యింటిలోపలను
ఆసక్తిఁ జేరి మాటాడుచున్నాఁడో!
సరసంబు లెవతెతో సలుపుచున్నాఁడో!
పరపడు నెవ్వతెమోవి యూనుచున్నాఁడో!
సొక్కి యేయింతిని జూచుచున్నాఁడో!
మిక్కిలి యెవతెతో మెలఁగుచున్నాఁడో!
చూడరే చెలులార! చూచి యీక్షణమె
వేడుక రమ్మని వెన్నునిత్తోడఁ
దెలుపరే నేనుండు తెఱఁగెల్ల నిపుడు.
అలిగి రాకయె పరాకై యుండెనేని
మదన శిలీముఖ మహితప్రభావ
మడి మదిఁ దెలిసికొమ్మని పల్కరమ్మ.

వ. అని మఱియు నేమనుచున్నది.

ఉ. పీడితా విరహతాప వహ్నినా
కాలకూట సదృశేన శీతలా।
వాసుదేవ కరుణాంబునా వినా
మత్తనుస్థితి రియం కథం భవేత్ ।।

ఘంటll ఆదిll అలుక యెందుకుఁ జేసెనే ఓయమ్మలార
అకట నన్నెడఁ బాసెనే।
పలుమాఱు త్రిశిరగిరి నిలయునికిని ఎంతో
చెలికాఁడై వెలసిన శ్రీకృష్ణదేవుఁడుll అలుకll

రమ్మని పిలుచఁడాయెనే వాఁడు నాచెంత
రానిదిన మేడాయెనే।

అమ్మచెల్ల యీవిరహాబ్ధికి దరిగాన
గొమ్మ నే నేమిసేతునె గోపాలుఁడుll అలుకll

మరుబారి పాలుచేసెనే- నాపై పోటిగ ఆమగువను
నలవేసెనె।

తరుణిరో యింతైన దయలేని వాఁడని
యెఱుఁగక మోసపోతినే గోపాలుఁడుll అలుకll

నన్నేలు నని యుంటినే వానిగుణములు
నానాఁటఁ గనుఁగొంటినే।

ఇన్నాళ్ళవలెఁ గాదు ఎవతెబోధనొగాని
నన్నంపె వెగటాయెనే గోపాలుఁడుll అలుకll

న. అని మఱియు నేమనుచున్నది.

చ. అలకుల విల్తుఁడున్ చిగురుటాకుశరమ్ముల లుగమ్ముల
దూచు ని
చ్చలు చలపోరి యేసి సను సారెకు నామదిలో నిరంతరం

బెలమి నసించు నాపీయున కెక్కడ తాఁకునో యంచు
మిక్కిలిన్
అలసితిఁగాని యీామనున కల్కినదాసను గాను నెచ్చెలీ!

క. చెలువుని నిటఁ దోడ్తెచ్చిన
చెలియలు మచిఁగోరినన్ని చీరలు సొమ్ముల్
నలసిన ధనములు నిచ్చెదఁ
జెలులారా! నాకు మనవి చేకొనరమ్మా!

ద్వి. అరయ నా ప్రాణనాథునకుఁ జెనవాఁడు
మఱి యెంచి చూడ నామాన్యుఁడే! కాదు
వసుదేవ దేవకీ వరతనూభవుఁడు
వసుధఁ గంసునిబట్టి వధియించునాఁడు
నందయశోదల నందనుఁ డగుచు
నందనిందను నటనము చేయువాఁడు
మొలకప్రాయమునాఁడు మొససి పూతనను
దిలకింపఁ జనుదాపివి తెగటార్చువాఁడు
మమతతోఁ రాధికామణిని వరించి
యమళాశ్రమములను హరియించువాఁడు
అటునంటి గోపాలుఁ డవతారమూర్తి
దిటపున నాపాలి దేవుఁడో చనుమ్మా.

వ. అని మఱియును.

సి. మత్స్యమై జలధిలో మత్రి ప్రవేశించెనో!
కూర్మమై గిరికిందఁ గుదుకుకొనెనో!
సూకర రూపమై క్ష్మోణిలో డాఁగెనో!
నరహరై కంబొన నంటుకొనెనో!

వామనుండై బలివద్దకు డాసెనో!
భృగుపతై నృపుల నొప్పింపఁ జనెనో!
రాముఁడై శర్ణ్ణాలలఁ జేరనరిగెనో!
ధృతి హలై యమునను నిప్పఁజనెనో!

బుద్ధుఁడై బౌద్ధుల నడంపఁబూనుకొనెనో!
కలికివేషంబు ధరియింపఁ దలఁచుకొనెనో!
మనుసు శోధింప నెంచి రమాధవుండు
ఎదుటఁ బొడసూపకున్నవాఁ డేమిసేతు!

వ. అని పలికి ఝుల్లు ఝుల్లుమని పుట్టకాంకురంబులు నిగుడఁ దన్మాయత్వంబున నేమనుచున్నది.

భైరవి॥ ఆట॥ ఏమో వాని మాఁట లేమందుసమ్మా।
ఈమహీఁ దిగిరగిరీశు నెచ్చెలికాఁడై
తా మెఱయు కృష్ణుఁ డెంతటోవాఁడెయమ్మా॥ఏమో॥
ఎందుఁ జూచిన వాని చిన్నవైనరూపము
కందోయి కెదురుగఁ గనుపించెనమ్మా।
చందన గంధి నాడెంద మలరించుండె
పొందుగాను ఇంపొందినదవమ్మా॥ ఏమో॥

ఎనసు మాటాడిన నవి వానికథలుగ
వివరింపఁ జెవులకు వినఁబడె నమ్మా।
అవలీలగాఁ జప్పుడైనమాత్రమున
ఉవిద వాఁడు వచ్చినట్లున్నదోయమ్మా।।ఏమో॥
అతిన వీడె మన్నము హితమై తోఁచదు
అతని పేరే హితమై తోఁచెనమ్మా।
వెత తీఱి నిదురించు వేళ శ్రీకృష్ణుఁడు
అతని కేఁగూడినట్లె యున్నదమ్మ।।ఏమో॥

వ. అని యిట్లు విరహసాగరాంతర్నిమగ్నయై తస్మాయత్వ
మున నున్న సత్యభామ విరహతాపంబు మాన్పఁదలంచి చతు
షష్టికళా విశారదయగు శారద యెఱుకత వేషంబున వచ్చెడి
మార్గం బెటువలెను.

సీ. కుడిచెపు పైరిఁగోకొంగు నేలకుజీర
గురిగింజముక్కుర కొమరుమీఱఁ
దళుకైన జీవదంతపుఁ గమ్మ లల్లాడఁ
దనరు చెక్కులు తళతళ మనంగ
చికిలి కనొనలఁ గాటుక రేక సొంపొంద
నొసట నామము భూతి పసఘుటింప
సంకుపూసలపేరు చనులపై నటియింపఁ
గొప్పున విరితావి గుప్పిమనఁగఁ

జందుమని గేసు మోమున మందహాస
మంకురింపంగ నెఱుకల పంకజాక్షి
యెఱుక యెఱుకో యటంచును నెఱుక చెప్ప
సత్యభామామణింటికి సరగ నచ్చె.

కేదార॥ జంపె॥

వచ్చె నెఱుకత సత్యభామ నద్దకును బలువీడకు।
వచ్చి త్రిశిరగిరీశు సఖుసతి కెఱుక చెప్పెను జోకను॥
సంకుపూసల బూసనమ్మల సరులు గళమునఁజుట్టుక।
పొంకముగ సకునాలబెత్తము బుట్టి చంకను బెట్టుక॥
నచ్చె॥

వంకి తెలిగురిగింజముక్కర వరుస కదలేటట్లుగా
బింకముగఁ జనుబాలు ద్రాగే బిడ్డపీపునఁ గట్టుక॥
నచ్చె॥

కళగులుకు మంచిపగడపు చేకట్లు చేతులఁ బొదలఁగా।
నెలయు సట్టెలు నల్లరా భావిళ్ళ చెవులను గదలఁగా॥
కలికి చెక్కులయందము దంతపుఁ గమ్మ కుచ్చులు
మెదలఁగా।
నెలఁత లందలు చూచి మెచ్చఁగ నిక్కు గుబ్బలు
కదలఁగా॥

పిత్తళుంగరములును గాళులు
పెంపు సొంపు మీఱఁగా।

చిత్తకువుసని హాసపు గలిగిన- చీరె కుచ్చెలు జేరఁగా॥
అత్తజుని శకునమ్ము లడుగుట కతిస లందలు వేఁగా।
బత్తిమనసున మాఁజి సత్యభామ వద్దకుఁ జేరఁగా॥
వచ్చె॥

వ. ఇట్లు వచ్చిన యెఱుకతను జూచి మాధవి యేమను చున్నాఁడు.

వ. ఎవ్వతెవు ? ఏదేశము ? అని యడుగఁగా మాధవితో నెఱుకత యేమనుచున్నది.

ఉ. భూత భవిష్యదర్థములు పోఁడిమిగాఁ గనినట్లు చెప్పుచున్
ఏతటి మూఁడులోకముల నెల్లప్రుడున్ మఱిసంచరింపుచున్
సీతకు గౌరికి న్నలువచేడెకు నేగుటి చెప్పినాను ముక్
తాన్మాతలి మాధవీ, యిపుడు సత్యకు నేగుటి చెప్పఁ
వచ్చితిన్.

వ. అనిన యెఱుకత వృత్తాంతము మాధవిచే విని సత్య భామ యెదుకుకొని వచ్చి యుపచరించి యుచితాసనమునఁ గూర్చుండ నిచ్చి యెఱుకతను జూచి సత్యభామ యేయేదేశ ములు చూచినావనఁగా నెఱుకత యేమనుచున్నది:

చెలియకో నీవేమడిగినఁ జెప్పెదనమ్మా।
పలుమాఱు నీమది కోర్కలు పార్థించి నన్నడుగ
వమ్మా॥ చెలి॥

మాళవ కాంభోజ నేపాళకరహాటనరాట।
చోళకర్ణాట మరాట గౌళభోట।
బంగాళ కోసల బాహ్లీక కాశ్మీ
రాంగవంగ పాంచాలాదిదేశములంను సంచరించినా
నమ్మా॥ చె॥

వ. అయితే ఏయేగిరులు చూచినావని యడుగగా.

మలయగిరి చిత్రగిరి మందరగిరి హిమగిరి
కల గంధ మాదన గిరి కైలాసగిరి।
విలసిత సువర్ణగిరి వింధ్యగిరి యుదయగిరి
సలలితాస్తాద్రి ముఖగిరులు సంచరించినా నమ్మా॥
చెలి॥

వ. అయితే ఏయేమూలికలు తెలియునసగా

వనితరో యపూర్వమైన ననమూలికలు తెలియునమ్మా.
ఎనలేని సిద్ధక్రియలు నేనెఱుగుదునమ్మా।
కనని వింతలెల్ల నేను గనుగొని యున్నానమ్మా॥
కనకాంగి, త్రిశిరగిరీశు కరుణగలదాననమ్మా॥

వ. మఱియు నేమనుచున్నది.

ద్వి. గుఱుతుగా నావద్ద గూర్చుండవమ్మా
అరవింద సమమైన హస్తమీవమ్మా.
మురిపెడు ముత్తియమ్ములు పోయనవమ్మా,
గుజ్జె ఫలించిన సన్న గొనియాడవమ్మా

ఎట్టుకరాయుఁనితోఁడు ఇదినమ్మనమ్మ
తరకట బురకట తప్పుగాదమ్మ
శ్రీరమా సతికి నేఁ జెప్పితినమ్మ
శ్రీరాము సీతకుఁ జెప్పితినమ్మ
చేరి పార్వతికి నేఁ జెప్పితినమ్మ
గుఱుతుగాఁ బమనాసుగుఱు రాజులెన్న
వసుస నాస్వారు చక్రినక్తులు నెన్న
మేలైన మలయాధి మెలఁగుచుండుదును.

వ. అని పలికిన సత్యభామ మిగుల సంతోషించి గుఱి చెప్పుమనఁగా నెఱుకత గుఱిచెప్ప నిశ్చయించి యిష్టదేవతా ప్రార్థన చేసెనఁట యెట్టున లెను.

ద్వి. శ్రీకాకుళప్పయ్య, సింహాద్రినాథ,
ఏకామ్రినాథయ్య, యేగాటిరాయ.
శ్రీవేంకటేశ, కాశీవిశ్వనాథ,
కోవిల రంగయ్య, కొల్లాపురమ్మ,
సికభదయ్య యోవిష్ణేశ్వరయ్య,
భాకుణీ గలపర్వతాల మల్లయ్య,
మారకాపురి చెన్న, మధుర మీనమ్మ,
భైరవి మళయాళి, భగవతి, తల్లి
అల్లెల హనుమంత, ఆనందవల్లి
తిల్ల గోవిందయ్య, తిరుణామలేశ,

ఆదినారాయణా, ఆకాశవాణి,
మాధవ దేవుఁడా, మాతృభూతేశ.
ఇన్ని దేవతలు నాయెడఁ గరుణించి
వన్నె మీఱఁగ నాకు వాకియ్యరయ్య.

వ. అని యిష్టదేవతాప్రార్థనముచేసి శకునము చెప్పెసఁటి యెటువలెను.

ద్వి. వినవె నీమదిలోని వృత్తాంత మంతఁ
గనిసట్లు చెప్పెదఁ గరమొప్పఁగాను,
మురహరుతో నీవు మున్నొక్కనాఁడు
సరస రతిక్రీడ సలుపంగఁ జూచి
నీచేఁచక రుక్మిణీసతియు నీమీఁద
ఆఁచక పగఁ బట్టి యతని కప్పించి
కాఁతుసకును నీకుఁ గానీకచేసి
యింతిరో! నీపేరు నెత్తఁగియట్లు
తనివి తీఱఁగ నిన్ను దఱఁపనియట్లు
తనియించి కృష్ణునిఁ దనమందిరమున
నిలుపుక యున్నది; నెలఁతరో నీవు
పిలిపించినా, రాఁడు ప్రియుఁడాగ్రహపడు,
కానుక లంపినా గాని గెరొనఁడు
దాని మాయలచేతఁ దగిలియున్నాఁడు
అందువన్నను ఇస్పడతిన, నీమనసు
చిందరవందరై చిక్కియున్నాత్ర.

అదిగాక జడదారి యాపువ్వుదెచ్చి
ముదితతోఁ గలహాంబు పుట్టించుటకును
అలకు కృష్ణునకీయ నతఁడు కుక్కిణికిఁ
బూలతిచ్చో, యీవుఁగ ముడిచేఁ గొప్పనను,

వ. అని మఱియును నేమనుచున్నది.

అసావేరి॥ అత్తినచ్చో నీవందు కారాట పడనేల
హరియిందువచ్చెనమ్మా। సతతము నీమదికి సంతోష
మొసఁగూర్ప జతురతఁ గల్పవృక్షము దెచ్చెనమ్మ॥
అత్తి॥

నేఁ జెప్పిన యీసుద్ది నీవు విశ్వసించి నిజమంచు
నమ్మనమ్మ।
ఈజగతిఁ ద్రిశిరగిరీశు చెలికాఁడు నిన్నెప్పటిచందాన
నెనసి కూడునమ్మ॥ అత్తి॥

వ. ఇట్లు ఎఱుకత సత్యభామకు శకునములు పలుకఁగ నెఱుకతను గానక నెఱుకరాయఁడు వెతకుచు వచ్చినఁటు పోటునలెసు.

పు. సింగఁడు వచ్చెఁగదే దేవలోక॥ సిం॥
సింగఁడు వచ్చెను కొంగ తెక్కలు ఉత్త
మాంగమునఁ బూనుక సింగిని వెదకుచు॥ సిం॥
సొట్టమూతితోడ మిట్టపొంట్లతోడ

పొట్టి కదలగాను అట్టిట్టి దాఁటుచు॥ సిం॥
వెట్టివెట్టిగఁ గన్ను లెట్టఁ జేసుకొని
మిట్టునఁ జూచుచుఁ గట్టి చేతఁబూని॥ సిం॥
బాళి త్రిశిరగిరి వాసు నెచ్చలియూ గో
పాలుని సభికులఁ బకపక నవ్వింప॥ సిం॥

వ. ఇట్లు వచ్చిన సింగనిఁ జూచి సింగి యేమనుచున్నది.

పు. ఎంత వింత వంతకారిరా సింగా నీవు॥ ఎంత॥
ఎంత వింత వంతకారి వంతువేసి చెంతఁ జేరి
పంతగించి చేతులేసి ముంతలవంటిచండ్లు పిసికే॥ వెంత।
కన్ను లిక్కి మయిల్ సూచి కరుత్త కొప్పులొప్పువ్వులు
సూచి।
నిన్ను నదటు కడిసెనంట నిక్కి నిక్కి చూసేవేర॥
ఎంత॥

సింగని వాక్యము॥

ఎంత వింత హొంతకారివె సింగి నీవు॥ ఎంత॥
మిట్టి మీఁద వలలుగట్టి అట్టె గువ్వపిట్టఁబట్టి
నట్టినేయ మఱచి నిన్ను అట్టెనలపు చెందినాను॥ఎంత।
వైసి త్రిశిరగిరిని వెలయు సంగమయ్య నెచ్చెలైన
దాసరయ్య సభను నీవు తక్కులు సిక్కులు సొక్కులు
సేసే॥ ఎంత॥

వ. ఇట్లు సింగి సింగఁడు పరస్పర వచనము లాడఁగాఁ జెంత నున్న పులి యెఱుకతబిడ్డను గొనిపోఁగా నెఱుకరాయని జూచి యెఱుకత యేమనుచున్నది.

కాంభోజి॥

అరిమె బిడ్డను బులి యిపుడెత్తుకొని యిరికె
నేమిసేతురా। ఓరి యెరుకలరాయ నాబిడ్డ మోము
నేనెపుడు చూతురా॥

ఇల్లు వెళ్లినపుడు పిల్లెడ మైనందు కిదె ఫలించెరా।ఓరి।
యెల్లవారలు చూఁడఁ జన్నుచేపుచున్న దేమిసేతురా॥
త్రిశిర గిరీశ్వరుని మాయ లిట్లనుచును దెలియనైతిరా।
పసిబాలుని దెచ్చి యియ్యక నేవిడువఁ బంతమేరరా!॥

వ. అని యిట్లు శోకించిన యెఱుకత నూఱడించి యెఱుకతకు బిడ్డనిచ్చి సంతుష్టాంతరంగులై యున్న యెఱుకదంపతులైయున్న వాణీకమలాసనులను మెచ్చి సత్యభామామణి మణిభూషణాంబరావళు లొసంగి సంతుష్టాంతరంగయై యుండె నంత॥

మ. కనకక్ష్మాధరధీర, మన్మథసమాకారా, శ్రీతానేక స
జ్జనమందార, సీతాపరామకరుణా సంపాదిత శ్రీనికే
తన సద్యోన్నత చోళదివ్య వసుధాధారైకదోస్సార, మో
హనరాజద్గుణవార, శ్రీయమరసింహ క్ష్మాప చూడామణీ!

వ. ఇది శ్రీచోళసింహాసనాధ్యక్ష భోసల ప్రతాపసింహ రాజ పూర్వపుణ్య పరిపాక స్వరూప యమునాంబికా గర్భ శుక్తి ముక్తికాయమానావరసింహ మండలాధీశ్వర నామాంకితంబైన మంత్రి మార్తాండ శివరాయమంత్రికారితంబైన శ్రీమత్సుగంధి కుంతలేశ్వర కరుణాకటాక్ష వీక్షణ సుధాసార సంజనిత చతుర్విధ కవితానిర్వాహక శాండిల్యగోత్ర పవిత్ర కవిరంగయాత్యపుత్ర విద్వజ్జనవిధేయ మాతృభూత కవినామధేయ పరిణేతంబైన పారిజాతాపహరణ నాటకంబునందు సత్యభామామణి సౌధాగ్రంబునఁ గొలువు గూర్చుండుటయును, సఖురాక కెదురుచూచుటయును, సఖి వచ్చి కృష్ణునిచెంత నడచిన వృత్తాంతం బంతయు సవిస్తరంబుగా వినిపింప విని వెత చెంది కృష్ణమూర్తి వద్దకువచ్చి యనునయోక్తులఁ బిలుచుటయును, కృష్ణమూర్తి రానని నిరాకరించుటయును, పరస్పర వచనము లాడుటయును, అంత నదృశ్యుండైన, నిజమందిరమునకు వచ్చి మిగుల తాపంబున నోపిక లేకయున్న యవసరంబున నెఱుకత వచ్చి శకునము చెప్పిన శుభవార్త విని కొంత సంతోషంబున నుండె నను కథల మెలంగు నిది ద్వితీయాంకము.

పారిజాతాపహరణము

—: తృతీయాంకము :—

క. శ్రీమత్పారిజాతాప హారా
స్వామి పదాంభోజ హృదయ షట్చరణ, మహో
ద్దామ, రిపుభీమ, సద్గుణ
సీమ, కృపావాల, యమరసింహ నృపాలా.

గీ. అవధరింపుము నీపేర నంకితముగఁ
బారిజాతాపహరణంబు బొగుమీఱ
నాటకముగాను రచియించినాను వేడ్క
నెలమి నందుఁ దృతీయాంక మెట్టిదనిన.

వ. ఇట్లనుకత శకునంబు చెప్పినఁ గొంతతడవు ధైర్యంబున లంబించి తదనంతరంబు విరహాభరంబు సైరింపఁజాలక మున్నొక్కనాఁటిరాత్రి సరసములకు పొగ్గిపోయి రతిక్రీడ సేయునంత నిశ్శాంతంబైనవింత యంతరంగంబునఁ జింతించి చెంతనున్న దంతియూనలఁ జూచి సత్యభామామణి యేమనుచున్నది:

సీ. మోము మోమునఁ జేర్చి ముద్దాడునంతలో
మును జాముపొద్దాయె మోహనాంగి,
సరససల్లాపముల్ మఱి చేయునంతలో
జాములు రెండాయెఁ జంద్రవదన,

ప్రియముగ గౌగిట బెనగొనునంతలో
మూడవ జామాయె ముద్దుగుమ్మ
నయ మొప్ప మోవిపానక మానుననంతలో
నాలవ జామాయె నలినగంధి,
చొక్కి చొక్కించునంతలో జుక్క పొడచే
గదిసి తొడ మల్చునంతలో గాలి విసరె
గొసరి పైకొనునంతలో గోడికూసె
వల్లభుని గూడునంతలో దెల్లవాఱె.

ఘంటు॥ ఏల దెల్లవాఱెనమ్మ- నేనిందు కేమిసేతునమ్మా।
బాల యింద్రనీల నీలవర్ణుడు కనకచేలుడు కపు
ణాలవాలుడు వరనన మాలికాభరణుడు।
మాపేపించము గోపాలకృష్ణుడు నన్ను లాలించు
సంతలో॥ ఏ॥

కూరిమితోడ జేకదీసి పన్నీరుగంధము మేనబూసి క
స్తూరి తిలకము మోసు మీఱ దిద్ది శృంగారరసము
నెల్లు నె
పార సచ్చాటుల గారవించి పాలుగారు చెక్కిట
నూరారు ముద్దులుంచి చూరడించునంతలో॥ ఏల॥
మక్కువతోడ గౌగిలించి యెంతో సక్కమొచ్చిక
లొనరించి

లెక్క- కెక్కు-నైన పెక్కు- బంధములను, జక్క-వక వర్తిం
దక్కి-తినని పెనఁగి
చక్కి-రవిలు కాని కెక్కు-నైన శౌరి మిక్కి-లి నావలలోఁ
జిక్కి-డునంతలో॥ ఏల॥

సరి మోవి పానకమూని సారెసారెకు మదిఁబ్రేమఁబూని
అరవిరి సములు కొప్పునఁ జుట్టి గుకుచములపైని
కఱకుగోరులుంచి।

అరుదైన శ్రీతిరగిరి నిలయుని సఖుఁడు
సురతకేళిని మనను కరగించునంతలో। ఏల॥

వ. అని పూర్వరతి సంగతులు చెలులతోఁ దెలిపి మిగుల విరహతాపంబు రెట్టింపఁ జెలులతో నేమనుచున్నది.

సీ. రమణుండు చిన్నపాయమునాఁడు మొదలుగా
నావగాట మీఁజఁడే నలినగంధి
తరుణుఁడే సొమ్మైనఁ దనకొసంగునుగాని
యెవ్వారి కొసఁగఁడే యిగురుఁబోఁడి
బోఁటులు తనకేమి బోధింతురోయని
లంచంబు లొసఁగునే చంచలాక్షి
సవతులు నాతోడ సరిపంతగించితే
సైరింపఁ జాలఁడే చంద్రవదన!

సొగసు వగలను బ్రేమచేఁ జొక్కి దక్కి
వంచనలు లేని తమకంబు నించిపొంచి
కనికరంబున రత్నులను గలిసి మెలసి
యున్న విభుఁడేలరాఁడొకో సన్నుతాంగి !

సి. వేదాంతగుహలోన విహరించు బ్రహ్మంబు
కొమరైన వాచామగోచరుండు
రహో నాది మధ్యాంత రహితుఁడౌ దేవుండు
మూలకారణమైన మొదటివేల్పు
చిద్ఘనానందుఁడై చెలఁగు సర్వేశుండు
పరతత్త్వమైనట్టి పరమపురుషుఁ
డఖిల మేకాకాఁడైనట్టి విష్ణుండు
వేదస్వరూపుఁడై వెలయు విభుఁడు
అచ్యుతుఁడజేయుఁడవ్యయుఁడపరిమేయుఁ
డగణితుఁడచింత్యుఁడాద్యుఁడనంతుఁడనఘుఁ
డైన గోపాలకృష్ణుఁడే యతినయింట
దాఁగియున్నాఁడొ తెలుపరే తరుణులార !

తరుజు॥ ఆది॥ ఎట్లా వాని నమ్మనచ్చనే యమ్మా!
ఎట్లు వాని నమ్మనచ్చు నింతిరో యా వెన్నముచ్చు
ఇట్లుచేసితే నేమందునే నావిభుం డైనతె
యింట నున్నాఁ డని యందునే అమ్మ నేచెల్లి!

చుట్టుపట్ల నున్నజనులు చోద్యమంది యెకసక్కెములు
మాట్లాడు కొనుచు నవ్వే టట్లాయెఁగా నాబ్రతుకు॥
ఎట్లు॥

నన్నాఁటి పెట్టిదఁచి నాప్రాణనల్లభుఁడే
నన్నెలాఁటిపై మనసు నుంచెనో, రేపల్లెగొల్లె
వనితలపై మోహముంచెనో, అమ్మ నేచెల్ల।
ఇన్నాళ్ళవలెనుగాదు ఏమోగాని నెనరులేదు
చెన్నుగాఁ గొన్నమగఁడని చెప్ప సిగ్గయ్యెనమ్మ॥ ఎట్లు॥
సరసుని బిలువనంపితే సరసరాక, పరకాంతతో
సరస సల్లాపములాడెనే। నాపేరంటే సకెయ సడ్డసేయఁ
డాయెనే। అమ్మనేచెల్ల
పెరటిచెట్టు మందులకుఁ గొఱగాదన్నట్లు నాపట్ల
మరియాద లేకయే మనుని శరములకు గుఱిచేసెనే॥
ఎట్లు॥

రామకో తిశిరగిరి ధామసఖుఁడైన కృష్ణునకు
నామీఁదఁ బ్రేమ లేదాయెనే। వానికేఁగాని
యీమెనింక నేమి సేయనే। అమ్మనేచెల్ల।
ఏమో మఁడి నెంచుకొని నా స్వామి యెన్నఁడు లేనిపో
రామి చేసెనంటె యిది నా నోములఫల మింతేకాని॥
ఎట్లు॥

వ. ఎట్టివాని॥

శ్లో. నీలాభ్ర సన్నిభతనుం నిజవక్త్ర చంద్ర
జ్యోత్స్నాయమాన నిబిడీకృత మందహాసం।
గోపాంగనాజన మనోహర వేణుగానం
గోపాల బాలక మహం ప్రణతోస్మి నిత్యం॥

సీ. వగలాడి వాని కెవ్వతె మందుపెట్టెనో
సకియరో నేనంచు సైపడమ్మ,
కలికి యెవ్వతె వాని కరుణ తప్పించెనో
సుదతిరో నను గంట జూడడమ్మ,
నెలతుక యెవతె వానికి బాసలిచ్చెనో
నాయింటి తోరణై నడునడమ్మ,
ఏయింతి వానికి నిప్పుడు బోధించెనో
కలనైన నాపేరు దలపడమ్మ
ఏమిసేయుదు విరహంబు నెటులనైతు
మకుని బాణంబులకు నోర్వదరముగాదు.
ప్రాణనాయకుడైన గోపాలు నిప్పుడు
వేడుకలరంగ వేగమే తోడి తెమ్మె.

వ. అని.

చ్లో. చందోదయం కువలయం పరివాంఛతీవ
సూర్యోదయం సరసిజం పరివాంఛతీవ
కృష్ణం సమస్త రతికౌశల పూర్ణతృష్ణం
చేతో మదీయ మిహ వాంఛతి కిం కరోమి.

డపు॥ బేగడ॥ ఆట।

ఏమి సేతునే యీ విరహ మేనెట్లుసైతునే।
రామరో సుగుణాభి రాముఁడైన గోపాలుఁ
డేమో మది నెంచుక యిందు రాకయున్నాఁ॥ డే॥
నామనసు తెలిసికొని నడువనేర్చినవాఁడు
నామాట మీఱని నయమైన వాఁడు।
నామనోహరుఁడై ననుజెట్టఁబట్టినవాఁడు
ఏమోగాని తెలియ దీవఱకును రాకున్నాఁ॥ డే॥
నేరపట్టి పెండ్లి చేసుకొన్నవాఁడు ఆసదీఱఁ బెనఁగి
యణఁగినవాఁడు।
నా సొమ్మైనవాఁడు నాపాలి దేవుఁడు ఈసమయము
నందు రాక యున్నా॥ డేమి॥
కసిదీఱఁగుచ్చి కౌఁగిలించేవాఁడు- ముసిముసి నవ్వు
నెమ్మోము గలవాఁడు।
రసికతచే రతులను మెప్పించెడివాఁడు
శ్రీశిరగిరీశరసికు డేవుఁ డిందు రాకున్నా॥ డే॥

మ. దయితుం డీడకు నచ్చునా! యతనిఁ గాదంచా మె
రానిచ్చునా!
భయ మాపై మతి హెచ్చునా! విరహ సంతాపంబు
తావిచ్చునా!
ప్రియుడుం గాఁగిట గుచ్చునా! చెలియ బాళిఁ వానిఁ
దోడ్తెచ్చునా!
యయినా నావిధి యింతయోజనకు నిహ్నానట్లుగాఁ
జేసెఁగా!

వ. అని మతియు నేమనుచున్నది.

సీ. వీఁక నామనవి చేకోకనే తానిందు
రాకనే యున్నాఁడు శ్రీకరాంగి,
పూనెనే పగనన్ను మానెనే దానిమో
వానెనే యలవాఁడు సూనగంధి,
వంచెనే కడకుఁ గావించెనే చలము సా
ధించెనే యలవాఁడు చంచలాక్షి!
చొక్కెనే దానిచేఁ జిక్కెనే చేయెత్తి
మ్రొక్కెనే తరుణికి టక్కులాడి!
యచట పోనేల! యిచటఁ గాలాడనేల!
చెలియలందఱు విని గేలి సేయనేల!

♦ ♦ ♦ ♦ ♦

అతివ, యింతటి యన్యాయ మవనిఁగలదె!

వ. అని విరహ మొంది చెలికత్తెలను బిలిచి యేమను చున్నది.

సీ. ప్రాణేశునకుఁ జెప్పి పంపెనంటినా
కలికికో! తనకు లాఘవముగాదె!
చెలియకో నావెత చెప్పింపకుంటినా
తమక మింతింతనఁ దరముగాదె
వానికైనా తోఁచి నచ్చునోయంటినా
తొడిఁబడి నావిధి తోచ నీదె,
తెఱపులతో గుట్టు తెలిపెద నంటినా
వెలఁది, మర్మము బైట వేయరాదె!
ఏమిసేయుము నానెత లెట్లు దీఱు
నయ్యయో యింత కెడమాయె నతను మాయ
ప్రాణవల్లభుఁడైన గోపాలు నిపుడు
తోయజాక్షిరో నీవైనఁ దోడితేవె !.

వ. అని మఱియు నేమనుచున్నది.

సారాష్ట్ర॥ జంపె॥

ఇంతికో నీవిందురావె మానవాలిచ్చెదను వేగఁ
గైకోవే।
పంతమున నీనంచుఁ బోవే ముద్దుగోపాలకృష్ణుని దోడి
తేవె, తేవె॥ ఇంతి॥

అతను బొరికిఁ దాళఁజాల నిట్టి సమయాని
కొదవని చెలియ లేల। జతగూర్పవే ముద్దుబాలా
నాపాణి। పతిని గలనైన నెడఁబాయఁగాఁజాల॥ ఇంతి॥
అంతరంగము తెలియఁ బలికి యేయుపా
యము చేతనైనను కలికి। సంతతము నీవతని
కలికి యుండకను। సముఖమునఁ జేరిపిలువవే
ముద్దు గులికి॥ ఇంతి॥
శ్రీశిరగిరి నిలయునకు జంటయగు కృష్ణ
దేవు నెటులైన వేడ్కొంట। కుశలముగ నీదు వెను
వెంటఁ।
దెచ్చినను। గోరినది యిత్తునిదిగో నెంట వెంట॥ఇంతి॥

వ. అని యిట్లు సత్యభామ పలికినఁ జెలికత్తె యిందిరావా
సమై చెన్నొందు రుక్మిణీదేవి మందిరమునఁజేరి యందు నిందు
కాంతసౌధంబున నానందంబున నున్న గోవిందునిం గని దండ
ప్రణామంబు చేసి మంగమంద వచనంబులు నేమనుచున్నఁ.

కేదారగౌళ॥

తోడి తెమ్మనెరా నిన్ను దోడి తెమ్మనెరా।
వేడుకఁ శ్రీశిరగిరి నిలయుని సఖుఁడైన। కోడెకాఁడో
చక్కని గోపాల కృష్ణ! నిను॥ తోడి॥
సిందుర కంటికిరాక నిన్నటి వేళనుండి।
యెదలోన దిగులొంది యేమితోఁచక నీ

కెవరెవరె చూచురా। బయలు కొఁగిలించుటకుఁ
జెయి సాఁచురా। నీవు రాకున్న।
ముదిత విరహ సముద్రమందు మునిఁగి తేలుచు
నిర్వహింపక
సదయుఁడా నీదు సముఖమునకు సారె ననుఁ బంచి
నిను వేగమె॥ తోడి॥

వ. అని పలికిన చెలివాక్యంబులువిని స్వామి పరిహాసోక్తిగా నేమనుచున్నాఁడు.

గీ. దానినంటి చెలులు ధరణి నాకెందఱో
లెక్కలేదు; సత్య యెక్కువేమి।
మనసు లేనిచోట మలయునే సౌఖ్యంబు
రమణి, దానికడకు రాను పొమ్మ్ము.

అని కృష్ణమూర్తి నిరాకరించి పలికినఁ జిన్నవోయిన వన సంబునఁ జెలికత్తె వచ్చినటు యెఱుఁగలెను.

తోడి। ఆది॥ చెలికత్తె యదె వచ్చెను-
చెలులైన త్రిశిరగిరి నిలయుని సఖుఁడైన
శ్రీకృష్ణదేవుని చెంగటికిఁ బోయిన॥ చెలి॥
ఏమని యచటి వార్త యిందీవరాక్షికి
వేమఱు దెలుపుమనని వెఱచు కొనుచును।
మోమును చిన్నఁజేసుక ముదిత తడఁబాటుతోను
కోమలాంగైన సత్యభామామణి వద్దకు॥ చెలి॥

వ. ఇట్లు వచ్చిన సఖి ముఖలక్షణం బుపలక్షించి సత్యభామ యేమనుచున్నది.

కానన॥ ఆది॥

ఏమనినే కొమ్మ నాసామి నీతో॥ ఏమనినే॥
ఏమనినే సరాగమైనఁ జేసెనో భామ, ముంగలనునా
సతియా గోపాలుఁడు॥ ఏమ॥
సరిహాసనము చేసెనో నేఁజెప్పంపిన పలుకులు చెప్పుల
వినెనో.

ఎట్టేఁగి యెఱుఁగనట్లుండి యేమనఁ డాయెనో।
తరుణి నీమాటలకుఁ దచ్చన గావించెనో॥ఏమని॥
కానుక లైకొనెనో తనకుఁ గల్గిన కపటముతోఁపఁ
జేసెనో।
దానితోఁ గూడుకదంతపుఁ జవికెలో
పానుపుపైనుండి పరవా సేయఁడాయెనో॥ ఏమ॥
ఇంటికి వచ్చేననెనో రాననినీతో నెదిరించి విడనాడెనో।
దంట క్షీరగిరి ధామముఖుఁడై తమ్మి
కంటియై వెలయు చక్రని గోపాలదేవుఁడు॥ ఏమ॥

వ. అనిన చెలికత్తె యేమనుచున్నది.

సీ. చెలియరో నీవు ఇచ్చిన కానుకలను జే
కొనఁడాయె నిందు కేమనఁగ వచ్చు
ననిత, నీమాట యెత్తిన వినివిననట్లు
మాటాడఁడాయె నేమనఁగ వచ్చు

నీచెలి నని పోయి నిలిచిన యంతనే
మనసీయఁ డాయె నేమనఁగవచ్చు
కలికి, గోపాలుని కథలు భారతములై
కనుపట్టె నిందు కేమనఁగ వచ్చు
సత్యముగఁ దెల్పెదను విను సత్యభామ,
మగువలు వినంగ రుక్మిణీమణి వినంగఁ
బూని దాక్షిణ్యమనుచు నింతైన లేక
రాను రాననె గోపికా రమణుఁ డిపుడు॥

వ. అని మఱియు నేమనుచున్నది.

ఎరుకల కాంభోజి॥ ఆది॥

ఏమోయని యుంటినె। సామిమనసు
గంటినె భామ, నీపై నెఱుకలేని భావమును గనుఁ
గొంటినె॥

అల దానికె దక్కినె యటినినలలోఁ జిక్కినె।
మలయజగంధి పెట్టిన మంచు తలకెక్కినె॥
ఘనుఁడు ఇంపు రాననెనె కపటమునకే పూనెనె।
వసజాక్షి గోపాలుఁడు వచ్చేసుద్ది కాననె॥
దానింటనె వెలసెనె తరుణితో కలిసెనె।
చాన త్రిశిరగిరీశ్వరుని సఖుని గుణము తెలిసెనె॥

వ. అని పలికిన చెలి కఠోరవాక్యంబులు విని నిశ్చేష్టితయై యుండెనఁటి యెటువలెను.

సీ. బలు మిన్ను విఱిగి పైఁబడినరీతిని గొంత
ధనము గోల్పడిన చందమునఁ గొంత
పలుమాఱు కొండపైఁ బడిన కైవడిఁ గొంత
యతివేగ భ్రమపడినట్లు కొంత
ఘనమైన గ్రహము సోఁకిన జాతిగాఁ గొంత
యల పరిసంచము గ్రుంకినట్లు కొంత
కినుకచే యుగము దుఃఖించిన జాడగాఁ గొంత
యలవెల్లఁ దెగులు కొన్నట్లు కొంత
చిత్త మొకచోట నిలువక తత్తఱించి
విరహ వేదనచేఁ గుంది వెతల నంది
యంతరంగఁబునందు శ్రీహరిని దలఁచి
యేమి తోఁచక యుండె నాయిగుఁబోఁడి.

వ. ఇట్లుండి.

క. కళవళముఁ జెంది, మూర్ఛిలి
యలయిక నిదురించి లేచినటువలె జిగిక
న్నులు తెఱచి మూర్ఛ దెప్పిఱి
వలపోపక సత్యభామ వనితలకనియెన్.

వ. ఇట్లు చెలికత్తెలను జూచి యేమనుచున్నది.

సీ. వెన్నుని మోహన వేణునాదామృత
పానంబు సేయని పేనులేల
హరి పరీరంభణాత్యద్భుత సౌఖ్యంబు
లనుభవించనియట్టి తనువదేల
మధుపారి శతకోటి మన్మథాకారంబు
గనుఁగొనఁగాలేని కన్నులేల
కృష్ణునితో రతికేళిని గూడని
వరరూప లావణ్య గరిమయేల
శ్రీధరుని మోవిగోరని జిహ్వయేల
శేషశాయిని వలఁపని చిత్తమేల
పద్మనాభునకునుగాని ప్రియమేల
శౌరి సంభాషణము లేని జన్మమేల.

వ. అని మఱియు నేమనుచున్నది.

ఆహరి॥ ఆట॥

రానని పలికెనటె గోపాలుఁడు॥ రా॥
రానని పలికెనా రమణికో గోపాలుఁ
డానాఁడిచ్చిన బాస లన్నియు మఱచి యుండు ॥రా॥
పలుమాఱు నాపక్క పాడుకనే యున్న,
చెలువుఁడింతైన దాక్షిణ్య మనుచును లేక॥ రా॥
బొట్టుగట్టి పెండ్లాడి నట్టి వితమెంచక।
మట్టుమీఱి నలుగురిలో మాటికి విడనాడి॥ రా॥

నామాట మీఅక నడచుకొన్నవాఁడు।
భామ రుక్మిణి యింటఁ బాళెము వేసుక॥ రా॥
చెలియ త్రిశిరగిరీశు చెలికాఁడైన కృష్ణుఁడు
అలరు విల్తుని కేళి ననఁగి పెనఁగినది మఱచి॥ రా॥

వ. అని మఱియు నేమనుచున్నది.

ఉ. ఏమని విన్నవింతు విధినేమని దూఱుదు నేమిసేతుఁ బో
రాములఁ బెట్టనెంచి ం టురానని పల్కినయట్టి గోపికా
రామున కిప్పుడేమి యపరాధముచేసితి రామరామ నా
స్వామికిఁ దోఁచెఁగా నెగటు సారెకు నాతలవ్రాఁతయెట్టిదో॥

సీ. అతివయుఁ దానొక్కఁడై యుండితేనేమి
తొడరి నాపేరెత్తి దూఱుఁదగునె
చానతో రతికేళి సలిపితేనేయేమి
చెలియఁతో ననుఁ గేలిసేయఁ దగునె!
అలివేణితోడ సయ్యాటలాడిననేమి
కలికితో నాగుట్టు తెలుపఁదగునె!
చిన్నారి నలలోనఁ జిక్కఁగొంటేనేమి
తెఱవతో నాసుద్ది తెలుపఁ దగునె!

కాని కానిమ్మ్ని నాచేతి కబ్బినపుడు
అడుగకయె వానిఁ గొంచాన విడుతునఁటవె!
ఇంతచేసిన గోపాలుఁ డెంతసేయఁ
డమ్మ నేచెల్లి యిఁక వాని నమ్మనశమె!

కన్నడ॥ ఆది॥

ఈమాట విని నేనెట్లు సైతును।
రామరో త్రిశిరగిరి ధాముని చెలికాడో
నాముద్దు గోపాలుని నడక లేమందునె॥ యీమాట॥
చక్కెర బొమ్మమోవి నొక్కి రుచి చూచితే నేమి?
చొక్కించి నేను నీకు దక్కితి ననవలెన।
గ్రక్కున దాని బిగి కౌగిట జేర్చితేనేమి
యెక్కువైన యాసౌఖ్యమెందు లేదననవలెనా॥ యీ॥
కులుకులాడి సిబ్బెపు గుబ్బలు పట్టితేనేమి
మెలతలలో నీవె మేటి యనవలెనా॥
అలదానికి మనసిచ్చి యాటలాడితేనేమి
జలజాక్షి నీకెవ్వరు సాటిలేదననవలెనా?! యీ॥
ముదిత చెక్కిలి నొక్కి ముద్దులాడితేనేమి
మదనతి నిను విడువ మనసు రాదననవలెన।
మనను కేళిని ముమ్మాటికి గలసితే నేమి।
మనికి బ్రిహ్మానంద మిది యసం గానవలెన! యీ॥

వ. అని మఱియు నేమనుచున్నది.

చ. సరసములందుం బెక్కు నెక్కసక్కములిందు, బెడంగు ముచ్చటల్
మురిపెములందుం, బంతమును మోడియు నిందుం, గటాక్ష వీక్షణ

స్ఫురణములంచు, నెల్లనగు చూపులు నించు, నిదేటి చిత్రమో
హరి బహు జార చోరుఁ డని యాడిన మాట నిజంబు కోమలీ.

సీ. ఇటువంటివాఁడని యింతైనఁ దెలియక
నావంటి గుణియని నమ్మియుంటిఁ,
గపట మానసుఁ డని కలనైనఁ దెలియక
మంచివాఁడని మది నెంచియుంటి,
వంచనా పరుఁడని యించుకత్తోఁచక
దయగలవాఁడని తలఁచియుఁటి
బహు వల్లభుండనే భావంబు తెలియక
నావల్లభుండని నమ్మియుంటి

నమ్మనేచెల్ల మగవారి నమ్మరాదు
మొగము చూచిన నొకమాట మొగము చూడ
కున్న నొకమాట యేమని విన్నవింతు
సుదతి, కృష్ణుని నమ్మిస సుఖము గలదె!

సీ. వనితరో యక్కిణి వంచనచేసి
గొనకొని తానందుకొనెఁ గుసుమంబు
అందుకేమాయె నాయందుఁ గల్గి
యందచందంబులు నతిపౌరుషంబు

నెఱఁగదా రుక్మిణి! యెఱుఁగఁడా హరియు!
ఎఱుఁగరా భువనమం డెల్లవారలును!
నావట్టు దెలిసిన నంద నందనుఁడు
భామరుక్మిణి కిచ్చేఁ బారిజాతంబు.
నా సవతులలోన నగుబాటులాయె
నాసరివారిలో నన్వాల కాయె
నేమని తెలుపుదు నెటు నమ్మవచ్చు
కామిని, కృష్ణుని కపటంబు దెలిసె.
ఎలమిఁ గృష్ణుఁడు రుక్మిణింట నున్నపుడు
కలహభోజనుఁడు నాకస్మికంబుగను
పాకటంబుగ వచ్చి పారిజాతంబు
నాకృష్ణున కొసంగ నతఁడు రుక్మిణికి
నొప్పుగాఁ గుసుమంబు నొసఁగంగ నామె
కొప్పున ధరియించుకొనె నేమిసేతు!
ఇందుకా పెండ్లిచేసిచ్చెను నన్ను
నిందీవరశ్యాము కీపుడు మాతండ్రి.
మనసున్నచోట సమ్మతముగా నడచు,
మని దూఱినేల! యమ్మని యేమిసేయు!.
ఆవులకాపరి యగుచు నింపొందు
గోవిందు నిపు డనుకొనవలెఁ గాక.
లవలేశమైన మర్యాదని లేక

సవతి ముందఱఁ జొక్క సలిపె నేమందు!
నావంటి దానికి నగుఁబాటులైన
నేవనితల కింక నేమిదాఁ గాదు!
కలికిరో మనసునఁ గళవళపుట్టెఁ
దలఁకుచుఁ బాణములో తల్లడమందె,
చెలియలారా! యేమిసేయుంగ వచ్చు!
తలను వాసినవాఁత తప్పింపనళమె!

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. వయసు వచ్చీరాక వన్నెకెక్కనినాఁడు
బటువుగా గుబ్బలేర్పడనినాఁడు
కలయఁ గురుల్దువ్వి కట్టనేరనినాఁడు
చెలిమి బాలికలతోఁ జేయునాఁడు
అక్కఱితో బొమ్మలాట లాడెడునాఁడు
కన్నెపాయఁగాని చిన్ననాఁడు
రమణ సంయోగ సారం బెఱుంగనినాఁడు
సిగ్గని తెలియక చెలఁగునాఁడు
సన్నఁ జేపట్టి పెండ్లాడునాఁడు నాదు
చే విడువనంచు బాసలు చేసినాఁడు
మగలు పుట్టించి రాఁడయ్యె మాధవుండు
తోడి తేరమ్మ కృష్ణుని వేడుకలర.

మధ్య॥

పాయ మేల వచ్చెనె అమ్మనేచెల్లి॥ పా॥
ఈయెడఁ దిశిరగిరీశ్వరు చెలికాఁడు
నాయెడ దయలేక నన్నలయించుటకు॥ పా॥
బొమ్మరిండ్లు గట్టి బుడుతలతోఁ గూడి
బొమ్మల పెండ్లిండ్లు పొందుగను।
అమ్మనలును చిట్టిపొట్లకాయలు-
ఒమ్మిక నాడుచు నున్నట్టి తనకింత॥ పా॥
పొన్నారి దొంతులు పుటికలఁబెట్టి- గుజ్జెనగూళ్లు
వండి చెన్నుగను।
చిన్నపడుచులతోనఁ జేరియూరగించి
యెన్నఁడు సిగ్గని యెఱుఁగని తనకింత॥ ప్రాయ॥
ఓమనగుంటలు ఓమ్ము కుస్పలు లేమరో గుజగుజ
రేకులును॥

వామాక్షి యుక్తానవరము 'దేవుడిగిన్నె'
ప్రేమతోఁ నాడుచుఁ బెరిగిన తనకింత॥ పాయ॥

వ. అని పలికి జన్మము వ్యర్థమే యనుచుఁ జెలులఁ జూచి యేమనుచున్నది.

సీ. నెన్నుని మొమ్మును వీడకుండుటకును
బొలఁతి, కౌస్తుభముగాఁ బుట్టనైతి
అధర బింబంబును నానియుండుటకును
బోఁటిరో వేణువైపుట్టనైతి,

ప్రాణనాయకుఁడు నన్ బైకొనుండుటకును
బొలఁతికో పక్షినై పుట్టనైతి
ఎడఁబాయకను గటి నెనసియుండుటకును
భువి హేమచేలమై పుట్టనైతి

ఆడుపుట్టువుపుట్టి యిట్లవిధికాయె
వాని కృపలేక వయసెల్ల న్యర్థమాయె
విభుని నేమని దూఱుదు వెతలకాయె
నిపుడు కృష్ణుఁడు లేఁడాయె నేమిసేయ.

వ. అని మఱియు నేమనుచున్నది.

చూ. అద్యఖలు అతులతర కుసుమశర కరతల
విలసదలఘుతర ఖర శరపరంపరా సంధాన సంజాత
దురంత నిగంతర చింతాభరాక్రాంతం మమస్వాంతం।
అత్యంత జ్వలజ్జ్వాలా కరాళాసహనీయ విరహాగ్ని
సంతాప విభంగం మమ సర్వాంగం। సకలతరు
వికస దతులిత కుసుమ నికర
మకరంద బిందు సందోహస్యందన సంజనిత
మదమత్త మధుకర ఝూంకరణ శుకపిక ముఖ
శకుంతరావ ప్రీణితం మమ శ్రవణ యుగళం।
తృణాగ్రం చలదపి హరిరాగత ఇతి భ్రమేణాహర్నిశ
మనిమిష జాగరూకత్వ మవలంబ్య తదనురాగ

ప్రకట కమిన సయసయుగళ మనుకక్కం।
హాసఖి! ఏతస్మిన్ సమయే మదీయ మోహాంధకారం
కృష్ణమిత్థం వినా కథం యామ్యతి। మదీయ విరహ
కాననం కృష్ణ దవానలం వినా కథం శామ్యతి।
కథమపి నామాదిభిశ్చేతురుపాయై ర్మమ ప్రాణేశ్వరం
కృష్ణమానీయాత్యం తామోదం కురు.

సీ. లాలించి యిటకు నారమణుని దెచ్చిన
పణితికి రత్నకంకణము లిత్తు
బ్రియుని వేగమె యీడఁ బిలుచుక వచ్చిన
భామకు మగజూల సతకమిత్తు
దయితుని నాయింటిదాఁకఁ దోడ్తెచ్చిన
కాంతకు మొలనూలిగంట యిత్తు
గాంతుని నాకనుంగవకుఁ గాన్పించిన
తెఱనకు వేలియుంగరము లిత్తు

వినుమ యెఱులైన నాప్రాణవిభునిఁ దెచ్చి
పొందఁ జేర్చిన మేలైన భూషణములు
చాల మీకిత్తుఁ గృష్ణుని రుుడితిగాను
దామసింపక తోడ్తేరె తరుణులారా!

వ. అని పలికి సత్యభామామణి తనకుఁ బ్రాణపదమైన మాధవునిఁ జేరఁబిలిచి యేమనుచున్నది.

మోహన॥

వేగమె తోడితేవె మాధవి నీవు॥ వే॥
వేగ శ్రీత్రిశిరగిరి నిలయుని సఖుఁడైన
శ్రీగోపాలుని జాగు సేయక యిపుడు॥ వే॥
అతినరో నావిభుని నతివేగ తెచ్చితే
ఆదివారపుసొమ్మి లిచ్చేనే। హితవుగ నావిభుని
నిటుఁ దోడి తెచ్చితే నిందువారపు సొమ్మి లిచ్చేనె
మాధవి॥ వేగ॥
భామరో నావిభుని నడిగఁ దోడ్తెచ్చితే భామవారపు
సొమ్మి లిచ్చేనె। చామరో నావిభుని రుటితిగాఁ
దెచ్చితే
సౌమ్యవారపు సొమ్మిలిచ్చేనే మాధవి॥ వేగ॥
కొమ్మరో నావిభుని నెమ్మిని దెచ్చితే గురువారపు
సొమ్మి
లిచ్చేనె। సమ్మతిగా విభు నిచటికిఁ దెచ్చిన శనివారపు
సొమ్మి లిచ్చేనే మాధవి॥ వేగ॥

వ. అని పలికిన మాధవి యేమనుచున్నది.

గీ. ఏడువారాలసొమ్మిల నెలమినోసఁగి
ముక్కరయు నిచ్చితేని నీమొగనికడకుఁ
బోయి నీవంతలెల్లను బొసఁగఁ జెప్పి
వేగిరమె తోడి తెచ్చెద వెలఁది, వినవె.

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

గీ. రమణిరోసీకు నాపువారములసొమ్మో
లెలమితో నిత్తు నింక నీరెండు దక్క;
పెక్కు-భృగువాసరపుసొమ్మో ముక్క-రయును
బొలఁతి, యీరెండు ముత్తైదుపోణిమినుమి.

వ. అని మఱియు నేమనుచున్నది.

ఉ. సూర్యుఁడులేని వాసరము సోముఁడులేక మెలంగు
రాత్రియున్
ఆర్యులులేని రాజసభ యంగనలేని గృహంబు మంచియూ
దార్యము లేనిసంపదయు ధాసుణి ముక్క-రలేని
ముక్కు- మా
ధుర్యము లేని యాకవిత తొయ్యలి, వ్యర్థముగాదె
యెన్నఁగన్.

వ. అనిన మాధవి సమ్మతించి కృష్ణమూర్తినిఁ బిలుచుకొని
వచ్చెద ననఁగా సత్యభామ యేమనుచున్నది.

క. నే జాబు వ్రాసియిచ్చెద
నాజీలుగఁ గొంచుఁ బోయి హరిచేతికినిన్
ఈజాబు నీవొసఁగి యా
రాజీవదళాక్షు నిటకు రమ్మును చెలియా.

వ. అని పలికి సత్యభామామణీ జాబు వాయించి యిచ్చిటన యొటునలెను.

ద్వి. శ్రీమతుల్ యదుకుల శేఖరులైన
కామినీజన బృంద కందర్పులైన
సార సద్గుణ గణ సంపన్నులైన
చాను మహా మేరు సమధీరులైన
యష్టలక్ష్మీ విలాసాంచితులైన
శిష్ట శిష్టాది సేవితులైన
నిత్యాన్న దాన మనీషాఢ్యులైన
సత్యనీతాచార సంపన్నులైన
భక్తజనాభీష్ట ఫలదాతలైన
సక్తంచర భుజంగ నాగారులైన
యవ్యయులైన నిరాకారులైన
యవ్యక్తులైన నిత్యానందులైన
మామనోహర రాజమాన్య రాజశ్రీ
స్వామివారి పదాంబుజాతంబులకును
సత్యభామామణి సాష్టాంగ మెఱిగి
యత్యంతభక్తి జేయఁగలవిన్నపము
క్షేమమై యున్నాము క్షితి నేటివఱకు
స్వామి యోగక్షేమ సంతోషములను
నాయెడఁ గరుణించి వినుఁము మీఱఁగను

వాయించి పంపఁగావలయు నిత్తఱిని.
ఇచ్చటినుంచి మీరేఁగిన పిదప
మచ్చరంబున హెచ్చి మఱి చేరవచ్చి
మర్మాగ్గుఁడగు మన్మథుండు నామీఁద
మర్మంబు మనసున మాటికి నుంచి
పొదల మాటునను నేక్కునఁ బొంచిపొంచి
మదమునఁ జెఱకువిల్ మఱి నంచినంచి
చనికి నసంతావమ్మును గూఁడి హెచ్చి
తన దళంబులతోడ దండెత్తి వచ్చి
చండతరాశీ విషజ్వాల తీక్ష్ణ
కాండంబు లెదమూయఁగా నెంచినాఁడు.
పాణేశ, నీ వె యీపట్లు రాకున్నఁ
బాణముల్ నిలవు మీపాదంబులాన,
శరణాగతులను రక్షణసేయఁబూను
బిరుదు నిజంబైన వేగ రానలయు.
ఇవి తామరసపత్రమే కాగితముగ
నవరించి కస్తూరి చాయ యొసర్చి
నఖరాగ్ర లేఖని సమర నీసుద్ది
లిఖియించి పంపితి, లీల నీజాబు,
సదివేల జాబుల పగిదిగా నెంచి
కదలి వేగమె వచ్చి కాపాడవయ్య.

వ. అని యిట్లు సత్యభామామణి వాయించి యిచ్చిన జాబు మాధవి గైకొని యతిత్వరితగతిం జని కృష్ణమూర్తింగని దండప్రణామంబు లాచరించి జాబొసంగి యేమనుచున్నది.

శంకరాభరణము॥

పిలుచుకురమ్మని పంపెరా। సత్యభామామణి॥ పిలుచు॥
చెలువైన శ్రీశైశిరగిరి నిలయునికి నెచ్చెలియై
వెలసిన గోపాల సత్యలలనామణి యొట్టు పెట్టి॥
పిలుచు॥

పలుకన్ను సడ్డసేయవు తెలపవు దానిపేరంటే।
చులుకన చేసేది మేరా యలుక లేరా చెలివెంట నె॥
పిలుచు॥

వ. అని పలికి జాబు చదువుకొమ్మనగా కృష్ణమూర్తి జాబు చదివెనట.

'శ్రీమతుల్' ఇట్లు జాబు చదువుకొని కన్ను లెఱ్ఱజేసి. మాధవిని జూచి కృష్ణమూర్తి యేవనుచున్నాడు.

గీ. రమణి రుక్మిణి కన్నను రాధకన్న
సత్యభామకు నేపాటి చక్కదనము
చాలుఁ జాలును దానిందజాలమెల్ల
నేనెఱుంగును దానింటి కేను రాను.

వ. అని నిరాకరించి పలికిన మాధవి మఱలి వచ్చెనఁటయెటువలెను.

పాత్రి ప్రవేశము॥ చెలికత్తె॥

వ. ఇట్లు వచ్చిన మాధవినెదుర్కొని సత్యభామ యేమనుచున్నది.

క. గోపాల దేవుఁడిచటికి
నీపట్లను వచ్చునో మఱిప్పుడు రాఁడో
రేపగలు రుక్మిణింటను
గాపుర మున్నాఁడొ యొళవు గంటివె చెలియా!

వ. అని యడిగిన సత్యభామను జూచి చెలి యేమనుచున్నది.

చ. హరికడకేఁగి పచ్చితివి యచ్చట సాగవు మాపిఱియం
బులున్
వసుసకు నెంత తాఁ దెలుపవచ్చును, వాని తలంపు
లిట్లిటం
చెఱుఁగఁగరాదు; గాదనుచు నీడకు వచ్చునొ రాక
యుండునో
సరసిజనేత్రి రాదియదొ సారెకు నిట్లని తెల్పశక్యమే!

వ. అని మఱియు నేమనుచున్నది.

సురటి॥

ఏమి చెప్పుదు సత్యభామ వానిగుణము లెంతని విన
రింతునె।
భామ త్రిశిరగిరి ధామసఖుఁడైన గోపాలకృష్ణుఁడు
మునుపటి

వాఁడు గాఁడె॥ ఏమి॥

జగడంపు ముని యిచ్చిన పున్నాచేకొని సకియు రుక్మిణి
చేతికి నిచ్చి యిది నీకుఁ।
దగును ఇతరులకుఁ దగదనియించుక। మొగమోట్లు లేక
నా మోముముంగలఁ బలికెఁ॥ నేమి॥
పడఁతిరో నీసవతులెల్ల నీదు వామపాదముక్రింది
వారని ముమ్మాటికిఁ। జడదారి పలుకగ విని
గోపాలుఁడు

సమ్మతించియుండె సమ్మక్క నేచెల్ల॥ ఏమి॥
ఆరుక్మిణిముంగల నాడుదుఁడు నీపేరెత్తి దూషింప
విని సమ్మతించుక। యూరకుండెనుగాని దాని
పేరెత్తుటకుఁ గారణ మేమని కమలాక్షుఁ డడిగెన॥
ఏమి॥

వ. అని పలికిన వాక్యంబులు విని విరహతాపంబుచేమిగుల
నొగిలి యేమియుఁ దోఁచక మూర్ఛచెందిన వెఱఁగంది చెలులు
శైత్యోపచారములు చేసిరఁట యెటువలెను.

కేదారగౌళ॥ ఆది॥

ఉపచారములు సేయరే సత్యభామకు॥ ఉప॥
కృపగలుగు శ్రీశిరగిరినిలయుఁ సఖుఁడైన కృష్ణునిపై
మోహము చెంది బడలినది॥ ఉప॥

పన్నీటఁ దడియొత్తరే పునుఁగు జవ్వాది పరిమళములు
పూయరే।
చెన్నైన జీనిసుకటి చేఁగొని విసరరే_ కన్నెలార మంచి
గంధపొడి చల్లరే॥ ఉప॥

మునుపము కుసుమేసు దహనము బొందు
మల్లెలు వెదచల్లరే। అరవిందముల పాన్పు సతివకు
వేయరే

వివవాజులు జాజులు వేసలిఁ జుట్టరే॥ ఉప॥
కుంకుమ కస్తూరి చుక్కెసు గంధము కుచములపై
సలఁదరే।
కంకణములు ఘలు ఘల్లని మోగియఁగ పొంకమైన
సిగ్గు
నేర్పున వినిపింపరే॥ ఉప॥

వ. ఇట్లు చెలులు హైతోపచారములు చేసిన దెలివిగలిగి
కనులు తెఱచి చూచి చెలులతో నేమనుమన్నది

సీ. పన్నీరు గంధంబు పైపెద చల్లేరు
తీరునా విరహాంబు దీనిచేత!
మొగని రూపము పటమున వ్రాసి చూపేరు
తీరునా మమతలు దీనిచేత!
సొగసైన వువ్వుల సురటిచే విసరేరు
తీరునా బడలికల్ దీనిచేత!
సారెకు నైతోప్యచారముల్ చేసేరు
తీరునా తాపంబు దీనిచేత!

వట్టిమాటలచే నాస లెట్టుతీరు!
ప్రియము గల్గిన మీరు నాప్రియునికడకు
వేగిరమె పోయి యిపుడు నాపెతలఁ దెలిపి
తోడితేరమ్మ కృష్ణుని వేడుకలర.

న. అని పలికి యత్యంత సాహసంబునసత్యభామ యేమఁను చున్నది.

సీ. సుమనోరజములను చుక్కనిప్పలలోనఁ
బలుమాఱు నేనింకఁ బడకమానఁ
గఱకైన చిగురాకు గండక త్తెరచేతఁ
గుత్తుక దెగఁగోసికొనకమాన
నలరెడు పండువెన్నెల కాఱుచిచ్చులో
గ్రిక్కున నేదుమకకను మానఁ
గాఁగెడు పన్నీటి కాలువలోపలఁ
గడుఁ దెంపుచే మునుఁగకను మానఁ

దపసి చేసిన మాయకు దనుజారి
వంచనకు రుక్మిణీమణి వన్నెలకును
నేను నున్నట్టి యునికికి నిజముగాను
బ్రాణములఁ దెంపుచేయక మానసిపుడు.

సీ. మాటికి విషపానమైనఁ జేయఁగవచ్చు
విరహవేదనకోర్వఁ దరముగాదు,
మఱి శిలీముఖముల మది నొత్తుకొనవచ్చు
విరహవేదనకోర్వఁ దరముగాదు,
చిచ్చులోనైనను జొచ్చి నెళ్ళఁగవచ్చు
విరహవేదనకోర్వఁ దరముగాదు,
తెగువతోఁ గుత్తుక తెగఁగోసికొనవచ్చు
విరహవేదనకోర్వఁ దరముగాదు

ఆడుపుట్టువు వ్యర్థమై యవనిఁ గలిసె
ప్రాణములు వానికై సమర్పణముసేయు
కేను మానను ఎట్టిచందానలైన
వేగఁ గృష్ణుని దేరమ్మ వెలఁదులారా!

సీ. నీలజీమూత సన్నిభ శరీరము నాచు
కుచశైలములమీఁదఁ గూర్పరమ్మ
అతసీకుసుమ సన్నిభాత్యద్భుతాంగు నా
కలువదండలతోడఁ గట్టరమ్మ

రమణీయ తరతమాలశ్యామలాంగుని
మత్తను లతికతో మలఁచరమ్మ
హరినీల నిభ కళేబరుని నాజిగికంట
సలితో జతగూడ సలుపరమ్మ
అతుల శతకోటి సూర్యప్రభావిభాస
మానగాత్రుసిఁ దెచ్చి మదాననాబ్జ
మునకు వికసన మొనరించి మనుపరమ్మ
జాగుచేయకుఁ డమ్మ యోచానళాక్ష.

వ. ఇట్లు విరహాంబు సైరింపఁ జాలక తత్తరపా టొందు చున్న యవసరంబున మకుబలంబుల కోలాహలంబులు విన వచ్చిన నులికిపడి యేమను-చున్నది.

సీ. కోకిల గుంపులు గుమిగూడి కూసేని
చిలుక పోఁజులు కలకల మనేని
గోపనంక గుబుకులు మిఱుమిట్లు చేసేని
కలహంస నికరముల్ నెలువడేని
నలు మయూరములు తెక్కలు విచ్చి యాడేని
తుమ్మెద మొత్తముల్ ఝమ్మనేని
వలిగాలి బెబ్బులివలె దూఁటి సాగేని
యల వసంతుఁడు కంటికగపడేని

చిలుక గా బావజీకుండు చిగురుటాకు
గత్తి చేబూని రుషిపించి హత్తి హత్తి
యప్పుడే పొంచి మిటమించె నమ్మచెల్ల!
కృష్ణునిక నైన దోష్టే వె క్కీరవాణి!

క. ధం ధం ధణ ధణ యనుచును
దుందుభిరవముల్ సెలంగ దోర్బలవిలసత్।
గంధవహ వాహుండై శగ
సంధానము సేయ ముందు నారిన్ వెడలెన్॥

ద్వి. ఓలిమై మొగలిపువ్వు తుపాకిఁ జేసి
లీలతో బొండుమల్లెల గుండ్లు చేసి
సొగసైన పచ్చికస్తురి మందుచేసి
జగతిఁ బుప్పొడిని రంజకముగాఁ జేసి
నగి కురువేరు జానకి త్రాడుచేసి
నిగుడు గన్నేరుమొగ్గ నిప్పుగాఁజేసి
లలిఁ దమ్మితూఁడు సలాకగాఁ జేసి
పొలుపు మీఱంగఁ బూఁబొదలకు డాసి
యిదె వచ్చె మన్మథుఁ డీక నేమిసేతు
మదనతులార, నా మగనిఁ దేకమ్మ.

బృందావన సారంగ॥

చెఱకు విలుతుఁడు వెడలెను।
యీవేళ నాపై॥ చెఱ॥
చెఱకు విలుతుఁడు చుఱుకు చుఱుకని యురముదూయ
గఱకు టమ్ములు కరుకు కరుకని నాటింప॥ చెఱకు॥
తూరీగ జంగి చిక్కటూరి చేఁబూనుక
తారుచును మితి మీఱి యీసారి సారి॥ చెఱకు॥
పొదలుచున్న యట్టిపూఁ బొదలకడఁ బొంచితు
మ్మెదల నారి వింటను గదలక సంధించి॥ చెఱకు॥
రోసముచేఁ గనులెట్టఁ జేసి మీసము వడి
వేసికొనుచు సిరావేశముతోఁ గూడి॥ చెఱకు॥
మేలైన త్రిశిరగిరి నేలు హరి నెచ్చెలియూ గో
పాలుఁడు ననుఁ బాసిన వేళ గురిచేసికొని॥ చె॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. పొంచెనే చెఱకువిల్ వంచెనే శరమునం
ధించెనే మాధవీ పంచశరుఁడు
డాసెనే రభసంబు చేసెనే ఝుమ్మని
మోసెనే మాధవీ మొనసి తేంట్లు
మెల్లనే చిచ్చుగా నల్లనే వెన్నెల
చల్లనే మాధవీ చందుఁడుండు
కలఁకనే మితిమించి కలికెనే కలకల
పలికెనే మాధవీ చిలుకగములు

అల్లదె వసంతుఁ డల్లాడ నుల్లసిల్లి
వెల్లివిరిసెను బవనుండు విసరఁ దొడఁగెఁ
గోకిలలు పాడెఁ గేకులు కునిసియూడె
నేమి సేయుదు విరహంబు నెటులసైఁతు.

వ. అని పలుకుచున్నంతన మదనుండు ప్రత్యక్షమై నిలిచి నట్లు తోఁచిన సత్యభామ యేమనుచున్నది.

శా. ఏరా నీవతినిర్దయాపకుఁడవై యిట్లేల యేఁచేవురా
ఈరీతి న్నలయింప నాయమటరా, యీకంటు నీకేలరా
పోరామల్ పొనరింపఁగాఁ దగదురా పోరా, చలం బేలరా
తోరంబైన పరాక్రమం బిపుడు నాతోనా రతీవల్లభా.

సీ. విరహాగ్నిచేఁ గుంది వెతచెందువేళల
మండింతురా మంటమారి మార!
మోహసాగరమున ముంచిగి తేలెడువేళ
శరవృష్టి గురుతురా పరుషమార!
తమకంబుచేతను దత్తరించెడువేళ
చెఱకువిల్ వంతురా చెనఁటి మార!
వలపోవఁ జాలక చరియించువేళల
బలము లంపింతువా పలున మార!

నీదు రథ మేడు తున్కలై సింగిజాజి
నీదు బలములు చెట్లకు నెగసి పాజి
నీదుధూపం బధూపమై నిగుడుపాజి
నీధనుర్గుణరవమాజి నిలను మార!

సి. గళమున నలఁదిన కస్తూరి గనుఁగొని
విషమని యెంతురా నెట్టేమదన!
కొమరొప్పు నుదుటి కుంకుమచుక్కగని ఫాల
నేత్రిం బనెంతురా నేఁడు మదన!
విరహంబునను మేన పెలసిన పాండిమ
భూతి యనెంతురా పోక మదన!
తల నిడుకొన్నట్టి యలకును గని చంద్ర
లేఖని యెంతురా లేక మదన!
పరమశివుఁ డని మదిలోన బ్రమసి బ్రమసి
యెంచి మిథి మించి చెఱకువిల్ నంచి వంచి
పొంచెద గుఱించి శరము సంధించఁ దగునె!
యయ్యయో దోసకారియైనట్టి మదన!

సి. నీలోత్పల శరంబు నీవు ప్రయోగింప
నిడుద కన్నులచేత నేజయింతు
నీరజాతశరమ్ము నీవు ప్రయోగింప
నెఱో గరమ్ములచేత నేజయింతు

నిండు చూత శరంబు నీవుప్రయోగింప
నిగ్గుపాదములచే నేజయింతు
నిగుడు మల్లె శరంబు నీవుప్రయోగింప
నీలైన నవ్వుచే నేజయింతు

వద్ద నీవుండి చెఱకువిల్ వంచితేని
నిడుదలైనట్టి బొమలచే నేజయింతుఁ
జాలు నీబంటు తనమిందు నాఁగ దిపుడు
ఏల పోకిళ్ళఁ బోయేవు బాలమదన!

సీ. నీమ కాల్బలములు నింగి పాలౌఁగాక
నీవిల్లు ఖండమైపోవుఁ గాక
నీనారి తెగిపడి నెఱిఁ బమ్మలిడుఁగాక
నీతేరు తునియలై నెగడుఁగాక
నీధ్వజంబులు రెండు నీటిపాలౌఁగాక
నీరూపు బూడిదై తీఱుఁగాక
నీశరంబులు వాఁడి నిగ్గులి యడఁగుఁగాక
నీమదోద్రేకంబు నిలుచుఁ గాక

తోయజాక్షుల వెతఁబెట్టు దోహినవనుచు
శివుఁడు మదినెంచి భస్మంబు చేసెనిన్ను
తిరిగి బ్రదికించి శల్యంబు దెచ్చినొక్కొ
చెల్లఁబో యేల యేఁచెను చెనఁటి మదన!

సీ. స్త్రీలపై బాణముల్ చెనకియే సెడివేళ్ళు
విఱిచకనే యేల విడిచె శివుఁడు,
కంటుగాఁ దనకంటిమంటచేఁ బడఁదోసి
యేల నిన్ బ్రిదికించె నిపుడు శివుఁడు,
నీళ్వాజంబులు రెండు నీటిపాలుగఁజేసి
నిన్నేల మన్నించె నేఁడుశివుఁడు
అంగహీనంబుగా నైయుండ భువిలోన
నిన్నేల వెలయించె నేఁడు శివుఁడు
నీవు మదిఁబుట్టినప్పుడే నీదుతండ్రి
యువరగత లోకములు గాల్చి చెదరఁజేయు
పాపకర్ముండ వని నిన్ను బైటవేసె
విరహిణులకెల్ల మృత్యువై వెలయుమదన!

ఆనంద భైరవి॥ ఆది॥

మదనా శరములు సూటిగ నాయెద
నాటించిన నీకనే దాళుదునా। తరుణీజన భయంకర
మదనా

చలమిఁకేల దుర్గుణసదనా। ఇది మేరగాదు॥ మదనా॥
పోరా నాతోనిటునలెఁ బోరాటము సేయుట నీకిది
మేర! భూర్త్తగోపాలకుమార। బాణ
ఘాతి కోర్వలేర। యిది మేరగాదు॥ మదనా॥

చలమా విరహుల నేచేదొక పొలమా యింతకు
మేమొవ్వగలమా యిందుననేమైన ఫలమా
నాయెదుటనె కోలాహలమా । యిది మేరగాదు॥
మదనా॥

ఈపాపము నీకేలర సుమచాపకరినసటాటోపా।
క్షీరగిరిస్థిత నిర్లేపా వికలీకృత నిజసదాపా।
యిది మేరగాదు। మదనా॥

వ. అని పలికి వెన్నెల కొఱకు సైరింపఁజాలక చంద్ర
నూషణ చేసెనఁట యెట్టునలెను.

సీ. నీకుటిలత్వంబు నేటికి నామోఁదఁ
గనిపింపఁ జెల్లునా కమలనేత్రి!
నీవిషజాతత్వ మీ వేళనామోఁదఁ
గనుపింపఁ జెల్లునా కమలనేత్రి!
నీయుదోషబుద్ధిగతి నామోఁదఁ
గనిసింపఁ జెల్లునా కమలనేత్రి!
నీవు వెన్నెల చిచ్చునేఁటికి నామోఁదఁ
గనిపింపఁ జెల్లునా కమలనేత్రి।
భువిని బమునాయతుని-పులైపోవునిన్ను
మరలబ్రిదికించెఁగా మంటమూరిబ్రహ్మ
యేల తెరుణుల పాప మీ వేళ నీకు
నవనిఁ దోఁబుట్టునకు ద్రోహమైనచంద్ర!

సీ. భువిఁ గన్నతెండ్రినిఁ బొంగిబోరగిలంగఁ
బడఁ దోచినట్టి బల్ పాపివీవు,
ఒక్క రోహిణిఁ దక్కఁ దక్కిన భార్యల
మండించు బలుమంటమారి వీవు
గురుపత్నియనియెడు మర్యాద లేకను
జేఁబట్టి యెససిన చెనఁటివీవు.
ధరఁ దోడఁ బుట్టినదాని యింటికిఁ గీడు
దలఁచినయట్టి ఘాతకుఁడవీవు
కాన నీజన్మమెన్నఁ జోఁ గడిది పూర్వ
పక్షమేగాని సిద్ధాంత పటిమ లేదు
ఇట్టి కుటిలుఁ డనెంచక యీశ్వరుండు
నిన్ను శిరసావహించెఁగా నేఁడు చంద్ర!

సీ. కామినీజనముల కన్నీటివెల్లిలో
నేల పోనైతివో బాలచంద్ర!
విరహిణీ కాంతల విరహాగ్నిలోఁ బడి
నీఱుగానైతివో నీరజారి!
నెమ్మి వియోగుల నిట్టూర్పుపొగలచే
సమయకపోతివో కుముదమిత్ర!
యబలల వెతపెట్టు నన్యాయమునఁ జేసి
దునిసి పోనైతివో దోసకారి!

యిపుడు క్షయచేత హతుఁడవై యెలమి పొందు
రోగివైయుండి యోగుఁడుద్రోహి, నన్ను
మించి చిచ్చు వితాన మండించు టెల్ల
నీకు న్యాయంబుగాదురా నేఁడు చంద్ర!

సీ. స్త్రీలనెల్లను గాఱుచిచ్చునై మండించు
చందంబు నీకేల చందమామ!
చక్రంబులకును విషాదంబు గల్పించు
చందంబు నీకేల చందమామ!
సత్సంతతుల కాంతి సారెకు నణఁగించు
చందంబు నీకేల చందమామ!
క్షితిఁ బతివ్రతలను జెనకి మర్యాదమాన్చు
చందంబు నీకేల చందమామ!

యోరి కుటిలుఁడ, పాపాత్మ యోరి దోష
కారి, నాపట్ల నింత కర్కశుఁడవగుచుఁ
దోడఁ బుట్టిన వాఁడంచుఁ దోఁచకిపుడు
సారె కలయింప న్యాయమా చందమామ!

సీ. పెను గురుద్రోహాని పేరందితివిగదా
సంతతంబును నీవు చందమామ!
దోషాకరుండను ఘోషగన్నెనుగదా
సంతతంబును నీకుఁ జందమామ!

తోడఁ బుట్టినింటికిఁ గీడెంచితివిగదా
సంతతంబును నీవు చందమామ!
అబలల పాలింటి యముఁడవైతివిగదా
సంతతంబును నీవు చందమామ!

అమరులెల్లను నిను గుటుక్కనుచు మ్రింగ
లీలఁ బెనుబామునిను గబళీకరింప
శంకు నీయందుఁ గలిగి కలంకు పొడమఁ
జాల సన్నట్టులేతురా చందమామ!

సీ. కోరలచేఁ బట్టి యారాహు కబళింప
సమయవైతి విదేమి చందమామ!
ఎలమి సురాచార్యుఁ డిచ్చిన శాపాన
సమయవైతి విదేమి చందమామ!
వేల్పులు మ్రింగినవేళ జీర్ణంబుగా
సమయవైతి విదేమి చందమామ!
విషముతోఁ బుట్టినవేళ నాకాఁకచే
సమయవైతి విదేమి చందమామ!

తోడఁబుట్టినయింటికిఁ గీడుదలఁచు
వాఁడ వీకనీకు వావేల నరుగుదేల
రమణులను నేచు పాపకలంకమిపుడు
నిన్ను జుట్టక విడుచునా నేఁడుచంద్ర!

క. పగలింటికిఁ బగవైతివి
యగణితపన్నార్గవృత్తి నణఁగించితి; నీ
వగ నుఱికి సున్నమైనను
బగ విడువవు దోహబుద్ధి వలదురచందా!

చ. ఇలఁ గలకంఠనాదతతి కెన్నఁగ నన్నగధారిజాతహా
స్త లలిత కాండఘాత కెవఁజల్లని చల్లని గాలిరాఁగనే
నలికళికీరసంతతికి హా యని హాయని లేక తాఁగా
నిలఁగలనా! నికృష్టరజనీచర! నీకరశాత హేతికిన్॥

ఆహారి॥

నీచందమిఁకఁ జూపి యేఁచం దగదురోరి
చందమామ! మంచి! రాచవాఁడవనైతే రమణుల
నేఁతురా చందమామ॥
నిండు వెన్నెల చిచ్చు నిగిడింపకురోరి చందమామ॥
సుర-
మండలములు నిన్ను మఱి మింగఁ బోయేసు చంద
మామ॥
సగఁ బెట్టి సన్నిల్లు భాధింప వలదుర చందమామ!
పుట్ట!
నెగడు పెద్దపాము నిను గబళింపఁబోయెను చందమామ!
అబలల పాలిటి యముఁడవై యున్నావు చందమామ!

నిన్ను। బ్రిబలమైన క్షయము బాధింపకుండున చంద
మామ॥

లక్ష్యము లేక రవ్వ చేసితి వేని చందమామ। నీకు।
దక్షునిశాపము దగులక మానునె చందమామ।
మోహసాగరమున ముసిఁగి తేలే వేళ చందమామ।
ఈదోహబుద్ధి గుర్తురోహా నీకేలర॥ చం।।
రవ్వసేయక త్రిశిరగిరీశ్వరుఁడు నిన్ను। చంద॥
తల–పువ్వుగా నిడుకొన్నఁ బోకెళ్ళఁ బోయేవు।। చంద॥

సీ. చుఱుకు వెన్నెలకాఁక చూపెద వేమిరా
సంకజారీ, నిన్ను పాముకఁ అన,
పంచబాణములు నాటించెద వేమిరా
మార, నీకూపంబు నీఱుగాను
చెనఁటి, నక్ దపియింపఁ జేసెద వేమిరా
మాధవా, నీమదంబడవిఁ గలియు
నెస వేడి వేడిగా నిసరెద వేమిరా
మలయానిలా, నిన్నుఁ జిలువఁమింగ

నెలమి నెలదోఁటఁ గలకలఁ బలుకు చిలుక!
పంజరంబున నినుజెఱఁబట్టి వేయు
నన్ను నలయించినంతఁ గొన్నాళ్ళకైన
మదము లుడుగకపోవునే మహిని మీకు!

న. అని చంద్రోపాలంభంబు చేసిన తదనంతరంబునఁ
జెలులఁ జూచి యేమనుచున్నది.

సీ. అడవిలో నొకవృక్షమై యుండుచేనేలు
రట్టడి యామడై పుట్టుకంచె,
ఘనశైలమున రాయిగా పగుండుటనేలు
రట్టడి యామడై పుట్టుకంచె
ఆకాశమునఁ బక్షియై చరించుటనేలు
రట్టడి యామడై పుట్టుకంచె
అలగుహలను మృగంబై నసించుటనేలు
రట్టడి యామడై పుట్టుకంచె,
ఆడుపుట్టువుఁ బుట్టి యిట్లివిధికాయె
వానికృపలేక నయసెల్ల న్యర్థమాయె
నేమిసేయుము! నీమోహ మెట్లులైతు!
నయ్యయో యింత యన్యాయ మవనిఁగలదె!

సీ. వృథా నిర్గంధ కుసుమం
వృథా నిష్పండితా సభా।
వృథా నిశ్చంద్రికా రాత్రి
వృథా నిష్కాంత యూనం।

వ. అని మఱియు నేమనుచున్నది.

ఆ. వె. ఏఁబరాఁడు కృష్ణుఁ డెవఁతెమాయలలోనఁ
దగిలినాఁడొ! తెలియుఁ దరుణులార!
ఏమిసేతు! విరహ మేమనిసైరింతు!
తోయజాక్షు నిటకుఁ దోడితేరె!

శంకరాభరణము।। చా।।

ఏలరాడు తెల్పవే గోపాలుఁడు।। ఏల।।
ఏలరాడు ఈవేళఁ ద్రిశిరగిరి నేలినచక్కని
వేలుపు చెలియకా గోపాలుఁడు
పలు నిందల జాలము సేయుచు నేలలనామణి
పాలైనాఁడో తెలియఁ।। ఏల।।
వన్నెకైకలోసఁ జెన్నుగఁ గిక్కిఱిసి యున్న
యట్టి చిన్ని
చన్నులపైమంచి క్రొన్నెలవంకలు తిన్నగఁ గావించి
యెన్నో సరసములు మిన్నఁగఁ జేసిన కృష్ణుఁ॥ డేల॥
వాలుగంటినిడు వాలుకీల్జడకు మేలౌసన్నజాజి
పూలట్టి సవరించి పాలుగారుచెక్కు లోలిముద్దులాడి
బాళిమోవితేనె గ్రోలిన చక్కని కృష్ణు।। డేల।।
ముప్పిరిగొన్నట్టి గొప్పప్రేమను గళ, మప్పళించి నన్ను
రెప్పవేయక చూచి కప్పురంపు మడుపు లుప్పొంగి
కొత్త్రో
కొసఁగి తెప్పన రతులను దెప్పలాడించిన కృష్ణుఁ॥ డేల॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. నగధరు మోవి పానక మానకనుగాని
దాహంబు తీఱునా మోహనాంగి!
వనజనాభుని కౌఁగిటను గదించకగాని
తాపంబు తీఱునా తలిరుఁబోఁడి!

మధుకైటభారితో మాటలాడకగాని
మదిఁ జింతదీఱునా మధురవాణి!
పుష్పోత్తముఁడితోను భోగింపకనుగాని
యాసలు దీఱునా యంబుజాక్షి!

నాతిరో పెన్నములచ్చు ఎన్నఁటికి వచ్చు
నెప్పుడు చనవిచ్చుఁ దాపంబు లెప్పుడు విచ్చుఁ
గోర్కు లెప్పుడెచ్చు విభుఁడు నేకొలఁది మెచ్చుఁ
దోడితేరమ్మ కృష్ణుని వేడుకలర.

న. అనిన సఖి యేమనుచున్నది.

బిలహరి. ఆది॥

ఏల పెత్తలు చెందేవే యోసత్యభామ।
యెందుకు నిట్టుల కుందేవె।
కన్నీరు నించవలదే యోసత్యభామ।
కరగిన నేమి గలదె॥
ప్రాణములు తెగువసేయకే యోసత్యభామ।
పలుమాఱు మనసు రోయకే॥
తాపము చెందనేలనే యోసత్యభామ।
త్వరగా మీఁకఁ జాలునే॥
చెలువుని నిన్నుగూర్చెనే యోసత్యభామ।
చింతలెల్లఁ దీర్చెనే॥

తెలిసి తానే వచ్చునే త్రిశిరగిరీశు
చెలికాఁడు నినుమెచ్చునే॥

వ. అని యిట్లు సఖి పల్కినఁ గొంతధైర్యం బవలంబించి
యుండెనంత.

మ. పరరాజన్య కిరీట సంఘటిత దీవ్యద్రత్నపరిభో
త్కర నీరాజితపాద, భవ్యమహిమోద్యచ్చంద్రికాళీశ్వర
స్థిర కారుణ్య కటాక్ష లబ్ధ విమలశ్రీచోళరాజ్యేందిరా
కర బాహామర సింహభూప, సకలక్ష్మాపాలచూడామణీ !

ఇది శ్రీచోళసింహాసనాధ్యక్ష భోసలప్రతాపసింహరాజ
పూర్వ పుణ్య పరిపాక స్వరూప యమునాంబికా గర్భశుక్తి
ముక్తికాయమానానామరసింహ మండలాధీశ్వర నామాంకితం
బైన మంత్రి మార్తాండ శివరాయ కారితంబైన శ్రీమత్
సుగంధి కుంతలేశ్వర కరుణా కటాక్ష వీక్షణ సుధాసార
సంజనిత చతుర్విధ కవితానిర్వాహక శాండిల్యగోత్ర పవిత్ర
కవిరంగయామాత్యపుత్ర విద్వజ్జనవిధేయ మాతృభూత కవి
నామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణ నాటకంబునందుఁ
గృష్ణమూర్తినద్దకు సఖునిబంపి పిల్వనతఁడు రాననినఁ దాఁబోయి
నిష్ఠురోక్తులాడియు రాననిన మరలివచ్చి విరహంబునఁ బొగు
లుచుఁ జందాదిద్యుపాలంభంబుచేసి చెలుల హితోపదేశంబున
సంతోషంబున నుండుటయు ననుకథల మెలంగు నిది తృతీ
యాంకము.

పారిజాతాపహారణము

చతుర్థాంకము

శ్రీకళ్యా, సుగుణహారా,
చామమహోదార, సుకవిజనమందారా,
ఘోరారి మద విదారా,
క్ష్మీరాబ్ధిగభీర, యమరసింహ వజీరా!

క. అవధరింపుము నీవేర నంకితముగఁ
భారిజాతాపహరణంబు బాగుమీఱ
నాటకముగాను రచియించినానువేడ్క–
నెలమినంయుఁ జతుర్థాంక మెట్టిదనిన.

వ. ఇట్లు చెలికత్తెలు పలికినం గొంతతడ వూరకుండి విర హోద్రేకంబు సైరింపఁ జాలక చెలికత్తెలఁ జూచి యేమనుఁ చున్నది.

సీ. చెలికత్తె నంపించి పిలిచినరాఁడాయెఁ
జెలికత్తెతోఁ మాఱు పలుకఁడాయె
సవతి ముంచఱ నన్ను సడ్డసేయఁకపోయె
సవతికి నేనన్న చప్పనాయె
నతనికిఁ నాపట్ల హితవు తోఁచనిదాయె
నతను బాఱితేను అధికమాయె
నాసరివారిలోఁ నవ్వుల కెడమాయె
మగఁడు నామర్యాద మఱచిపోయె

వసుఁ డిటకు రాక వయసెల్ల వ్యర్థమాయె
స్వామికిని గాని శృంగార మేమిసేయుఁ
దెలివి మీఅంగ నేఁబోయి తెలియుఁ బలికి
ప్రాణనాథుని నెటులైనఁ బట్టి తెత్తు.

న. అని నిశ్చయించి సత్యభామామణి విరహంబు సైరింపఁ జాలక కృష్ణమూర్తి చెంగటికి వచ్చి యేమనుచున్నది.

పరుజు॥

ఏహి ఏహి గోపాలకృష్ణ- పాహి పాహి॥ ఏహి॥
ఏహి ఏహి మాం పాహి పాహి మే దేహి తవపరిరంభం।
మృదులాహిశయన కంసాహి ఖగ! జగన్మోహిత
గోపస్త్రీ హితమూపా॥ ఏహి॥
నంద నందన సనందన నుత గోవింద భక్తహరిచందన
పరమానందరూప ముచుకుంద వరద సంక్రందనసందన
వందిత చరణా॥ ఏహి॥
మిత్ర నిశాకరనేత్ర పవిత్ర చరిత్ర నీలనిభ గాత్ర
మునిస్తుత పాత్ర బకశకట జైత్ర హరే సుపత్రి సత్ర
యదుగోత్రజ శౌరే॥ ఏహి॥
అశ్వముఖ సకల విశ్వంభర సర్వేశ్వర నిరవధి ఐశ్వర్య
ప్రద-
శాశ్వత త్రిశిరగిరీశ్వర సఖ సర్వ స్వతంత్ర జితవిశ్వా
మిత్ర॥ ఏహి॥

వ. ఇట్లు పిలిచిన నికుత్తరుఁడై యున్న కృష్ణమూర్తిని
జూచి వెఱఁగంది "మాధవి! సంస్కృతముతోఁ బిలిచినఁ
బలుకఁ డాయెనే! యేమిసేతునే। మాధవి, కన్నడముతోఁ
బిలుతామఁటవె.

అయితే పిలిచి చూడనమ్మా.

బారో కృష్ణబారో వొందు ముద్దు తాకో కృష్ణతారో
బారో వొందుముద్దు తాకో వున్మధవికార తీరతికే,
శ్రీరమణ శ్రీకృష్ణియ బోదనెయ శ్లోకినననమేలే
నెరవెణపబేడ నీనేగతి ననగె।। బాకో।।

రాకేందు సమవదన యాకో ననమేలే
యీనోపవు నినగె, సాకు సాకో।।
ఏకాంత దల్లి బ్బకేక డాగిరల- కంస సన్నుత
రాకు మాడ బేడ।। బాకో।।

బాళియింత బరహేళి కళెసువాగి జాలమాడువరు
నేఱువె నినగె।
మేలా యితు శ్రీతిరగిరీశ్వరన మిత్ర నాద
సుచరిత్ర కరుణై యిట్టు।। బాకో।।

కల్యాణి।।

ఎన్నయ్యా గోపాలా వుమక్కిత్తనై మోడి,
యానుమ్మై నరిత్తదుం నెపుం నీణాచ్చుదో
యివ్వళవుం।

తోణాదో నన్నాచ్చుసు ఆణై యిట్టు పిరియలామో
ఎన్నయ్యా

వరవర నీరెందన్ వళపుక్కు మున్‌పోలె
వరచ్చొన్నపోడెల్లాం వళక్కాడురీర్।
హరి హరి యెన్ మీదిల్ కురై యెణ్ణి యిల్లాద
తిరుకుం ముకుకుం పణ్ణి పెరుమయాయి పేశురీ॥
రెన్నయ్యా॥

మయ్యల్ కొండు యెన్నై కైయ్యిప్పి డిత్తు సరసా
సెయ్యత్తొడుత్తదుం పొయ్యాచ్చుదో అంద
తయ్య లిట్టు మరుంకు మెయ్యాయి తలైక్కేరి
సెయ్యాద కారియం సెయ్యని నైక్కురీ: రెన్నయ్యా॥

ఆనైక్కొండు మోహావేశం తీరక్కూడి
ప్పేశవంద ఎన్నై యేశు కిరీర్।
దాస సంరక్షణోల్లాస రేనైకుంఠవాస
శ్రీశిర గిరీశమిత్ర దివ్యతర చరిత్ర వసుదేవబాళ॥ యేన॥

మహారాష్ట్రం॥

యాహే గోపాలా కరుణేనే యాతా॥
తుజ విణా గతి, మజ కోణ్హీ నహీ।
సుజనా మందారా॥ గో॥
విరహాభరసో సహైసతు జాణ సరసిజదళనయన॥ గో॥
శ్రీశిర గిరీశమిత్ర దివ్యతర చరిత్ర వసుదేవబాళ॥ గో॥

హింబె॥

గలేగలే మిలేల ఆరే గోపాలా॥
తేరే మిహర్బాగీ మే శరణో తేరే
ఉలో చలో మేరే ఘుక్క జల్లి ఆరే॥ గలే॥
త్రిశిరగిరీసరపి్రియసఖ సునోరే।
పూలకే భాగమే ఖేలే ఆరే॥ కృష్ణ॥ గలేగలే॥

న. అని యనేకవిధంబులఁ బిలిచియు మాటాడకయున్న, మాధవి 'నమస్కరించి పిలిచి చూడు'మనఁగా భయభక్తితో సత్యభామామణి కృష్ణమూర్తికి నమస్కరించెనఁట యెట్లు వలెను.

శ్లో. నమామి సంసార తమఃప హంగం
నమామి గోపీజన మోహనాంగం
నమామి రాధారమణీ భుజంగం
నమామి కృష్ణం కరుణాంతరంగం॥

క. దండమయా జగదీశ్వర,
దండమయా మోహనాంగ, దండము రమణా
దండమయా పురుషోత్తమ,
దండమయా మదనమదన! దండముకృష్ణా!

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. ఒక్కదండము నీకుఁ బక్కెనెక్కినసామి
పదిదండములు నీకుఁ బరమపురుష!
నూఱుదండంబులు నీరదనిభగాత్ర!
వేయిదండంబులు వేదవేద్య!
పదివేలదండాలు యదుకులాంబుధిచంద్ర!
లక్షదండములు విపక్షశిక్ష!
దశలక్ష దండాలు వసుదేవ వరపుత్ర!
కోటిదండంబులు కైటభారి!
నీకు దశకోటిదండాలు లోకనాథ!
నీకు శతకోటి దండాలు నిర్మలాత్మ!
మొనసి నేఁజేయు నపరాధములు సహించి
వడిగ నింటికి రమ్ము గోపాలకృష్ణ!

వ. అనిఁ గృష్ణమూర్తి యాశీర్వదించెనఁట యెటునవలెను.

సీ. పూసరమ్ములచేత వాసించునీకప్పు
గొప్ప కొప్పునకును గుళలమస్తు
బింబంబునకుఁ బ్రతిబింబమై తగునీదు
పలుచని మోవికి భద్రమస్తు
కనక కుంభంబులకన్న మిన్నైన నీ
బట్టువు గుబ్బలకు సౌభాగ్యమస్తు
శృంగార లావణ్య సీమయై తగునీదు
చక్కందనమునకు సౌఖ్యమస్తు

భామ, నీమధ్యమునకును క్షేమమస్తు
రామ, నీకులుకునడకుఁ గల్యాణమస్తు
కమలదళనేత్ర, నీకు దీర్ఘాయురస్తు
రమణి, నీయింటికిని నేను రానుపోవె!

వ. అని

గీ. నీకు దీర్ఘాయువగుఁ గాక నీరజాక్షి,
నీకుఁ గుశలంబు లొందగాక నీలవేణి,
వగలు సేయకు మిప్పుడు నీవగలు దెలిసెఁ
జాలు నీయింటి కేరాను సత్యభామ!

వ. అని నిరాకరించిన కృష్ణమూర్తిఁ జూచి సయువాక్యం
బులు నేమనుచున్నది.

క. రావయ్యా గోపాలక
రావయ్యా భక్తవరద, రాక్షసహరణా!
రావయ్యా వారిణేశ్వర
రావయ్యా కమలనాభ, రవిశశినేత్రా!

వ. అనినఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

క. సదియూరువేల సంఖ్యల
సుదతుల కన్నాను నీపు సొగసధికంబా
మదిరాక్షిరో! నీయింటికిఁ
బదివేలైనాను రాను పదవే పదవే.

వ. అనిన సత్యభామ.

క. రావే కమలదళాక్షా!
రావే కరుణాకటాక్ష, రాక్షసశిక్షా!
రావే యాదవపక్షా!
రావే నతకల్పవృక్ష, రావే కృష్ణా!

వ. అనినఁ గృష్ణమూర్తి

క. అందని మాణిక్యఫలంబున
కందముగా రామచిల్క- యాశించుగతిన్.
ఎందుకుఁ బిలిచితి విప్పుడు?
ఇందుముఖీ నేను నీదునింటికి రానే.

వ. అనిన విని సత్యభామ.

క. రారా గోపకుమారక!
రారా వరజారచోర, రారా రమణా!
రారా మందరగిరిధర!
రారా కంసాసురారి, రారా శౌరీ!

క. రానే చిలుకల కొలిక్!
రానే మరుపువ్వులికి, రానే కలిక్!
రానే యిఁక నీయింటికి
రానే యోసత్యభామ, రానేరానే!

వ. మఱియుఁ గోపావేశుఁడై యేమనుచున్నాఁడు.

క. రారా పోరా యనుచును
వారిజదళనేత్ర, యేకవచనముగాఁగ
సారెకుఁ బిలుచుచును వృథా
పోరాటము పెట్టనలదు పోవేపోవే!

వ. అని నిరాకరించి సలికేన సత్యభామామణి యవ్వాక్యం బుల కేమనుచున్నది.

ఎఱుకల కాంభోజి॥

మునుని శరములకు నేమనిసైఁతురా కృష్ణ!॥
తెఱువ, యిన్నాళ్ళకైనఁ దెలిసెనా యోసత్య!॥
చ్ఛందుకు కాఁక కేనెట్లు సైరింతురా కృష్ణ!
చందసగంధి నీపొందు చాలునె యోసత్య॥
బిగియఁగౌఁగిలించి నాతోఁ బెనఁగవేర కృష్ణ!
వగలాఁడి నిన్నెఱుఁగనా నీవగలు చాలు సత్య॥
చక్కఁర కెమ్మోవి నీవు నొక్కవేర కృష్ణ।
అక్కఁర గలదానినలె నాడేవేమె సత్య॥
ఎలమిఁ దిగిశిరగిరీశ్వరుని చెలికాఁడైన కృష్ణ!
చలనేల మునుపటి పొందు చాలునె యోసత్య॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. గజనిమ్మపం డ్లిదే కాన్క-గా నిచ్చెదఁ
బట్టరా చేకొద్ది పాణినాథ!
కడిఁది బింబఫలంబు కాన్క-గా నిచ్చెద
రుచిచూడరా యనిరుద్ధరూప!
కడుఁ జెక్కు-టద్దముల్ కాన్క-గా నిచ్చెద
ముద్దులు పెట్టరా మోహనాంగ!
కామునిరాజ్యంబు కాన్క-గా నిచ్చెద
నిమ్మిని నేలరా యెమ్మెకాఁడ!
బలిమి వలచితి ననుచును భ్రులుకచేసి
పలుకక చెలులలోపల నలిగి యిట్లు
జాల మొనరింప నాయమా సరసిజాక్ష!
భక్తరక్షణదీక్ష! గోపాలకృష్ణ!

వ. అనినఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

సీ. కనకకుంభములు లెక్క-కు మిక్క-లైయుండ
గజనిమ్మపండ్లేమి కాన్క-యేమి
మాకందఫలము లనేకంబులైయుండ
ఘనబింబ ఫలమేమి కాన్క-యేమి
కులుకుఁ గుందనపుఁ దళ్క-లపారమైయుండఁ
గడిఁది యద్దములేమి కాన్క-యేమి
కమ్మవిల్తుని బొక్క-సమ్మ లెన్నోయుండఁ
గలికి రాజ్యంబేమి కాన్క-యేమి

యిచటఁ దక్కువయేమె యోయెమ్మెలాఁడి
నీదు కపటస్వభావంబు నీదు వగలు
నీదు తసుకులు నసుకులు నేనుగంటిఁ
జాలుఁ జాలును నీపేమ సత్యభామ.

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

ఎంత వేడినఁగాని వింతచేసేవేమి బాలకృష్ణా. యీ
యింతులలో నీవు ఏపాటిదానవు సత్యభామా॥
నెనరిసుమంతైన నీకేల లేదుర బాలకృష్ణ॥
మనసు లేనిచోట మత్కృపేమ గలదఁటె సత్యభామ॥
లంచము లిచ్చి పిలిపించిన రావేమి బాలకృష్ణ! నీ
పంచన మాటలు వనిత కట్టి పెట్టు సత్యభామ॥
పాపజాతి మనునిపాలు సేయవలెన బాలకృష్ణ।
కోపకత్తె రుక్మిణి వినఁబోయేని సత్యభామ॥
త్రిశిరగిరీశ్వరుని సఖుఁడని తెలిసెనుక బాలకృష్ణ।
వశము చేసుక రతులఁ గలయఁ జూచేవేమి సత్య
భామ॥

రారా కృష్ణా॥ రానే భామా॥

వ. అనిన సత్యభామ యత్యంత కోపావేశంబునఁ గృష్ణ
మూర్తిని నిందించెనఁట యెటువలెను.

శా. దొంగా, జారుఁడ, ధూర్త, పుణ్యజనతాద్రోహీ,
జగద్వంచకా,
యెంగిల్ముచ్చ, కిరాత మిత్ర, రమణీహింసాపరా,
మామనున్
భంగంబుం బొనరించువాఁడ, కుటిలుండైన ట్టినాకార, నీ
సంగంబున్ మదిఁ గోరినట్టినను నేఁచన్ నాయమా
నిర్గుణా!

ఉశాని॥ చాపు॥

నీకేటి కనికరము నీకేటి పేరిమ।
శ్రీకరుఁడౌ త్రిశిరగిరి శివుని మిత్రుఁడైన కృష్ణ!
పాలఁతుల మనసు తెలియని పుట్టుబ్రహ్మచారివి।
వెలఁది యెంగిలి కాసించు వేషధారివి।
తెలిసి స్త్రీహత్యలకు వెనకాడీయని దోసకారివి।
చెలఁగి బ్రహ్మహత్య లెన్నో చేసిన యనాకారివి॥ నీ॥
అరయ వావియనుచు లేక యత్తను బట్టినవాఁడవు
పసువడిఁ గూఁతురిని జెట్టఁబట్టువాఁడవు।
గుతరమైనట్టికులము గోత్రిము లేనివాఁడవు।
నకులు నవ్వఁగను మగనాండ్రిను జెఱిచేవాఁడవు॥ నీ॥
రేపల్లె యింట్లలో దొంగిలించుచుఁ దిరిగేవాఁడవు।
ఏపున నావుల దూడల మేపేవాఁడవు
రూపించుపట్లి పుణ్యాజన ద్రోహియై వెలయువాఁడవు।
నైపుమీఱు మందగొల్ల వాఁడనైన నిర్గుణుఁడవు॥ నీ॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. అవని వావనిలేక యత్తను బట్టిన
విత్తములెల్లను బైటవేయువలెనో!
మరియాద లేకను మగనాఁడఁ బట్టిన
గుట్టుల్ల రచ్చలఁ బెట్టినవలెనో!
ఇండ్ల నిండ్లను దొంగిలించిన నీసిగ్గు
పలుమాఱు సభలలోఁ దెలుపనవలెనో!
యడరి రోటనుగట్టువడి సొట్లుతిన్నట్టి
చప్పిదనంబెల్ల జెప్పవలెనో!
యిట్టి నీగుట్టు మఱి నీదునింటివగుస
యెల్లవారలుఁ దెలియ నంగళ్ళఁబెట్టి
బైటవేయకమున్నె నాపక్కఁజేరి
నేఁడు నన్నేలి సిగ్గు గాపాడుకొమ్మ్రి.

వ. అనినఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు:

సీ. మహిం నేఁ బరబ్రహ్మమని యెంచి రాఫిక
యాత్మనివేదనం బపుడొనర్చె,
మునిసముదయములు మోక్షార్థులై నన్ను
వల్లపీకాంతలై వలచిరెన్న,
ఆభీరవనితల యతిభక్తి శోధింప
జారచోరత్వంబు సలిపినాఁడ
ఘనదాత్మ్రజుల శాపమును దీర్చుకొఱకునై
బలిమి రోటనుగట్టువడితి నేను,

తెఱువ, యీమర్మమిట్లని తెలిసికొనక
యీమబుద్ధిని ననుఁ వెడనాడఁ దగునే!
నీదుగుణముల నెఱుఁగుదు నీరజాక్షి!
చాలుఁ జాలును నీప్రేమ సత్యభామ.

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

సీ. మామయంచునులేక వేమాఱు కంసునిఁ
జేరి చంపిన సుద్ది చెప్పవలెనో!
నందనుండని లేక నరకాసుఁడనిబట్టి
చిదిమిన యాసుద్ది చెప్పవలెనో!
స్త్రీహత్య యనిలేక చెలఁగి పూతనఁబట్టి
చిమ్మిన యాసుద్ది చెప్పవలెనో!
తల్లిని వెఱపించి తగనపక్కీల్తులఁ
జెందిన యాసుద్ది చెప్పవలెనో!
ఇట్టి నీగుట్టు మఱియు నీయింటివరుస
నెల్లవారలుఁ దెలియ నంగళ్ళఁ బెట్టి
బైట వేయకమున్నె నాపక్కఁజేరి
నేఁడు నన్నేల సిగ్గు కాపాడుకొమ్మ.

వ. అనినఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

సీ. వసుదేవతనయుఁడై వసుధ జన్మించుట
కంసవధార్థంబుగాదె తెలియ!
దనుజమర్దన బిరుదాంకుఁడై నందనుం
డగు సరకునిఁ దెగటార్చినాను

నన్నఁ జంపుటకునై చన్నీయనచ్చిన
కుటిల పూతన నేలఁగూల్చినాను
ధర నన్ను బెంచిన తల్లికి నావిశ్వ
రూపంబు నైపుగాఁ జూపినాను,
ఇట్టి మర్మంబు దెలియక యిగుమఁబోఁడి
పూని వెడ నాడెదవు ఆడుబుద్ధిచేత
నీదుగుణముల నెఱుఁగుదు నీరజాక్షి!
చాలుఁ జాలును నీప్రేమ సత్యభామ.

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

సీ. గొల్లవాఁడా నీవు కొండనెత్తినని
లీలతోడుతను గర్వించినావో!
పసుల మేపేవాఁడ, మురళిపాటను మెట్టి
కొని నటించితినని కొల్విన్నావో!
దొంగిలించేవాఁడ, తొఱరి దైత్యులఁబట్టి
దుంచితినని మితిమించినావో!
వేసకాఁడా చిచ్చు విడక ప్రమింగితినని
వేమాఱు మది విజ్రువేఁగినావో!

♦ ♦ ♦ ♦ ♦

కాని కానిమ్ము ఇప్పుడు నీకథలు బట్టి
బైట వేయకమున్నె నాప్రపక్కచేరి
నేఁడు నన్నేలి సిగ్గు గాపాడుకొమ్ము.

వ. రారా కృష్ణా। రానే భామా॥

సీ. నీవు నన్నాడిన నిష్ఠురవాక్యముల్
మదికి నింతైనను మఱపురాదు,
కొండ నెత్తినదెల్ల గొమ్మ్రిహాస్యముగాదు
గోవుల గొల్లలఁ గావఁ గాదె!
పాముపై నటియించువాఁడ వంటివి దేమి
జీవరాసుల నెల్లఁ బోనివఁగాదె!
దొంగిలించితినని దూఁకొనాడితి వేమి
మఱి జారచోరత బిరుదుగాదె!
మంచి గుణములు ఇవియను మర్మమెల్లఁ
దెలియఁ జాలక యిటుల నిందింపఁ దగునె!
యెఱిఁగి యెఱుఁగని వారికి నెఱుక చేసి
చాలుఁ జాలును నీపేరిమ సత్యభామ.

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

సీ. నీతల్లి నెఱుఁగనా నీకుఁ జిన్నియక
పుట్టినప్పుడె వెళ్ళఁగొట్టలేదొ!
నీయక్క నెఱుఁగనా నెఱినొక్కపునీఁగాక
భైమగురిని బెండ్లియాడలేదొ!
నీయత్త నెఱుఁగనా నిండుమోహముఁజెంది
సిగ్గులేకను నిన్ను జెనకలేదొ!
నీచెల్లి నెఱుఁగనా నెఱనుచ్చునన్యాసి
నక్కఱితోఁ బెండ్లాడలేదొ!

ఓరి, నీయింటివరుస లిట్లున్నననుచు
బంధుజనులెల్ల నవ్వఁగా బైటవేసి
యాడికల కిమ్మనేరని యటకుమున్నె
నేఁడు నన్నేలి సిగ్గు గాపాడుకొమ్ము.

సీ. మాతల్లి గుణములు మఱ్ఱియేమిగంటివి
కంసుండు చేసిన హింసగాదె !
మాయక్క మహిమ లేమనియంటి వామెను
స్మరణచేసినఁ బాపహరముగాదె !
మాయత్త నడకలు మఱియేమిగంటివి
బ్రహ్మసంకల్ప మాపాటిగాదె!
భామ, నాచెల్లెలి నేమిగంటివి నీపు
మమతతో నేఁజేయు మాయఁగాదె!
భామ, నీవిట్లు సభలోనఁ బలుచఁజేసి
మగడనే మేర మర్యాద మట్టు లేక
మించి వెడనాడఁ దగునఁటే చంచలాక్షి !'
చాలుఁ జాలును నీపేర్మి సత్యభామ!

వ. అనిన సత్యభామ యేమనుమన్నది.

సీ. మున్నీటఁ బుట్టిన పుణ్యసంబంధమూ
గర్వనుబట్టి శంఖంబనేవు,
గుండుగా విలసిల్లు కుమ్మరినానను
గరమునఁ బట్టి చక్రంబనేవు,

గొప్పవృక్షంబుల దెప్పున భేదించు
గండ్రిగొడ్డలిబట్టి గదయనేవు,
వనములోఁ బుట్టిన వంకరబద్దను
రహిఁజేతఁ బట్ట శౌర్యంబనేవు
నీదు దాసరివేషంబు నీదువగలు
నీదు గొల్లతనంబును నీదుగుణము
బైట వేయకమున్నె నాపద్రిక్కఁజేరి
నేఁడు నన్నేలి సిగ్గు కాపాడుకొనుము.

వ. రారా అనినఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

సీ. ప్రణవాత్మకంబైన పాంచజన్యముఁజూచి
ననబోణినో గవ్వయనఁగఁ దగునె!
సూర్యకోటిప్రభాశోభి చక్రముఁ జూచి
మొనసి కున్మరిసారె యనఁగఁ దగునె!
కుబ్జరవన పానకంబైన గదఁ జూచి
యుల గండ్రిగొడ్డలి యనఁగఁ దగునె!
శాత్రివశైల వజ్రిమగు శార్ఙ్గముఁ జూచి
యలకు వంకరబద్ద యనఁగఁ దగునె!
దీని మహిమంబు లిట్లని తెలిసికొనక
యాడుబుద్ధిని నీవు మాటాడఁ దగునె!
మంచి గుణములు గావివి మంజువాణి!
చాలుఁ జాలును నీపేరిమ సత్యభామ.

వ. అనిన సత్యభామ కనలి యేమనుచున్నది.

అసావేరి॥

బాగాయె నీగుట్టు గన్నగొన బైలాయెఁ గదర।
ఆగడకాఁడా। త్రిశిరగిరి పతికి ననుఁగనైన
గోపాలకృష్ణ॥ బాగాయె॥
ఏపౌరుషంబని మేనమామ నెంచక నీవు
సంహరించినావు। ఏపాటి వివేకమనుచు స్త్రీహత్య
నెన్నక నీవు గావించినావు॥ బా॥
ఏమి తెలియవనుచు ముచ్చుసన్యాసి కెలమి నీచెల్లెలి
నిచ్చినావు। ఏమి పరిహాసయటించు బోయదా నెంగిలి
సండ్లారగించినావు। బా॥
ఏగొప్పతనంబని బ్రహ్మహత్య యెన్నక నీవు గావించి
నావు।
ఏగౌరవమని కేసిల్లలోస నిండ్లనిండ్ల దొంగిలించి
నావు॥ బా॥
ఏమి భూషణంబని మగనాంతి నెనయఁగోరి
చెట్టఁబట్టినావు
ఏమరియాదని మేనత్తయైన యింతి రాధికను
గూడినావు॥ బా।
ఎట్టిబహుమానమని గుజ్జురూపమెత్తి బలిని
యాచించినావు। ఏట్టి ఘనతి యని శుద్ధి
బౌద్ధుఁడన నెంతో ప్రఖ్యాతి చెందినావు॥ బా॥

వ. అని మఱియు నేమనుచున్నది.

క. పెను తొయి మోచి యస్సున
మునిఁ గందఱిక్రోన భంగ మొందిన బలున
ల్లనిసామి, నీకు నాపైఁ
గనికర మొకయించుకైనఁ గలుగునెకృష్ణా!

వ. అనినఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

సీ. ఒక కొండ యెత్తినందుకు నాడితివి రెండు
కొండలు నీయందు నుండలేదె!
యస్సులో మునిఁగినానంటివి కాంతి స
ముద్రంబునను నీవు మునుఁగలేదె!
భంగంబుఁ జెందిన వాఁడనంటివి నళి
భంగంబు నీయందుఁ బరఁగలేదె!
నల్లని మగవారి సమ్మోరాదంటివి
నల్లన నీదు వేనలిని లేదె!
ఇట్టి దుర్గుణముల కున్కి–సట్టపీవె
కాక కలదఁటె యన్యాయకారి, ద్రోహి,
పాతకీ, నీవు సన్నిట్లు పలుకఁ దగునె!
తత్వ మింతైనఁ దెలియక తలిరుఁబోఁడి!

వ. అని యిట్లు పలికిన హరిని ననేకవిధంబుల నెడనాడి కోపావేశంబున రుక్మిణిం జూచి సత్యభామ యేమనుచున్నది.

ఉ. నీదగు కోర్కి పండెఁగద! నీతపముల్ ఫలితంబు లాయెఁగా
నీదు మనోరథంబులును నెమ్మదిగా నెఱవేర్చుకొంటివే!
నీదగుపద్ధ చెల్లెఁగద! నిచ్చలు నీవలె నేనుగానొ! నా
నాథుని నన్ను బాపితివి నాకొక దైవము లేదె రుక్మిణీ!

ద్వి. మగువరో విను నీదు మర్మంబు లెల్లఁ
దెగువతో నలుఁగుఁ దెలియఁ బలెక్కదను.
చేరి నీతఁడ్రియూ శిశుపాలునకును
నీరజదళ నేత్ర, నిన్నిత్తుననుచు
సమకట్టియున్న యాసమయంబునందుఁ
గ్రమమున విప్రునిఁ గడువేగఁబంచి
వడి మీఅ నీగొల్ల వాని రప్పించి
బడిబడిఁ బెండ్లిసంభ్రమమెల్లఁ జెఱచి
యీగొల్లవానితో నిలరథంబెక్కి
బాగుగా నడ్డమై వచ్చు మీయన్న
నొగిఁ దల గొరిగించి యుల్లాసముగను
నగుచును నగధకునటఁ బెండ్లియాడి
నట్టి సాహసివీవు నాసరిగాను
నెట్టన నీవు నన్నెదిరించితేని
సదయుఁడు చూడ నీసవతులుమూడ
నదన నీచెలికత్తెలండఱుఁ జూడఁ
జెలి, నామ జడయను చేర్ొబందుచేత
వెలఁదిరో, పెండ్లి వేయక పూన.

వ. అనినఁ గోపావేశంబున రుక్మిణీదేవి సత్యభామను జూచి యేమనుచున్నది.

ద్వి. పొలఁతిరో, వినవె నీపూర్వోత్తరంబు
దెలిపెద నిఁక దేట తెలివిగా నీదు
తండ్రి సత్రాజిత్తు దగనిందఁబెట్ట
వేండ్రమై తగు నింద వేగఁబాపుటకు
మణిదెచ్చి యీయఁగా మచ్చిక మెచ్చి
మణితోడ నిన్ను నీమాధవు కిచ్చె.
ఆనిందకోసమై యతివరో, నిన్నుఁ
బూని చేకొనె నట్టిపొలఁతివి నీవు,
కడు మనఃపూర్వంబుగాఁ బెండ్లియాడు
పడఁతి రీతిని నన్ను బంతగించేవు.
పనుపడి నిన్న కుప్పయును నేఁడాళ్ళు
వనితకో, సరిఁబోరవచ్చుట కీవు.
ఏపాటిదానవు ఎంచిచూడఁగను!
హా పోవె నీకునాకుగజాంతరము
కొండతోఁ దగరు డీకొన్న చందాన
మొండొండ్డి నన్ను నేమేమొ పలెఁదవు,
మగని నెంచక తిప్పుమాట లాడెదవు
మగఁడు చూడఁగ నీమగువలు చూడ
సరగ నందఱు సఖీజనములు చూడ
గరిమ నాజడచేతఁ గట్టి కొట్టెదను

వ. అని పరస్పర మేమనుచున్నాను.

సవతుల కొట్లాట :

నామగనికి నాకుఁ గాకచేసితివదేమె రుక్మిణీ।
నీమగండె కాని నామగఁడు గాఁడంటె సత్యభామ॥
మాట యెత్తసట్లు మందుఁబెట్టితివదేమె రుక్మిణి।
సాటిగ నీవు నాతో నెదిరించఁ దగునఁటె సత్యభామ।
విరిముడిచి గర్వాన విజృంభిఁగి పలికేవేమె రుక్మిణి।
ఎఱుఁగ కిట్లాడితే యీకబుద్ధి దెలిపెద సత్యభామ।
హెచ్చుతగ్గులుగ నిట్లుపోనాడే వదేమె రుక్మిణీ।
ముచ్చుదనంబెల్ల నానద్ద చెల్లదు సత్యభామ॥
సవతిపంతము నీవు చెల్లింపఁ జూచేవదేమె రుక్మిణి।
వినరము తెలియక యూరక మొఱిఁగేవు సత్యభామ॥
అతివ, మాకందఱికుఁ బెద్దదానవు నీవు అక్క-రుక్మిణి।
జతగా నీవు నేను గూడి యుందమిపుడు సత్యభామ॥
అల్ల త్రిశిరగిరి వల్లభు చెల్లెలనైన రుక్మిణి।
చల్లఁగ నాడితివి సంతోషమాయెను సత్యభామ॥

వ. ఇట్లు రుక్మిణీసత్యభామలు వచనంబులాడుచున్న సమయంబున నక్షత్రంబు తగిలి రాధ సత్యభామను జూచి యేమను చున్నది.

చ. మగఁడని మేజయెంచకను మాటికిఁ గృష్ణుని వీడనాడి పె·
ల్లుగ మఱొపెద్దయుంచనక రుక్మిణినిన్ మఱివీడనాడి తీ
వగ నిఁక వెట్టిపట్టినోకొ! పల్మఱు బుద్ధొకయింత లేకయో
మనువరొ! సిగ్గులేక యిటు మాటలనాడఁగ నీకుఁజెల్లునే

వ. అనిన సత్యభామ యులికిపడి మాధవినిం గనుంగొని
యిదెవ్వతె యని యడుగఁగా, రాధయని మాధవి తెలుపఁగా,
రాధను గనుంగొని సత్యభామ యేమనుచున్నది.

ద్వి. చాన రుక్మిణి నేను సవతులు గనుక
ఆని కొటాడుచో నడంబు తగిలి
సరసగ మాటాడ సవతివా స్నీవు
ఎఱుఁగనా నేను నిన్నెగ్గింతలేక
యల్లునిఁ జేపట్టినట్టి దుర్గుణివి.
ఇల్లాలివలె నీవు నెదిరించఁ దగునె!
కగమొప్ప హరి బొట్టుగట్టునా నీకు!
పెరిమతో మావలెఁ బెండ్లాడినానఁ
దొంగతనంబుగాఁ దొలినుంచి శౌరి
యెంగిలి కాసించు నింతివి నీవు.
నీమట్టు నీగుట్టు నేనెఱుంగుదును.
భామ, నాతోరినకు వచ్చితి వేని
కఱుకైన నాచెలికత్తెలచేత
బరువడి నాసయఁన్ పగ్గంబుచేత

మగునకో నీదొంగమగఁడు చూడఁగఁ
బగఁబెట్టి నేనొక్కపట్టున నిన్ను
గట్టించి కొట్టించి కడుభంగ పఱచి
నుట్టడి మోహాబ్ధి ముంచకమాన.

వ. అనిన రాధిక సత్యతో నేమనుచున్నది.

క. ఏపాటి దాన వీవిపు
డేపాటి వివేకివీవు ఎమరా నమరా!
గోపాలుఁడు కలనైనన్
నీపేరును నెత్తనట్లునేఁ జేసెదనే.

పదము॥ మధ్యమావతి॥

ఏమనుచు బలికెదవె యోసత్యభామ॥ ఏమ॥
రామకో త్రిశిరగిరి ధాముని సఖుఁడైనకృష్ణస్వామి
యీ మాటలు వింటే చాల దండించఁ బోయెనె॥ఏమ॥
నిన్నుఁ బెండ్లాడితే నేమి నెలఁతకో వానికి నాపైనున్న
వలపు
నీపై నుండునా। నను వినా వేఱే వన్నెలాడి పక్కఁ
బండునా।
ననుఁ జూడకయున్నవాని కోర్కిఁబండునా మగవారికి।
కొన్న పెండ్లామునకన్న మిన్న మోహపురాణని।
విన్నది కన్నది లేదా చిన్నబుద్ధిచేత నీవును॥ నేమ

బోఁటికో నీవు నాసరి సాటిదానవాయని నోటికొవ్వు మాట లాడేవు। గర్వించి నీవేపాటియని మాటపీడ నాడేవు। మోముఁ జూడక యేటికె నన్ను బోనాఁడేవు। మంచిది కాని। నేఁటికి నీసుద్దులు కిరీటి చెలికాఁడైన యట్టి కైటభారికిఁ జెప్పినీ నోటికిఁ దగు బుద్ధి చెప్పదు॥ నేమ॥

కన్నెరో నావలె రతులఁ గలసి మెలసి వానిమనసు తిన్నఁగాఁ గరగింప నేర్తువా। కసిదీఱఁబెనఁగి మిన్నగాఁ గౌఁగిటను జేర్తువా। తేనె మోవిచ్చి వెన్నని దాహము దీర్తువా। గోపాలుఁడు చెన్నుగ నష్టమహిషులకన్న। గోపస్త్రీలకన్న మిన్నయని నన్ను నలచియున్న విత్తము డెలియక॥ యే॥

వ. అని యిట్లు సత్యభామను విడనాడి రాధ స్వామిని జూచి యేమనుచున్నది.

•

క. అల్లుని జేఁబట్టిన నీ
విల్లాలివ! బొట్టుగట్టు నింతివ! యనుచున్
బల్లదములాడి సభల్లో
నుల్లంఘన చేసె సత్య యోహో కృష్ణా!

వ. అని మఱియు నేమనుచున్నది.

ద్వి. ఏమిరా గోపాల, యీసత్యభామ
నామట్టు డెలియక ననుసడ్డలేక
నీవు నాసవతివా! నీవు నాసరియ!
నీవు నాకెదిరివా! నీవెన్నతనుచుఁ
దృణముగా నెంచి యొతేమాటలాడఁ
దొణఁగె నీవిధము నీతోనఁ జెప్పితిని.
కలికి రుక్మిణి కంటెఁ గాళిందికంటెఁ
దలఁప లక్ష్మణయు సుదంతయుకంటె
అలనాగ్న జిత్తి మొనలగు వారికంటె
అదను మోహపు రాణియూ తనకంటె
నిది యేమి యెక్కవా యేమి గోపాల!

వ. అని మొగంబు చిన్నఁబుచ్చుకొన్న రాధను బుజ్జగించి గారవించి కొఁగిలించి సమాధానంబుచేసి సత్యభామను జూచి కోపావేశంబునఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

ద్వి. ఇంతగర్వంబేమి యెలనాగ, నీకు?
నెంత లేవని నీవు నెగ్గులాడెదవు!
కచ్చ్యంబునకు నీవు కాలుత్రవ్వెదవు
చచ్చ్యన రుక్మిణీ సతిని దూతెవవు
మొగమోటమని లేక మొగఁడైన(?) నన్ను
బగవానివలె నెంచి పలుకుచున్నావు.

పదునాఱువేల గోపస్త్రీలలోన
మదిరాక్షిరో యష్టమహిషులలోన
మోహంపురాణియై మెనయు రాధికను
దేహంబు తెలియక తెగనాడెదీవు.
"మేటి నామగనికి మెడదాఁచినావ!
గాటంబుగా బొట్టుగట్టనా నీకు!
పెరిమతో నానలెఁ బెండ్లాడినాన!
అరసి చూడంగ నిల్లాలివా" యనుచుఁ
బోనాడఁ దగుసఁతే పోగరు మీఱఁగను!
నేను వరించిన నెలఁత రాధికను
బొట్టుగట్టినయట్టి పొలఁతులకన్న
నెట్టన మోహంపు నెలఁతయే మేలు.
మగని నెంచనియట్టి మానినికన్న
జగతిఁ బ్రేమవతైన జారిణి మేలు.
ఇఁగమీఁద దానిపేరెత్తితివేనిఁ
బొగరణంగుటకును బుచ్చిచెప్పుదును

వ. అని యిట్లు నిరాకరించి పలికిన గోపాలమూర్తినిజూచి కటకటపడి సత్యభామ యేమనుచున్నది.

సీ. అకట! నీవిట్లు నన్నలయించఁగాఁగదా
నలుపు నీమేనెల్ల నాక్రమించె
పలుమాఱు నామీఁద బగఁబట్టఁగాఁగదా
పరఁగు నీమేన వంకరలు పుట్టె,

సవతిని నాతోన సరిసేయఁగాఁగదా
నుతి నీవు మొమ్మున మచ్చకట్టి
నాయింటికిని రాక నలయించఁగాఁగదా
నిగ్గుణుండను పేరునీకుఁగల్గె
ననిత లుస్సురుమన్న చో వ్యర్థమగు నె!
సాటి బోఁటులలో సను మేటిఁజేసి
చేరి నన్నేలికొన్న నీసిగ్గుదక్కు-
భక్తరక్షణతృష్ణ! గోపాలకృష్ణ!

వ. అని మఱియు నేమనుచున్నది:

పంతువరాళి॥

అయ్యయో నేఁజేయు పాపమా। నీవంటి
దయాళున కంతరంగమున నాపైఁ గోపమా॥
కుయ్యకనె యున్నావు నిన్నుగోరినట్టి నామేలిమి
తెలియుక
యియ్యెడఁ గనుఁగొనఁగ నీవివేక మింతేనా గోపాల
కృష్ణ॥ అయ్యా॥
స్వామి నీవు సర్వజ్ఞుఁడవుగాదా ఊరడించి నాతోఁ
జల్లనిమాటలాడఁగాదా। ఏనేమొ బ్రమసికొని
నేనిన్నిపుడువలచి పెండ్లాడినందుకు। బాములఁ కెవచేసి
నన్ను మాయనిబాణజాలములఁ కప్పగించితివి॥అయ్యా॥

నేఁడు నీమనసు గరగదాయెనా నామనోరథములు
నెఱవేర్చుట నీకు భారమాయెనా। ఈడు జోడు లేని
విరహా
సాగర మీఁదలేక తత్తరించువేళ। మోడిచేసి
మనసు తాయిచేసుక మోమెత్తి చూడకున్నావు॥
అయ్యా॥

జతగూడేటంతపాటి సేయనా నన్ను గలసితే నీ
పితురార్జిత మేమైన పోయెనా।
ఫణీంద్రశిరగిరీశ్వరుని మిత్రుఁడై చెలఁగియు నన్నిపుడు
చూడకచే, సిత్రివి సవతి బోధనవిని నీకిది
చెల్లునా గోపాలకృష్ణ॥

వ. అని కృష్ణమూర్తిని దూఱి పలికి కోపావేశంబున నిజ
గృహంబునకు వచ్చి చెలికత్తెఁ జూచి యేమనుచున్నది.

సీ. పతి మోమునఁ జూచి నేర్బిమసి యుంటినిగాని
ప్రేమతో నొకమఁద్ది పెట్టినైతి,
విభునియందమునఁ జూచి వెఱఁగందితినిగాని
యింపుతోడఁ గవుంగి లింపనైతి,
చెలువుని మాటల కెలమిఁ జొక్కితిఁగాని
చక్కన కెమ్మోవి నొక్కనైతి,
ప్రియుని శృంగారంబు పేర్మిఁ జూచితిఁగాని
కసిదీఱ రతి కేళిఁ గలయనైతి

కులుకు గుబ్బలచే నొమ్మ గుమ్మనైతిఁ
జేరి చెలువుని పదసేవఁ జేయనైతి
మొనసి కరుణింపుమనుచును మ్రొక్కనైతి
నింక నీవైనఁ దోడ్తెవె పంకజాక్షి!

అఁతాణ॥ ఆట॥

ఇది యేమిసుద్ది గోపాలునకు
నెనరు చెప్పినసుద్ది। మదనతి పెట్టిన మందులోనఁ దగిలి
సదయుఁడు నన్నెంతో చొకచేసెనఁట॥ ఇది॥

నన్ను వంచనచేసి సన్నుతాంగివైనిఁ గన్ను వేసి
నాఁడఁట।
చిన్నెలు నన్నెలు ఎన్నోచేసెనఁట। అల్లదాని।
చిన్ని చన్నులపైని కొన్నెలవంకలు మిన్నగఁ గావించి
మెచ్చు
కొన్నాఁడఁట॥ ఇది॥

వలచి యల్లదాని వలలోఁ జిక్కుకొని చెలియకు
దక్కినఁటి
దాని మాయలకె సొక్కినఁటి। దాని నోఁగల దిలకము
కొనగోట దిద్ది చెక్కిలి నొక్కి— మొలకనవ్వు మోమున
ముద్దు
లాడెన ట॥ ఇది॥

ఎలమిఁ ద్రిశిరగిరి నిలయుని చెలికాఁడై వెలసిన
గోపాలుఁడు।
ఇట్టివాఁడని తెలియనైతిని నేఁడు। రతుల నన్నుగలసి
యున్నది మఱచి పిలిపించినారాక వెలఁదియింటఁ
బాలేము
వేసియున్నాఁడఁట।। ఇది।।

వ. అని పలికి సత్యభామ తనలోఁ దానేమనుచున్నది.

సీ. జారచోరుండైన చక్రని కృష్ణుండు
తనమది శోధింపఁ దలఁచినాఁడొ!
కపట నాటకుఁడైన ఘన నీలదేహుండు
తనమది శోధింపఁ దలఁచినాఁడొ!
బహువల్లభుండైన పరమదయాళుండు
తనమది శోధింపఁ దలఁచినాఁడొ!
నాపాణినాథుఁడైనట్టి శ్రీకృష్ణుండు
తనమది శోధింపఁ దలఁచినాఁడొ!

వచ్చునో రాఁడొ! వచ్చి తావనములోన
దాఁగి తనమది శోధింపఁ దలఁచినాఁడొ!
వకుస మీఅంగ శృంగారవనికిఁ బోయి
చూచివత్తము రారమ్మ సుదతులార!

సీ. అతులిత సాచీకృతాననాబ్జంబుపై
నల కాళ వితతి రుమ్మనుచుఁగ్రిమ్మ
లీలతో హస్తాంగుళీదళపంక్తులు
వరవేణురంధ్రాళిపై నటింప
బ్రిహ్మాద్యగోచర వ్యత్యస్తపాదంబు
గోపికా వితతికిఁ గొమకుచూప
రమణీయ మాళి కలాపి కలాపంబు
తళుకు తళుక్కని తాండవింప

శిలలు గరగంగ మ్రిఁకులు చివుకలెత్త
జగము మోహింప వల్లవీజనము చొక్క
వేణునాదంబుఁ జేయుచు వెలయు కృష్ణుఁ
డెచట నున్నారొ తెలుపరే యింతులార!

వ. అని పలికి సత్యభామ చెలులకైదండలు పూని యడుగులు తడఁబడ విరహసాగరము నీఁది యలసిన రీతిని జేతులిట్టట్టు వైచుచు గోన జివ్వాది మొదలైన పరిమళములు మెలంగు వైఁటకొంగు, అలయికల చిఱుచెమటలఁ దడిసి నలుగడల ఘుమఘుమతావులు గ్రిమ్మరిన, సకలశృంగారములతో శృంగారవనికిఁ బచ్చి యచ్చటఁ గృష్ణమూర్తిని వెదకుసమయంబున నచ్చట స్వామిపదంబులుకనఁబడ నచ్చెరువంది, గోపాలమూర్తిని గనులారఁ జూచినట్లు సంతసిల్లి చెలులఁ జూచి యేమనుచున్నది:

సీ. ఈపదాబ్జంబులే యింతిరో, మహనీయ
వేదాంత వీధికా విహరణమ్ము,
లీపదాబ్జంబులే యింతి, శ్రీకుచలిప్త
ఘనతర పత్రలేఖాంచితములు,
ఈపదాబ్జంబులే యింతిరో, సనకస
నందన ముఖమౌని వందితములు,
ఈపదాబ్జంబులే యింతిరో నిజభక్త
సంచయ కైవల్య సాధకంబు
లీపదంబులె సుజ్ఞాన దీపకళిక
లీపదంబులె సతకలుపాపహాములు;
ఈపదాబ్జంబు లిటనుండ గోపతనయుఁ
డిచట నున్నాఁడు కాఁబోలు నింతులార!

వ. అని పలికి యచట నుండు పుష్పగుచ్ఛలతాదులఁగనుఁ
గొని యేమనుచున్నది.

సీ. నసుదేవతనయుండు వసుస నెందున్నాఁడొ
చూత గుచ్ఛములార చూపరమ్మ,
ఇందీవరశ్యాముఁ డేచాయనున్నాఁడొ
యేలాలతికలార, యెఱుఁగరమ్మ!
కమలదళాక్షుఁ డెక్కడ దాఁగియున్నాఁడొ
మాధవీ లతలార, మనుపరమ్మ!
మన్మథజనకుఁ డేమాటుననున్నాఁడొ
తిలక వృక్షములార, తెలుపరమ్మ!

మధువిరోధిని జూపరే మల్లెలార!
హంసగమనుని జూపరే హంసలార!
చక్రిహస్తుని జూపరే సరసులార!
రాజనదనుని జూపరే లతికలార!

ద॥ ఆహరి॥

మాధవుఁ గానరే మదమరాళములార
మీరు దెల్పరే- శ్రీధరుఁ గానరే చిలుకలార
యిపుడు మీరు దెల్పరే॥
పాణిపేశుఁ గానరే బర్హిసంఘములార మీరు-
నానాథునిఁ గానరే కోకిలలార మీరు దెల్పరే॥
హృదయేశుఁ గానరే యిపుడు శారికలార మీరు।
సదయునిఁ గానరే సరసులారయిపుడు మీరు॥
నగధరుఁ గానరే నగనికరములార మీరు।
మగనిఁ గానరఁటె మంచి కొమ్మలార మీరు॥
ఇలఁ ద్రిశిరగిరీశు చెలికాఁ డెందున్నాఁడె మీరు।
ఎలమిని ఈవిరహ మెంతని సైరింతు మీరు తెల్పరే॥

చ. చిలుకల అంతు తాళుదునో, చిచ్చగు వెన్నెలకాఁక
కోర్తునో।
యళులరొదల్ సహింపుదునో యల్లవసంతునిబారిఁగందునో
మలయసమీరురాకకును మీరునిషాకకు నిర్వహింతునో
పొలఁతుకలార! మీరు యదుపుంగవు నీడకుఁ దేరె
గ్రిక్కు-నన్.

న. అని యిట్లు కేళీవనంబున వెదకి కానక చెలులతో నేమనుచున్నది.

ఆహరి॥ ఆట॥

ఎందు వెదకినఁ గాననే- గోపాలుని॥ ఎం॥
అందమైన త్రిశిరగిరి హరుని చెలికాఁడైన- కందర్ప
జనకుని గాంతలార యిపుడు॥ ఎం॥

బాగౌ బృందాననమునఁ గొలఁకులయందుఁ- బరఁగు
పద్మవనమున- దాఁగి తానున్నాఁడే మొగాని తెలియదు
ఆగోపాలుని కథ లతిశయము లైనవి॥ ఎం॥

కుంజగృహాంతరమునఁ బరమయోగి పుంజహృదంత
రమున

కంజనయనలార। కడు వేగముగాను। కంజదళాక్షునిఁ
గనుల। జూడఁ గోరి॥ యెందు॥

ఎనతెయింట నున్నాఁడో- ఆటలకు నెచట దాఁగి
యున్నాఁడో
ఎనతె మాయలకు నిపుడు లోనైనాఁడో- చిగురుఁ
బోఁడు

లార యీ చిత్రమున కేమందు। నెందు॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. దాని మాయలకును లోనాయెఁ గాఁబోలు
లేకున్న నతఁడిందు రాకయున్నె!
తరుణి పెట్టినమంచు తలకెక్కెఁ గాఁబోలు
లేకున్న నతఁడిందు రాకయున్నె
వాలాయముగ దాని వశమాయెఁ గాఁబోలు
లేకున్న నతఁ డిందు రాకయున్నె!
చెలి యిట రానీక చేసెనుగాఁబోలు
లేకున్న నతఁ డిందురాకయున్నె!
యతని నసనేల రుక్మిణి సనఁగనేల;
తలను వ్రాసినయట్టి విధాత నిప్పు
డూఁతనలెఁగాని మునిని దా దూఁతనేల!
యయ్యయ్యో యిందు కేమంచు సతివలాఁక!

న. అని యిట్లు హాలాహాల కాలానల క్ష్వేలాకరాళవిరహ సంరంభంబు సైరింపఁజాలక యెత్తలఁ జెంపుచుఁ గుందుచు భుగ భుగమని వగల సెగలఁ బొగలెగయఁ నిట్టూర్పులు నిగిడింపుచుఁ బంతంబు లుగ్గడింపుచుఁ గళవళపడి మనుని బాణపరంపరల కలికి బెళికె చలియింపుచు హరిహరీయని కలవరింపుచుఁ దెలివి తొలఁగి నెఱచెన్న పాయుచు నఱగన్ను వేయుచుఁ జంద్రబిం బంబుఁ గ్రంచుకొని నిందించు నందమైన ముఖారవిందమునఁ జిఱుచెమటలూర, మృగమదశ్రీలకంబు కరఁగి జాఱ, క్రొమ్ముడి వీడ, ముంగురు లసియాడ రంగారు బంగారు గిన్నెల కన్న

మిన్నయై చెన్నొందుచున్న చిన్నిచన్నులమీఁద నలఁదిన జవ్వాది తావులు ఘుమఘుమమని నలుగడల గుబులుకొనఁగఁ బంజుల కమ్మలసియాడఁ బాపట బొట్టు నుదుటఁ దాండవం బాడఁ బైటకొంగు జాఱ, జుక్కను జుక్కను ముక్కరముఁ బయంబు గదల, మొలనూలిగంటలు మ్రోయఁ, గీలుకుమెట్టెలు గీలకొట్ట, గోపాలమూర్తినిఁ జూసరేయని చెలుల వేడుచు, నతనిపై గీతమ్ములఁ బాడుచు విరహజలధరాంతిర్భూత చంచలాయమానగాత్రియై యరుణాచరణ నేత్రియై కోపాగారంబు నకు వచ్చి యచ్చట ధ్యానధారణ సమాధులనుండు యోగీశ్వరుని చందంబున డెందంబున హరిని దలంపుచు-

ఉ. కన్నులు గూర్కొ-చొక్కఁ గలగన్నవితంబున నుల్కొ-
లేచు నా
వెన్నుని జింతసేయుచును వేగ బయల్ మతి కౌఁగి-
లించుఁ దాఁ
గన్నుల నీరునించుఁ జెలికత్తెల నెల్లను వీడనాడు న
త్యున్నతమైన మోహమున నుస్సురటంచు హరిన్
దలంచుచున్.

వ. ఇట్లు హరిం దలంచుచుఁ గోపాగారంబున సత్యభామా మణి భూశయ్యానుండు సమయంబున నచ్చట-

చ. వెలుపల లోపలన్ మెలఁగు విశ్వమయుం డల సత్య
భామలోఁ
దలఁపు లెఱింగి మోహపరితాపము నోర్వఁగఁ జాల
దంచు నున్
దెలిసి దయాసముద్రుఁ డగు దేప్రఁదు తత్తఅపాటు
చెంది య
చ్చెలి పరితాపమున్ దొలఁగఁ జేసెదనంచు మదిం
దలంచఁగన్.

వ. ఇట్లు సత్యభామగృహంబునకు హరి రాఁదలంచు సమ
యంబున సత్యభామకు మంచిశకునంబులు గనిపింపఁ జెలికత్తెలఁ
జూచి యేమనుచున్నది.

ఘంట॥ మంచి శకునములు గనిపించె నిపుడు
మదనతులార। మంచివేళ నచ్చెనుగాఁబోలు మదనతు
లార। ఏమో తెలియదు నాయెడమ భుజంబిపు
డదరెనే। కామినులార మిక్కిలి యెడమ కన్ననరెనె।
గరుడగమనుఁ డిటవచ్చునో దక్షిణ గాళయ్యెనె।
హరి నను గౌఁగిట గుచ్చునో కృష్ణసహాయంబయ్యెనె
వరుఁడు తలఁచెనేమొ యశగీర వాణయ్యెనే।
నరకహరుని దయవచ్చెనేమొ ఆనందమయ్యెనె।
నాథుఁడు రతులను గలియునేమొ ఘంటానాద
మయ్యెనే।
ఈధరఁ ద్రిశిరగిరీశు సఖునకు మదెసరెదురయ్యెనే॥

న. అని యిట్లు సత్యభామ మంచి శకునంబులు గన్న తెఱంగు చెలుఁతోఁ దెలుపుచుండఁ గృష్ణమూర్తి వచ్చెనట, యెటువలెను.

సీ. బంగారు దుప్పటి చుంగులు జీరాడ
బర్హిపించము సిగపైని గదలఁ
గౌస్తుభమాణిక్య కాంతులు చెన్నొందఁ
గస్తూరి తిలకంబు కరఁగి జాఱఁ
జెవ్వులను మొసలొంట్లు చికిలిగా నసియాడ
మొలక నవ్వుల ముద్దుమోముతోడఁ
గనకారసంబు నల్గడల నల్లుకొనంగ
నీలమేఘమునంటె నిగ్గు మెఱయ
ముజ్జగంబుల కిరవైన బొజ్జగదల
విమల నాసాగ్రమునను నవీనమైన
జాతి హరుమంజి ముత్యంబు చొక్కళింప
సత్యభామామణింటికి శౌరి వచ్చె.

గౌ॥ జంపె॥

ఆరుక్మిణింటనుండి హరి వెడలి వచ్చెన్।
సారెకు త్రిశిరగిరీశు సఖుఁడైన గోపాలు॥ డారు॥
సలుమాఱు నసుపుదుప్పటి వల్లెవాటు జీఱ। మొలక
నవ్వొలయ నెమ్మోమము దసరార। చెలువైన కస్తూరి
తిలకము.

ముద్దుగాఁబ వెలయు కరుణారసము వెల్లువలైపాఁగ।
ఆకు॥

సరిలేని నెమలి పించము సిగను గదలఁగ-
కరములను శంఖ చక్రంబులను బూని।
అరయ వనమాలికాద్యాభరణములు మెఱయ।
వ॥ పారిజాతసుమ వాసనలతోన।। ఆకు॥
తరితీపు నగలఁ దత్తఱిపాటు చెందుచును।
విరహ మోర్వలేక వెతలఁ జెందుచును।
విరిబోఁడిపైని ముప్పిరిగొన్న ప్రేమచే।
సరమాత్మఁ డాసత్యభామయింటికిని॥ ఆకు॥

వ. ఇట్లు వచ్చిన కృష్ణమూర్తి సత్యభామను సౌధాగ్రంబున నెవకి కానక తెసలోఁ దానేమనుచున్నాఁడు॥

ద్వి. మునినాథుఁ డిచ్చిన సమ్మత పారిజాత
మొలరంగ కుక్కిసి కొసఁగిన జాడ,
యిందఱు చెలులు నీయెడమపాదంబు
కొంది వారని పూజ కొర్తించు జాడ,
అలపూని సత్యనుల్లంఘన సేయ
నెలయంగ నేఁబూని విన్నప్పి జాడ
గాంచి.సాత్రాజితి కడనున్న బోఁటి
యంచితమ్ముగను నాయందు నేకముగ
నేమేమి కల్పించి యిపుడు నాసత్య

భామ ముంగల వచ్చి పలికెనోగాని
లేకున్న చోట నీలేమ మందిరము
ఈకరణిని జెల్వ మిటు తగ్గనేల!
నాపాణపదమైన నలినాయతాక్షి
నాప్రేమ కిమ్మైన నవమోహనాంగి
లలితసద్గుణధామ లావణ్యసీమ
యలిగి యెందున్నదో యలసత్యభామ.

వ. అని చింతించి యట నొక చెలిని జూచి కృష్ణమూర్తి యేమనుచున్నాడు.

పంతువరాళి॥ ఆట॥

ఏమని నేనైతునే ముద్దుగుమ్మను
ఎందు పెంతకి చూతునె। రామరో కల్యాణసీమయైన
సత్య- భామామణిని ఏ ప్రక్క- చూచిన గాన॥ ఏమని
తరితీపువగల గుత్తపు రైకలోన గ్రిక్క-జొసినచను
మొన లరుదుగ నను। ఉరము దూసిపాఱి నొనర
గొగిలించి। మఱి యాదరించిన మగువను జూడక

॥ఏమ॥

పక్క- మచ్చిక చేసి పరిమళములు పూసి। చెక్కి-లి
కొనగోట
నొక్కి- నొక్కి-। దక్కి-తిసని చొక్కి- చొక్కి-ంచి
యంతలో

జిక్కించు కొన్నట్టి చెలియను జూడక॥ ఏమ॥
నిరతము త్రిశిగగిరి నిలయునకును సఖుఁడై
మెఱసితినని నన్ను మెచ్చుకొని।
సురత కేళిని మనసు చొక్కించి యంతలోఁ।
బరవశమైనట్టి పడఁతిని జూడక॥ ఏమ॥

వ. అని యిట్లు వెత చెందుచున్న సమయంబున నందొక్క చెలి సత్యయున్న తానలం బెఱిఁగింప నంతఃపురంబున కరిగి కోపాగారంబు చేరనచ్చుసమయంబున ద్వారికమైన చెలి కత్తె స్వామినిజూచి యేమనుచున్నది.

శంకరాభరణము॥ ఆట॥

సారెకు నామాట వినవోయి నీకిది సమయము
గాదోయి। ఆకుక్కిణింటికిఁ బోవోయి మాయమ్మ
యధికకోపముతోడ నున్నదోయి। కృష్ణా॥ సారెకు॥
అతిన రానిచ్చెనో నీవైనచ్చితివో యామర్మ
మేమోయి। కతమిడివాఁడవు నీనడక భారతమై
యున్నదోయి॥ సారె॥
ఇప్పటి కోపము ఇంతింతని నీతోఁ జెప్పఁగూడదోయి।
చప్పుడు చేయక నచ్చిన తోరివనె జరిగితే మేలోయి-
శ్రీకృష్ణ॥ సారె॥
కోపము తీరితే నీవు వచ్చిన సుద్ది కొమ్మకుఁ దెలిపే
మోయి। గోపాలా త్రిశిరగిరీశు నెచ్చెలియా నీ
గుణములు తెలిసెనోయి శ్రీకృష్ణ॥ సారె॥

వ. అని పల్కిన సఖిని జూచి స్వామి యేమనుచున్నాఁడు.

గీ. సత్యభామ యెచట సారెకు నున్నదో
యనుచు నెదకి వెదకి యలసినాఁడ
ఎచట నున్నదిప్పు డెఱుఁగంగఁ జెప్పవే
దానిఁ జూడ కేను దాళలేను.

వ. అని మఱియు నేమనుచున్నాఁడు.

దరు॥ ఎరుకల కాంభోజి॥ ఆట తాళం॥

చిలుక తాళి సకుల నిచ్చేను నేనువచ్చిన సుద్ది
దెలుపవె కొమ్మ। చిలుక తాళిసకులు సత్యభామ మా
కిచ్చినది రుక్మిణితోఁ జెల్లాడఁ బోవోయి కృష్ణా॥
చీని చీనాంబరా లిచ్చేను నేను వచ్చిన సుద్ది తెలుపవె
భామా॥ చీనిచీనాఁబరా లిపుడు సత్యభామ
యిచ్చినది నీకైనచోటికిఁ బోవోయి కృష్ణా॥
కొమ్మ త్రిశిరగిరీశ్వరుని సఖుఁడు నిన్ను గోరివచ్చి
నాఁడని
తెలుపవే। నెమ్మని నేఁబోయి తెలుప సమయము
గాదు నీవైన సత్య చెంగటికిఁ బోవోయి కృష్ణ॥
సత్యతో నీవు వచ్చిన సుద్ది నేనెపోయి తెల్పెద నోయి
కృష్ణ॥

వ: అని పలికి సత్యభామ నద్దకుఁ జని చెలికత్తె యేమను చున్నది.

ద॥ మాంజి॥ ఏకతాళము॥

నిన్ను జూడ వచ్చినాఁడె। నెలఁత నల్లని మేనివాఁడె।
నన్నెకాఁడ నీవెనకంటే శ్రీశిరగిరివాసు నెచ్చెలి
నన్నాఁడె॥ నిన్ను॥

జిలుగు బంగరు నలువవాఁడె మంచి చికిలికాఁడై
యున్నాఁడె।
కలికి తావచ్చిన దెలమి నీతో నిపుడు తెలుపుమని
బ్రతిమాలినాఁడె॥ నిన్ను॥

చేరెఁడు కన్నుల వాఁడె కస్తూరి తిలకమమను
వాఁడె। ఓర కొండెపై మయూర పింఛము నొయ్యార
ముగఁ బూనినాఁడె॥ నిన్ను॥

మురళి చేతఁబూనినాఁడె చందురువంటి నెమ్మోమును
వాఁడె। సరిలేని శ్రీవత్సకౌస్తుభములను బేసర
మున ధరియించినాఁడె॥ నిన్ను॥

వలపు నిలుపలేనన్నాఁడె- తలవాఁకిటఁ గాచి
యున్నాఁడె।
నెలఁది, నిన్ను వెదకి వెదకి యలసి నిట్టూర్పులు
నిగిడింపుచున్నాఁడె॥ నిన్ను॥

కంతున కెనయైనవాఁడె- నీకథలంచే చొక్కు-
చున్నాఁడే!
చెంతఁజేరి నీపేరేమని యడిగితే సిగ్గుచే నూర
కున్నాఁడే!!నిన్ను!!

ప. అనిన చెలిక త్తైనుజూచి సత్యభామ యేమనుచున్నది.

మ. వనితా జూకుఁడో! చోకుఁడో! కుటిలుఁడో! వాఁడెవ్వఁడో!
యీాడనే
పనిగా వచ్చెనో! నాదు వాఁకిటికి ! నాభావంబు
నిట్లించనిన్
గనకన్ వే వివరంబుగాఁ దెలియ లేకన్నంగ మచ్చంబు దా
వినిపింపం దగ దింక నెవ్వరని వేవేగన్ విచారింపవే.

వ. అని యిట్లు సత్యభామ చెలికత్తెను జూచి పలికిన పలుకులు విని కోపాగార కవాట ప్రాంతమునఁ బొంచి యున్నఁ గృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

తలుపు తీసే పాట!!

కినుక దీర్ప నేనేనచ్చితి వాఁకిలి దీయవే
యో భామ! పని వడి నేనఁగా నీవెవ్వరు వాఁకిలి
తీయను పోవోయి!!
విష్ణుదేవుఁడై మెఱసిన చక్రని కృష్ణుఁడనేనె భామా
కృష్ణుఁడ నైతే నేమాయెను రుక్మిణి యింటికి నీవు
పోవోయి!!

జిలిబిలి వగలను గులికి పలికి నను నలపించనె
యో భామ।
నలపు సొలపు పుట్టించే జాంబవతి యింటికి నీవు
పోవోయి॥

కులుకు గబ్బి సిబ్బెపు గుబ్బలపై గోరు లుంచెదనె
భామా।
లలి గుబ్బల గోరుల నుంచుటకును లక్ష్మణయింటికి
బోవోయి॥

తేనెల సోనలు చిలికెడు మోవి పానక మీయనె
భామ।
పానక మానుటకును నీవిపుడా భద్రయింటికిని
బోనోయి॥

కడునడి దమి దీఱుటకును నీబిగి కౌగి లీయనె
భామా।
విడువక కౌగిట బెనగను మిత్రవింద యింటికని
బోవోయి॥

తళుకు టద్దమన వెలసిన నీచెక్కిలి ముద్దియ్యనె
భామా।
తళుకగు చెక్కిలి ముద్దాడుటకు సుదంత యింటికిని
బోవోయి॥

సరసంబుగ నీ కీలు జడకు విరి సరులు చుట్టెదనె
భామా।

కరమున జడకును విసులు చుట్టుటకుఁ గాళిందింటికిఁ
బోవోయి॥

ముద్దు మోమునను గస్తురి తిలకము దిద్దెదనే
యో భామ।

శ్రద్ధయుఁ దిలకము దిద్దుటకును రాధామణి యింటికిఁ
బోవోయి॥

కుంకుమ జవ్వాజి పునుఁగు గంధ మలంకరించెదనె
భామా।

కుంకుమ గంధ మలంకరించుటకు గోపిక లిండ్లకుఁ
బోవోయి॥

కంకణములు ఘుఘు ఘుల్లని మోయిఁగఁ గరము
పట్టెదనె భామా।

పంకజ లోచన నీ చెయి పట్టే భామ యింటికే
పోవోయి॥

అల యుపరతులను గలసి మెలసి నన్నలయించవె
యో భామ।

అలనాఁటికిఁ గలసినదే చాలును అది యిట సాగదు
వినవోయి॥

త్రిశిరగిరీశుని చెలికాఁడని నను దేలించవె యోభామ।
త్రిశిరగిరీశ్వరునికిఁ జెలికాఁడైతే నేమాయెను విన
వోయి॥

వ. అని యిట్లు సత్యభామ చెలికత్తెల నసిచి తలుపోరఁ జేయుమని కనుసన్న చేసి సరిగ పైఁట చెఱంగు ముసుంగిడి యూరకున్న యవసరంబున గోపాలమూర్తి మెల్ల మెల్లనఁ గోపసదనాంతరంబు ప్రవేశించిన నచ్చట.

సీ. బాగాల మడుపులు భామ యోస్తకొసంగఁ
బదసేవన మొక్కఁ బడఁతి సల్పఁ
గలఁగిన కచభరంబు లొకర్త సవరింపఁ
జెమట బిందువు లొక్క చెలియ యొత్తఁ
గనకమయంబైన కాళంజొకతె పట్టి
నొక్కత తిలకంబు చక్కదిద్ద,
మూఁటల మాటల నొకయింతి వచియింప
సుదతి యొక్కతె జీని సురటి విసరఁ
జలున చెఱఁగు ముసుంగిడి నలపు సొలపు
టలయికల నేమితోఁచక యలసు విలుతు
ములుకులకుఁ జాలభయమంది ముదిత గుంది
జగతిఁ బనడించియుండె నాసత్యభామ.

వ. ఇట్లు కోపాగారంబునఁ బవ్వళించియున్న సత్యభామను మాయామయుండైన గోపాలమూర్తి కనుంగొని నాపరాధినం దంబున నేమియు ననక కొంతతడ వూరకుండి యందొక్క చెలిచేతి జీనిసురటి చేకొని విసరెనఁట యెట్లనలెను.

ఉ. ఆసతిచేతి జీనిసురటంతటఁ గైకొని సత్యభామ కా
యాసము దీఱఁగా విసరె నద్భుతనందనకాననాంత రో
ద్భాసిత పారిజాత సుమవాసన లెల్లెడలన్ గుబుల్కొనఁ
ఆసరసిరుహాక్షుఁడు నార్తజనావనుఁ డౌను గావునన్.

వ. ఇట్లు విసరినఁ బారిజాతసుమవాసనలు సలుగడల నిండి సత్యభామ ముసుఁగుతోఁ జొఱఁబాటిన నత్యాశ్చర్య మొంది చెలులఁ జూచి యేమనుచున్నది.

మధ్యమావతి॥ ఆట॥

రమణులార పారిజాత సుమవాసనరాఁ గారణమేమొ।
కొమరా త్రిశిరగిరి నిలయుని సఖుఁడైన గోపాలుఁడు
వచ్చెనో లేక యుంటే॥ రమణు॥
ఎన్న రుక్మిణివలను జిక్కినకృష్ణునకు నిచటికిరాఁ
దోఁచెనో।
కన్నది విన్నది గాదిది చోద్యముగా నున్నది గదవే
యీ సమయాన॥ ర॥

వ. అని పలికి ముసుంగు దెఱచి కృష్ణమూర్తిని జూచి కోపావేశంబున మోమోరఁ జేసి మరల ముసుంగిడి యూరక యున్న సత్యభామను జూచి స్వామి యేమనుచున్నాఁడు.

గీ. తనువు వాడనేల! తాపమందఁగనేల!
చింతలేల! యిట్లు చిక్కనేల!
యేమి కారణంబొ యికనైనఁ దెల్పుమీ
సత్యమైన ప్రేమ సత్యభామ.

శ్లో. కి మాశ్చర్యం బాలే నవదసి కి మర్థం మృదువచః
కటాక్షాళి శ్రేణిః ప్రసరతి నమే వక్త్రికమలే।
కిమర్థిః కోపోయం మయి హృతవహ్నైవ సదృశః
సమస్తం తద్ బూహి త్వమిహ కృపయా చంద్ర
వదనే.

చూర్ణికా॥

హే సతాంజీవితుకుల దీప కళికే। ఆకర్ణఫలక
విలసిత మృగమద తిలకే। మమ ప్రాణనాయికే।
నిరవధిక సుఖదాయికే। నిజ కబరీ భర సజల జలధర
వినిర్గళచ్చంపాలతికాచ్ఛమాన నవనీత మృదులతర
మనోహరాంగి। నిజతనుకాంతి ప్రవాహ కోకనద
కుట్మలాయమాన కుంకుమ సంకుమద ప్రతిభంగ
దంతుర భవదీయ కుచకలశ పరిరంభణోత్కుకం।
నిరపరాధినం। మహనీయ కరుణారస సుధా వారాశి
సంచరన్మినాయమాన కర్ణాంతాయతలోచ
నాపాంగేన। మాం। అనవలోక్యైవ కిముపేక్షసే।
మయి కోపాగమనాయ కిం కారణ మేతత్సమస్తం
విస్తరేణ కథయ।

వ. అని మఱియు నేమనుచున్నాడు.

శా. ఏమే చక్కని సత్యభామ, నను నీవిట్లాఆడిం బెట్టుచో
నేమంచుం దమి నోర్చుకొందు సిఁక నే నెందాఁక
సైరింతు నీ.
మోమును జూపకయున్నఁ దాళఁగలనే! మోడింకనీ కేలనే!
నామీఁదన్ దయదాఁచి తప్పులిటు లెన్నక నాయమే
కోమలీ !

ఉసాని॥ చాపు॥

ఎన్నఁడు లేనికోప మెందుకే లలన!
పన్నగ వేణి నన్ను పగవానివలె నెంచి-
కన్నులఁ జూడక కన్నడ చేసేవు॥ ఎన్న॥
పలుకులఁ దేనెలొల్కఁ బలుకకున్నా వేమి- వెలఁది
నిన్నేమైనా విడనాడితినా। కులుకు గుబ్బల మోమ్మ
గుమ్మోఁగాడన దేమి। కలనైన నీమాట కలికి జవ
దాఁటినానా॥ ఎన్న॥
పలుచని కెమోమ్మోవి పానక మీయ వేమి
చెలియ, నీ కపరాధములు చేసితినా।
పొలఁతి నీతళుకుఁ జెక్కులు ముద్దులీయ వేమి-
పలుమాఱు నేసంతటి పాపము చేసినానా॥ ఎన్న॥
కలకంఠి నీబిగి కౌఁగి లీయవదేమి- నలుగురిలోనె
తప్పు నడచుకొన్నానా। అల యుసరతుల నన్నసఁగి
పెనఁగ వదేమి। అల శ్రీశిర సికేశు చెలికాఁడ నేఁ గాన
ఎన్న॥

వ. అని స్వామి పలికి మఱియు నేమని చింతించుచున్నాఁడు

ఉ. మాటికిఁ గోపమున్ మదిని మానినికిన్ మిత్తి మాఱు
నిం కిటన్
మాటలచేతఁ దీఱదను మర్మ మెఱింగి విరాళిచే జగ
న్నాటక సూత్రధారి లలనామణికిం బ్రణమిల్లె నంత న
బ్బోటియుఁ దన్నె వామపదముం గొని కృష్ణుని మస్త
కంబునన్.

వ. ఇట్లు కోపావేశంబున మణిగణ ఖచిత శింజాన మంజు
తర మంజీర సమంజస తదీయచరణ కంజాత ప్రహారంబునకు
మదనరాజ్య సామ్రాజ్యంబు కరగతంబైన తెఱంగునను ప్పొంగ
మనసు ఝుల్లు ఝుల్లుమన రోమాంచ కంచుకిత సర్వాంగుండై
సత్యభామను జూచి కృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

చ. పులకలు కంటకంబులనఁ బుట్టిన నామశరీరమందు నీ
తలిరులవంటి పాదములు తాఁకినయంతనె యెంతనొచ్చెనో!
చిలుకల కొల్కి, నీవు దయచేఁ గడకన్నులఁ జూడకున్ననీ
వలపెటు సైఁతునే వికచ వారిజలోచన, మాటలాడవే!

ఉ. చందన గంధి, నీవిపుడు సారెకుఁ బల్కిన నోటి
ముత్తెముల్.
చిందునో! చాలచే మిగులఁ జెన్నగు తేనెల సోన
లొల్కునో!

యెంచుల కెంత కోపమున కేమి నిమిత్తము చాలుఁజాలునా
యందుఁ గటాక్ష ముంచి తరళాయతలోచన,
మాటలాడవే.

వ. అని పలికిన పలుకులు విని ముసుంగు తెఱచి మేచుఱ
దోఁప, వీడిన కచభరంబు చక్కఁదిద్దుకొను నెపంబున బాహు
మూలంబులు వెలిం బర్వఁజేయుచుఁ చందురుని డిందుసఱచు
సందమైన ముఖారవిందంబుఁ జిఱునుత్తియములు వెదచల్లు
చందంబునఁ జిఱుచెమట లూఱఁ గనులకెంపుల సంపదలు
బాలామణిచ్ఛాయల నెంత లేదని ధిక్కరింపఁ బెదవులుచలింప,
గుహనా దీనచిత్తుఁడగు గోపాలమూర్తిని జూచి సత్యభామ
యేమనుచున్నది.

శ్లో. సుధోపమం న్యాద్వచనం త్వదీయం
సుశీతలాఃి కృష్ణ, భవత్కటాక్షాఃి
తథాపి చిత్తం కుటిలం తవైవ
దుష్టోగుణ స్సర్వగుణాఁ నివాస్తిఃి

ద్వి. కటకట! యీనయగారంపుసుద్దు
లెటు నేర్చుకొంటివో యెఱుఁగంగరాదు.
పుట్టినప్పుడె కూడఁ బుట్టిన గుణము
నెట్టిన పోవునే నెఱి నేర్పరైన!
ఏల యీ మటుమాయ లిపుడు చేసెదవు!
చాలును నీయిందజాలముల్ దెలిసె.

నల్లని మగవారి నమ్మరాదనుచుఁ
జెల్లఁబో లోకులు చెప్పుంగ వినమె!
ఈతప్పు విషయంబు లీముచ్చ వగలు
నీతటవటలును ఈ యిచ్చకములు
గన్నవి విన్నవిగావు నాయెడఁట
నిన్ని విన్నాణంపు లేల చేసెదవు!
గొల్లవానికి నేల కొమ్మల మేర!
చెల్లఁబో నీవు నాచెంతకు రాకు.
పసుల మేపుచు మందబెట్టను దిరుగు
పసుల కాపరికేల పడఁతులచింత!
బ్రహ్మచారికి నేల భామల పొందు!
బ్రహ్మాండ గహ్వరం బటు కట్టిపెట్టు
మునుపునై యప్పులో మునిఁగిన నీకు
మొససి నీపున తాయి మోచిన నీకుఁ
బలుమాఱు గడ్డలు భక్షించు నీకు
ఎలమి తోడుతెను బండ్లిగిలించు నీకు
కడు గొప్పదనము పోకార్చిన నీకు
వడి మీరఁగను గొంచఁబడినట్టినీకు
పదుగురిలో భంగపా టొందునీకు
నెదబడ కడవుల కేఁగిన నీకు
జగతిలో దుక్కిముచ్చైనట్టి నీకుఁ
బగఁబట్టి మగనాఁడ్రిఁ బట్టిన నీకు
బౌద్ధావతారుఁడై పరఁగెడి నీకు

నిద్దరఁ గల్క- గానెంచిన నీకు
నేమని యిచ్చెనో యిట్టి గేస్తునకు
నీ మర్మ మెఱుఁగక యిపుడు మాతండ్రి
వాననఁ బని యేమి వరుసతోడుతను
నానోము ఫలమిట్లు నగుఁబాటు చేసె;
నెనరెల్ల బయలాయె నీపొందు చాలు;
నను జెనకఁగ రాకు నాయాన నీకు.

సీ. పలుమాఱు నీళ్ళలోఁ బడఁదోయకనుగాని
యిపుడు నామచ్చరం బెట్లుతీఱు!
పెనుఱాయి నీవీపునను బెట్టకనుగాని
యిపుడు నామచ్చరం బెట్లు తీఱు!
అడవిలోపల నిన్ను వెడలించకనుగాని
యిపుడు నామచ్చరం బెట్లుతీఱు!
ఆవులు మేపుమం చలయఁగొట్టకకాని
యిపుడు నామచ్చరం బెట్లుతీఱు!

కాని కానిమ్మ్ల తెలిసె నీకథలు ఇపుడు
నిన్నుఁ గొంచాన విడువను నిజముగాను
ఇంతచేసినవాఁడ వీవెంతసేయు!
నమ్మ నేచెల్ల! యిఁక నిన్ను నమ్మనశమె!

కాళిపంతు॥ ఆట॥

కాని కాని నీజాణతనమునే
గనకనే కొంచాన విడిచేన। దాని చెంతఁజేరితేనేమి
నా చేతఁ దగిలితి వీక నిన్ను దరలిపో విడిచేనే॥కాని॥
దొంగతనముగాఁ జేసికొన్న పనులు ముంగిళ్ళఁబెట్టక
విడిచేనా। అంగనామణుల కొంగుఁ బట్టిన సుద్ది
యీకుదూకు సేయక నేవిడిచేనా॥ కాని॥
వావి వరుసలు లేక అత్తను బట్టితివని రచ్చసేయక
విడిచేనా। ఆవుల మేపుచు బడికే గొల్లవాఁడవనే
గుట్టు బైటవేయక నే విడిచేనా॥ కాని॥
మగనాండ్రఁ బట్టిన మక్కువు రచ్చను మందలించ
కనే విడిచేనా। జగతీఁ ద్రిశిరగిరి నిలయు
నెచ్చెలియైన పగకాఁడ నీతప్పినగలు నే నెఱుఁగనా॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. మునిముచ్చు బోధన విని నామ,వద్దకు
రాఁ గూడెనా నీకు రాజివదన!
రమణి రుక్మిణి యీఁక రానిచ్చెనా నిన్ను
తోలిన తప్పితి వేమొ తోయజాక్ష!
ఇన్నాళ్ళకైనను ఈ తెల్వి గల్గెనా
యిదియేమి యాశ్చర్య మెమ్మెకాఁడ!
లలన పెట్టిన మందులాహారి తిరిగెనా
తాఁచుకొంటి నదేమి సొలపుకాఁడ!

తపసి నీకిచ్చు పారిజాతప్రసూన
వాసనలఁ జూప వచ్చితోఁ వన్నెకాఁడ!
కపట నాటక సూత్రిముల్ గంటి గంటి
భక్తరక్షణ శ్రీకృష్ణ, గోపాలకృష్ణ!

సీ. ఆయింతిఁ గూడి వన్నలయించినప్పుడే
నీమోము చూతురా నీరజాక్ష!
ఆచిన్నిసుమము తోయ్యలి కిచ్చినప్పుడే
నిను గట్ట నేతురా వనజనాభ!
ఆమునిముచ్చు మాయలఁ జిక్కినప్పుడే
నిను నమ్మవచ్చునా నీలవర్ణ!
ఆనాఁటి భాస లోచ్చిన మీఱినప్పుడే
నిను జేరఁదీతునా దనుజారి!

నీకు నాయాస నన్నంట రాకు రాకు
నీకు మనసైనచోటికి నీవుపొమ్ము
చాలుఁ చాలును! నీదు గడజాలుఁ జాలు!
భక్తరక్షణశ్రీకృష్ణ! గోపాలకృష్ణ!

సీ. అడరి బాలుఁడతోడ నాడ నేర్చిననాఁడె
మించి మామను గంహరించినావు,
బాలత్వమునఁ జన్ను పాలు దాగివేనాఁడె
స్త్రీహత్య యెంచక చేసినావు,

అడుగులు పెట్టుచు నడువ నేర్చిననాఁడు
పేర్మిఁ దల్లిని వెఱపించినావు
గొల్లపల్లెలఁ బాలు గోరిలనేర్చిననాఁడె
నడకలు మితిమీఱి నడచినావు

ఇట్టిపాపంబులకు నొడిగట్టినట్టి
పుట్టు నడుగైన నిన్ను నేఁజెట్టనట్టి
యేమిసుఖమాయె! నిందుల కేమిసేతు!
భక్తరక్షణకృష్ణ! గోపాలకృష్ణ!

ఉ. తోటను నీవు కట్టువడి రోయుక వల్వల ముచ్చిలించి బా
డాటల కున్కిపట్టునయి యత్తనుబట్టిన నీచరిత్రముల్
నాఁటికి నెంచి చూడఁగను నాతలిదండ్రులు ఇచ్చినందు
పాటి సుఖంబు గల్గె వలపాఱడికాయెను నందనందనా!

ఉ. దొంగిలుచున్నవానికిని దోసము లేడవి? జాతిహీనురా
లెంగిలి దిన్నవానికిని నెగ్గిపుడేడది? కృష్ణ! కృష్ణ! నా
చెంగట నిల్వఁబోకు ననుజేరఁగరాకు పరాకు మ్రొక్కెదన్.

♦ ♦ ♦ ♦ ♦ ♦

నీలాంబరి॥ జంపె॥

వలచినందుల కిదా ఫలము శ్రీకృష్ణ!
తెలిసెఁ దెలిసెను నీదు పొలము!
చెలువుఁడ యగ్ని సాక్షిగ నీకు మాతండ్రి
పొలుపలర ననుఁ దారపోసినది మొదలుగ॥ వ॥

వీణె దాసరి యిచ్చినట్టి సుమము- వెలఁది కిచ్చితివి
చలపట్టి। కాణాచి దానింటఁ గావింప నొడిగట్టి
జాణతనమున నన్ను జేక చేసితివిగ॥ వల॥

అలకు ముడువను యోగ్యురాలఁ- కాదనుచు-
హరి నీకుఁ దోఁచేఁ గాఁబోలు। నన్ను।
పలుచ చేసిన నీకుఁ బడి వేలు దండాలు।
నలినాక్ష నేఁ జిన్ననాఁడు మొదల్గుగ నిన్ను॥ వల॥
పిలిపించినపుడు ఇటు రాక మద్దు- పెట్టితివి
మోమోట లేక। అలివేణి నంటి నన్నంటరాకు
పరాక। అల త్రిశిరగిరినిలయు చెలికాఁడవని
నిన్ను॥ వల॥

సీ. ఆడుది యుసురన్న నది మంచిదేకాదు
నీ వెఱుంగని దేమి నీరజాక్ష!
ఒకకంట సున్నంబు నొకకంట వెన్నయు
మతి పెట్టి నాయమా మదన జనక!
తరితీపువగలఁ దత్తరపాటు చెందఁగాఁ
బలుకు బంగారమా ప్రాణనాథ!
నెల కొక్క- సారైన నీవిందు రాకున్నఁ
బ్రాణముల్ నిలుచునా పరమపురుష!

దోసకారీఁడ వీటునంటి దోహబుద్ధి
కెప్పుడొడిగట్టి తప్పుడేఁ; యింక మీఁద
నన్ను జెనకఁగఁబోకు నీకన్నులాన
భక్తరక్షణ తృష్ణ! గోపాలకృష్ణ!

సీ. స్త్రీహత్యకును వెన్కఁదీయఁని వాఁడని
యల పూతనను జంపినపుడె తెలిసె,
తనవారితన మొకింతైన లేదను మర్మ
మవని మామను జంపినపుడె తెలిసె,
వావివర్తనలు దేవరకు లేనను వార్త
యత్తను బట్టినయపుడె తెలిసె
తారతమ్యం బొకింతైన లేదను సుద్ది
యమ్మను వెఱపించినపుడె తెలిసె

నిట్టి దోహంబులకు నొడిగట్టినట్టి
పుట్టువడుగైన నిన్ను నేఁ జెట్టపట్ట
యేమి సుఖమాయె! నిందుల కేమిసేతు!
భక్తరక్షణ తృష్ణ! గోపాలకృష్ణ!

వ. అని యనేకవిధంబుల సయ ప్రియ నిష్ఠురభాషణంబుల వెడనాడిన సత్యభామను జూచి గోపాలచక్రవర్తి యేమనుచున్నాఁడు:

ద్వి. ఇంత కోపంబేమి? యెలమి నీనగలు
వింతలై కనుపట్టె నెలుదిరో, యిపుడు
ఎన్నిక లేక నీవెంత లేదనుచు
నన్ను బోనాడేవు సలినాయతాప్తి!
మగఁడను మరియూవ మది నింత లేక
సగవానివలె నెంచి పలుకుచున్నావు.
ఈ యాడుబుద్ధికి నేమందు నేను!
నాయెడఁ దప్పులెన్నఁగరాదు సుమ్ము.
దోసకారీ, నేను దోహీని గాను
ఈసున నీ చలం బేలచేసెదవు?
నిమిషంబు నినుబాసి నేఁదాళలేను
రమణికో! యింత పరాకేల నీకు!
తరళాక్షి, నాపైని తప్పు గల్గినను
తెఱఁగొప్పఁగా నీవు దిద్దికోరాదె!
చెలియఁ, నీసలలోసఁ జిక్కిన నన్ను
అలమట పెట్టోది యలవియేగాదు.
మొక్కి వేడినఁగాని మోడి చేసెదవు;
దక్కితి నన్నాను తప్పులెంచెదవు.
కొమ్మల కింతైన కోపంబు గలదె!
నమ్మినవాఁడను నన్నేలుకొమ్ము.

వ. అని మఱియు నేమనుచున్నాఁడు.

సీ. పలుకవే ముద్దులు గులుకవే కృపయింత
చిలుకవే చక్కని కులుకులాడి!
డాయవే సరసాలు సేయవే గంధంబు
పూయవే యో మటుమాయలాడి!
దక్కవే చెయ్యెత్తి మ్రొక్కవే నను చెక్కు-
నొక్కవే చక్కని తక్కులాడి!
వేడవే సయ్యాట లాడవే యుపరతిఁ
గూడవే తమిదీఱఁ గోమలాంగి!

చాలు నీవేళఁ దమకంబు తాళఁ జాల
నేల నాపాల నీవచ్చి జాల మేల!
చెంతఁ జేరిన నన్నింత వింతచేసి
యలుక సేయంగ నాయమా యలుకఁబోడి!

ఉ. ఇంతటి కోపమేమి! యిపుడేయపరాధ మొసర్చినాఁడ! నన్
వంతలఁ బెట్టరాదు; పగవాఁడను గాను; పరాకుసేయుచో
గంతు శరప్రహారముల గాసికి నేనీకఁ దాళలేను; నా
చింతలు దీఱఁ గౌఁగిటను జేర్పకయుందునఁటే విలాసినీ!

ఉ. మాటికి నిన్నుగోరి ప్రతిమాలిన నన్నిటు చౌకసేయఁగా
నేటికిఁ నింతదోహ మిపుడేమి యొనర్చితిఁ దోసకారి, నీ
సాటి వధూటికోటి యొకసక్కెము లాడకమున్నె గూడకన్
మాటల (పంతగించి) యనుమానము సేయకుమీ
విలాసినీ !

సీ. మొనసి నీబిగి చన్ను మొనలచే నురమున
నెమరొత్తు లీయవే యిగురుఁబోఁడి!
మమత మీఱఁగ నాదుతమిదీఱఁ గెమ్మోమి
పానకం బీయవే పంకజాక్షి!
పసివాడియున్న నా కసిదీఱ నీబిగి
కౌఁగిటఁ జేర్పవే కంబుకంఠి!
కనులు చల్లఁగ ననుఁ గనుఁగొని తళుకైన
చెక్కు ముద్దీయవే చిగురుఁబోఁడి!

మకుఁడు మెరమెర లాడుచుఁ జెఱకువింటఁ
గఱకుటరవిరి శరముల నురముదూయ
గుఱిగ నేయంగ నన్నేలుకొనక యింత
జాల మొనరింప నాయమా సత్యభామ!

ఉ. కన్నడ సేయరాదు బిగికౌఁగిటఁ జేర్పక యుండరాదు నీ
మన్నన తప్పరాదు బ్రతిమాలిన ననన్ విడనాడరాదు నా
విన్నప మింకమీఁదఁ గడువేగమె నైకొన కేటివాదిఁకన్
సన్నగ నన్ను గూడినను బాపము రాదుసుమీ విలాసినీ!

ఉ. చక్కని ముద్దుగుమ్మ, నను జల్లని చూపులఁ జూచి
నీనునుఁ
జెక్కిలి ముద్దులిచ్చి రుచిచిలుకఁగ బింబసమానమైన నీ
చక్కెర మోవిపానకము సారెకొసంగక యుంటివేని నీ
తక్కువ నీకెకాక కలదా! వలదా దయ యో విలాసినీ!

కర్ణాటక సావంగ। ఆది॥

ఊరకే యుండనేల యోసత్యభామ॥ ఊర॥
ఈరీతిఁ ద్రిశిరగిరీశు సఖుఁడై తేనేమి
నేరము గలుగుచో నీవు దండింపనలెఁగాక॥ ఊర॥
బాహులతలచేత బిగియించి పట్టిబంధన మొనరింపవే।
శ్రీహరి యనేమేఱ చిత్తమున నెంచక।
మోహకరమగు కుచదుర్గముల పాలుసేయవె॥ ఊర॥
విసరుక సరులచేతఁ జెక్కిలిగొట్టి వేమాఱు బుద్ధిచెప్పవె।
మసలక మగఁడను మర్యాద చూడక కసిదీఱఁ
గెమ్మోవి గాయములు సేయవె॥ ఊర॥
తనివి తీఱ నన్ను జడ కొద్ది మీటి దద్దులు గావింపవే।
మనసిజు యుద్ధరంగమున నాతో నెదిరించి
విను మానందసముద్రమున నోలలాడింపనె॥ ఊర॥

ఉ॥ నెమ్మిని నామనమ్మినను నేఁటికి నాఁటికి నొక్కరీతిఁగా
నమ్మితిఁగాని యిట్లు విడనాడుట నేనెఱుఁగంగనైతి; హా
యమ్మకచెల్ల! యీవగను ఆఱడిఁ బెట్టఁగనేల! నన్ను నీ
సొమ్మగఁ జేసి నీవు దయఁజూడక యుందువఁటే విలాసినీ!

ఉ॥ పాపము లేలకట్టెదవు భావమెఱుంగక నీవు! కంతు సం
తాపముచేతఁ గొట్టునడి తాళకవచ్చినవేళఁ జల్లనౌ
చూపులఁ జూడ కెట్లనగు చూపులఁ జూచుచు నన్ను
నిట్లు రా
తాపులఁ బెట్ట యింతటి పరాకొనరించెదవఁటే విలాసినీ!

తోడి॥ ఆది॥

అయ్యయ్యో దోసకారి నిరాకరించే
దానఁకే యన్యాయకారి।
ఇయ్యెడఁ ద్రిశిరగిరీశు సఖుడను మరియాద
త్రొయ్యలి నీమదికిఁ దోఁచకనే యిట్లు॥ అయ్య॥
కొంగుపట్టి తీసి కొసరి వేడెదనంటే।
ఇంగిత మెఱుఁగక యీసడించెదవు।
బొంగరాలవంటి గుబ్బలపైఁ జెయివేసెదనంటే
సంగతి వద్దురా నాసామి యనేవు॥ అయ్య॥
పలుచని తియ్యమోవి పానక మానే నంటే
మొలక నవ్వుల మోమోరఁ జేసేవు।
తిలకము కొనగోట దిద్దిముద్దాడేనంటే-
కలికి కోపమునఁ గీఁగంటఁ జూచేవు॥ అయ్య॥
అలయిక తీఱుటకు నలమి కౌఁగిలించేనంటే-
జలజాక్షి యసమీక జాగుచేసేవు।
కలికి యెప్పటివలెఁ గలిసిమెలసి యుండేనంటే
చలపట్టి మొదటిపొందు చాలు ననేవు॥ అయ్య॥

న. మఱియు నేమనుచున్నాఁడు.

సీ. కౌఁగిట బిగియించి కట్టివేయకగాని
మానదు నీమోఁది మచ్చరంబు
పెదవిపైఁ బలుముద్ర పెట్టకనేగాని
మానదు నీమోఁది మచ్చరంబు

ఘన కుచమర్దనం బొనరింపకనుగాని
మానదు నీమోది మచ్చరంబు
మరుసంగరంబున మఱి జయింపకగాని
మానదు నీమోది మచ్చరంబు
ఎంతలేదని మదిని నన్నెంచకిటుల
నాడినందుల కిటునంటి యూష్ణలెల్లఁ
జేసి నిను గైనసంబు నేఁజేసికొనక
మానఁజాలను ఈమాట మబ్బవలదు.

వ. అని పలికిన కృష్ణమూర్తి నిజూచి సత్యభామ యేమను చున్నది.

ఉ. పోటి యొసర్చి యాసుమము బోఁటికిఁ బేమ నొసంగి పిల్చినన్
మాట్రికి రాక నాచెలిని మన్నన సేయక నేరమేమియున్
నేటికి లేనివానివలె నీవిటు వచ్చిపు డిచ్చకంబుగా
మాటల నాడి యిట్లు బ్రతిమాలినఁ జెల్లునె నంగనందనా!

ఉత్తరాది దరువు॥

నిను సమ్మరాదు పదివేలైన- అమ్మనేచెల్ల నిను।
మనసిజు మీఁదాన మాటికిఁ గలనైన॥ నిను॥
కనికరమింతైన లేదాయె- అమ్మనేచెల్లకపట।
మెఱుఁగనైతి బాగాయె। వినినవారికి నవ్వులాయె।
కన్నదిగాదు। అనువొంద నీమాయ హాలల్లా యేమి॥
నేయ॥ నిను॥

మట్టు మరియాద లింతలేక- అమ్మనేచెల్లా!
గుట్టుపోగొట్టిసదిగాక- చెనక వచ్చేవు
వటి తనుకులేల పరాక- నలుగురిలో న
స్నటిట్టు చేసితివి అయ్యయ్యో మనసీక।। నిను।।
వేమని నేను తాళుకొందు- అమ్మనేచెల్లా
స్వామి యీకడ జాలును నీపొందు- శ్రీతిరగిరి
థాముని చెలికాడా నీవందుడ- దగిలితివి నీ
వామాయలాడి వగల నకట యిందుకేమందు।। నిను।।

వ. అని మఱియు నేమనుచున్నది.

ఘా. గోపాలా యదునందనా మనవిచేకోరా! చలంబేల! రా
రాపుల్ పెట్టుట నీకు నాయమటరా! రమ్మన్న
నా నెచ్చెలిన్
పోపొమ్మంచు నిరాకరించి వెడచూపుల్ చూతురా!
యేతురా'
నాపైఁ గోపమి సేతురా! విరహ మెన్నాళ్ళుంచు
నేసైతురా'

పరు।। పదర పదర అందుకేమి పదర వద్దుర।
చెదర నాడుచు నన్నిట్లు చేసకవద్దురా।। ప।।
అలదాని నంటినీవు నన్నంటే వేమిరా। నీ
మెలకువలు తెలిసె నిదియేమిటి సోరామిరా।। పద।।
చెల్లబో నీమటుమాయ లెల్లగంటిరా। హా
లల్లా నీవు తప్పనడక లెల్లవింటిరా।।పద।।

నీవిలాటి వాఁడవని నేఁడు తెలిసెరా- నే
గావించు పూజాఫల మీగతిని నెలసెరా॥ పద॥
తెఱవు తెలిసి నీవు వచ్చినదే పదివేలురా- యో
చెఱకు విలుకానయ్య నినుజూచినదె చాలురా॥ పద॥
త్రిశిర గిరీశు సఖుఁడని విశదమాయెరా- యో
రసికుఁడ నీకు నిందువల్లను నేమాయెరా॥ పద॥

వ. అనిన స్వామి యేమనుచున్నాఁడు.

ఉ. కోపము లేలనే కులుకుగుబ్బఁ బట్టక తాళఁజాలనే
పాపము గట్టకే యిఁకను బల్మిఁ నాపయిఁ బద్దుపెట్టకే
తాపులు మానవే కనికరం బిసుమంతయునైనఁ బూనవే
యేపునఁ జొక్కచేసి యలయించుట నాయమఁటే వీఁగసీనీ!

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

ఉ. వంచన యింతలేని మగవాని విధంబున మాటలాడి చె
ల్లించు కొనేవు నీదునగ లెల్లను; పిన్నటినాఁటనుండి నేఁ
గాంచినదాన నూతనముగాదిది; యీనగమాటలెల్ల నా
చంచల నేత్రియింట; నిటసాగవు శ్రీహరి నందనందనా!

వ. అనిన స్వామి యేమనుచున్నాఁడు.

ఉ. అచెలియింట నున్నయపు డాసుమ మామని తెచ్చి
యీయఁగా
నాచపలాత్మ కిచ్చితిని; అంతకుఁ దాళఁగలేక నేరమున్

దోచిన నెంత లేదనుచు దూకొని యాడిన-చో విరాళి నే
సైచఁగఁ జాలనీకుఁలుక చాలును జాలునుబో విలాసినీ !

వ. అనిన సత్యభామ యేమనుచున్నది.

ఉ. ఎక్కు-వయైన యాసుమము నింపికొసంగిన నెంత లేదనన్
తక్కు-న చేసి యుల్లవిరి తాపపుఁబు చూపఁగవచ్చి నాపయిన్
మక్కు-న గల్గువానినలె మాటలనాడుచుఁ దప్పు
మొక్కు-లన్
మొక్కెద వీవు చాలు పసునిసుచ్చుఁ దనంబులు నంద
నందనా !

వ. అని పరస్పర మేమనుచున్నారు.

ఎఱుక॥ చాపు॥

పసిఁడి నలువమోఁదఁ దగిలినట్టి పసుపునిగ్గేమోయి! అవి
పసిఁడికిఁ గలిగిన గుణమని తెలియక బ్రమసుకొనే
మేమి॥

సిగ్గైన నీయురమున సుబ్బంపోలు చెలఁగిన వీత
మేమోయి।

కౌస్తుభమున నీగుబ్బల ఛాంతులు కనుపించినది
తెలియదా॥

తెల్లదామరల నఁట నీకనులను వెలయు కెంపు
లేమోయి।

సలలితముగ భాగ్యవంతులకును సహజగుణముగాదా॥

చన్నమీఁటినట్లి నీదు సిగను వాడిన విరు లేమోయి।
సన్న మొన్న భక్తులు పూజించిన నిర్మాల్యమని
దెలియదా॥

అలుసుఁ జెక్కులమీఁద గోటి గుంపు లమరిన
వితమేమోయి।
అల బృందావని పూఁబొదల దూఁరఁగాను గొమ్మలు
చీరినవి తెలియదా॥

వేడుకగా నీనోట దొంతర విడెము దేమోయి।
పేడెము గాదు నీపై యనురాగము వెలికిఁ బర్విన
దెలుఁగవా॥

సరిలేని కంఠమున బంగరు కంట సరులచిక్కేమోయి।
మఱి మల్లయుద్ధము శేయుఁగఁ జిక్కిన మర్మము
నీ తెలుఁగవా॥

కమ్మని నీమోవిపై మించిన కసికాటు లదేమోయి।
కొమ్మ, చిలుకను ముద్దాడ బింబమని కొఱికిన
విత మెఱుఁగవా॥

వాఁచక తెలుపవోయి నీపునజడ దద్దుల దేమోయి।
నాచిన్ని పాయాఁప దప్పి బెత్తముచేత నన్ను గొట్టిన
దెలుఁగవా॥

మాటికి మోమునను దగిలినట్టి కాటుకగుఱు తేమోయి।
మేటి నామోముఁదమ్మిని జూపులనే తుమ్మెదలు
వాలిన దెలుఁగవా॥

లలితమైనట్టు నీనుదుటను లత్తుక గుఱుతు లేమోయి।

చెలియ నీవిరహాగ్నిఁ గలిగిన నిట్టూర్పు కలలని
నీవెఱుఁగవాఁ,
ఆయింతి నెనసితివో నీకునింత యాయాస మేమోయి
హాయిగ నీవునన్ను గూడక నేయున్న నాయాసముగాదా॥
త్రిశిరగిరీశ్వరుని చెలికాఁడని తెలిసెఁ దెలిసెనోయి।
వశమైతినని వట్టివాదేల చేసేవు వనిత నన్నేలుకోవే॥

వ. అని యిట్లు పరస్పర వచనములైన తదనంతరంబున
కృష్ణమూర్తి సత్యభామను జూచి యేమనుచున్నాఁడు.

ద్విపద. ఎంత వేడినఁ గాని యెలనాగ, నీవు
అంతరంగంబీక యుగడుచేసెదవు.
ఏమికారణ మిందు కేమందు నేను!
ఏమినేరంబు లే వీకఁ జేసినాను?
నామీఁదఁ దప్పులున్నట్టిన యేని
భామకో, వివరించి పలుకంగరాఁడ!
వేవేగ కోక్కలు విన్నవించినను
కావలసిన పనుల్ కాఁజేయనేర్తు,
మనసులోఁ బెట్టుక మఱిచెప్పకున్న
గొనబైన కోక్కలు కొనసాఁగు నెట్లు?
ఇపుడు నీమదిలోన నేమితోఁచినది
కపటంబు విడిచి చక్కఁగఁ జెప్పుమింక.

వ. అనిన వికసిత వదనారవిందయై సత్యభామ యేమనుచున్నది.

ద్వి. మునియిచ్చు సుమము నాముదితకు నిచ్చి
నను జిన్నఁబుచ్చి యీనాతిని మెచ్చి
పిలిపించినను రాక ప్రియము చేకొనక
నలువురిలోపల నగుఁబాటు చేసి
కనుగొన నేమెఱుంగనివాని రీతి
నొనర నేరముచేయ కున్నట్టిరీతిఁ
గనికర మెంతేనిఁ గలవానివలెను
వనజాక్ష, నీవు నావద్దకు వచ్చి
సురటిచే విసుచుఁ జొక్కు చల్లుచును
ముసువు మీఁఱఁగఁ దప్పు మొక్కులు మొక్కి
యీ నక్కవినయంబు లేలచేసెదవు?
నీ నెనరెట్టువలె నిజమంచు నెంతు?
ఇటువంటిప్రేమ నీకిపుడు గల్గినను
తటుకునఁ బారిజాత ప్రసూనంబు
గ్రక్కున గొనిదెచ్చి కరుణతో నిచ్చి
మక్కువ నన్నేలు మదనగోపాల!

వ. అని పలికిన సత్యభామను జూచి స్వామి యేమనుచున్నాఁడు.

సీ. ఇంతకా నీవు నన్నెంతలేదని దూఱి
యలుకలు చేసితి నంబుజాక్షి!
ఇంతకా నీమనసిచ్చి మాటాడక
కినుకతో నుంటివి కీరవాణి!

ఇందుకా నేను నిన్నెంత వేడినఁగాని
యిమ్మొనయఁజాలవి యిగురుఁబోడి!
ఇంచుకా నీవు సన్నన్నాళ్ళు పిలువక
యూరకే యుంటివి యోలలాంగి!

ఎంతెమాత్రింబు ఈకార్య మిఁకనుజూడు
మేను గానలెననిచో నేమిగాచు!
ఏమొ యఁగి యుంటి నీభాన మిప్పుడుగంటి
నీవు మనసున కితనుగా నేను నఁడతు.

గీ. పారిజాత మహీజంబు భాగుమీఱఁ
బెల్లగించుక కొనతెచ్చి పేర్మితోడ
నీదు శృంగారవనమలో నిప్పుడు నేసు
పెరటి చెట్టుగ నాఁతు గరసిజాక్షి!

వ. అని కృష్ణమూర్తి పలికినపలుకులు వీనులకమృతప్రవాహంబులై తోఁపఁ బులకమాని యానందకందళిత తరంగితాంతరంగయై రోమాంచ కంచుకిత సర్వాంగియై కరుణాకటాక్ష వీక్షణ సుధాపరివాహంబునఁ దేలింపుచు, ముసిముసినగవులు నగుచు, వేద వేదాంత వేద్యుండై పురాణపురుషుండై యోగి జనదుర్లభుండై లీలామానుషవిగ్రహుండై చతురాననాదిసకల సుర కిరీట ఖచిత మణిచ్ఛవిచ్ఛటా నీరాజిత చరణారవిందుఁడైన గోవిందునిం జూచి సకలసద్గుణధామయు, లావణ్యసీమయునైన సత్యభామ యత్యంత ప్రేమతో నుండె. అంత.

ఉ. శారద నీరదేందుధర చంచన నాకవ కుంద హీర మం
దార తుషార పారద శతాభ సితాంబుజ వారిపూర ఖ
ర్జూర పురందర ద్విరద శుభ్ర హలాయుధ రాజతాద్రి గో
క్షీర యశోనిధీ! యదుకసింహమహీశ! దిలీపవిక్రమా!

ఇది శ్రీచోళసింహాసనాధ్యక్ష భోసలప్రతాపసింహరాజ పూర్వ పుణ్య పరిపాక స్వరూప యమునాంబికా గర్భశుక్తి ముక్తికాయమానావనిసింహ మండలాధీశ్వర నామాంకితం బైన మంత్రి మార్తాండ శివరాయ కారితంబైన శ్రీమత్సుగంధి కుంతలేశ్వర కరుణా కటాక్ష వీక్షణ సుధా సం సంజనిత చతుర్విధ కవితానిర్వాహక శాండిల్యగోత్ర పవిత్ర కవిరంగయామాత్యపుత్ర విద్వజ్జనవిధేయ మాత్మభూత కవి నామధేయ పరిణీతంబైన పారిజాతాపహరణ నాటకంబనుం గృష్ణుని వద్దకు సత్యభామ వచ్చుటయును, నిష్ఠురోక్తు లాడుట యును, కృష్ణమూర్తి రానని నిరాకరించుటయుం, దదనంతరం బున రాధా రుక్మిణీ సత్యభామల పరస్పర సంవాదంబును, తదనంతరంబున సత్యభామ నిజగృహంబునకు వచ్చి వసవిహా రం బొనర్చి యత్యంత విరహంబునం గోపాగారంబున నుండు టెఱింగి కృపానిధియగు కృష్ణమూర్తి సత్యభామవద్దకు వచ్చు టయు, సత్యభామామణి కోపావేశంబున నిష్ఠురోక్తు లాడు టయుం బారిజాత మహీజంబు దెచ్చి యిచ్చెదనని యొడంబరు చిన సత్యభామామణి యానందంబుననుండెనను కథలఁజెలంగు నిది చతుర్థాంకము.

పారిజాతాపహరణము

—: పంచమాంకము :—

క. శ్రీరామచంద్ర పదసర
సీరుహ భృంగాయమాన చిత్త, మనోజా
కార, రణశూర, సకల
శ్రీరమ్యాగార, యమరసింహావజీరా!

గీ. అనధరింపుము నీపేర నంకితముగఁ
బారిజాతాపహరణంబు బాగుమీఱి
నాటకముగాను రచియించినాను వేడ్క—
నెలమి నైదవ యుంకం బడెట్టిదనిన.

వ. అని యిట్లు పారిజాత మహీజంబు తెచ్చి యిచ్చెద ననిన సంతుష్టాంతరంగయై సత్యభామ స్వామినిజూచి యేమని వినుతింపుచున్నది.

క. గురుశేఖర, కమఠ, కిటి, నర
హరి వామన రామరామ హలధర కృష్ణా!
నరబుద్ధి కలికిరూపా
గిరిధర గోవింద! మాని గేయ! ముకుందా!

వ. అని మఱియు నేమనుచున్నది.

శా. నీల నీరదగాత్ర, నిర్జర నుతిపాత్ర,
నసుదేవపుత్ర పావనచరిత్ర
దాస మానసహంస, దళితనత్కృన్నృశంస,
మర్దితకంస, ధర్మ్మప్రశంస,
గోవర్ధనోద్ధార, గోధనపరివార,
భవ్యకృపాపూర, గవ్యచోర,
చ్యావకాపురవాస, వారితార్త్తత్రాస
మహిత చంపకనాస, మంజుహాస,

కనకమయచేల, గోపికాజనవిలోల,
యమిత భవరోగవైద్య, వేదాంతవేద్య,
సారసదళాయతాక్ష, విశాలవక్ష!
భక్తరక్షణతృష్ణ! గోపాలకృష్ణ!

వ. అని మఱియు నేమనుచున్నది.

ద్వి. వినవయ్య గోపాల, విఖ్యాతశీల,
అనుమత గుణజాల, యాశ్రితపాల,
నీమహోద్భుత మహనీయచరిత్ర
లే మున్నెఱుంగుము నేమంటివేని
చుడరి యా సాందీప్రుడైనట్టివాని
కొడుకును దేలేదె కూర్మ్మతో మున్ను
చెనటి సోమకుడు మ్రిచ్చిలిన వేదము
మొససి వాని హరించి మునుపు తేలేదె!

భూమిఁ జుట్టిత్తుక పోయిన ఖలుని
వేమాఱు దండించి విపుల తేలేదె!
యటుగాన దేవర కలసురదుర్మమము
నిట గొని తెచ్చుట యేపాటి నీకు
ఎలమి నింద్రాదులు నెదిరించి రేని
నిలిచి జయింపఁగ నేర్తువు నీవు
కావున వేడితిఁ గడు వేగమునను
ఈవులచెట్టు నీవిటకుఁ దేవలయు.

వ. అని మఱియు నేమనుచున్నది,

క. దేవర, నా వెత తెలుసుక
ఈవగఁ గమణింపవచ్చి యీవులచెట్టున్
వేవేగఁ దెత్తుననుచును
గోవిదనుత, పలికినపుడె కోర్కులు పండెన్.

వ. అని యిట్లు పలికి యత్యంతముదంబుతో సత్యభామామణి చెలుకైన సన్నతాతిన్నెమీఁద వెన్నునిఁ గూర్చుండ నియోగించి పన్నీట జలకమార్చి, చలువలచేఁ దడియొత్తి పీతాంబరంబు ధరియింపఁజేసి నుదుటఁ గస్తురితిలకంబు నిడి యనర్ఘ్య మణిమయ కిరీట కుండల హార కేయూరా ద్యాభరణంబు లలంకరించి దివ్యగంధన కస్తూరి సంకుమదాద్యనేక పరిమళము లలంది, నానావిధ ప్రసూన హారంబు లలంకరించి, తదనంతరంబ తానును గుజ్జుగొజ్జంగినీట మజ్జనమాడి, వనిహ

ఱువు జరిగచెంగావి పావడమీఁద హెచ్చిన పచ్చతావన్నె బనంతిచీర ధరియించి. పైఠిణీపైఁట దోఁపిసి సన్నొసలఁ గస్తూరి తిలకం బిడుకొని సొగసుఁ గన్నులను కాటుకఁ దిద్దుకొని. యుర జాజు కొప్పున సురవిరిసరులు ముడుచుకొని. సర్వాభరణాలం కృతయై, మృగమద కుంకుమ సంకుమద విలిప్తాంగయై, నీల మేఘంబు చెంగటి మెఱుపుఁదీగయునుం బోలె హరిచెంగట నిలిచి వెలహెచ్చు బంగారు పళ్ళెరంబున శాలీయాన్న భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయాదుల నిడి హరియును దానును బొత్తుభుజించి రంగారు బంగారు భృంగారు జలంబులం గరం బులఁ గడిగికొని, కప్పురంపు వీడియంబు లొసంగి, యతండు కొఱికిన మడుపులు తానందుకొని శృంగారంబుగా రంగారు తొసచెంగావి బంగారు పైఁటకొంగుచే విసరుచు, భావి సురతో త్సవ సూచక పరస్పర వీక్షణంబుల మెలంగియున్న యవస రంబున—

సీ. పంకజ మిత్రుండు పశ్చిమాంబుధి చేరెఁ
గమనీయ సాంధ్యరాగంబు మీఱె,
విరహిణీ జనముల వేసటలును దీఱె
పంచబాణుఁడు స్వారి బయలుదేరె
సాంద్రంబులై చంద్రచంద్రికల్ తనరారె,
నక్షత్ర పంక్తులు నయము మీఱె,
అలచకోరకముల కానందములు సేరెఁ
గలువలు వికసించి కళలు దేరెఁ

బద్మినీబృందములు తమపతినిబాసి
తమ్మిమోములు ముడిచి ఖేదమ్మొం దెందె.
కమ్మికొని కమ్మతేమ్మెర కడఁగి విసరె
మహితమైనట్టి యాసంధ్య మణుఁగువేళ.

న. ఇట్లు సంధ్య మణిఁగిన తదనంతరంబు సకలశృంగారము లతో రంగారు బంగాగుమేడమీఁద నరవిరిసపులచే ముప్పువుగా నమపు నసమాస్తోపధానంబుల నొప్పారు నిద్దంపు టద్దములఁ బొలుపుమీఱు హంసతూలికాతల్పంబున సత్యభామను గూడి చూచూమయయుండైన గోపాలమూర్తి యెడవిడునని ప్రేమచే గాఢాలింగనంబు చేసికొని, యెన్నరాని జుంటితేనె కన్న మిన్నయై కనుపట్టుచున్న కెమ్మోవి పానకంబాని, తళతళల సీను తళుకుటద్దంబుల కుద్దియైన తళుకుఁ జెక్కులు నొక్కి. ముద్దులిడి. చురజాఱుపైఁట తొలఁగించి పైఁటి రవికలో నిటికి హత్తొన్నుగిన్నెలకన్న మిన్నలై వన్నెమీఱుచున్న చిన్నిచన్నుల నొడిసిపట్టి, సఖిక్షతంబు లొనరించి, నళినీయంబుల నాని, పోకముడి సడలించి. కాంచిదేశంబు తోరణంబుగట్టి, చొక్కి చొక్కించి, దక్కి దక్కించి, మొక్కి మొక్కించి, చిక్కి చిక్కించి, నలచి నలపించి, సొలసి సొలయించి,యనంగరాజ్య సామ్రాజ్యంబు కైనసంబు చేసికొని, చౌసీతి బంధముల నెనసి, బహుకాలసంజాత విరహసాగర తారణ కారణ పరస్పర క్రీడా భేదంబుల నానందవార్ధిలో నోలలాడుచుఁ బారవశ్యంబుఁజెంది యున్న యవసరంబున.

సీ. కలువలు ముకుళించెఁ గమలముల్ వికసించెఁ
గెరలి తుమ్మెదల ఝుంకృతులు మించె
పలుఁగైన పక్షుల కలకలంబులు మీఱె
అల చంద్రికళ వెలువెలలు పాఱె
కడు దీపకళికల కాంతు లంతట తగ్గె
చీకటుల్ గుహాలందుఁ జేరి మగ్గె
విరహిణీజనులకు వేఁట పెంపెక్కె
వెడవిల్తుఁ డంతట వెనుకదొక్కె

దిక్కులెల్లను దెలివొంది తేఱిరిల్లె
జక్కవలు జోడువీడక సంతసిల్లె
మలయపవనుండు విసవిసమనుచు విసరె
నినుఁడు పూర్వాద్రిపై నుదయించువేళ.

వ. అంతట మాయామయుండైన గోపాలమూర్తి కాలోచితక్రియలు నెఱవేర్చి, భోజనాదివిధులాచరించి, సత్యభామా సమేతుండై కొలువున్న యవసరంబున నారదమునీంద్రుఁడు వచ్చెనఁట యెటునలెను.

దరువు॥ మధ్యమావతి॥ ఆట॥

నారదముని వచ్చెను వేడుక మీఱి॥ నార॥
నారదముని వచ్చెనఁట సటనము సేయుచుఁ
జేరి సత్యభామ కృష్ణుల చెంతకు॥ నార॥

అలికమునఁ దిరుపుండ్రము హస్తమున జపసరము
కళగుల్కు రుద్రాక్ష కంఠ మాలికయు। చెలువైన
జడలును జేకమండలువు మెఱయ నల్లత్రిశిరగిరి
నిలయుని సఖుని చెంతికు॥ నా॥

వ. ఇట్లు వచ్చిన నారదమునిని సత్యభామాసహితుఁడై కృష్ణమూర్తి యెదుర్కొని యర్ఘ్యపాద్యాచమనీయాదివిధులఁ బూజించి, యుచితాసనంబునఁ గూర్చుండ నియమించి, నారదునితో విందారగించి సత్యభామా నీరజాతనయనకుఁ బారిజాతం బొసంగఁ దలఁచి విరించినందను గుఱించి యేమను చున్నాఁడు.

ద్వి. నారదమునివర్య, నగ్ధారితోడ
వేఱుసేయకను ఈవృత్తాంత మెల్లఁ
దెలుపు; నేమనిన- భూదేవినందనుని
అనియుద్ధమునఁ ద్రుంచి యదితికుండలము
లేఁ దెచ్చి దాఁచినా; నిపుడు నింద్రుండు
ఆదటఁ దానేల యడుగకున్నాఁడు.
ఈ సత్యభామకు నింద్రాణిఁ జూడ
నాసయై యున్నది యది వినరింపు.
ఆనందనంబును అమరావతియును
మానసంబునఁ జూడ మఱి కోరినాఁడ.
అవిగాక కొన్ని కార్యము లున్నవట;
వివరింపు వచ్చెద వృత్తాంతకడకు.

వ. అని పలికి నారదు నింద్రునికడకుఁ బంపిన తదనంతరం బున గృష్ణమూర్తి గరుత్మంతుని స్మరించిన, గరుత్మంతుఁడు వచ్చెనఁట యెటువలెను.

దరువు॥ మోహన॥ ఆది॥

నైనతేయుఁడు వచ్చెను వేగముగాను॥ నైన॥
జానైన త్రిశిరగిరీశ్వరుని చెలికాఁడు మదినిఁ
బూని తలఁచినమాత్రమునను వేగముగాను॥ నైన॥
పాములపగవాఁడు పక్షుల యెకిమీఁడు- వేమాఱు
అగుణునకు వెనుకటవాఁడు। ఆమేఘవాహు గెల్చి
యమృతము దెచ్చినవాఁడు- స్వామి కార్యధురీణుఁ
డై మెఱచినవాఁడు॥ నైన॥

వ. ఇట్లు వచ్చిన గరుత్మంతుఁడు స్వామిని గొనియాడు చున్నాఁడు.

క. శ్రీకమణీ ముఖచంద్ర చ
కోరా, నవనీతచోర, గోపవధూటీ
జారా, కంస ముఖాసుర
ఘోరా దిశతార, నందగోపకుమారా !

క. శ్రీధర, పరిష్వ్యమ్న. జగ
న్నాథ, హృషీకేశ, పద్మనాభ, ముకుందా,
మాధవ, రాధావల్లభ.
గోధన సంచార, నందగోపకుమారా !

మాలిని. కనక రుచిర చేలా! కామినీ కేళిలోలా !
వినిహత శిశుపాలా! విశ్వ విశ్వానుకూలా!
ముని జన సురపాలా! మోక్షసంధానశీలా!
ఘన జలధర నీలాకార! గోపాలబాలా!

మ. యమునా తీరవిహార, నీలమణి దివ్యాకార, కంసాది దై
త్యమహాశైల శతార, దీనజనతా దారిద్ర్య సంహార, య
ర్యమ బింబాంచదగార, నండసుకుమారా, భక్త
మందార, (శ్రీ).
రమణీ వక్త్రలసత్కళానిధి చకోరా, గోపికావల్లభా!

వ. అని యిట్లు సన్నుతించిన పతంగపుంగవునిం గనుంగొని కృష్ణమూర్తి యేమనుచున్నాఁడు.

ద్వి. వినవోయి చక్కఁగా వినతాతనూజ
అనిమిషపురికినే నతివతోఁ గూడ
నతివేగమునఁ బోయి యమరుల గెల్చి
జతలేని పారిజాతంపు దెచ్చి
పనివడ నీసత్యభామ యుద్యాన
వనమున నాటింపవలెనని కోరి
నిన్ను దలంచితి నిర్జరపురికిఁ
బన్నుగఁ బోవలెఁ బయనమ్ము గమ్ము.

వ. అని పలికిన కృష్ణమూర్తిని గనుంగొని గరుత్మంతుఁ డేమనుచున్నాఁడు.

క. ఏకార్య మానతిచ్చిన
నాకార్యము క్షణములోస నతివేగముగా
జేకొని యొసరించెద స
త్యాకాంతామణి సత్కృష్ణా! హరి, హరి, కృష్ణా!

వ. అనిపలికిస తెదనంతరంబునఁ గృష్ణమూర్తి సత్యభామా సమేతుఁడై చిలువభాణంబు తేజినెక్కి శంఖ చక్రాద్యాయుధంబులఁ గరంబులఁ బూని యాదవబలసమేతుఁడై యింద్రపురికరిగె. అంత దేవేంద్రుఁడు కృష్ణమూర్తి రాక నారదునిచే మున్ను విన్నవాఁడు గావున నెదురొక్కిన వచ్చెనఁట యెటు వలెను.

ధన్యా॥ ఆట॥

దేవేంద్రుఁడు వచ్చెను వేడుకమీఱ॥ దేవే॥
శ్రీ వెలయు త్రిశిరగిరీశు చెలికాఁడైన శ్రీకృష్ణ
దేవుని చెంత కెదురొక్కిన।
అచ్చర వనితలు నాట్యమాడ వి । యచ్చర కోటులు
గొలువగను।
హేచ్చైన తెల్లని యేనుఁగుపై నెక్కి । పచ్చనివిల్తునిగన్న
పరమాత్ముని కడకు॥ దేవే॥

వ. ఇట్లెదురొక్కినవచ్చి జిష్ణుండు విష్ణుండగు కృష్ణు నాలింగనంబు చేసికొని యమ్మరావతికిం దోడ్కొనిపోయి నంతనవసం

బున విడిది యమర్చి చింతామణి భద్రపీఠంబునఁ గూర్చుండ నియోగించి యర్ఘ్యపాద్యాది విధులఁ బూజించి యేమను చున్నాఁడు.

ముఖారి॥ దరువు॥

ధన్యుఁడైతిని నేటికి నేను–
మాన్యుఁడ నైతిని। నెన్నఁడూ నీయడుగులు నాపీట
సోఁకినయంతనే। ధన్య॥

అ॥ వేదవేదాంతోపనిషదాదులకు దుర్లభంబు॥
ఆదికిని నాదియైన నీస్వరూపము గనుఁగొని॥

వ॥ బ్రహ్మాదులకైనఁ గనుపట్టరానియట్టి పరబ్రహ్మమైన
నీరూపము పలుమాఱు కనుపించినప్పుడే॥ ధ॥

నిర్గుణమైన యన్నిదిశల నిండి యేకమైన నీవు
నిస్సగ్గముగ నాయెదుట సగుణమై కనుపించినపుడె।
ఆదిమధ్యాంతరహితుఁడై యంటియంటనట్టి నీవు–
పాదుకొని గోపవేషమునఁ బ్రత్యక్షమై నిలిచి
నపుడె॥ ధ॥

నిత్యుఁడైన త్రిశిరగిరి నిలయుని సఖుఁడైన నీవు
సత్యభామతోఁ గూడుక సాక్షాత్కార మైనయపుడె॥
ధన్య॥

వ. అని ఇట్లు సంస్తుతించి యిందుఁడు తనసగ్గు ప్రవేశించిన యంత కృష్ణమూర్తి యదితిసన్నిధానంబునకుఁ బోయి

సత్యభామాసమేతుఁడై సాష్టాంగదండప్రణామంబు లాచరించి మున్ను నరకాసురుండు గైకొనిపోయిన కుండలంబుల నితి కొసంగి, యామెను సంతుష్టాంతరంగురాలిఁ జేసి, యామెచే సేవనలువడసి, యింద్రుండుచేయు విందారగించి, యందొక్క నాఁడు వసియించి మఱునాఁటి ప్రాతఃకాలంబునఁ బారిజాతాప హరణం బొనరించి గరుత్మంతునిపై నిడుకొని, సత్యభామా సమేతుఁడై గరుత్మంతునిపైఁ గూర్చుండి బయలు వెడలి కొంత దూరం బరుగుసమయంబున వనపాలకులు దేవేంద్రుని కత్తెఱం గెఱింగించిన,

క. దేవతలతోడఁ గూడుక
దేవేంద్రుఁడు యుద్ధమునకుఁ దెగఁబడిరాఁగన్,
ఆవేళ హరి జయించెను
దేవేంద్రుండోడె సకల దిక్పాలు ప్రస్పన్.

సీ. సురనికరములు పరిసూనవర్షంబుల
నెలమి బోరనఁ గురియించి రపుడు,
కిన్నర గంధర్వ గీర్వాణ యక్షులు
చేరి గానంబులు చేసిరపుడు
అప్సరస్త్రీ సమూహమ్ము లద్భుతముగా
నటనమ్ము చేసిరి నయముతోడఁ
బటహ శంఖ మృదంగ పణవ భేరీధ్వనుల్
సురలు మోగియించిరి సొంపుమీఱ

నారదాది మునీంద్రులానంద మొంది
సంస్తుతించిరి కృష్ణుని సరసఁజేరి
యమరపురినుండి పారిజాతానీజ
మచ్యుతుఁడు దెచ్చి సత్యకు నిచ్చువేళ.

వ. ఇట్లు పారిజాతాపహరణం బొనరించుకొని కృష్ణమూర్తి సకల జగజ్జేగీయమానుఁడై సురనికరయూథనపరిముఖులు గన్ను లింప సురదుందుభులు మ్రోయఁ బురజను లచ్చెరువొందఁ ద్వారకానగరపరివేశఁబు చేసెనఁట యెటునలైను.

దరువు॥ శ్రీరాగము॥

పారిజాతము దెచ్చెను శ్రీకృష్ణుఁడు
పారిజాతము దెచ్చెను। అరయ సత్యభామామణి
మనసుగోరిన కోర్కి- కొనసాగెనని పొగడ।
ఈడు జోడులేని శ్రీశ్రీశిరగిరీశున కర్పితమై।
వాడక కందక వాసన లెన్నఁటికి వీడని పువ్వుల
నెలసియున్నయట్టి॥ పారి॥

వ. ఇట్లు పారిజాతంబు దెచ్చి సత్యభామామణి కేళీవసంబునఁ జెంగల్వ కొలనిచెంగటఁ గస్తూరిపసుపంటుల నడుమ నాటించిన తదనంతరంబ సత్యభామ యానంద కందళితాంతరంగయై స్వామిని ఏమఁకొనియాడుచున్నది.

ఉ. పాండవ మిత్ర, దీనపరిపాలక, పాపలతాలవిత్రి, మా
ర్తాండ సహస్రధామ, భవతారక, చంద్రికులాబ్ధిసోమ, బ్ర
హ్మాండలసత్ప్రచండ, యమలార్జున కాళియ కంసధేను కో
దండ గిరిప్రభేదన శతార, మురాంతక, నందనందనా !

క. శ్రీగోవర్ధన గిరిధర !
యోగిమనః పద్మభృంగ ! యుద్ధసఖ ! స
ర్వాగమ వినుత పదాంబుజ !
గోగణపరివారా! నందగోపకుమారా !

గీ. కోర్కు లీడేరె మదిలోని కొదవతీరె;
పద్దు నెఱవేఱె వలపు నీపైని పేరెఁ
గోపమింకఁ బాఱె మనసు నీకూర్మిఁగోరె
నేలుకోవయ్య గోపాల ! జాలమేల !

కేదారగౌళ॥ జంపె॥
హరిహరీ నామనసు కానందమాయెన్।
ఇరవుగా నాపంత మీడేర్చినపుడే॥
అ॥ నేను నోచిన నోము నేఁడుగా ఫలియించెఁ।
బూని నాభుజము లుప్పొంగఁ దొడఁగె।
దీనరక్షణ బిరుదు దేవరకు నిజమాయెఁ।
బూని సవతులలోనఁ బూజ్యతందఁగలిగె॥

నాపుణ్య మీడేరె నాజన్మ మీడేరె।
నాపూజ లీడేరె నయముగాను।
ఆపారిజాతంబు నటివేగ గొనితెచ్చి
నాపుగా శృంగార మని నుంచినపుడె।।
మహీలోన నీవంటి మగనిఁ బెండ్లాడఁగా
బహుళతర భాగ్యంబు పండె నిపుడు।
మహామగల త్రిశిరగిరి మాత్మభూతేశ్వరున
కహారహము మిత్రుఁడైనట్టి శ్రీకృష్ణా;

వ. ఇట్లు గొనియాడిన సత్యభామను గూడి కృష్ణమూర్తి యానంద సముద్రంబున నోలలాడుచునుండె. అంత రుక్మిణి.

పాత్రప్రవేశము।। దరువు।।

ద్వి. ఇదె నచ్చెద నటంచు నింతిరో! నాదు
సదయుండు నెలునడి సత్యచెంగటికిఁ
బోయె నాయింటికిఁ బొలఁతి, కృష్ణుండు
ఈయెడ రాఁడాయె నేమొకో తెలియ.
నెలఁది తాఁ గృష్ణుని నెలఁబెట్టి కొనెనో!
తలకెక్కెనో లేక తరుణిచే మందు !
దాని మాయలలోనఁ దగిలియున్నాఁడో !
కాణాచి దానింటఁ గావించినాఁడో!

మనసులోపల నన్ను మఱచి యున్నాఁడో!
తనరెడు దాని బోధసలు విన్నాఁడో!
లేకున్నఁ గృష్ణుండు లేమరో! యిందు
రాకనే యింత పరాకు చేయునొకో!
ఏమని సైరింతు! నీవిరహాబ్ధి
నేమని యూహదు! నేమందు నిపుడు!
ఒకమాట యొకనిజం బొకపద్దు హాట్టు
ఇఁక లేని మగవాని నెటునమ్మనచ్చు!

వ. మఱియు నేమనుచున్నది

దరువు॥ భైరవి॥ ఆది॥

ఏమి సేతు నెటులసైఁతు! ఈవిరహ మెటులఁ దోతు।
రామరో శ్రీగోపాలుఁడు రాక నేయుంకే॥ ఏమి॥
కన్నులకు నిదురరాదు కలికిరో పొద్దుపోదు
అన్నమైతే సైఁచలేదు- అతని దయరాదు॥ ఏమి॥
వీడెమైతే నెగటాయె- నన్నెలకాఁక తఱుచాయె।
ఆడికల కెడమాయె- నదియేమోమాయఁ॥ ఏమి॥
ఎనతెయింట నున్నాఁడో - ఏమితాఁ దలంచు
కొన్నాఁడో
ఎనతె బోధనలకు నిఁక లోనైనవాఁడో॥ ఏమి॥

సత్యభామ చేతిమందు చాలఁ దఁకెక్కి నేమందు
అత్యంతమగా ప్రేమయఁందము, నాగడాలిందు॥ఏమి॥
చెలియనో శ్రీత్రిశిరగిరి – నిలయుని సఖుఁడైన।
కృష్ణుఁడు।
పిలిపించినా యింపు రాఁడు– ప్రియమా గైకొనఁడు॥

వ. అని మఱియు నేమనుచున్నది.

సీ. లేమనో! నాపాత్తు లేక భుజింపఁడు
ఉవిద, నన్నెడఁబాసి యుండలేఁడు
ఏమన్న నామాట కెదురాడఁ జాలఁడు
కలనైన నాతోడ నలుగఁడెప్పుడు
ఇసుమంత నాపైకి– నేమఱఁ డెన్నఁడు.
నొంటిగా నను భాసి యుండలేఁడు
గడియైన ననుఁ జూడకను దాళఁ జాలఁడు
వెలఁది, నాకొఁగిలి విడువలేఁడు

ఇట్టి ప్రాణేశ్వరుండు నన్నిపుడు పాసి
సత్యభామకు లోకువై సారెకచటఁ
బాళెమిటు చేసి నను మరుపాలు చేసి
యింపుఁ గృష్ణుఁడు రాఁడాయె నేమి సేతు!

పరు॥ పున్నా॥ చాపు॥

అలిగి రాకయున్నాఁడే గోపాలుఁడు।
అలిగి రాకయున్నాఁడే॥ అలిగి॥

అలిగి యింపు రాక యతిన సత్యతోన- చెలిమి చేసి
రత్తులఁ
గలిసి మెలగు కొనుచు। సిలిపించిన రాక చులక చేసి
యిప్పుడు॥ అలిగి॥

కన్నెలలోన నన్ను మిన్న చేయునని – యున్నందులకుఁ
దప్పా
లెన్నెన్నో యెంచుక। నన్ను వంచన చేసి
వన్నెలాడికిఁ దక్కె॥ అలిగి॥

మక్కువఁ దా నీకు దక్కితి నని చొక్కి- చొక్కించి
మిక్కిలి
పక్క మచ్చిక చేసి। యక్కటి పుట్టించు నాకని
నామి॥ అలిగి॥

రామ తిరిశిరగిరి ధాముని చెలికాఁడై- వేమూరు
పెలసిన కామునిఁ గన్నయయ్య। ఏమో లేనిపో
రామి చేసి యిప్పుడు। అలిగిరాకయున్నాఁడే-
అమ్మ నేచెల్ల విరహము తాళలేనె॥
ఎంతని యోర్తు ముద్దులగుమ్మ గోపాలుఁడు॥ అలిగి॥

వ. అని మఱియు నేమనుచున్నది.

దరు॥ శం॥ ఆది॥

ఎమ్మెక్కాఁడు వచ్చునని యెదురెదుకు చూచి
సొమ్మసిల్లితిఁగాదె యోఁజమ్మ నేచెల్ల॥
ఈలాటి వాఁడని హేలియఁ కేల పెండ్లాడితినే।
ఓబాలగో హేలిసేఁ దెలిసె గోపాలుని వగలు॥
బాసలిచ్చిన నీలాగు మోసపుచ్చే దెఱుఁగనైతి
నాసనతింటఁ బాశెము వేసేఁగదవే॥
మట్టు మర్యాద లేకనే రట్టడి మరుని పాలయ్యే
టట్టు చేసి నన్ను రచ్చఁబెట్టేఁగదవే।
వెలఁదిరో శ్రీతిశిరగిరి నిలయుని చెలికాని వగలు
పలుమాఱు వేనిట్లని నేను దెలియనైతినే॥

వ. అని మఱియు నేమనుచున్నది.

దువ్వు॥ శంకరా॥ చాప్పు॥

అమ్మ చెల్ల యేమిసేతునే। వానియెమ్మె నేమోస
పోతినే। రచ్చ।
కిమ్మ్మచేయు నని పోతినే। నిప్పు। డించుకైనఁ
దెలియ నైతినే।

ఇదిగో వచ్చేనని పోయెనే। కృష్ణుఁ। డిదినఱకును
రాఁడాయెనే।

ఆ। మదవతికి లోనాయెనే। నాపై। మమత యించుక
లేదాయెనే।।

ఎంతసేపు తాళుకొందునే। చెలుల। నెంతని నే వేడు
కొందునె।

తన। యంతరంగము దానియుందునె। యుంచి।
యగడుచేసె నేమందునె।।

ప్రాణవల్లభుఁ డెడఁ బాసెనే। మరు। భారికి లోకున
చేసెనే।

తన। జాణతనము బైటఁ బెట్టునె। విధి। సకియ
నాతల నిట్లువార్సెనె।।

త్రిశిరగిరీశ్వరు చెలికాఁడు। తెలిసి। తెలిసి యించు
రాకయున్నాఁడు । అన్ని । దిశలను దానైన
గోపాలుఁడు।

నను శోధింపఁ దలఁచినాఁడేమొ నేఁడు।।

వ. అని యిట్లు విరహపడుచున్న రుక్మిణి చెంతకు స్వామి వచ్చెనఁటి యెటులనలెను. (పాత్రప్రవేశము) కృష్ణమూర్తి వెడలివచ్చె నదిగో కీరవాణులార చూడరె!

వ. ఇట్లు వచ్చిన స్వామిని జూచి పుష్పిణీదేవి యేమను
చున్నది.

ద్వి. ఇదె వత్తునని పోయి యిన్నాళ్ళు నీవు
మదిరాక్షి సత్యభామామణి యింట
వాసమై యుండి నావద్దకు రాక
మోసంబు చేసి యిప్పుడు వద్ద వచ్చి
సరసంబు లొనరింప సాగెదవీవు.
మరియాదగాదు నీమాయలు దెలిసె.
నీతప్పు సరసాలు నీవినయములు
నీతెప్పవటమాట లిటఁ జెల్ల వింక.
ఒమ్మికగాను నిన్నొగి వెలఁబెట్టి
యమ్మకం బిడియెనా యలసత్యభామ?
పారిజాతముఁ దెచ్చి పడఁతింటఁబెట్టి
గౌరవం బిటఁ జూపఁగా నచ్చినావో!
నీనుచ్చుఁదనములు నే నెఱుంగుదును
నాముంద నిలువకు నళినదళాక్ష!

వ. అని యిట్లు కోపావేశంబున నల్లతామ్రచోయన నల్లనైన
చుల్లికల నుల్లసిల్లి, జాజీ చంపక మల్లికాది కుసుమ వాసన
లెల్లెడలన్ వెల్లివిరిసినరీతిఁ బారిజాతవాసనలఁ బెంపువిల్లి, రత
నంపుఁ జెక్కడపు జాళువారాకఁ డీకొన్పు జడబిళ్ళఁ గుచ్చుల

హెచ్చైన నిడుద జడచే లీలామానుష విగ్రహుండైనగోపాల
మూర్తిని ఫెళ్ళుఫెళ్ళున సూటిగా మీటిన వేటువడి యనంగ
సామ్రాజ్య రాజ్యంబు కైవసంబైన తెఱంగున సంతుష్టాంగు
రంగుండైన హరిని జూచి రుక్మిణీదేవి యేమనుచున్నది.

చూర్ణిక॥

శ్రీమదఖిల కల్యాణ గుణాభిరామ।
గోపికారామ। నీలనీరదశ్యామ। జైవాత్మృక ఇన
జైవాత్మృక॥ భుజంగ ఇన భుజంగ॥ చతురాసన
ఇన చతురానన॥ మహాకాళ ఇన మహాకాళ॥
పద్మినీవల్లభ ఇన పద్మినీవల్లభ॥ భవాన్ మదీయ
సౌధాగ్ర భాస్వచ్చంద్ర శాలాంతర విలసిత ముకుర
నికర పరివేష్టిత మల్లికా మాలతీ జాజీచంపక
ప్రముఖ కుసుమ మాలికా విరచిత వితానాలంకృత
హంసతూలికా తల్పే। రతిసమయ పరస్పర విరచిత
నఖదంతక్షత పరిరంభణాది సకలలీలావిలాస
సంజాతానంద సమయే। కిమసి మనసి నిధాయ
మాం త్యక్త్వా। అహమద్యై వాగచ్ఛామీ త్యుక్త్వా
సత్యభామా గృహాంతరం గతా। శింజాన మంజు
మంజీర సమంజస తదీయచరణ కంజాత ప్రసూన
రాజాత కుతూహలా। తచ్చరణాయో ప్రణమ్య

తయా సహామరావతీం ప్రాప్య పారిజాతాపహరణం
కృత్వా తదపహరణ జనిత పరిభావ మంగీకృత్య,
అమరపతుం తద్గృహే నివేశ్య, నిరపరాధీన
మద్గృహ మాగత్య కింవదసి? అనయోఃఇతః పరం
కిం వచనీయం? తత్రైవ గత్వా సుఖమనుభవ.

వ. అని పలికిన రుక్మిణీదేవిని జూచి స్వామి యేమను చున్నాడు.

గీ. కోప మిపుడేల చేసెదు కోమలాంగి!
పారిజాతంబు దానింట బాగుమీఱ
బువ్వలెల్లను నీయింట నివ్వటిల్ల
వెలయఁ జేసితి నీజాడ దెలిసికొమ్ము.

వ. అని పలికిన కృష్ణుని మృదుమధుర వచనరచనలకు సంతుష్టాంతరంగయై రుక్మిణీదేవి స్వామిని జూచి యేమని కొని యాడుచున్నది.

పంచచామరము॥

మురాసురారి ద్వైత్యరాట్సముద్ర కుంభసంభవా!
సరోజ దివ్యపత్రినేత్ర! సామజేంద్ర పాలకా!
ధరామరాళి నందనీయ! తాపసాభి నందితా!
కిరీటి పూజితాంఘ్రియుగ్మ! కృష్ణ! నందనందనా!

మాలిని. కరధృత నవనీతా! కామితార్థ ప్రదాతా!
సరసిజదళనేత్రా! సజ్జనస్తోత్ర పాత్రా!
నిరుపమ ఘనదేహా! నిస్తులాజానుబాహూ!
నరకదనుజహారీ! నందగోపాల శౌరీ!

వ. అని యిట్లు వినుత్రించిన తదనంతరంబ కృష్ణమూర్తి రుక్మిణీ సత్యభామలకు సమాధానంబు సేయంగోరి, సత్యభామను బిలిపించి రుక్మిణీ సత్యభామలను జూచి స్వామి యేమనుచున్నాఁడు.

క. మీరిరువు రింకఁ బాలున్
నీరుం బలెఁ గలసి మెలసి నెమ్మది మీఅన్
నారెకు నాయిరు దెసలను
గూరిమితోఁ నుండవలయు గుణవంతులారా!

వ. ఇట్లు సమాధానపై పరస్పరవచనంబు లాడిరఁట యెట్లు వలెను.

సవతుల కొట్లాట।। ఎరుకల కాంభోజి।। చాపు।।
ఏమే సత్యభామ యిప్పుడు నీకింత గర్వమేలనె।
నా మనోహరుని గైసేయము జేసికొని నన్నించ

కుచుమనఁ బె

నీ మగఁడంటివే మెరుక్మిణి ! నా మగఁడతఁడు
గాఁడా॥

నామీఁదఁ గలిగినప్రేమ కృష్ణునకు నీమీఁదఁ
గలుగునఁటె॥

ఒక్క సుమము నీకు నిచ్చినంత టువిద, గర్వించితివి
చక్కనైన పారిజాత వృక్షము తనకు సదయుఁడు
తెచ్చిచ్చెనె॥

ఇచ్చితే నేమాయెనే యందువల్ల నేమి ఫలము
గంటివె।
హెచ్చుమాట లాడుచు నాతో నిరిపరిగ నెదిరించఁ
జూచేవేమె!॥

ఎదిరించి మాటాడేవు నీవల్ల నేమి సేయఁవచ్చునె।
సదయుఁడు నాప్రాణసదమై యుండ నిన్ను గడ్డి
సేతునఁటె॥

సదయుఁడు నావాఁడని యింతైన దోచక మాట
లాడేవేమె।

సదయుఁడు నీవాఁడో నావాఁడో యీజాడ జగతికెల్లఁ
దెలియునె॥

తెలిసె నీవాఁడైతే పూవ్వులు చేఁబెట్టి పెంచుకొన
రాదఁటె।

తెలఁచి యూరకే పోక్కిళ్ళు పోయేవు నెట్టి పట్టుసఁటె!

కలికిరో నీకు నాకు హస్తిమశకాంతర మెంచిచూడ।
ఏమి తార తమ్య మెఱుఁగక నీవు సన్నేల
దూషించే వె॥

తార తమ్య మేమె హరికి మెడ దాఁచిన వారిలోన॥
పెద్దైనవారము మనమిద్దఱముగాక। వేఱెనరున్నా రె।
అయితే తెలిసికొంటివె మనమిద్దఱ మన్యోన్యమై
యుందమె॥

నయము పాలును నీరువలె మనముం బోను
బ్రియునకు సమ్మతమె।
మంచిదికానీవె యీ మాట బ్రహ్మానందమై
తోఁచెనే॥

పంచశరునిఁ గన్న గోపాలుని యిరుపక్కల మన
ముందమె॥

త్రిశిర గికీశ్వరుని చెలికాఁడైన దేవకీ నందనుని।
వశము చేసికొని ద్వారకాపురిలోన నసియించి
యుందామె॥

వ. అని యిట్లిరువురికి సమాధాన మైన తదనంతరంబున మెఱుపుఁ దీగెలనడుమఁ బ్రకాశించెడు నీలమేఘుంబుకైవడి శ్రీరుక్మిణీసత్యభామాసమేతుఁడై శ్రీకృష్ణమూర్తి నిత్యోత్సవ పర్వోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవంబులు నాచరింపుచు ద్వారకాపుట భేదనంబున సుఖంబున నుండునంత.

జలక్రీడలు :

గీ. చెలులు జలకము లాడ విచిత్రవలువ
లపహరించుక కొనిపోవు నంతలోన
వల్లవీ కామినీమణు లెల్లఁ గూడి
వెదుక వచ్చిరి కృష్ణుని వేడుకలర.

దరు॥ మోహన॥ ఆట॥

వెదుక వచ్చిరి కృష్ణుని। గోపస్త్రీలు
వెదుక వచ్చిరి॥ ప్రతిలేని త్రిశిరగిరి నిలయుని
చెలికాఁడై
యతిశయిల్లుచున్న హరిని వేవేగమె॥ వెదుక॥
అడుగు బంగరు పళ్యముంగో యనఁ దొడల
నడుమ మరుది వాణాగులు మెఱయు। వనిమీఱఁ
దామరల
వంటి హస్తములతోఁ- గడఁగి మూసికొనుచుఁ
గడు సిగ్గు
పడుకొంచు॥ వెదుక॥

వ. ఇట్లు గోపాంగనలు వచ్చి చీరలు గానక యేమను
చున్నారు.

తరి॥

తోయజాక్షులార చీరలు దొంగ గొంచుఁ బోయె।
వేయు విధంబుల దొంగను మనమిఁక వెదకుదము రండి॥
కొమ్మలార రారే ముద్దు గుమ్మలార రారే। మనసపు
రెమ్మలార రారే। బంగరు బొమ్మలార రారే॥
మొల్ల మొగ్గల చీర యోయక్క నుల్లిపూలచీక।
తెల్లపట్టుచీర యోయక్క నల్లగుత్తులచీక।
సరిగపూలచీర యోయక్క జాజిపూలచీక॥
గురిగింజలచీర యోయక్క మతిపైనెనిచీక।
ఇంద్రనీలపుఁ జీర యోయక్క హేమ్మ సుపుష్పచీక।
చంద్రికావిచీర యోయక్క బంటకోసచీక।
ఇగమవనలాక త్రిశిరగిక్కెరు సఖుఁడైన।
నందనందనుని ఇసుమంతైన నమ్మవశమగాడె॥

వ. అని యిట్లు వెదకి వెదకి చీర లెత్తుకపోయిన కృష్ణుని పొన్నమాకినిమీఁద బొడగాంచి గోపస్త్రీలు ఏమనుచున్నారు,

పద్యము॥ పరజు॥ చాపు॥

ఓరి మాచీరలీక। యోరచూపులేర। యీగారడిలు
నాగ విచట మేకగాదు లేర॥ చీర లెత్తుకొని పొన్న
చెట్టెక్కుదురా। నీరజాక్ష మా సొమ్మ నీకు దక్క
దురా॥ ం

స్వామి॥ దక్కవని పలుక దగునె తరుణులార। చీరెలు
మొక్కక నే నిత్తునా ముదితలార॥అ
మొక్కలి తనమునను మమ్ము మొక్కమందురా।
తక్కలాడి చీర లెల్ల దాచుకొందురా॥
చెలియలారా మీరు రెండు చేతుల చేతను।
చెలువనలరగ మొక్కకున్న జీరలియ్యను॥
ఒక్కచేత మొక్కెమురా యోరి కృష్ణ।
చక్కెర విలుకాని గన్న నాసామి కృష్ణ॥
త్రిశిరగిరీశ్వరుని సఖు యిదేటి వాదుర।
ఇసుమంతైన గరుణ నీకు నేలలేదుర॥

వ. అని పలికిన యిట్లు పరస్పరవచనంబులైన తదనంతరంబున గోపస్త్రీ లేమనుచున్నారు.

సౌరాష్ట్రి॥ చాపు॥

చేయెత్తి మొక్కితే చీరలిచ్చేమసి చెప్పేవదేమిరా।
ఈయెడ త్రిశిరగిరీశు సఖుడైతేనే యీవాదుకు
తగునటరా। గోపాలా।
మానాభిమానము మఱి నీదే కాదా మాటికి
మరియాద।
దీనుల పట్లను దయయింత లేదా- తెలిసికొనరాదా।
గోపాల॥ చేయెత్తి॥

వ. అని పలికి గోపస్త్రీలు మొక్కి-కరటి యొనరలెను.

గుమ్మకాంభోజి॥ ఆది।

చేరి మొక్కి-రి। గోపాంగనలు

చేరి మొక్కి-రి॥ చేరి మొక్కి-రి సిగ్గుచేత గనులు

మూసుక।

సారె త్రిశిరగిరీశు సఖుఁడైన శ్రీహరికి॥

మొనగుబ్బలు కదల బాహు మూలసచులు పొదల।

కనకపుఁ బల్లెము లనఁగఁ దళతళను ననవిలుతు

దివాణములు తెలియఁగ॥ చేరి।

వ. ఇట్లు మొక్కి-న సమయంబున గోపాలమూర్తి గోపస్త్రీ సర్వాంగ దర్శన సంజాత కుతూహలుండై చీరలొసంగిన భరియించుకొని సంతుష్టాంతరంగలై గోపస్త్రీలు స్వామిని బరివేష్టించి యేమని కొనియాడుచున్నారు.

శ్లో. తవ కథామృతం తప్తజీవనం
కవిభిరీడితం కల్మషాపహం।
శ్రవణ మంగళం శ్రీమదాతతం।
భువి గృణంతి యే భూరిదా జనాఃll

శ్లో. అంగనా మంగనా మంతరా మాధవః
మాధవం మాధవం చాంతరేణాంగనాః
ఇత్థమా కల్పితే మండలే మధ్య గ
స్సంజగౌ వేణునా దేవకీనందనః॥

శ్రీరుక్మిణీలోల, చిరసుగుణజాల,
కారుణ్యమయశీల, కల్యాణచేల,
మందహాస ముఖారవింద, గోవింద,
నందగోపకుమార, నవనీతచోర,
నీలాంబుదాకార, నిగమాంతసార,
ఆలోల వనమాలికాద్యలంకార,
సకలలోకాధార, సాధుమందార,
శకటాసుర విదార, శరధి గంభీర,
గోవర్ధనోద్ధార, గోపికాజార,
గోవింద, యదువీర, గోసకుమార,
త్రిశిరగిరిపతిమిత్ర, దివ్యచారిత్ర!

నలుగు॥

జయ జయ గోపాలా జయ రుక్మిణీలోలా,
జయ మధుర వాగ్జాల జయ కరుణాలవాల.
అలమోహినై సురల కమృతము పంచినయట్టి.
నలినాక్ష, చెయి తేరా నలుగు పెట్టేను.

పెరుగు పాలు వెన్న పేర్మి మ్రిచ్చిలి తిన్న
నరసఖు, చెయి తేరా నలుగు పెట్టేను.
గోపాలుర కొఱకుగై కొండ నెత్తినయట్టి
గోపాల, చెయి తేరా నలుగు పెట్టేను.
ఎన్నిక శకటాసుసుని దన్నిన చక్కని
చిన్ని పాదము లీర నలుగు పెట్టేను.
నగుచుఁ గాళీయూహి నోఁదల మెట్టిన
చిగురు పాదసులీర నలుగు పెట్టేను.
భాసిల్లు త్రిశిరగిరీశ్వరుని సఖుఁడైనట్టి
నాసామి చెయి తేర నలుగు పెట్టేను
శోభనమే, శోభనమే కృష్ణునకు, శోభనమే కృష్ణునకు.
శోభనమే జిష్ణునకు, సుచిర నరిష్ణునకు, శోభనమే
పావననగుణహారికిని, భవరోగవిదారికిని,
గోవర్ధన శౌరికిని గోపాల శౌరికినిశోభ
నవనీత చోరునకు ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦
మందకోద్ధారునకు మధురా విహారునకు
♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦
త్రిశిరగిరి పతిసఖునకు దివ్యచారితునకు
వసుదేవ సుతునకు వసుధా కళతునకు॥
శోభనమే॥

పూజలు॥

సరస వసుమతి భద్రపీఠిగాఁగ
సప్తకులగిరులుఁ గంబములు గాఁగ,
మెఱయు నంబరమె మేల్ మిద్దెగాఁగ
మేఘ మండలమె మేల్ కట్లుగాఁగ,
సారిదిఁ దారలె విరిసకులుగాఁగ
సూర్యేందులుభయదీపములుగాఁగ,
నెఱికీవిగ నజాండ భాండ మెల్ల
నిండిన యయ్యాల వేడ్కఁగాఁగ,
వేదాంతమే పసిఁడి తొట్లఁజేసి
వేదములు నాల్గు గొలుసులుగఁ జేసి,
పోదిగాఁ బ్రణవమటు పలకచేసి,
భుజగపతి రతనంపుఁ బాన్పుచేసి
పాదుకొని జాగరూకత వహించి,
భక్తసంఘములఁ బోనఁగఁ దలంచి.
ఆది మధ్యాంతముల యందు సెలయు
అంబుజాక్షుండు నయ్యాల లూఁగు.
అరయ శాంతియు దాంతి యనెడుభామ
లమర నిరుగడల నందముగ నిల్చి
కరకంకణములు ఘుల్ ఘుల్లనంగ

కళగుల్క జోకొట్టి పాడి యూఁచ.
తంబపురి మేడయందుఁ దిశిరగతి నిలయస్వరూపుఁ
డగుచు
పరఁగు సంతాన గోపాలమూ రి,
బాగు మీఱఁగను నుయ్యాల లూఁగు.
మహనీయ వేదాంత మంటపాంతరమునను
మహిమతోఁ జెన్నొందు నుయ్యాల,
బహుళ సుజ్ఞానమను అద్దంపుఁ జివికెత్తో
భాసిల్లు చున్నది యుయ్యాల,
అష్టాదశస్మృతీతిహాస పురాణంబు
లమర మేల్కట్టాయె నుయ్యాల.
శ్రేష్ఠమై తగునుసనిషత్తులను బహువిధుల
శృంగారమై యున్న దుయ్యాల.
రవి చంద్రులనెడు దీపములచే నిరుగడల
రంజిల్లు చున్నది యుయ్యాల,
తివిరి రుక్మిణి సత్యభామల కటాక్షముల
తేరలచేఁ జెన్నొందు నుయ్యాల,
అవని శేషుఁడను వెలిసట్టు దూదిపాన్పునం
దందమై తగియుండు నుయ్యాల,
సువిశాలమౌవాని పడగలను తలగడల
శోభిల్లుచున్నదీ యుయ్యాల.

ఎలమి శాంతియు దాంతి యను కామినీమణులు
ఇరుగడలఁ బొడి యూఁతు రుయ్యాల,
పలుమాఱు త్రిశిరగిరి నిలయుసఖుఁడైనగో
పాలరాయం డూఁగు నుయ్యాల,
మంగళం॥ మధురావిహారికి మంగళం॥

అను పాటి పాడేది.

సీ. కరుణారసాంచిత వరుణాలయాలయ,
లక్షణాక్షీణ కటాక్షవీక్ష,
గగనధునీలసత్కంజాత సంజాత,
మకరంద నికరనత్సుకర వచన,
సాంద్ర స్నిగ్ధల చందన చంద్రికాచ్ఛచ్ఛవి
తుందిల కమనీయ మందహాస,

దివ్యభవ్యాధార సర్వగవ్యాత్యంత
మృదుల రామాధీన హృదయపద్మ,
జన్యగర్వాత శతక్రతుజన్య నికర
గర్వపర్వతహరణ సుపర్వ రమణ!
ధీరగన్నుత, మన్మథాకార, శూర,
మహితగుణసాంద్ర, యమరసింహ క్షితీంద్ర!.

చ. సకల సురాధినాథ సహజాంఘ్రి సరోజ మధూళి
కోల్లసత్
పీకట సురాపగాంతర విరాజిత సారస మంజులామృత
పీకర సుచిసీకార పరిభావసమాకృ సచోవిలాస, కా
శిక సరగోత్రి, శ్రీయమరసింహ నుహీపు, దిలీప విక్రమా!

శా. మత్తారి క్ష్మితిమండలేశ్వర మహామాతంగ కంఠీరవా!
చిత్తోద్భూత సమానరూప! విజయశ్రీ కామినీ వల్లభా!
సత్తాపాంధతమో చివాకర! రణోత్సాహోజ్జనోదార్య! స
ద్వృత్తాఢ్యామరసింహ రాజసుకృతీ ! విఖ్యాత
శ్రేయోన్నతీ!

ద్వి. భోసల వంశాబ్ధి పూర్ణేందు పేర
భాసుర కీర్తి సంపన్ను నిపేర
దాతల దాతయా ధన్యునిపేర
క్ష్మాతలీ జోళరాజ్యాధీశు పేర
ధరఁ బ్రీతాపమ్మ గేందు తేసయునిపేర
నిరవొందు నమరసింహేందునిపేర
పరమాంకితం బైన పారిజాతాప
హరణ నాటక మిది యనువు మీఱఁగను
ఎందాఁకఁ రవిచంద్ర తారకముద్రములు
ఎందాఁకఁ గులగిరు లీభువనములు

నెందాఁకఁ దారక లీగ్రహంబులును
ఎందాఁక దిక్కు-లు నీదిగ్గజములు
నెందాఁక నాకసం బెందాఁక భూమి
యందాఁక శాశ్వతంబై యొప్పుఁగాక
చెలువైన చక్కని శ్రీకృష్ణ చరిత,
నలువు మీఱినయట్టి నాటకం బిదియు
వేయించు వారికి వేయు వారికిని
వేయివిత్తంబుల విన్న వారికిని
ఆయు రారోగ్యంబు లధికసంపదలు
ఆయత పుత్ర పౌత్రాభివృద్ధియును
శ్రీకృష్ణ దేవుండు చిరతరంబుగను
పాకటంబుగ నిచ్చి పాలించుఁ గాక.

గద్య.

ఇది శ్రీచోళసింహాసనాధ్యక్ష భోసలప్రతాపసింహరాజ పూర్వ పుణ్య పరిపాక స్వరూప యమునాంబికా గర్భశుక్తి ముక్తికాయమానామరసింహ మండలాధీశ్వర నామాంకితం బైన మంత్రి మార్తాండ శివరాయమంత్రి కారితంబైన శ్రీమత్ సుగంధి కుంతలేశ్వర కరుణా కటాక్ష వీక్షణ సుధాసార

సంజనిత చతుర్విధ కవితానిర్వాహక శాండిల్యగోత్ర పవిత్ర కవిరంగయార్యపుత్ర విద్వజ్జనవిధేయ మాతృభూత కవి నామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణ నాటకంబందు సత్యభామ స్వామిని స్తుతిసేయుటయును, పరస్పర సంయోగానందంబును, సత్యభామా సమేతుఁడై స్వామి కొలువుండుటయును, నారదముని వచ్చుటయును, స్వామి సత్యభామాసమేతుఁడై యింద్రలోకమున కరుగుటయును, అదితి కుండలంబులొసంగుటయును, పారిజాతాపహరణంబు చేసి స్వామి ద్వారకానగరంబునకు వచ్చుసమయంబున నింద్రుని జయించుటయును, పారిజాత మహీరుహంబుదెచ్చి సత్యభామా కేళీనసంబునందుంచుటయును, రుక్మిణి యుపాలంభంబును రుక్మిణీసత్యభామలకు స్వామి సమాధానంబు సేయుటయును, గోపస్త్రీ వస్త్రాపహరణంబును రుక్మిణీ సత్యభామా సమేతుఁడై స్వామి నిత్యోత్సవంబుల నుండుటయు ననుకథల మెలంగు నిది సర్వాంబును బంచనూంకము.

కాకినాడ : జాజిపెర్రిస్ నందు ముద్రింపఁబడియెను.

304

Check List

Book Number	RS301 C129	Date	18/3/23
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CT, VI, 2, 302, 303		
Missing Pages	NO		
Prepared By	P. Prageethi	Cutting By	P. Prageethi
Scanned By	D. Mounika	Pages	319
Quality Checking	Chayy		